
శ్రీ లలితా సహస్రనామ స్తోత్రమ్

ప్రతిపదార్థ - విశ్లేషణలతో





సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

శ్రీ లలితా సహస్రనామ స్తోత్రమ్

విష్ణునామ సహస్రాచ్చ శివనామైకముత్తమమ్।
శివనామ సహస్రాచ్చ దేవ్యానామైక ముత్తమమ్॥ (బ్రహ్మాండోత్తర పురాణం)
(విష్ణునామ సహస్రము కంటె శివనామ మొకటి ఉత్తమమైనది. శివనామ సహస్రము కంటె దేవీ నామ మొకటి ఉత్తమమైనది)

“తత్రైక నామ్నోయా శక్తిః పాతకానాం నివర్తనే,
తన్నివర్త్యమఘం కర్తుం నాలం లోకాశ్చతుర్దశ।”
(ఈ స్తోత్రం లోని ఒక్కొక్క నామానికి ఎంత శక్తి ఉందనగా - అది నశింప చేసే పాపాలు పద్నాలుగు లోకాలవాళ్లూ కలిసి కూడ చేయజాలరు)

అస్యశ్రీ లలితా సహస్రనామ స్తోత్రమాలా మహా మన్త్రస్య. వశిన్యాది వాగ్దేవతా ఋషయః, అనుష్టుప్ఛన్దః, శ్రీ లలితా పరాభట్టారికా మహాత్రిపుర సున్దరీ దేవతా, ఐం–బీజం, సౌః–శక్తిః, క్లీం–కీలకం, మమ చతుర్విధ పురుషార్థ సిద్ధ్యర్థే జపే వినియోగః.

ఐం - అంగుష్ఠాభ్యాం నమః, క్లీం - తర్జనీభ్యాం నమః,
సౌః - మధ్యమాభ్యాం నమః, సౌః - అనామికాభ్యాం నమః,
క్లీం -కనిష్ఠికాభ్యాం నమః ఐం -కరతల కర పృష్ఠాభ్యాం నమః
ఐం - హృదయాయ నమః, క్లీం - శిరసే స్వాహా,
సౌః - శిఖాయై వషట్, సౌః కవచాయహుం, క్లీం - నేత్రత్రయాయ వౌషట్, ఐం - అస్త్రాయ ఫట్, భూర్భువస్సువరోమితి దిగ్బన్ధః.

ధ్యానమ్:

సిన్దూరారుణ విగ్రహాం త్రినయనాం మాణిక్యమౌలిస్ఫురత్–
తారానాయక శేఖరాం స్మితముఖిం ఆపీనవక్షోరుహాం।
పాణిభ్యామళిపూర్ణరత్నచషకం రక్తోత్పలం బిభ్రతిం
సౌమ్యాం రత్నఘటస్థరక్తచరణాం ధ్యాయేత్ పరామంబికాం॥

అరుణాం కరుణాతరంగితాక్షీం ధృతపాశాంకుశ పుష్పబాణచాపాం।
అణిమాదిభిరావృతాం మయూఖై రహమిత్యేవ విభావయే భవానీం॥
ధ్యాయేత్ పద్మాసనస్థాం వికసిత వదనాం పద్మపత్రాయతాక్షీం
హేమాంభాం పీతవస్త్రాం కరకలితలసత్ హేమపద్మాం వరాంగీం।
సర్వాలంకారయుక్తాం సతతమభయదాం భక్తనమ్రాం భవానీం
శ్రీవిద్యాం శాంతమూర్తిం సకల సురనుతాం సర్వసంపత్ ప్రదాత్రీం॥
సకుంకుమవిలేపనామళికచుంబికస్తూరికాం
సమన్దహసితేక్షణాం సశరచాపపాశాంకుశాం।
అశేషజనమోహినీమరుణమాల్యభూషాంబరాం
జపాకుసుమభాసురాం జపవిధౌ స్మరేదంబికాం॥

మూలమన్త్రం: ఓం హ్రీం లలితాంబికాయై నమః

క ఎ ఇ ల హ్రీం - హ స క హ ల హ్రీం - స క ల హ్రీం

పంచపూజలు:

(లమిత్యాది పంచపూజాం విభావయేత్ (కుర్యాత్) తద్యథా) -
ఓం లం - పృథివీతత్త్వాత్మికాయై, శ్రీ లలితా దేవ్యై గన్ధం పరికల్పయామి.
ఓం హం - ఆకాశతత్త్వాత్మికాయై శ్రీ లలితాదేవ్యై పుష్పం పరికల్పయామి.
ఓం యం - వాయుతత్త్వాత్మికాయై, శ్రీ లలితాదేవ్యై ధూపం పరికల్పయామి.
ఓం రం - వహ్ని(అగ్ని) తత్త్వాత్మికాయై, శ్రీ లలితాదేవ్యై దీపం పరికల్పయామి.
ఓం వం - అమృతతత్త్వాత్మికాయై, శ్రీలలితాదేవ్యై అమృత నైవేద్యం పరికల్పయామి.
ఓం సం - సర్వతత్త్వాత్మికాయై, శ్రీలలితాదేవ్యై తామ్బూలాది సర్వోపచారాన్ పరికల్పయామి.
ఇతి స్తోత్రాదౌ ఋష్యాదిన్యాస పంచపూజాన్తం కృత్వా సహస్ర నామస్తోత్ర పారాయణం
శ్రీదేవ్యాదక్షిణహస్తే జలధారా పూర్వకం సమర్పణం కుర్యాత్,
శ్రీ దేవీం స్వాభిన్నాం ధ్యాత్వా విహరేత్ సర్వత్ర విజయః॥

"బ్రహ్మా విష్ణుస్తథా శంభుః వాసవో వరుణోయమః। వాయురగ్నిః కుబేరశ్చ త్వష్టా పూషాశ్వినౌ భగః
ఆదిత్యా వసవా రుద్రా విశ్వేదేవా మరుద్గణాః। సర్వే ధ్యాయంతి తాం దేవీం సృష్టిస్థిత్యంత కారిణీమ్।"

(దేవీ భాగవతం)

- - -

001. శ్రీమాతా

శ్రీ + మాతా = మంగళము(శుభమును) కోరు - తల్లి

(1. శుభప్రదమైన తల్లి. 2. శ్రీ అనే జగజ్జనని. 3. శ్రీలను కొలిచేది. 4. లక్ష్మీ, సరస్వతీ, పార్వతులకు తల్లి. 5. ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, క్రియాశక్తులకు తల్లి. 6. మోక్షసామ్రాజ్యదాయిని. మోక్ష స్వరూపిణి)

002. శ్రీమహారాజ్ఞీ

శ్రీ + మహా + రాజ్ఞీ = శుభకరమైన - గొప్పదైన - రాణి

(2. శుభాలను పెంచేది. 3. జగత్తును పోషించి పరిపాలించేది. 4. సమర్ధపరిపాలనా దక్షురాలు)

003. శ్రీమత్సింహాసనేశ్వరీ

శ్రీమత్ + సింహాసన + ఈశ్వరి = శోభతో కూడిన - గొప్పదైన (శ్రేష్ఠమైన) ఆసనమును - అధిష్ఠించినది.

(2. మహిషాసురుణ్ణి చంపి జగత్తుకు శుభాన్ని చేకూర్చినది. 3.పాశవిక సింహలక్షణాన్ని శమింపచేసేది. 4. ప్రళయంలో సమస్త విశ్వాన్ని తనలోకి లయం చేసుకునేది. 5. హృదయాధిష్ఠాన దేవత. 6. ధర్మాసనాన్ని అధిష్ఠించినది. 7. సింహరాశిని అధిష్ఠించిన కన్య. 8. పంచభూతాలను అధిష్ఠించినది. 9. సృష్టి స్థితి లయ తిరోధాన అనుగ్రహాలు అనే పంచకృత్యాలను నిర్వర్తించగలది. 10. భూమికి ఒకవైపు గల దృశ్యార్ధ గోళాన్ని అధిష్ఠించినది. 11. పంచాసనములను అధిష్ఠించినది.)

(పంచ ప్రణవాలు (శ్రీం, హ్రీం, క్లీం, ఐం, సౌః) పంచదిశలు (పూర్వ, దక్షిణ, పశ్చిమ, ఉత్తర, ఊర్ధ్వ) పంచభూతములు (పృథివ్యాపస్తేజోవాయురాకాశములు), పంచ ముఖములు (సద్యోజాత, వామదేవ, అఘోర, తత్పురుష, ఈశానులు), పంచ ప్రేతములు (బహ్మ, విష్ణు, రుద్ర, ఈశ్వర, సదాశివులు) ఆసనముగా గలిగి అధిష్ఠించినది)

(పై మూడు నామాలు - (శ్రీమాతా, శ్రీమహారాజ్ఞీ, శ్రీమత్సింహాసనేశ్వరీ - బ్రహ్మ విష్ణు మహేశ్వరులుచే సృష్టి, స్థితి లయాలను చేయించేది అమ్మవారే అనే విషయాన్ని తెలియజేస్తాయి.)

004. చిదగ్నికుండసంభూతా

చిత్ + అగ్నికుండ + సంభూతా = చైతన్యమనెడి - అగ్నికుండము నుండి - ఆవిర్భావము చెందినది.

(2. ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, క్రియాశక్తుల సమన్వయ శక్తి. 3. సృష్టి ప్రారంభానికి ముందుండే బ్రహ్మతేజస్సు. 4. అణువునుండి అదిత్యుని దాకా పిండాండం నుండి బ్రహ్మాండందాకా చైతన్య వంతం చేసే శక్తి. 5. మనలో మనం ఉన్నామని తెలిపే శక్తి. 6. భండాసురుని వధకై ఉద్భవించిన శక్తి. 7. యోగసాధకునిలో కులకుండమునందు ఉత్పన్నమయే శక్తి. 8. ఉపనిషత్తులలో దుర్గాదేవిగా ప్రతిపాదింపబడిన శక్తి)

005. దేవకార్యసముద్యతా

దేవ + కార్య + సముద్యతా = దేవతలయొక్క - కార్యములకై - ఆవిర్భవించినది.

(1. దేవతల కార్య నిమిత్తమై ఆవిర్భవించినది. అనగా - 2.మహిషాసుర, బంఢాసురాది రాక్షసుల సంహార నిమిత్తమై ఆవిర్భవించినది. 3. అవిద్యా ప్రవృత్తికి సంబంధించిన - అజ్ఞానాత్మక తమోభూయిష్ఠ భావాలను రూపు మాపి జ్ఞానజ్యోతిని వెలిగించడం కోసం ఆవిర్భవించిన చిద్రూపిణీ)

006. ఉద్యద్భానుసహస్రాభా

ఉద్యత్ + భానుసహస్ర + ఆభా = ఉదయించుచున్న - వెయ్యి కిరణాల యొక్క (వెయ్యి సూర్యుల యొక్క) - కాంతులతో సమానమైన కాంతికలది.

(2. అరుణ వర్ణమైన తేజస్సుతో అలరారు తల్లి. 3. సుషుమ్నా మార్గమునకు చైతన్య ప్రేరకురాలు. 4. హృదయ పద్మవికాస దోహదకారిణి. 5. జ్ఞానాగ్నిని రగుల్కొలుపు తల్లి. 6. జాగ్రదవస్థను కలిగించు తల్లి. 7. అఖండమైన వెలుగుకు (బ్రహ్మకు) ఖండమైన వెలుగు రవ్వకు (జీవాత్మకు) కారణభూతురాలు.)

(స కార హ కారాలు పురుషునికి ప్రకృతికి సంకేతాక్షరాలు. అందుకే పురుష సూక్తం సహస్రశీర్షాపురుషః... అని స కారంతోను, శ్రీసూక్తం హిరణ్యవర్ణాం హరిణీం అని హ కారం తోను ప్రారంభమవుతాయి. ఈ స కార హ కారాలు ఉచ్ఛ్వాసనిశ్వాసాలను సూచిస్తాయి) (సో.హమ్)

007. చతుర్బాహుసమన్వితా

చతుః + బాహు + సమన్వితా = నాలుగు - చేతులతో - కూడినది.

(బ్రహ్మాండ గోళంలోని నాలుగు భాగాలు, వాటినుండి ఉద్భవించే - ఖనిజ, వృక్ష, జంతు, మనుష్య జాతులు; వారి యొక్క సుషుప్తి, స్వప్న, జాగ్రత్, తురీయావస్థలు; సూర్యగమన భ్రాంతి చక్రం లోని నాలుగు నిర్దేశ బిందువులు; భూమి ఆత్మప్రదక్షిణ వలన ఏర్పడే దినాత్మక చక్రంలోని నాలుగు నిర్దేశ బిందువులు; నాలుగు స్థితులలోని వాక్కులు; చతుర్విధ పురుషార్థాలు; చతుర్వర్ణ; చతురాశ్రమ; అంతః కరణ చతుష్టయాదులను సూచిస్తాయి - అనే సమన్వయంతో కూడిన చతుర్బాహువులు గలది.)

008. రాగస్వరూపపాశాఢ్యా

రాగ + స్వరూప + పాశ + ఆఢ్యా = అనురాగము - స్వరూపముగా గల - పాశముతో - ఒప్పుచున్నది.

అయుధం పేరు	భీజాక్షరం	ధనాత్మక లక్షణం	ఋణాత్మక లక్షణం.
1.పాశం	ఆం	దమం	రాగం
2.అంకుశం	క్రోం	సాధన	క్రోధం
3.ధనుస్సు	ఓం	సంకల్పం	మనస్సు(చంచలత్వం)
4.బాణం	క్లీం	లక్ష్యము	ఇంద్రియం (విషయాభిలాష)
5.శక్తి	హ్రీం	ధైర్యం	మదం
6.శూలం	క్రీం	పరాక్రమం	మాత్సర్యం
7.శంఖం	శం	వర్ధనం	లోభం
8.చక్రం	హ్స్రామ్	ఆకర్షణ	మోహం

009. క్రోధాకారాంకుశోజ్జ్వలా

క్రోధ + ఆకార + అంకుశ + ఉజ్జ్వల = క్రోధమును – స్వరూపముగా గలిగిన – అంకుశముతో – ప్రకాశించు చున్నది.

(2. క్రోధమును సాధనగా మార్చగలిగే సాధకునికి ఉజ్జ్వల భవిష్యత్తును కలుగచేయునది)

010. మనోరూపేక్షుకోదండా

మనః + రూప + ఇక్షు + కోదండా = మనస్సును – రూపముగా గల్గిన చెఱుకుగడ (అను) – విల్లును ధరించునది

(2. లక్ష్యమును తెలుపదగిన జ్ఞాన కోదండమును ప్రసాదించునది)

011. పంచతన్మాత్రసాయకా

పంచ + తన్మాత్ర + సాయకా = ఐదు – తన్మాత్రలు(శబ్ద, స్పర్శ, రూప, రస, గంధాలు) అను – బాణములు ధరించినది

(2. పంచ జ్ఞానేంద్రియాల ద్వారా పొందిన జ్ఞానశుద్ధిని బట్టి ఆత్మ జ్ఞాన లక్ష్యమునకు చేర్చునది.)

పంచభూతాలు	తన్మాత్రలు	జ్ఞానేంద్రియాలు		ఇంద్రియ వ్యాపారం
1.పృథివి	గంధం	ఘ్రాణేంద్రియం	(ముక్కు)	వాసన
2.ఆపస్సు	రసం	రసనేంద్రియం	(నాలుక)	రుచి
3.తేజస్సు	రూపం	చక్షురింద్రియం	(కన్ను)	దృష్టి
4.వాయువు	స్పర్శ	త్వగింద్రియం	(చర్మం)	స్పర్శ
5.ఆకాశం	శబ్దం	శ్రోత్రేంద్రియం	(చెవి)	వినడం

012. నిజారుణప్రభాపూరమజ్జద్బ్రహ్మాండమండలా

నిజ + అరుణ + ప్రభా + పూర + మజ్జత్ + బ్రహ్మాండమండలా = తన సహజమైన – ఎఱ్ఱని – కాంతుల(వర్చస్సు) – నిండుదనమునందు – మునుగుచూ (తేలుతూ) వున్న – బ్రహ్మాండమండల సముదాయము గలది.

013. చమ్పకాశోకపున్నాగసౌగన్ధికలసత్కచా

చంపక + అశోక + పున్నాగ + సౌగంధిక + లసత్ + కచా = సంపంగి – అశోక – పున్నాగ – చెంగల్వ పుష్పముల(అలంకరణ)చేత – ప్రకాశించుచున్న – శిరోజ సంపద కలిగినది.

(2. సంపంగి మొదలైన పువ్వులకు సుగంధాన్ని చేకూర్చగల శిరోజ సంపద కలిగినది. 3. ప్రధాన వర్ణాలైన ఆకుపచ్చ, ఎఱుపు, నీలం రంగులు కల పుష్పాలను ధరించిన కేశ సంపద గలది.

014. కురువిందమణిశ్రేణీకనత్కోటీరమండితా

కురువిందమణి + శ్రేణీ + కనత్ + కోటీర + మండితా = పద్మరాగముల – వరుసచేత – ప్రకాశించుచున్న – కిరీటముచే – అలంకరింపబడినది.

015. అష్టమీచంద్రవిభ్రాజదళికస్థలశోభితా

అష్టమీ + చంద్ర + విభ్రాజిత్ + అళిక+స్థల + శోభితా = (కృష్ణపక్ష) అష్టమినాటి - చంద్రునివలె - ప్రకాశించుచున్న - ఫాలభాగము (నుదురు)చే - పవిత్రమైన సౌందర్యముతో అలరారుచున్నది

(అమ్మవారి 16కళలకు చంద్రకళలను సూచించే తిథులకు మన్వంతరాలకు సమన్వయం ఉంది.

తిథిపేరు	శుక్ల పక్షంలోని నిత్యపేరు	కృష్ణ పక్షములోని నిత్యపేరు
పాడ్యమి	కామేశ్వరీ	చిత్రా
విదియ	భగమాలినీ	జ్వాలామాలినీ
తదియ	నిత్యక్లిన్నా	సర్వమంగళా
చవితి	భేరుండా	విజయా
పంచమి	వహ్నివాసినీ	నీలపతాకా
షష్ఠి	మహావజ్రేశ్వరీ	నిత్యా
సప్తమి	శివదూతీ	కులసుందరీ
అష్టమి	త్వరితా	త్వరితా
నవమి	కులసుందరీ	శివదూతీ
దశమి	నిత్యా	మహావజ్రేశ్వరీ
ఏకాదశి	నీలపతాకా	వహ్నివాసినీ
ద్వాదశి	విజయా	భేరుండా
త్రయోదశి	సర్వమంగళా	నిత్యక్లిన్నా
చతుర్దశి	జ్వాలామాలినీ	భగమాలినీ
పూర్ణిమ (అమావాస్య)	చిత్రా	కామేశ్వరీ

016. ముఖచంద్రకళంకాభమృగనాభివిశేషకా

ముఖ + చంద్ర + కళంక+అభ + మృగనాభి విశేషకా = ముఖము అనెడి - చంద్రునియందు - మచ్చవలె ఒప్పెడు - కస్తూరి బొట్టును కలిగినది.

(2. ముఖమనే చంద్రబింబంలో తెలియవలసిన జ్ఞానానికి కేంద్రంలాగా భాసించే కస్తురి బొట్టు కలిగినది.

(ఈ భ్రూమధ్యం వద్ద వుండే అమ్మవారి బొట్టును 'అ' కారంతోను, ముఖ వృత్తాన్ని 'ఆ' కారంతోనూ న్యాసం చేసుకోవాలి.

017. వదనస్మరమాంగల్యగృహతోరణచిల్లికా

వదన + స్మర + మాంగల్య + గృహ + తోరణ + చిల్లికా = ముఖమనెడు - మన్మథుని - శుభమైన - నివాసమునకు - తోరణముల వలె ఒప్పు - కనుబొమలు కలిగినది.

వదన (వాగ్భవ బీజం-ఐం) స్మర (మన్మథ బీజం - క్లీం) మాంగళ్య (సౌభాగ్య బీజం - సౌః) గృహ (సంపత్కరమైన శుభకరమైన బీజం - శ్రీం) తోరణ (హృల్లేఖ - హ్రీం) ఐం, క్లీం, సౌః కూటమి ముఖమైతే శ్రీం, హ్రీం రెండూ కనుబొమలు సూచిస్తాయి)

018. వక్త్రలక్ష్మీపరీవాహచలన్మీనాభలోచనా

వక్త్ర + లక్ష్మీ + పరీవాహ + చలత్ + మీనా + ఆభ + లోచనా = ముఖదీప్తి అనెడు – సంపదప్రదమైన – స్రోతస్సునందు – చలించుచున్న (కదలాడుచున్న) – చేపలవలె – ఒప్పుచుండు – కన్నులు కలిగినది.

(కళ్లను చేపలతో పోల్చడంలో ఒక విశిష్టత ఉంది. తల్లిచేపలు తమ కళ్ల చూపులతోనే తమ పిల్లచేపలకు కడుపు నింపి ఆకలి తీరుస్తాయి. స్తన్యంతో పనిలేదు. దీన్నే మాత్స్యన్యాయం అంటారు.) (వైఖరీ వాక్కు నోటి నుండే వెలువడినా మనోభావం కళ్లల్లోంచి వెలువడుతుంది.) (మీనరాశిని వ్యతిరేక దిశలో ఉన్న రెండు చేపలచేత సూచిస్తారు. 1.అనిమేషం (తెరచుకోవడం) 2.నిమేషం (మూసుకోవడం) అనే సృష్టి, ప్రళయ లక్షణాలను సూచిస్తాయి.) (అమ్మవారి కుడికన్నును 'ఇ' కారంతోను, ఎడమకన్నును 'ఈ' కారంతోను న్యాసం చేసుకోవాలి)

019. నవచంపకపుష్పాభనాసాదండవిరాజితా

నవ + చంపక + పుష్పాభ + నాసాదండ + విరాజితా = క్రొత్తగా వికసించుచున్న – సంపెంగ – పువ్వును పోలెడి – ముక్కు దూలముతో – ప్రభవించునది (ప్రకాశించునది) అనగా అందముగా నున్నది.

(పంచేంద్రియ మనస్సులతో సంకేతింపబడే (షట్పదం) తుమ్మెద యొక్క స్పర్శ అంటని సంపెంగ పువ్వు వంటి ముక్కును కలిగి సాధకులను ముక్తులుగా చేయునది)

(సూటి ముక్కు నిజాయితీని తెలియపరుస్తుంది. అందుకే ముక్కు సూటి మనిషి అంటారు) (అమ్మవారి దక్షిణ నాసికను 'ఋ' కారంతోను వామ నాసికను 'ౠ' కారంతోను న్యాసం చేసుకోవాలి.

020. తారాకాంతితిరస్కారినాసాభరణభాసురా

తారా + కాంతి + తిరస్కారీ + నాసాభరణ + భాసురా = నక్షత్రముల(కుజ, శుక్ర గ్రహాల) – కాంతిని – తిరస్కరించుచున్న – ముక్కు బులాకీ(అడ్డబాస) చేత – ప్రకాశించునది.

021. కదంబమంజరీక్లప్తకర్ణపూరమనోహరా

కదంబ + మంజరీ + క్లప్త + కర్ణపూర + మనోహరా = కడిమిపూల – గుచ్ఛములచేత – కూర్చబడిన – ముక్కుపుడక – మనస్సును దోచునంత అందముగా నున్నది.

చెట్లలో లక్ష్మీప్రదమైనవి కొన్ని వున్నాయి – వాటిలో రావి (అశ్వత్థ), తులసి (తులసి), కడిమి (కదంబ) మారేడు (బిల్వం) ముఖ్యమైనవి. (అమ్మవారి కుడి చెవిని 'ఉ' కారంతోను, ఎడమ చెవిని 'ఊ' కారంతోను న్యాసం చేయ్యాలి.

022. తాటంకయుగలీభూతతపనోడుపమండలా

తాటంక + యుగలీభూత + తపన + ఉడుప + మండలా = చెవికమ్మలుగా – జంటగా అయిన – సూర్య – చంద్ర – మండలములను గలది.

(రవి, చంద్రమండలాలాను చెవి కమ్మల జతగా కలిగినది)

023. ఓం పద్మరాగశిలాదర్శపరిభావికపోలభూః

పద్మరాగ శిలా + ఆదర్శ + పరిభావి + కపోల + భూః = పద్మరాగమణుల – అద్దమును – పరిహసించు – చెక్కిళ్ల యొక్క – ప్రదేశము గలది.

(అమ్మవారి కుడి కపోలాన్ని మెత్తగా ఉచ్చరింపబడె .(అలు) . కారంతోను ఎడమ కపోలాన్ని అంత మెత్తగానే ఉచ్చరింపబడే .(అలూ).. కారంతోను న్యాసం చెయ్యాలి.

024. నవవిద్రుమబింబశ్రీన్యక్కారిరదనచ్ఛదా

నవ + విద్రుమ + బింబ + శ్రీ + న్యక్కారి + రదనచ్ఛదా = క్రొత్తదైన – పగడములయొక్క – దొండపండు యొక్క – శోభను – తిరస్కరించు – పెదవులు గలది.

(అమ్మవారిపై పెదవిని 'ఏ' కారంతోను క్రింది పెదవిని 'ఐ' కారంతోను న్యాసం చెయ్యాలి)

025. శుద్ధవిద్యాంకురాకారద్విజపంక్తిద్వయోజ్జ్వలా

శుద్ధ విద్యా + అంకుర + ఆకార + ద్విజ + ద్వయ + పంక్తి + ఉజ్జ్వలా = శుద్ధమైన విద్య(బ్రహ్మవిద్య/శ్రీవిద్య) – బీజప్రాయము వలె – ఆకారము గల – రెండు జన్మలు కలిగిన (రెండు పండ్ల (టీత్) యొక్క) – రెండు వరుసలచే – ప్రకాశించునది. (వేద విద్యా వ్యాప్తిని, షోడశీ విద్యావ్యాప్తిని చేయడానికి ఉపయోగించే ద్విజపంక్తి ద్వయాన్ని తన రెండు పలువరసలుగా కలిగినది) అమ్మవారి పై దంత పంక్తిని 'ఓ' కారంతోను, క్రింద దంత పంక్తిని 'ఔ' కారంతోనూ న్యాసం చెయ్యాలి.

026. కర్పూరవీటికామోదసమాకర్షద్దిగంతరా

కర్పూర + వీటికా + ఆమోద + సమాకర్షత్ + దిక్+అంతరా = కర్పూరపు – తాంబూలము యొక్క – సువాసన(పరిమళమును) – చక్కగా గ్రహించుకున్న – దిగంతముల వరకు ఆవరణములు గలది

(అమ్మవారి నాలుక ను 'ం' అనే అనుస్వారం (బిందువు) తో న్యాసం చెయ్యాలి).

027. నిజసల్లాపమాధుర్యవినిర్భర్త్సితకచ్ఛపీ

నిజ + సల్లాప(సం+లాప) + మాధుర్య + వినిర్భర్త్సిత + కచ్ఛపీ = తనయొక్క – సంభాషణయొక్క – తియ్యదనముచేత – విశేషముగా(అధికముగా) అదలింపబడిన(తిరస్కరింపబడిన) – కచ్ఛపీ(అను పేరుగల) వీణ గలది

(సరస్వతీ దేవి కచ్ఛపీ వీణపై వాయించే స్వరాల మాధుర్యాన్ని గూడా మించిన సల్లాప మాధుర్యం గలది) ('కచ్ఛపీ' (తాబేలు) అనేది సరస్వతీ దేవి యొక్క వీణ పేరు. విశ్వావసువు వీణ పేరు 'బృహతి'. నారదుని వీణ పేరు 'మహతి'. తుంబురుని వీణ పేరు 'కళావతి').

028. మందస్మితప్రభాపూరమజ్జత్కామేశమానసా

మందస్మిత + ప్రభాపూర + మజ్జత్ + కామేశ + మానస = చిరునవ్వుయొక్క – నిండిన కాంతి ప్రవాహమునందు – మునకలిడుచున్న – శివునియొక్క – మనస్సు కలిగినది.

(అమ్మవారి చిరునవ్వు అనే కాంతి ప్రవాహంలో మునక లిడుతున్న శివుని మనస్సు కలిగినది)

029. అనాకలితసాదృశ్యచుబుకశ్రీవిరాజితా

అనాకలిత + సాదృశ్య + చిబుక + శ్రీ + విరాజితా = లభ్యము గాని (దొరకని) – పోలిక గల – గడ్డముయొక్క – శోభచేత – ప్రకాశించునది.

(లభ్యము గాని పోలిక గల చుబుకము యొక్క శోభతో విరాజిల్లునది)

030. కామేశబద్ధమాంగల్యసూత్రశోభితకంధరా

కామేశ + బద్ధ + మాంగల్య సూత్ర + శోభితా + కంధరా = పరమశివునిచేత – కట్టబడిన – మంగళ సూత్రముచే – పవిత్ర సౌందర్యముతో ప్రకాశించుచున్న – మెడగలది.

(పరమశివుని చేత కట్టబడిన మంగళసూత్రముచే శోభిల్లు కంఠము కలిగినది)

031. కనకాంగదకేయూరకమనీయభుజాన్వితా

కనక + అంగద + కేయూర + కమనీయ + భుజ + అన్వితా = బంగారు – ఆభరణాలు – వంకీలతో(భుజకీర్తులతో) – అందమైన – బాహువులు – కూడినది(కలది)

(బంగారు అంగద కేయూరములతో రంగారు అందాల భుజములు గలది)

032. రత్నగ్రైవేయచిన్తాకలోలముక్తాఫలాన్వితా

రత్న + గ్రైవేయ + చింతాక + లోల + ముక్తాఫల + అన్వితా = రత్నములచేత – కంఠమునందు ధరించు – చింతాకు అనే ఆభరణముతో – కదలుచున్న – ముత్యాలహారంతో – కూడినది.

(1. రత్నములచే పొదగబడిన చింతాకు పతక, ముత్యాలహారాది కంఠాభరణములతో కూడినది. 2. ధ్యానలక్ష్య శుద్ధిని బట్టి ధ్యానించు వారికి ఆయా ఫలములను ఇచ్చునది)

033. కామేశ్వరప్రేమరత్నమణిప్రతిపణస్తనీ

కామేశ్వర + ప్రేమ + రత్న + మణి + ప్రతి పణ + స్తనీ = కామేశ్వరుని(శివుని) యొక్క – ప్రేమ అనెడి – శ్రేష్టమైన – మణిని పొందుటకై – బదులు ఇచ్చు వస్తువులుగా అయిన – స్తనములు గలది

(1. కామేశ్వరుని యొక్క ప్రేమ అనే శ్రేష్ఠమైన రత్నాన్ని పొందడం కోసమై, అందుకు బదులుగా తన స్తన రత్నాలను ఇచ్చినది. 2. భౌతికమైన స్తన రత్నాలను ఇచ్చి, భౌతికానికి అతీతమైన పరమేశ్వరుని ప్రేమ రత్నాన్ని పొందినది)

034. నాభ్యాలవాలరోమాళిలతాఫలకుచద్వయా

నాభి + ఆలవాల + రోమాళి(రోమ+అళి) + లతా + ఫల + కుచద్వయీ = బొడ్డుఅనెడి – పాదునందలి – నూగారు అనెడు – తీగకు – పండ్లవలె ఒప్పు – స్తనములజంట కలగినది

035. లక్ష్యరోమలతాధారతాసమున్నేయమధ్యమా

లక్ష్య + రోమలతా + ఆధారతా + సమున్నేయ + మధ్యమా = కనబడుచున్న – నూగారుఅనెడు తీగను – అనుసరించి – ఉద్ధరింపబడిన – నడుముగలది

036. స్తనభారదళన్మధ్యపట్టబంధవళిత్రయా

స్తనభార + దళత్ + మధ్య + పట్టి + బంధ + వళిత్రయా = వక్షములబరువుచేత - విరుగుచున్న - నడుమునకు - (కట్టిన) పట్టీలయొక్క - చుట్టు బంధముల వలె కనబడు - మూడు ముడతలు గలది.

037. అరుణారుణకౌసుంభవస్త్రభాస్వత్కటీతటీ

అరుణారుణ + కౌసుంభ + వస్త్ర + భాస్వత్కటీ తటీ = ఉదయ సూర్యుని రంగువలె - కుంకుమ పువ్వు రంగువలె అగుపడు - వస్త్రముతో వున్న - వెలుగొందు కటిప్రదేశము గలది.

038. రత్నకింకిణికారమ్యరశనాదామభూషితా

రత్న + కింకిణికా + రమ్య + రశనా+ధామ + భూషిత = రత్నములతో కూడిన - చిరుగంటలతో - అందమైన - ఒడ్డాణపుత్రాటి చేత - అలంకరింపబడినది.

039. కామేశజ్ఞాతసౌభాగ్యమార్దవోరుద్వయాన్వితా

కామ+ఈశ(కామేశ) + జ్ఞాత + సౌభాగ్య + మార్దవ + ఊరుద్వయ + అన్విత = కామేశ్వరునికి మాత్రమే - తెలిసిన - సౌభాగ్యవంతమైన - మెత్తని(మృదువైన) - తొడల జంటను - కూడినది.

040. మాణిక్యమకుటాకారజానుద్వయవిరాజితా

మాణిక్య + మకుటాకార + జానుద్వయ + విరాజితా = మాణిక్యసంబంధమైన - కిరీటమువంటి ఆకారముతో ఒప్పు - మోకాళ్ళ జంటతో - ప్రకాశించునది.

041. ఇన్ద్రగోపపరిక్షిప్తస్మరతూణాభజంఘికా

ఇంద్రగోప + పరిక్షిప్త + స్మర + తూణ + అభ + జంఘికా = ఆరుద్రపురుగులచేత - చుట్టును పొదగబడిన(తాపబడిన) - మన్మథుని యొక్క - అమ్ములపొదులతో - ఒప్పు - పిక్కలు గలది.

042. గూఢగుల్ఫా

గూఢ + గుల్ఫా = నిండైన - చీలమండలు గలది.

043. కూర్మపృష్ఠజయిష్ణుప్రపదాన్వితా

కూర్మ + పృష్ఠ + జయిష్ణు + ప్రపద + అన్వితా = తాబేలుయొక్క - ఉపరితలం అనగా వీపు భాగపు నునుపును - గెలుచు స్వభావము గల - పాదాగ్రములు (పారాణి పెట్టే పాదాల ఉపరితల భాగాలు) - కూడినది లేదా కలిగినది.

(2. నాలుగు వేదములకు సంబంధించిన మహావాక్యములచే అన్వయింపబడిన పాదాగ్రములు గలది.
3. సంసార సముద్రములో మునుగు మందర పర్వతము వంటి భౌతిక తత్త్వ జీవులను గూడా
- 'ఆది కూర్మమును' మించి ఉద్ధరించి, మొక్షము నిచ్చు సామర్థ్యము గల ప్రముఖ పాదములు గలది.
(మోక్షప్రదమైన అమ్మవారి పాదాలను సూచించే బీజాక్షరం - సౌః)

044. నఖదీధితిసంఛన్ననమజ్జనతమోగుణా

నఖ + దీధిత + సంఛన్న + నమత్ + జన + తమోగుణా = గోళ్ళయొక్క – కాంతులచేత – చక్కగా కప్పివేయబడిన– నమస్కరించుచున్న – జనులయొక్క – అజ్ఞానము గలది.
(తనకు నమస్కరించే జనుల యొక్క "అజ్ఞానము" అను చీకటిని కప్పి వేయగలిగిన లేదా పోగొట్టగలిగిన కాలిగోళ్ళ కాంతులు గలది)

045. పదద్వయప్రభాజాలపరాకృతసరోరుహా

పదద్వయ + ప్రభాజాల + పరాకృత + సరోరుహా = పాదముల జంట యొక్క – కాంతి సముదాయము చేత– తిరస్కరింపబడిన –పద్మములు గలది. (పద్మాల కాంతులను మించిన కాంతులు గల పాదములు కలది)

046. సింజానమణిమంజీరమండితశ్రీపదాంబుజా

సింజాన + మణి మంజీర + మండిత + శ్రీ + పదాంబుజా = ధ్వనిచేయుచున్న – మణులు గల అందెలచేత – అలంకరింపబడిన – శోభగల – పద్మముల వంటి పాదములు గలది.
(2. ముక్తిని, భుక్తిని ప్రసాదించే పాదాలు గలది. 3. శ్రావ్యమైన, శుభకరమైన పద ధ్వనులు (పాదుకా మంత్ర పదములు) గలది. 4. శ్రీదేవిని, భూదేవిని తన పాదాలుగా గలది కాబట్టి భాగ్యలక్ష్మిని, రాజ్యలక్ష్మిని ప్రసాదించే పాదాలు గలది)

047. మరాలీమందగమనా

మరాలీమందగమన = ఉచ్ఛ్వాస నిశ్వాసాల ప్రక్రియ (ఆడహంస మందగమనంలా సాగాలి)
(1. ఆడహంసనడకలవలె నుండు నిదానమైన నడక గలది. 2. ఆడహంస నడకవలెనుండు నిదానమైన శ్వాస ద్వారా లక్ష్యమును చేర్చగలది. 3. ఆడహంస నడకవలె ఉండు నిదానమైన శ్వాసప్రక్రియ ద్వారా ఆయుర్దాయమును పెంచునది)



048. మహాలావణ్యశేవధిః

మహాలావణ్య + శేవధి = అతిశయించిన అందమునకు – గని లేదా నిధి

049. సర్వారుణా

సర్వ+అరుణా(సర్వారుణా) = సర్వము అరుణ వర్ణంగా భాసించునది.
(2. అనురాగపు ముద్ద. 3. చైతన్య రాశి)

050. అనవద్యాంగీ

అనవద్య+అంగీ(అనవద్యాంగి) = నిందింపబడని అనగా వంక పెట్టుటకు వీలులేని అవయవములు గలది.

051. సర్వాభరణభూషితా

సర్వ + ఆభరణ + భూషితా = సమస్తమైన – నగలచేత – అలంకరింపబడినది.
(2. సర్వజగత్తును ఆభరణముగా గలిగినది)

(ముత్యం చంద్రునికి సంబంధించినది. ఇది చంద్రనాడి అయిన ఇడానాడిని సూచించేది. పగడం కుజగ్రహానికి సంబంధించినది. ఇది రక్తాన్ని, ఉష్ణాన్ని అభయా న్ని సూచిస్తుంది. వజ్రం శుక్రగ్రహానికి సంబంధించినది. ఇది ప్రకాశ వికాసాన్ని, ప్రమోద ప్రసారాన్ని 'వరద' ముద్రను సూచిస్తుంది.)

052. శివకామేశ్వరాంకస్థా

శివ + కామ + ఈశ్వర + అంక + స్థా = శివస్వరూపుడు - కామస్వరూపుడు అగు - శంకరునియొక్క - (ఎడమ)తొడయందు - అశీనయై ఉన్నది.

(2. ఒకటి నుండి తొమ్మిది వరకు జరిగే సంఖ్యాత్మక సృష్టిగా స్థాపించబడినది. 3. 'బిందు' పరిమాణంనుండి 'బ్రహ్మాండ పరిమాణం' దాకా జరిగే ప్రాదేశాత్మక సృష్టిగా స్థాపింపబడినది. 4. 'అతిస్వల్పం' నుండి 'అత్యధికం' వరకు మన చిత్తంలో ఇమిడి స్థాపింపబడునది.
5. ఈ విశాల విశ్వమంతా తన నిలయంగా గలది)



053. శివా

శివా = వ్యక్తమైన శివుని రూపము

(1. శివస్వరూపిణీ. 2. శుభగుణ స్వరూపిణీ. 3. ముక్తి స్వరూపిణీ)

054. స్వాధీనవల్లభా

స్వ+ఆధీన + వల్లభా = తనకులోబడిన - భర్తగలది.

(2. ఇతర స్త్రీలకు కూడా వారి భర్తలను వారికి స్వాధీనము చేయునది)

055.సుమేరుశృంగమధ్యస్థా

సుమేరు + శృంగ + మధ్యస్థా = మేరు పర్వతము యొక్క - శిఖరము యొక్క - మధ్యప్రదేశమునందు ఉన్నది.

(2. శ్రీ చక్రంలోని బిందు స్థానంలో ఉండునది. 3. పాలపుంత ఉత్తర కొనవద్ద వుండునది. 3. సహస్రార కమల మధ్య స్థానంలో ఉండునది)

056. శ్రీమన్నగరనాయికా

శ్రీమత్ + నగరనాయికా = శుభప్రదమైన ఐశ్వర్యములతో కూడిన - నగరమునకు (శ్రీచక్రమే శ్రీమన్నగరం) అధిష్ఠాత్రి(అనగా ప్రభువురాలు)

057. చింతామణిగృహాంతస్థా

చింతామణి + గృహ+అంతః+స్థా = చింతామణులచేత నిర్మింపబడిన - గృహముయొక్క లోపల వున్నది.

058. పంచబ్రహ్మాసనస్థితా

పంచ + బ్రహ్మ + ఆసన + స్థితా = ఐదుగురు - బ్రహ్మలచే (నిర్మింపబడిన) - (మంచమువంటి) ఆసనమునందు - ఉన్నది.

059. మహాపద్మాటవీసంస్థా

మహత్ + పద్మ + అటవీ + సంస్థా = మహిమగల లేదా గొప్పదైన - పద్మములు గల - అడవియందు - చక్కగా ఉన్నది

(1. మహిమగల షట్చక్ర పద్మాటవి యందు ఉండునది. 2. మహా పద్మమైన సహస్రారము నందు ఉండునది.)

060. కదంబవనవాసినీ

కదంబ + వన + వాసినీ = కడిమి చెట్ల యొక్క - తోటయందు - వసించునది

061. సుధాసాగరమధ్యస్థా

సుధా + సాగర + మధ్యస్థా = అమృతము వంటి - ముద్రలను - తనయందు గలది

(సుధాసాగరం లేదా సుమేరు శృంగ మధ్యము లేదా శ్రీచక్రము లోని కేంద్రబిందువు సూచించే సహస్రార కమల మధ్యమున ఉండునది)

062. కామాక్షీ

కామ + అక్షి = అందమైన - కన్నులు గలది

(2. కామేశ్వరుని తన కన్నులుగా గలది. 3. మన్మథుని తన కన్నులుగా గలది. 4. సృష్టిగా తాను మారవలెననే నిండు కోరికతో వుండే శివుని వ్యక్త స్వరూపము. 5. లక్ష్మీ సరస్వతులను తన కన్నులుగా గలది. 6. కాంచీపుర పీఠాధిదేవత)

063. కామదాయినీ

కామ + దాయినీ = కోరికలను - ఇచ్చునది(నెఱవేర్చునది)

(కామములు అంటే కోరికలు 1.భక్తుల కోరికలను నెఱవేర్చునది. కామ అంటే కామేశ్వరుడు 2. కామేశ్వరుని ఇచ్చునది. అనగా శివుని ప్రాపు కలుగజేయునది. దాయము అంటే ఆస్తి 3. కామేశ్వరునే తన (దాయము) ఆస్తిగా గలది.)

064. దేవర్షిగణసంఘాతస్తూయమానాత్మవైభవా

దేవ + ఋషి + గణ + సంఘాత + స్తూయమాన + ఆత్మ + వైభవా = దేవతలయొక్క - ఋషులయొక్క - గణదేవతలయొక్క - సముదాయముచేత - స్తోత్రము చేయబడుచున్న - తనయొక్క - గొప్పతనము గలది.

(16 అచ్చుల్ని దేవ గణం అని, 34 హల్లుల్ని ఋషిగణం అని ప్రత్యేకంగా 'క్ష' కారాన్ని సంఘాత అక్షరంగాను సంకేతిస్తే ఈ దేవ, ఋషి, సంఘాత పదాలు సూచించే 50 అక్షరాల వివిధ కూర్పులతో స్తుతింపబడు వైభవము గలది)

065. భండాసురవధోద్యుక్తశక్తిసేనాసమన్వితా

భండ+అసుర + వధ + ఉద్యుక్త + శక్తి + సేనా+ సం(సమ్యక్)+అన్విత = భండుడు అను రాక్షసుని - సంహరించుట యందు - ప్రయత్నించు - స్త్రీదేవతల - సేనలతో - చక్కగా కూడియున్నది.

(అజ్ఞానానికి మూలకారణము; మద, అహంకారాల స్వరూపము అయిన భండాసురుని వధించడానికి జ్ఞాన, సంపర్క భావాలకు ప్రతీకమైన శక్తి సేనలతో సన్నద్ధురాలైన జ్ఞాన చైతన్య చిద్రూపిణి)

066. సంపత్కరీసమారూఢసింధురవ్రజసేవితా

సంపత్కరీ + సమారూఢ + సింధుర వ్రజ + సేవితా = సంపత్కరీదేవిచేత – చక్కగా అధిరోహింపబడిన – ఏనుగుల సముదాయముచేత – సేవింపబడినది.

(1. సంపత్కరీదేవి ఎక్కిన ఏనుగుల సముదాయముచే సేవింపబడేది. 2. చిత్తవృత్తులుఅనే ఏనుగులను అదుపులో పెట్టే జ్ఞానసముపార్జనకు దారితీసే వాటిచే సేవింపబడేది. 3. అసలైన సంపదను ప్రసాదించే వారిచే సేవింపబడేది)

067. అశ్వారూఢాధిష్ఠితాశ్వకోటికోటిభిరావృతా

అశ్వారూఢా + అధిష్ఠిత + అశ్వ + కోటి కోటి భిః + ఆవృత = అశ్వారూఢ అనే దేవిచేత – ఎక్కబడిన – గుఱ్ఱములయొక్క – కోటానుకోట్లచే – చుట్టుకొనబడినది (ఆవరింపబడినది).

(2. ఇంద్రియాలను అదుపులోపెట్టి, శాశ్వత జ్ఞాన సముపార్జనకు దారితీయించగల వాటిచే సేవింపబడునది.)

068. చక్రరాజరథారూఢసర్వాయుధపరిష్కృతా

చక్రరాజ + రథ + ఆరూఢ + సర్వాయుధ + పరిష్కృత = చక్రరాజముఅను పేరుగల – రథమునందు – అధిష్ఠించిన(ఉంచబడిన) – సమస్తమైన ఆయుధములచే – అలంకరింపబడినది.

(1. శ్రీచక్రరాజ రథము నందు ఉంచబడిన ఆయుధాలచే అలంకరింపబడినది. 2. శ్రీచక్రములో ఆత్మజ్ఞాన సాధనా సంపత్తితో అలంకరింపబడినది. 3. సూర్యుణ్ణే ఇరుసుగా గలిగి, ఖగోళంలో అలంకరింపబడిన సూర్య కుటుంబమనే ఏక చక్రమును అధిరోహించి వుండునది.

069. గేయచక్రరథారూఢమంత్రిణీపరిసేవితా

గేయ చక్ర + రథ + ఆరూఢ + మంత్రిణీ + పరిసేవితా = గేయచక్రమను పేరుగల – రథమును – అధిష్ఠించిన – మంత్రిణిచే – అన్నివైపులనుండి సేవింపబడునది.

070. కిరిచక్రరథారూఢదణ్డనాథాపురస్కృతా

కిరిచక్ర + రథ + ఆరూఢ + దండనాథా + పురస్కృతా = కిరిచక్రమను పేరుగల – రథమును – ఎక్కిన – దండముచేతియందు ఎల్లప్పుడూ వుండు దేవిచేత – ముందు ఉండి సేవింపబడునది.

(1. వరాహములచే లాగబడు చక్రములు గల రథము నెక్కిన వారాహి అను పేరు గల దండనాథచే సేవింబడునది. 2. అవసరమునకై పోరాడుటకు సిద్ధమగుదేవతచే సేవింపబడునది.

071. జ్వాలామాలినికాక్షిప్తవహ్నిప్రాకారమధ్యగా

జ్వాలా మాలినికా + అక్షిప్త + వహ్నిప్రాకార + మధ్యగా = జ్వాలా మాలినీ అను పేరుగల నిత్యాదేవత చేత – వెదజల్లబడి నిర్మింపబడిన – అగ్నిప్రాకారము యొక్క – మధ్య నున్నది.

(2. మనలో 'నేను' 'తాను' పదాలతో చెప్పబడే ఆత్మ స్థానంలో వుండేది. 3. ఉచ్ఛ్వాస, నిశ్వాసాలు మనలో ఎక్కడలీనమై, ఎక్కడ నుండి ప్రారంభింపబడతాయో అక్కడ వుండునది.)

072. భండసైన్యవధోద్యుక్తశక్తివిక్రమహర్షితా

భండసైన్య + వధోద్యుక్త + శక్తి విక్రమహర్షితా = భండాసురుణ్ణి, అతని సైన్యాన్ని - సంహరించడానికి సిద్ధమై ఉద్యుక్తమైన - తన శక్తి సైన్యాల విక్రమాన్ని చూచి అనందించినది.

(2. అజ్ఞానాన్ని నిర్మూలించి ఆత్మజ్ఞానాన్ని కలగ చెయ్యడం కోసం మనలో పనిచేసే జ్ఞాన సంపర్క భావాలను చూసి ఆనందించేది.)

073. నిత్యాపరాక్రమాటోపనిరీక్షణసముత్సుకా

నిత్యా + పరాక్రమ+ఆటోప + సముత్సుకా = నిత్యాదేవతల యొక్క – పరులను ఆక్రమించుకోగల శక్తి సామర్థ్య, ఉత్సాహాలను చూసి - చక్కగా సంతోషించినది.

074. భణ్డపుత్రవధోద్యుక్తబాలావిక్రమనన్దితా

భండపుత్ర + వధ+ఉద్యుక్త + బాలా + విక్రమ + నందితా = భండాసురుని పుత్రులను - సంహరించుటకు సంసిద్ధురాలైన - బాలాదేవియొక్క - విక్రమమునకు - సంతసించిది.

(2. మనలో భ్రమలను పుట్టించి మనలను వంచించే అసురీ శక్తులను నిర్మూలించి మనలను కాపాడే బాలా త్రిపురసుందరీ విక్రమానికి సంతసించు జగన్మాత)

075. మంత్రిణ్యంబావిరచితవిషంగవధతోషితా

మంత్రిణ్యంబా + విరచిత + విషంగ వధ + తోషితా = మంత్రిణీ దేవి చేత - చేయబడిన - విషంగవధను(విని) - సంతసించినది.

(2. మనలో వికృత భావాలను రెచ్చగొట్టే అసురీ గుణ సంకేతుడైన విషంగుణ్ణి వధించే మంత్రిణి అయిన శ్యామలాదేవిని చూసి సంతోషించునది)

076. విశుక్రప్రాణహరణవారాహీవీర్యనన్దితా

విశుక్రప్రాణహరణ + వారాహీ + వీర్య + నందితా = విశుక్రుని ప్రాణాలను హరించిన అనగా చంపిన - వారాహీదేవియొక్క - పరాక్రమానికి - సంతోషించినది.

(2. శుక్ర వికార అసురీగుణాన్ని యోగదండం పట్టి యోగ మార్గం ద్వారా అరికట్టే దండనాథ అయిన వారాహీదేవి పరాక్రమానికి సంతోషించునది.

077. కామేశ్వరముఖాలోకకల్పితశ్రీగణేశ్వరా

కామేశ్వర + ముఖాలోక + కల్పిత + శ్రీ గణేశ్వరా = కామేశ్వరుని యొక్క ముఖమును చూచినంత మాత్రమున కల్పింపబడిన - గణపతిని గలది.

(2. కామేశ్వరుడు అమ్మవారి ముఖమును చూచుటతోడనే పుట్టిన గణపతి గలది)

078. మహాగణేశనిర్భిన్నవిఘ్నయంత్రప్రహర్షితా

మహాగణేశ + నిర్భిన్న + విఘ్నయంత్ర + ప్రహర్షితా = మహా గణపతిచేత - నశింపచేయబడిన - జయ విఘ్నయంత్రమునకు - మిక్కిలి సంతోషించినది.

(విశుక్రుడు ప్రయోగించిన జయ విఘ్న యంత్రాన్ని గణేశుడు నశింప జేసినందుకు మిక్కిలి సంతోషించినది).

079. భండాసురేంద్రనిర్ముక్తశ స్త్రప్రత్యస్త్రవర్షిణీ

భండాసురేంద్ర + నిర్ముక్త + శస్త్ర + ప్రత్యస్త్ర + వర్షిణీ = రాక్షసరాజైన భండాసురునిచేత - ప్రయోగింపబడిన - శస్త్రములకు - విరుగుడు అస్త్రములను కురిపించినది.

(2. దుస్సంకల్పములు అనే అసురాస్త్ర, శస్త్రాలను మూలంలోనే వికల్పం చేయునది) (చేత్తో పట్టుకుని ప్రయోగించే దాన్ని శస్త్రం అని మంత్రయుక్తంగా ప్రయోగించే సూక్ష్మమైన దానిని అస్త్రం అని అంటారు)

080. కరాంగుళినఖోత్పన్ననారాయణదశాకృతిః

కరాంగుళి + నఖోత్పన్న నారాయణ + దశాకృతిః = చేతివ్రేళ్ళ - గోళ్ళనుండి పుట్టిన - విష్ణుమూర్తి యొక్క - దశావతారములు గలది.

(2. రెండు చేతుల వ్రేళ్ళ నుండి - అటు జీవుని పరముగాను, ఇటు దేవుని పరము గాను నారాయణుని దశా (అవస్థల) కృతుల (కృత్యముల) పుట్టుక కలిగినది.

081. మహాపాశుపతాస్త్రాగ్నినిర్దగ్ధాసురసైనికా

మహాపాశుపత + అస్త్ర + అగ్ని + నిర్దగ్ధ + అసుర సైనికా = మహాపాశుపతము అను - అస్త్రముయొక్క - అగ్నిచేత - నిశ్శేసంగా దహింపబడిన - రాక్షస సైన్యము గలది.

(2. అజ్ఞాన అసురీ భావాలను ఒకే ఒక అద్వితీయమైన సంకల్ప శక్తితో అంతం చేసినది.)

(పాశుపతాస్త్రాలు రెండు విధాలు. శివుడిది పాశుపతం (బాంబులాంటిది) సదాశివుడుది మహాపాశుపతం (హైడ్రోజన్ బాంబు లాంటిది)

082. కామేశ్వరాస్త్రనిర్దగ్ధసభండాసురశూన్యకా

కామేశ్వరాస్త్ర + నిర్దగ్ధ + సభండాసుర శూన్యకా = కామేశ్వరాస్త్ర ప్రయోగముతో - నిశ్శేషంగా దహింపబడిన - భండాసురునితో కూడిన శూన్యక నగరము గలది.

(2. స్వచ్ఛమైన ప్రేమామృతంలో, నిర్మలమైన జ్ఞానాగ్నిలో లీనమైన అహంకార, అజ్ఞాన స్థావరం కలిగినది.

083. బ్రహ్మోపేంద్రమహేంద్రాదిదేవసంస్తుతవైభవా

బ్రహ్మ+ఉపేంద్ర, మహేంద్రాది + దేవ + సంస్తుత + వైభవా = బ్రహ్మ, విష్ణువు, ఇంద్రుడు మొదలైన - దేవతలచేత - స్తుతింపబడిన - పరాక్రమ వైభవం గలది.

084. హరనేత్రాగ్నిసందగ్ధకామసంజీవనౌషధిః

హర + నేత్రాగ్ని + సందగ్ధ + కామ + సంజీవన + ఔషధిః = శివునియొక్క - లలాట నేత్రాగ్నికి(మూడవ కంటికి) నిశ్శేషంగా దహింపబడిన - మన్మథునికి - సంజీవనము వంటి - మందువలె పనిచేయునది అనగా పునర్జీవనమును ప్రసాదించునది.

(2. హరుని ఆగ్రహంతో అంతమైన సృష్టికార్యానికి పునర్జీవనాన్ని అనుగ్రహించినది.
3. హరుని వల్ల కామదహనం జరిగితే ప్రేమౌషధంతో ఉపశమనాన్ని కలుగజేయునది.
4. కామ ప్రకోపాన్ని తొలగించి, ప్రేమ ప్రమోదాన్ని కలుగజేయునది)

085. శ్రీమద్వాగ్భవకూటైకస్వరూపముఖపంకజా

శ్రీమత్ + వాగ్భవ + కూట + ఏక + స్వరూప + ముఖపంకజా = మంగళకరమైన (మహిమాన్వితమైన) – వాగ్భవము అను పేరుగల – అక్షర సముదాయమే – ముఖ్యమైన – స్వరూపముగాగల – పద్మము వంటి ముఖము గలది.

(2. వాగ్వైభవ సంపన్నతను, విద్యా సముపార్జనను, శుభకరమైన మోక్షప్రాప్తిని సూచించు వాగ్భవ కూట మను సూక్ష్మ రూపమునందు ముఖముగా కలిగినది.)

(అమ్మవారి స్వరూపాన్ని 1.స్థూలరూపం (భౌతికమైన అవయవాలతో కూడిన అమ్మవారి దేహం), 2.సూక్ష్మరూపం (పంచదశీ మంత్రాక్షరాలచే సూచింపబడేది – క ఏ ఈ ల హ్రీం (మొదటి కూటము / వాగ్భవ కూటము / కాది కూటము – ఈ కూటములో అమ్మవారి కంఠము, పెదవులు, కన్నులు, చెవులు వీటితో కూడి వాక్కులను కలిగించే ముఖాన్ని సూచిస్తుంది) – హ స క హ ల హ్రీం (మధ్య కూటము/హాది కూటము/ కామరాజు కూటము) – స క ల హ్రీం (మూడవ కూటము / శక్తి కూటము), 3.సూక్ష్మతరరూపం (కామకళాక్షరాలచే సూచింపబడేది) 4.సూక్ష్మతమ రూపం (కుండలినీ రూపం)

(పృథివి, అంతరిక్షము, వెలుగుల లోకము, దిక్కులు, అవాంతర దిక్కులు ఈ ఐదు లోక పాంక్తాన్ని; అగ్ని, వాయువు, ఆదిత్యుడు, చంద్రుడు, నక్షత్రాలు ఇవి దేవతా పాంక్తాన్ని; జలములు, ఓషధులు, వనస్పతులు, ఆకాశము, ఆత్మ – భూపాంక్తాన్ని తెలియజేస్తాయి. ఇవి ఆదిభౌతికమైన (బాహ్య పాంక్తత్రయం. (పాంక్తం అంటే ఐదు) (ప్రాణము, అపానము, వ్యానము, ఉదానము, సమానము ఇవి వాయుపాంక్తాన్ని; నేత్రము, శ్రోత్రము, మనస్సు, వాక్కు, శరీరం ఇవి ఇంద్రియ పాంక్తం; చర్మము, మాంసము, స్నావ, అస్థి, మజ్జా ధాతుపాంక్తం – ఇవి ఆధ్యాత్మిక పాంక్తత్రయం.)

086. కంఠాధఃకటిపర్యంతమధ్యకూటస్వరూపిణీ

కంఠ + అధః + కటి + పర్యంత + మధ్యకూట స్వరూపిణీ = కంఠముయొక్క – క్రిందనుండి – నడుము లేదా నాభి ప్రదేశము – వఱకు గల శరీరమును(దేహమును) (పంచదశీ మంత్రములోని) – మధ్యకూట స్వరూపముగా గలది.

(2. కామరాజైన కామేశ్వరునికి స్థానమైన లేదా ఆపేక్ష అనురాగాలకు కేంద్రమైన హృదయస్థానం వుండే కంఠం, కటి ప్రదేశ మధ్య భాగాన్ని మధ్యకూట స్వరూపంగా గలది.)

087. శక్తికూటైకతాపన్నకట్యధోభాగధారిణీ

శక్తికూట + ఏకతా + ఆపన్న + కటి + అధోభాగ + ధారిణీ = శక్తికూటముతో – సామ్యమును – పొందిన – నడుముయొక్క – క్రిందిప్రదేశమును – ధరించినది.

(సృజనాత్మక శక్తులు గల నడుము క్రింది భాగమును శక్తి కూటముగా గలది)

(ఇంతవరకు చెప్పిన ఈ మూడు కూటములు వరుసగా సువర్లోక, భువర్లోక, భూలోకాల తోను, దేవలోక, మర్త్యలోక, పాతాళ లోకాల తోను సమన్వయ పరచుకొన వచ్చును) (ఊర్ధ్వ త్రికం వాగ్భవ కూటాన్ని, అధోత్రికం శక్తి కూటాన్ని అనాహత కేంద్రంతో మధ్య వుండే భాగాన్ని కామరాజ కూటాన్ని సూచిస్తాయి.)

088. మూలమంత్రాత్మికా

మూలమంత్ర + ఆత్మికా = మూలమంత్రమును(పంచదశాక్షరీ మంత్రమును) - ఆత్మస్వరూపముగా కలది.

(మూలమంత్రమైన పంచదశాక్షరీ మంత్రమే ఆత్మస్వరూపముగా గలది)

(అమ్మవారు సృష్టి స్వరూపిణిగా 5×3=15 అక్షరాలతో సంకేతింపబడే మంత్రమే పంచదశాక్షరీ మంత్రం)

089. మూలకూటత్రయకళేబరా

మూల + కూటత్రయ + కళేబరా = మూలమంత్రముయొక్క - కూటత్రయమును - తన శరీరముగా గలది

(మూలకూట త్రయం అంటే పంచదశాక్షరీ మంత్రం యొక్క మూడు కూటాలు)

(ఇంతకు పూర్వ చెప్పిన మూలమంత్రం ఆత్మగాను ఇప్పుడు చెప్పిన మూలకూట త్రయాన్ని శరీరం (కళేబరం) గాను భావించవచ్చు)

090. కులామృతైకరసికా

కుల + అమృత + ఏకరసికా = కులమునకు సంబంధించిన - అమృతమునందు - మిక్కిలి ఆసక్తి కలది.

(1. సహస్రార పద్మంలోని చంద్రమండలం స్రవించే అమృతమునందు ఆసక్తి కలిగినది. 2. కులాచారాన్ని బట్టి నాలుగు వర్ణాల వాళ్లు సమర్పించే అర్చనా మృతాల యందు ఆసక్తి కలిగినది. 3. అమృతత్వాన్ని పొందే కులమార్గమునందు ఆసక్తి గలిగినది. 4. కులములందలి కీలక జీవలక్షణాన్ని కొనసాగించడంలో ఆసక్తి గలిగినది)

(సంప్రదాయాన్ని అనుసరించి నాలుగు వర్ణాలవారు పాలను, నెయ్యిని, తేనెను, చెఱకు కల్లును తర్పణ హోమాదుల్లో అర్చనామృతాలుగా ఉపయోగిస్తారు)

091. కులసంకేతపాలినీ

కుల + సంకేత + పాలినీ = కులసంబంధమైన - ఏర్పాటులను - పాటించునది

(2. కుల ధర్మాలను, వర్ణ ధర్మాలను, ఆశ్రమ ధర్మాలను, వంశ ధర్మాలను వారి వారి కులాలను బట్టి ఆచరించునట్లుగా పరిపాలించునది. 3. కులవిద్య (కౌలవిద్య) కు సంబంధించిన రహస్యములను రక్షించునది. కులసంబంధమైన వృత్తి, ప్రవృత్తి రహస్యాలు సమసి పోకుండా తరతరాలుగా వచ్చునట్లు కాపాడునది)

092. కులాంగనా

కుల + అంగనా = కులసంబంధమైన - స్త్రీ (కులస్త్రీవలె గోప్యముగా పవిత్రముగా నుండునది.

(2. వివిధ కులములకు, జాతులకు చెందిన స్త్రీలయందు ప్రకృతి రూపముగా నున్న పరదేవత. 3. ప్రతికులంలోను కనబడకుండా అంగభూతంగా వుంటూ కులస్త్రీ వలె అన్ని పనులూ నిర్వర్తించేది.)

(కులాంగనా అంటే కులము, వంశము, శీలము, మానము, మర్యాద, పాతివ్రత్యముల యందు సత్ప్రవర్తనా స్వభావాదులు గలిగిన స్త్రీ అని అర్థం)

093. కులాంతస్థా

కుల+అంతః+స్థా = కులముయొక్క మధ్యమందు ఉన్నది.

(1. కుల విద్యయందు తెలియబడునది. 2. సకల ప్రదేశములందు పూజింప బడునది. 3. మూలాధార చక్రమందు అంతస్థములను తెలుపు అక్షరములచే ధ్యానింపబడునది. 4. కులం అంతం కాకుండా సంతానాన్ని ప్రసాదించి వంశవృక్షానికి లోపల తల్లివేరు వలె అక్షం లాగా వుండి, కులస్థాపనకు దోహదపడునది)

094. కౌలినీ

కౌలిని = కులాకులముల(కుల(మూలాధారం)+అకుల(సహస్రారం) మధ్య సంబంధమును కలిగినది.

(1. శివశక్తుల సామరస్యాన్ని, సమన్వయాన్ని తెలిపే కులవిద్యకు అధిష్ఠాత్రి. 2. కౌలాచారులు కొలిచే శక్తి దేవత. 3. కులదేవతల రూపంలో ఆరాధింపబడునది)

(అమ్మవారి ఉపాసన నాలుగు విధాలు – 1.సమయాచారము, 2.కౌలాచారము. 3. దక్షిణా చారము, 4.వామాచారము.)



095. కులయోగినీ

కులయోగినీ = కుండలినీ యోగదేవతా స్వరూపిణి

096. అకులా

అకులా = అకులా స్వరూపురాలు (కులములేనిది)

(1.మూలాధార చక్రం వద్ద అనగా సుషుమ్నానాడికి దిగువ కొనవద్ద వుండే శక్తిని కులదేవత అని సహస్రారం వద్ద అనగా సుషుమ్నానాడికి ఎగువ కొనవద్ద శివునిలో అంతర్లీనమై వుండే శక్తిని అకులా దేవత అని అంటారు. 2. కుల శబ్దార్థము లేవీ వర్తించని, కులాతీతంగా పనిచేసే శక్తి దేవత. వైవిధ్యంగా, విశ్లేషణాత్మకంగా వుండే సృష్టిరూపంగా, విశ్వశక్తిగా పనిచేయు ప్రాణదేవత. 3. అన్ని కులములను ఒకే దృష్టితో చూచునది. "అ" తో ప్రారంభమగు అక్షరకుల దేవత. 5. "అక్షరాణాం 'అ' కారోస్మి" అనుదానిని బట్టి 'అ' చేత సంకేతుడగు పరమేశ్వరుని కులమునకు చెందినది.)

097. సమయాంతస్థా

సమయాంతస్థా = సమయాచార అంతర్వర్తిని

(1.సమయాచార పద్ధతిలో అంతస్సూత్రంగా ఆరాధింపబడే అమ్మవారు. 2. మనలోనే ఉండి అవసరమైన సమయాల్లో మనచేత కావల్సిన పనులు చేయించేది.)

(శివునితో 5 విషయాల పరంగా అమ్మవారు సమంగా వ్యవహరింపబడుతుంది. కాబట్టి అమ్మవారిని సమయా అన్నారు. 1. అధిష్ఠాన సామ్యము: శ్రీ చక్రంలో ఇద్దరూ వుండి పూజలు పొందబడటం. 2. అనుష్ఠాన సామ్యం: సృష్టి, స్థితి, లయ తిరోధాన, అనుగ్రహాలనే పంచ కృత్యాలలో సామ్యం. 3. అవస్థా సామ్యం: నర్తకాది విషయంలో సామ్య. 4.నామ సామ్యం: శివ – శివా, భైరవ – భైరవీ మొదలైన పేర్లలో సామ్యం. 5. రూప సామ్యం: ఇద్దరూ రూపవంతులు, అరుణవర్ణం, తలపై నెలవంక, మూడు కన్నులు, మొదలైనవాటితో రూప సామ్యం)

098. సమయాచారతత్పరా

సమయాచార + తత్పరా = సమయ అనే ఆచారమునందు - ఆసక్తి కలది.
(సమయాచారమునందు, సమయాచారాన్ని పాటించే వారి యందు ఎక్కువ ఆదరాన్ని చూపించునది)

099. మూలాధారైకనిలయా

మూలాధార + ఏక + నిలయా = మూలాధార చక్రమే - ముఖ్యమైన నివాసముగా గలది.
(మన శరీరంలో వెన్నెముక క్రింద కొసకు అడుగున వుండే చక్రాన్ని మూలాధారం అంటారు. దీనినే కులకుండం అంటారు.)

100. బ్రహ్మగ్రన్థివిభేదినీ

బ్రహ్మగ్రంథి + విభేదిని = బ్రహ్మగ్రంథిని - విడగొట్టునది
(1.భౌతికమైన జగత్తే తప్ప ఇతరమేమీలేదనే అజ్ఞానానికి సంబంధించిన బ్రహ్మగ్రంథి అనే ముడిని ఛేదించునది.
2. మనలో అజ్ఞాత పాతాళ శక్తులుగా పనిచేసే అసంకల్పిత ప్రతీకార చర్యలను ప్రేరేపించునది.)

101. మణిపూరాంతరుదితా

మణిపూర + అంతః + ఉదితా = మణిపూర చక్రముయొక్క – లోపలినుండి – ఉదయించినది (ప్రకటమగునది).

102. విష్ణుగ్రన్థివిభేదినీ

విష్ణు గ్రంథి + విభేదినీ = విష్ణు గ్రంథిని - విడగొట్టునది.
(2.మాయను పోగొట్టునది. 3. ఉత్సాహస్థితిలో నుంచునది)

103. ఆజ్ఞాచక్రాంతరాళస్థా

ఆజ్ఞ+చక్ర + అంతరాళ + స్థా = ఆజ్ఞాచక్రముయొక్క - మధ్యలో - ఉండునది.

104. రుద్రగ్రంథివిభేదినీ

రుద్రగ్రంథి + విభేదినీ = రుద్రగంథిని - విడగొట్టునది.
(2.తెలివిని జ్ఞానముగా మార్చునది. 3.హృదయ గ్రంథులను విడగొట్టునది. 4.సర్వసంశయ మోక్షసిద్ధిని కలుగజేయునది. 5.సర్వశాస్త్ర, సర్వలోక, సర్వజ్ఞాన సమన్వయ కారిణి. 6.త్రినేత్రత్వ ఫలదాయిని.)

105. సహస్రారాంబుజారూఢా

సహస్రార + అంబుజా + ఆరూఢా = వెయ్యిదళములుగల – పద్మమును – అధిష్ఠించియున్నది.
(2.సదాశివ ప్రజ్ఞతో తన శక్తిని చేర్చినది)

106. సుధాసారాభివర్షిణీ

సుధా + ఆసార + అభివర్షిణీ = అమృతముయొక్క – ధారాపాత వర్షమును – కురిపించునది
(అమృతాన్ని ధారా వర్షంగా కురిపించునది)

107. తటిల్లతాసమరుచి

తటిత్+లతా + సమ + రుచిః = మెఱపుతీగతో – సమానమగు – కాంతిగలది.

108. షట్చక్రోపరిసంస్థితా

షట్ + చక్ర + ఉపరి + సంస్థితా = ఆరు విధములైన – మూలాధారాది చక్రములయొక్క – పైభాగమందు – చక్కగా నున్నది.

109. మహాసక్తి

మహా + ఆసక్తిః = బ్రహ్మమునందు – ఆసక్తి గలది

(2. బ్రహ్మముతో అభేదమైనది. 3. మహాద్భుతమైన ప్రపంచములో విడదీయ లేని సంబంధము గలది. 4. వాగ్దేవితో విడదీయలేని సంబంధము గలది. 5. అన్ని శక్తులకు మూలకారణమైన శక్తి. 6. అన్ని శక్తులు తన అంశములుగా గల మహాశక్తి. 7. సుషుమ్నానాడిచే సూసింపబడు అగ్నితత్త్వ సరస్వతితో విడదీయలేని సంబంధము గలది.)

110. కుండలినీ

కుండలినీ = పాామువంటి ఆకారము గలది (2.వాగ్భవ బీజ స్వరూపురాలు)

111. బిసతంతుతనీయసీ

బిసతంతు + తనీయసీ = తామరకాడలోని ప్రోగువలె – సన్నని స్వరూపము గలది

(2.సూర్య కిరణం వలె, నివ్వరి ధాన్యపు అంకురము వలె, పీల్చ బడిన సూక్ష్మ వెలుగు వలె వుండునది. 3. బ్రహ్మ సూత్రాల్లో సూక్ష్మంగా ప్రతిపాదింప బడేది. 4.బ్రహ్మ సృష్టిలో సూత్రప్రాయంగా, సూక్ష్మంగా వుండేది.)

112. భవానీ

భవానీ = భవుని భార్య

(2,రుద్రుని జీవింప జేసినది. 3.సంసారమును జీవింప జేయునది. 4.మన్మథుని జీవింప జేసినది. 5.జల రూపుడైన భవుని జీవింప జేసినది. 6.పుట్టుకకు కారణ భూతురాలు. 7.స్థానేశ్వర క్షేత్ర పీఠాధిదేవత)

113. భావనాగమ్యా

భావనా + గమ్యా + అగమ్యా = భావన చేత – పొందదగినది -- పొంద శక్యము గానిది

(మొత్తంమీద ఈ నామానికి 5 రకాల భావనల ద్వారా పొందదగినది, పొందశక్యముగానిది. 1.శబ్ద భావనాగమ్యా. 2.అర్ధ భావనాగమ్యా. 3.స్థూల భావనాగమ్యా. 4.సూక్ష్మ భావనాగమ్యా. 5.కారణ భావనాగమ్యా.) (భావనా విషయం వస్తువు లేదా విగ్రహం అయితే విగ్రహానికి మూడు లక్షణాలుంటాయి. 1. స్థూలం (స్థూలభావన – తామ సత్త్వం) 2. సూక్ష్మం (మంత్ర భావన – రాజసికత్త్వం) 3. కారణం (కారణ భావన – సాత్త్వికత్త్వం)

114. భవారణ్యకుఠారికా

భవ + అరణ్య + కుఠారికా = సంసారమనెడు – అడవికి – గండ్రగొడ్డలి వంటిది

(జన్మసంబంధమైన, సంసార సంబంధమైన అరణ్యాన్ని ఛేదించే (జ్ఞాన రూపమైన) గండ్ర గొడ్డలి)

115. భద్రప్రియా

భద్ర + ప్రియా = శుభములు, శ్రేష్ఠములు అయిన వాటి యందు - ఇష్టము కలిగినది

(భద్ర అనే పదానికి చాలా అర్థాలున్నాయి) (1.శుభములు, శ్రేష్ఠములు అయిన వాటి యందు ఇష్టము గలది. 2.వీరభద్ర స్థితిలోను, భద్ర స్థితిలోను ఉన్న శివుని ఇష్టపడునది. 3. శ్రేష్ఠమైన ఒక జాతి ఏనుగునందు (భద్రగజములు) ఇష్టమైనది. 4. శివునికి ప్రియమైనది)

116. భద్రమూర్తి

భద్ర + మూర్తి = శుభమైన(మంగళకరమైన) - స్వరూపము గలది.

117. భక్తసౌభాగ్యదాయినీ

భక్త + సౌభాగ్య + దాయినీ = భక్తులకు - సౌభాగ్యమును - ఇచ్చునది

(భక్తులకు అమ్మవారినే అంటే తననే ఇచ్చునది అనగా సాయుజ్యము నిచ్చునది)

(భక్తులు 4రకాలు. ఆర్తులు, జిజ్ఞాసులు, అర్థార్థులు, జ్ఞానులు)

118. భక్తిప్రియా

భక్తి + ప్రియా = భక్తులయెడ - ప్రేమగలది / వాత్సల్యము గలది. (2.భక్తిని ఇష్టపడునది.)

(మనకన్న చిన్నవారి మీద ఉండే ప్రేమను వాత్సల్యం అనీ, మన తోటి వారి మీద వుండే ప్రేమను స్నేహమని, మన కన్న పెద్దవారి మీద ఉండే ప్రేమను భక్తి అనీ అంటారు.)



119. భక్తిగమ్యా

భక్తి + గమ్యా = భక్తికి - గమ్యమైనటువంటిది

120. భక్తివశ్యా

భక్తి + వశ్యా = భక్తికి - స్వాధీనురాలు

121. భయాపహా

భయ + ఆపహా = భయములను - పోగొట్టునది

(1.జరిగే వాటికి భయపడకుండా చేయునది. 2. కర్మఫలాలు జరుగుతూ వుంటే మనస్సు చిక్కుకోకుండా చేసేది. 3. భయపడాల్సిన అవసరం రాని పనులనే మన చేత చేయించు విధముగా భయమును పోగొట్టునది. 4. శాశ్వతంగా భయాన్ని పోగొట్టు పరిష్కారమును చూపునది.

122. శాంభవీ

శాంభవీ = శంభుని భార్య

(2.శాంతి సుఖములను కలుగజేయునది. 3.శాంభవీ ముద్ర. 4. ఎనిమిది సంవత్సరాల కన్య.)

123. శారదారాధ్యా

శారదా + ఆరాధ్యా = సరస్వతిచే - ఆరాధింపబడునది

(2.శరదృతువులో ఆరాధింపబడునది. 3. సంవత్సరారంభములో ఆరాధింపబడునది. 4.వశిన్యాది వాగ్దేవతలచే పూజింపబడునది.

124. శర్వాణీ



శర్వాణీ = శర్వుని (శివుని) భార్య

125. శర్మదాయినీ

శర్మ + దాయినీ = శాంతిని, సుఖమును - ఇచ్చునది

126. శాంకరీ

శాంకరీ = శంకరుని భార్య

127. శ్రీకరీ

శ్రీకరీ = ఐశ్వర్యమును ఇచ్చునది

(2.ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, క్రియాశక్తులను కలుగజేయునది)

128. సాధ్వీ

సాధ్వీ = సాధు ప్రవర్తన గల పతివ్రత

129. శరచ్చంద్రనిభాననా

శరత్ + చంద్ర + నిభ + ఆననా = శరత్కాలము నందలి - చంద్రునితో - సమానమైన - వదనము గలది.

(2.శర త్పూర్ణిమా చంద్రుణ్ణి తనముఖముగా కలిగినది. 3.16 అచ్చులతో న్యసింపబడిన ముఖము కలిగినది. 4. దహరకాశాంలో అజ్ఞానమేఘాలను తొలగించిన జ్ఞాన శరత్పూర్ణిమా చంద్రుణ్ణి తన ముఖముగా కలిగినది.)

130. శాతోదరీ

శాత + ఉదరీ = కృశించిన(సన్నని) - పొట్టగలిగినది

(అనగా సన్నని నడుము ప్రదేశము గలది) (2. (శత+ఉదర (శాతోదర) - నూఱు లేక అనేక - గుహలు) అనేక గుహలు వుండే హిమవత్పర్వతము యొక్క కుమార్తె)

131. శాంతిమతీ

శాంతిమతీ = శాంతిగలది

(1. శాంతియుతమైన మనస్సు గలది. 2. భక్తుల సమస్యలను శాంతి, సామరస్యములతో పరిష్కరించు మనస్సు గలది)

132. నిరాధారా

నిర్+ఆధారా (నిరాధారా) = ఆధారము లేనిది

(1. తనకు వేరొక ఆధారము లేనిది (అవసరము లేనిది) 2. నిరాధార పూజా స్వరూపురాలు)

133. నిరంజనా



నిరంజనా = మాయాసంబంధమైన అజ్ఞానపు పొరలేని దృష్టిగలది
(అజ్ఞానపుపొరలు, లోపాలు, అడ్డంకులు, పక్షపాతాలు లేనిది)

134. నిర్లేపా

నిర్లేపా = కర్మబంధములు అంటనిది (సంగము లేనిది)

135. నిర్మలా

నిర్మలా = ఏ విధమైన మలినము లేనిది

136. నిత్యా

నిత్యా = నిత్య సత్య స్వరూపిణీ
(అమ్మవారు దేశ, కాల, వస్తు, సజాతీయ, విజాతీయ, స్వగత, అవస్థాభేదములేని నిత్య సత్య స్వరూపిణి)

137. నిరాకారా

నిరాకారా = ఒక ప్రత్యేకమైన ఆకారము లేనిది
(అన్ని ఆకారాలలోను అంతర్యామిగా వుండి, ఏదో ఒక ప్రత్యేకమైన ఆకారానికే పరిమితము కానిది)

138. నిరాకులా

నిరాకులా = భావ వికారములు లేనిది (వ్యాకులములు లేనిది)

139. నిర్గుణా

నిర్గుణా = గుణములు అంటనిది
(పదార్థాలను బట్టి లక్షణాలు, శరీరాలను బట్టి గుణాలు, ఇంద్రియాలను బట్టి విషయలౌల్యాలు, మనస్సును బట్టి భావాలు, బుద్ధిని బట్టి నిర్ణయాలు, చిత్తాన్ని బట్టి వృత్తులు, అహంకారాన్ని బట్టి ఆగ్రహాలు వస్తూవుంటాయి)

140. నిష్కళా

నిష్కలా = విభాగములు లేనిది (కల(కళ) = అంశ(ముక్క)

141. శాంతా

శాంతా = ఏ విధమైన ఒడుదుడుకులు(తొట్రుపాటు లేనిది).
(2. 'శ' కార సంబంధమైన 'శం' ను పొందింపజేసి, సాధకుని తన దగ్గఱకు చేర్చునది.

142. నిష్కామా

నిష్కామా = కామము లేనిది (ఏ కోరికయు లేనిది)

143. నిరుపప్లవా

నిరుపప్లవా = 'హద్దులు ఉల్లంఘించుట' లేనిది

144. నిత్యముక్తా

నిత్యముక్తా = ఎప్పుడును సంగము లేనిది (2.నిత్యత్వ, ముక్తిత్వ లక్షణాలు గలది)

145. నిర్వికారా

నిర్వికారా = ఏ విధమైన వికారములూ లేనిది

(వికారాలు ఆరువిధాలు (షడ్వికారాలు) – పుట్టడం, ఉండటం, పెరగడం, మార్పు చెందడం, కృశించడం, నశించడం)

146. నిష్ప్రపంచా

నిష్ప్రపంచా = ప్రపంచముతో ముడిలేనిది

147. నిరాశ్రయా

నిరాశ్రయా = ఆశ్రయము లేనిది

(ప్రపంచంలో మనం ఉండాలంటే కావలసినవి 1) ఆధారము (చోటు, గాలి, వెలుతురు, నిప్పు, నీళ్ళు, అన్నం) 2. ఆశ్రయము (ఉద్యోగం, ఇల్లు, వాహనము మొదలగునవి)



148. నిత్యశుద్ధా

నిత్య శుద్ధా = ఎల్లప్పుడూ శుద్ధమైనది

149. నిత్యబుద్ధా

నిత్య బుద్ధా = ఎల్లప్పుడూ జ్ఞాన స్వరూపురాలు

150. నిరవద్యా

నిర్+అవద్యా (నిరవద్యా) = చెప్పరానిది అంటూ ఏమీ లేనిది

(నిందింప తగినది కాని, వంకపెట్టుటకు గాని ఏది లేనిది)

151. నిరంతరా

నిరంతరా = ఏ మాత్రమూ సందు (ఖాళీ) లేకుండా అంతటా వ్యాపించినది

152. నిష్కారణా

నిష్కారణా = ఏ కారణమును లేనిది

153. నిష్కళంకా

నిష్కలంకా = దోషం(పాపము) లేనిది.

154. నిరుపాధి

నిరుపాధిః = ఏ విధమైన అవిద్యాసంబంధమైన ఉపాధులు లేనిది.

(ఉప+ఆధి (ఉపాధి) = సమీపములోవున్న దాని మీద – (తన) ఆధిపత్యమును చూపునది)

155. నిరీశ్వరా

నిరీశ్వరా = ఇంకా తనకు పైన ప్రభువు అనువారెవరూ లేనిది

156. నీరాగా

నిర్+రాగా (నీరాగా) = రాగము లేనిది (కోరిక లేనిది)

157. రాగమథనీ

రాగమథనీ = రాగమును పోగొట్టి, వైరాగ్యమును కలుగ జేయునది

158. నిర్మదా

నిర్+మదా (నిర్మదా) = మదము లేనిది

159. మదనాశినీ

మదనాశినీ = మదమును పోగొట్టునది

160. నిశ్చింతా

నిర్+చింత (నిశ్చింత) = ఏ చింతలు లేనిది. (చింతా అంటే విచారము, చర్చ (చింతనం చేయుట)

161. నిరహంకారా

నిరహంకారా (నిర్+అహంకారా) = ఏ విధమైన అహంకారము లేనిది.

162. నిర్మోహా

నిర్మోహా = అవగాహనలో పొరపాటు లేనిది.



163. మోహనాశినీ

మోహనాశినీ = మోహమును పోగొట్టునది.

164. నిర్మమా

నిర్మమా = మమకారము లేనిది

165. మమతాహంత్రీ

మమతాహంత్రీ = మమకారము పోగొట్టునది

166. నిష్పాపా

నిష్పాపా = పాపము లేనిది

167. పాపనాశినీ

పాపనాశినీ = పాపములను పోగొట్టునది.

(మనం పాపకార్యాలు చెయ్యనీయకుండా చేసి, మన పాపాలను నాశం చేసేది)

168. నిష్క్రోధా

నిష్క్రోధా = క్రోధము లేనిది (కోపం దీర్ఘకాలంగా నిలవ వుంటే క్రోధంగా మారుతుంది)

169. క్రోధశమనీ

క్రోధశమనీ = క్రోధమును శమింప చేయునది (పోగొట్టునది).

170. నిర్లోభా

నిర్లోభా = లోభము లేనిది (లోభ గుణం ఏ మాత్రమూ లేనిది)

171. లోభనాశినీ

లోభనాశినీ = లోభమును పోగొట్టునది. (లోభగుణాన్ని పోగొట్టునది)

172. నిస్సంశయా

నిస్సంశయా = సందేహములు, సంశయములు లేనిది.

173. సంశయఘ్నీ

సంశయఘ్నీ = సంశయములను పోగొట్టునది.

174. నిర్భవా

నిర్భవా = పుట్టుకలేనిది

175. భవనాశినీ

భవనాశినీ = పుట్టుకకు సంబంధించిన సంసార బంధ క్లేశములు లేకుండా చేయునది.

176. నిర్వికల్పా

నిర్వికల్పా = వికల్ప(సంకల్పించినది కాకపోవడం)ములు లేనిది.



177. నిరాబాధా

నిర్+ఆభాధా (నిరాబాధా) = బాధలు, వేధలు లేనిది

178. నిర్భేదా

నిర్భేదా = భేదములు లేనిది

179. భేదనాశినీ

భేదనాశినీ = భేదములను పోగొట్టునది. (భేద దృష్టిని పోగొట్టునది)

180. నిర్నాశా

నిర్+నాశా (నిర్నాశా) = నాశనము లేనిది.

(అమ్మవారి యందు ఈ సృష్టి స్థితిలయాలు వర్తిస్తాయి గాని, ఆవిడకు వుండవు)

181. మృత్యుమథనీ
మృత్యుమథనీ = మృత్యు భావమును, మృత్యువును పోగొట్టునది.



182. నిష్క్రియా
నిష్క్రియా = (చేయవలసిన, చేయకూడని) క్రియలు లేనిది.

183. నిష్పరిగ్రహా
నిష్పరి గ్రహా = స్వీకరణ, పరిజనాదులు లేనిది.

184. నిస్తులా
నిస్తులా = సాటిలేనిది.

185. నీలచికురా
నీలచికురా = చిక్కని, చక్కని నల్లని ముంగురులు గలది.

186. నిరపాయా
నిరపాయా = అపాయములు లేనిది.
(అపాయము అంటే ఎడబాటు అనే అర్థం వుంది) 2.అయ్యవారితో ఎడబాటులేనిది)

187. నిరత్యయా
నిర్+అత్యయా (నిరత్యయా) = అతిక్రమింప వీలులేనిది. (అత్యయము = వినాశము / అంతము)
(2. నిరంతరత్వం, అనే నేపథ్యం మీద ఏకాంతరత్వం అనే లక్షణం గలది.)

188. దుర్లభా
దుర్లభా = పొంద శక్యము కానిది
(2.చూచి తీర వలసి, చూడ శక్యము కానిది. 3. సమీపించటం సులభసాధ్యం కానిది)

189. దుర్గమా
దుర్గమా = గమింప శక్యము గానిది (గమము = ప్రయాణము / త్రోవ / మార్గము / దాటడము)
(1.లౌకిక జీవుల పద్ధతులకు నడవడికకు, అనుసరించే మార్గాలకు అందునది కాదు. 2.పెద్ద కోటలాగ దుర్గంలాగా తనవారిని కాపాడునది).

190. దుర్గా
దుర్గా = దుర్గాదేవి.
(1.దుర్గము డనే రాక్షసుణ్ణి సంహరించినది. 2.దుర్గ అనే రాక్షసుని బారి నుండి దేవతలను రక్షించినది. 3. 9 సంవత్సరాల బాలికగా కుమారి దుర్గా అని పిలువబడునది. 4. మనలోని చెడ్డతనమును వెడలగొట్టి, దాటశక్యము గాని వానిని దాటించి, కష్టమైన కార్యములను కూడా సానుకూల పడునట్టు చేయు మనలోని శక్తి స్వరూపిణి)

(నవ దుర్గలు: శైలపుత్రి, బ్రహ్మచారిణి, చంద్రఘంట, కూష్మాండ, స్కందమాత, కాత్యాయని, కాలరాత్రి, మహాగౌరి, సిద్ధిదా)

191. దుఃఖహంత్రీ

దుఃఖ హంత్రీ = దుఃఖములను తొలగించునది.

(2.దుస్తరమైన దుఃఖాలను అవలీలగా దాటించగలది. 3.తన సాన్నిధ్యంతో దుఃఖాన్ని దూరం చేసేది)

192. సుఖప్రదా

సుఖప్రదా = సుఖములను ఇచ్చునది.

(సుఖాలలో ముఖ్యమైనవి రెండు–1.విషయ సుఖం (ఐహిక సుఖం) 2.పరమ సుఖం(ఆముష్మిక సుఖం)

193. దుష్టదూరా



దుష్టదూరా = దుష్టత్వము అంటనిది,

(2. దుష్టులకు అందనిది. 3. దుష్టులను దూరముగా నుంచునది.)

194, దురాచారశమనీ

దురాచార శమనీ = చెడునడవడికను పోగొట్టునది.

195. దోషవర్జితా

దోషవర్జితా = దోషములచే విడిచి పెట్టబడినది.

196. సర్వజ్ఞా

సర్వజ్ఞా = అన్నిటిని తెలిసినది.

197. సాంద్రకరుణా

సాంద్ర కరుణా = గొప్పదయగలది. (2. ఘనీభవించిన కరుణారసపు ముద్ద)

198. సమానాధికవర్జితా

సమానాధికవర్జితా = ఎక్కువ తక్కువ భేదాలచే విడువబడినది

(2. తనకు సమానులు, తనకంటే అధికులు లేనిది)

199. సర్వశక్తిమయీ

సర్వశక్తిమయీ = సర్వశక్తి స్వరూపిణీ ("యా దేవీ సర్వభూతేషు శక్తిరూపేణా సంస్థితా")

200. సర్వమంగళా

సర్వమంగళా = సర్వమంగళా స్వరూపిణి

(2. సర్వకాల, సర్వ అవస్థల యందు పవిత్రముగా ఉండునది. 3. సర్వమును పవిత్రముగా మార్చునది)

("సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థ సాధికే, శరణ్యే త్ర్యంబకే దేవి నారాయణి నమోస్తుతే") ("యశ్శివో నామ రూపాభ్యాం యాదేవి సర్వమంగళా', తయోః సంస్మరణా త్పుంసాం సర్వతో జయమంగళమ్" –

నామరూపాల చేత ఏ దేవుడు శివుడో, ఏ దేవి సర్వమంగళయో ఆ ఇద్దరి స్మరణ సర్వత్ర సర్వలోక వాసులకు మంగళకరము)

201. సద్గతిప్రదా

సత్ + గతి + ప్రదా = మంచి - మార్గమును - ఇచ్చునది.

(1.సంసార చక్రంలో బుట్ట ఇరుక్కోకుండా అనుసరించగల శుభమైన, సరియైన, అవసరమైన, ఉన్నతమైన మార్గమును ఇచ్చునది. 2.మంచివారు అనుసరించు మార్గమును, లేదా పద్ధతిని, నడవడికను, లేదా ప్రవర్తనను ఇచ్చునది. 3.బ్రహ్మలోక ప్రాప్తిని ఇచ్చునది. 4.సాపేక్షకమైన, ధూమ, అర్చిర్ మార్గాలను, నిరపేక్షకమైన పరామార్గమును ఇచ్చునది. 5. ఇహ లోక సంబంధమైన, పర లోక సంబంధమైన సుస్థితులను ఇచ్చునది. 6. తాను అను ప్రజ్ఞలో ఉండు స్థితిని ఇచ్చునది. 7. స్థలము నుండి సూక్ష్మమునకు మళ్ళించు దృష్టి మార్గమును ఇచ్చునది. 8. కుండలినీ శక్తిని సుషుమ్నా మార్గములో ఊర్ధ్వగతిని పట్టించి సాధకునికి ముక్తిని ఇచ్చునది. 9.అర్థము చేసుకొనుటలో సరియైన దృక్పథాన్ని ఇచ్చునది.)

(వేదాంత పరిభాషలో గతులను మూడు రకాలుగా చెబుతారు. 1. పరామార్గము (తురీయాతీతమైన మోక్షమార్గము) 2. అర్చిర్మార్గము (భక్తులు, ఉపాసకులు పోవు మార్గము) 3.ధూమమార్గము (ఇష్టాపూర్తాది కర్మలను ఆచరించి పొందేమార్గము)

202. సర్వేశ్వరీ

సర్వ + ఈశ్వరీ = జగత్తు(విశ్వమునకంతకు) - 'ప్రభ్వి' (ప్రధానాధికారిణి).

203. సర్వమయీ

సర్వ + మయీ = సర్వము నందు(విశ్వమంతటా) - నిండి ఉన్నది.

204. సర్వమంత్రస్వరూపిణీ

సర్వ + మంత్ర + స్వరూపిణి = అన్ని - మంత్రములను - (తన) స్వరూపముగా గలది

205. సర్వయంత్రాత్మికా

సర్వ + యంత్ర + ఆత్మికా = అన్ని - (దేవతాశరీర) యంత్రములకు - స్వరూపముగా గలది

206. సర్వతంత్రరూపా

సర్వ + తంత్ర + రూపా = అన్ని - తంత్రములను - (తన) రూపముగా గలది

(తంత్రాలు - 1. సాత్విక, 2. రాజసిక, 3. తామసిక)

207. మనోన్మనీ

మన + ఉత్ + మనీ = మననస్థితిలో - మేల్కొంచిన - మననము చేయబడునట్టి ఆమె

(2. శ్రుతి స్వరూపిణీ. 3. మనోన్మనీ ముద్రారూపిణి)

208. మాహేశ్వరీ

మాహేశ్వరీ = మహేశ్వర సంబంధమైనది

209. మహాదేవీ

మహా + దేవీ = మహిమాన్వితమైన - ఆధిపత్యము కలది
(2.అన్నిటిని తన నుండి గొప్పగా వ్యక్తము చేయునది. 3. గొప్పతనానికి ఆధిపత్యము వహించునది. 4. కొలతలకు కుదరని అనగా అప్రమేయ ప్రమాణముగల శరీరము, వైభవము కలది. 5 గండకీ నదితీరంలో ఉన్న చక్రతీర్థ దేవత మహాదేవి.)

210. మహాలక్ష్మీ

మహా + లక్ష్మీ = గొప్పవైన - లక్ష్మలు(చిహ్నాలు, గుర్తులు, లక్షణాలు) గలది
(1.గొప్పవైన విశిష్టమైన లక్ష్మలు కలది. 2. పరమేశ్వరుని వామాంకమును అధిష్టించిన దేవి. 3. సకల శ్రీల మూలకారణ సమన్వయ శక్తిస్వరూపిణి. 4.కొల్హాపుర (కరవీరపురం) క్షేత్రాదిష్ఠాన దేవత)

211. మృడప్రియా

మృడ + ప్రియా = శివుని - ప్రియురాలు

212. మహారూపా

మహా + రూపా = గొప్పదైన(మహిమాన్వితమైన) - రూపము గలది
(1.సృష్టి ప్రళయాలు రెండూ తనయందు చెల్లురూపము గలది. 2. పరబ్రహ్మ స్వరూపిణీ)

213. మహాపూజ్యా

మహా + పూజ్యా = గొప్పగా - పూజింపబడునది (2.మహనీయులచే పూజింపబడునది)

214. మహాపాతకనాశినీ

మహాపాతక + నాశినీ = ఘోరమైన పాతకములను - నాశనము చేయునది
(ఘోరమైన పాతకాల నుండి మనలను విముక్తి చేయకలది.)

215. మహామాయా

మహా + మాయా = మహిమాన్వితమైన(సాధారణ ఊహకు అందని) - మాయా లక్షణం కలది

216. మహాసత్వా

మహా + సత్వా = మహిమాన్వితమైన - ఉనికి గలది (మహిమాన్వితమైన సత్వము గలది)

217. మహాశక్తిః

మహా + శక్తిః = అనంతమైన - శక్తి సామర్థ్యములు గలది

218, మహారతిః

మహా + రతి = గొప్ప - ఆసక్తి. (1.సృష్టి పరమగు విశిష్టమైన సమష్టి అనురాగము కలది. 2. మన్మథుని భార్య రతేదేవి లాంటిది కాకుండా తన ద్వారానే తన భర్త ఇతరులకు తెలియబడే విశిష్ట లక్షణం కల రతీదేవి. 3. ప్రపంచంలో జరిగేవన్నీ నచ్చే స్థితిని యోగ సాధకులకు ఇచ్చునది.)

219. మహాభోగా

మహా + భోగా = గొప్ప - భోగమునుపొందునది(అనుభవించునది).

(1.చిత్తం పూర్తిగా ఆత్మలో లీనమై ఉన్న స్థితిలోని సాధకులకు నిరంతరానందానుభూతిని (మహాభోగాన్ని) సిద్ధింప చేయునది. 2. భూవాసుల సామూహిక లేదా సమష్టి కుండలినికి సంబంధించిన ఆదిశేషువుతో సమన్వయము కలిగినది)

220. మహైశ్వర్యా

మహా + ఐశ్వర్య = విలువ కట్టలేని - ఐశ్వరమును ఇచ్చునది

(1. వేటిని ఐశ్వర్యం అనుకున్నప్పటికి వాటి ద్వారా ఏ శాశ్వతానందాన్ని అనుభవించాలనుకుంటామో అట్టి మహైశ్వర్యాన్ని ఇచ్చునది. 2. ముక్తి అనే మహైశ్వర్యాన్ని ఇచ్చునది. 3. మహేశ్వరునితో సంబంధమును చేకూర్చునది)

221. మహావీర్యా

మహా + వీర్యా = అత్యంత శక్తివంతమైన - వీర్యత్వము కలది

(2. యోగసాధనలో సాధకుని యొక్క శుక్ర ధాతువును అత్యంత సూక్ష్మ ధాతువుల లక్ష్యమైన "ఓం" గా మార్చునది.)

(వీర్యం అంటే శుక్రం. సప్తధాతువుల్లో శుక్రం చిట్టచివరిది. అత్యంత విలువైనది, దీని తర్వాత కూడా ధాతువులుంటాయి. అవి భౌతికమైనవి కావు. ఓజస్సు, సహస్సు, భ్రాజస్సు ... సంధ్యావందనంలో "ఓం ఓజో௨సి, సహో௨సి, భ్రాజో௨సి, దేవానాం ధామనామాసి, విశ్వమసి విశ్వాయుః, సర్వమసి సర్వాయుః, అభి భూః ఓం" అనే మంత్రంలో వచ్చేవి ఇవే.)

222. మహాబలా

మహా + బల = అనంతమైన - బలసంపన్నురాలు

(1.అన్ని రకాల బలాలలోను అనంతమైన ఆధిపత్యం కలది. 2. (మహా+అబలా) స్త్రీలందరిలోను మహా మహిమాన్వితురాలు.)

223. మహాబుద్ధిః

మహా + బుద్ధి = అద్వితీయమైన - బుద్ధిసంపద గలది

(1.అందరి బుద్ధుల ప్రేరణ శక్తి (గాయత్రి). 2. 'అధ్వితీయమైన బుద్ధిసంపద కలిగినది')

224. మహాసిద్ధిః

మహాసిద్ధి = అద్వితీయమైన సిద్ధికలది (మహిమాన్వితమైన సిద్ధి కలిగినది)

(క్రియాశక్తి పరిపూర్ణం కానంతవరకు మహాసిద్ధిరాదు. మామూలు సిద్ధులు వస్తాయి. ఇవి 8 - అణిమా, మహిమా, లఘిమా, గరిమా, ప్రాప్తి, ప్రాకామ్య, ఈశిత్వ, వశిత్వ.)

225. మహాయోగీశ్వరేశ్వరీ

మహా యోగీశ్వర + ఈశ్వరీ = గొప్ప యోగేశ్వరులైన వారికి కూడా - ప్రభ్వీ

(1.గొప్ప గొప్ప యోగులకు, యోగేశ్వరులకు, యోగీశ్వరులకు గూడా ఈశ్వరి. 2. విశ్వమనే మహాయోగానికి ప్రభువైన ఈశ్వరునికి ఈశ్వరి)

226. మహాతంత్రా

మహా + తంత్రా = గొప్పదైన - తంత్రస్వరూపిణీ

(బిందువు, ప్రకృతీ పురుషులు, త్రిగుణాలు, అంతఃకరణ చతుష్టయం, పంచభూతాలు, పంచతన్మాత్రలు, పంచజ్ఞానేంద్రియాలు, పంచకర్మేంద్రియాలు, సప్తధాతువులు, తిథి విద్యా(16) మనువిద్యా(14), చంద్రవిద్యా(15) చతుష్షష్టికళలు(64) మొదలైన వాటి హేతు బద్ధ వర్గీకరణంతో సమస్త దేవతా సమన్వయ స్వరూపంగా ఉండే జగత్తంత్రమే ఈ శ్రీతంత్రం. గాబట్టి ఇది మహాతంత్రం)

227. మహామంత్రా

మహా + మంత్రా = గొప్పదైన - మంత్రస్వరూపిణి

(1. ప్రణవ, గాయత్ర్యాది మహామంత్రాలు తన స్వరూపముగా గలది. 2. అంగ, ప్రత్యంగ, దిగ్దేవతా మంత్రాలు తన స్వరూపముగా గలది. 3. మహిమ కు గొప్పతనానికి చెప్పబడిన మంత్ర స్వరూపిణీ)

228. మహాయంత్రా

మహా + యంత్రా = గొప్పదైన - యంత్రస్వరూపిణి

(అనుసరించడానికి ఇచ్చే ప్రణాళిక 'తంత్రము' ; అయితే దాన్ని నడిపేదాన్ని 'యంత్రము' అంటారు)

229. మహాసనా

మహా+ఆసన = గొప్పదైన (సృష్టినే/ఆకాశమునే) ఆసనము గలది

230. మహాయాగక్రమారాధ్యా

మహా + యాగ + క్రమ + ఆరాధ్యా = గొప్పదైన - యాగవిధానములో - క్రమబద్ధమైన పద్ధతిలో - ఆరాధింపబడునది

(1. అగ్నిష్టోమాది మహాయాగాల ద్వారా ఆరాధింపబడునది. 2. తదర్పణ భావంతో గడిపే జీతితాన్ని - యాగ రూపంగాను, చూసే సృష్టిని - మహాయాగ రూపంగాను దర్శింప చేసి ఆరాధింపబడునది.)

(గర్భస్థుడైనప్పటి నుండి - శ్మశాన ప్రవేశం చేసే స్థితి వరకు జరిగే జీవితంలో దేహంతో చెయ్య వలసినవి దేహంతోను, మనస్సుతో చెయ్యవలసినవి మనస్సుతోను, బుద్ధితో చెయ్యవలసినవి బుద్ధితోను ... ఇలా తన సమస్త అవయవ, ఇంద్రియ, అంతఃకరణ చతుష్టయాలతో నిర్వర్తించ వలసిన పనులను ప్రకృతితో శ్రుతిని కలుపుతూ పద్ధతి ప్రకారం చెయ్యడం కూడా మహాయాగం క్రిందకే వస్తుంది - ఇటువంటి పద్ధతిలో ఆరాధింపబడే అమ్మవారిని కూడా మహాయాగక్రమారాధ్యా అంటారు)

231. మహాభైరవపూజితా

మహాభైరవ+పూజిత = మహాభైరవి(అష్టభైరవస్వరూపం)గా - పూజింపబడునది

(1.మహాభైరవుడు, మార్తాండ భైరవుడు అను పేర్లతో పిలువబడు ఆదిత్యమండలాంతర వర్తి అయిన నారాయణునిచే పూజింపబడునది. 2. మనలోని అజ్ఞాత శక్తులచే పూజింపబడునది. 3. తన ఆజ్ఞలకు

బద్ధులైన అజ్ఞాత శక్తులు కలది)
(భైరవులు 8 మంది = అసితాంగ భైరవుడు, రురు భైరవుడు, చండభైరవుడు, క్రోధభైరవుడు, ఉన్మత్త భైరవుడు, కపాల భైరవుడు, భీషణ భైరవుడు, సంహార భైరవుడు – పరమేశ్వర అంశలైన ఈ అష్టభైరవుల సమిష్టి రూపం మహాభైరవుడు/మార్తాండభైరవుడు)

232. మహేశ్వరమహాకల్పమహాతాండవసాక్షిణీ

మహేశ్వర + మహాకల్ప + మహాతాండవ + సాక్షిణీ = సదాశివునిచే – మహాప్రళయ సమయమునందు చేయబడు – గొప్ప తాండవనృత్యమును (చూడగల) – సాక్షిస్వరూపిణి
(2. ఒంటరిగా ఉన్న వారిలో ఒంటరిగా ఉన్నానని తెలిసే జ్ఞానముగాను ఉండునది)

233. మహాకామేశమహిషీ

మహా కామేశ + మహిషీ = మహేశ్వరుని – పట్టపురాణి
(2.మహాకామేశుని కోరిక యొక్క వ్యక్త స్వరూపిణి. 3. చేత యొక్క చేతన స్వరూపిణీ)
(ఆయనకు 'చేత' ఈవిడ. ఈవిడకు 'ఊహ' ఆయన)

234. మహాత్రిపురసుందరీ

మహా + త్రిపురసుందరి = గొప్పదైన – త్రిపురసుందరి.
(మహిమాన్వితమైన, త్రిపురసమన్వితమైన సుందరి) (శబ్దపరంగా – మంద్ర, మధ్యమ, తారస్థాయిలు; స్వరపరంగా – ఉదాత్త, అనుదాత్త, స్వరితాలు; మాతృపరంగా – ప్రమాతృ, ప్రమేయ, ప్రమాణాలు; లోకపరంగా – భూర్భువస్సువర్లోకాలు; జ్ఞానపరంగా – జ్ఞాన, జ్ఞేయ, జ్ఞాతులు – ఇటువంటి మూడు చొప్పున ఉండే వాటి త్రిపుటి (త్రిపురాలు) అంటారు. శ్రీచక్రంలో మధ్యలో ఉండే బిందువు నుండి ప్రథమ త్రికోణము ఉద్భవించి, ఆ త్రికోణం యొక్క మూడు శీర్షాల నుండి ఈ మూడింటికి సంబంధించిన ముగ్గురు అధిష్ఠాన దేవతలు ఉద్భవిస్తారు. వారే కామేశ్వరీ, వజ్రేశ్వరీ, భగమాలినీ. వీరి ఉద్భవానికి మూలకారణమైన బిందు స్వరూపిణి మహాత్రిపురసుందరి)

235. చతుష్షష్ట్యుపచారాఢ్యా

చతుష్షష్టి + ఉపచారాఢ్యా = అరువదినాలుగు – ఉపచారములతో సేవింపబడునది
(1.అరువది నాలుగు ఉపచారములతో ఆరాధింపబడు శ్రేష్ఠమైన దేవత. 2. అరువది నాలుగు విధములైన మనోగమన ఉపచారములతో భక్తుడు ఆరాధించే ఆత్మ అనే పరదేవత. 3. సూర్యుడనే పరమేశ్వరుణ్ణి చేరడానికి 64 రకాలుగా సమీపంగా గమిస్తూ చరించే శ్రేష్ఠమైన చంద్రుడనే అమ్మవారు)

236. చతుష్షష్ఠికలామయీ

చతుష్షష్టి + కళామయీ = అరువది నాలుగు – కళలు గలది. (చతుష్షష్టి కళాస్వరూపిణి)

237. మహాచతుష్షష్ఠికోటియోగినీగణసేవితా

మహా + చతుష్షష్టి + కోటి + యోగినీ గణ + సేవితా = గొప్పదైన – అరువది నాలుగు – కోట్ల – యోగినీ బృందముచే – సేవింపబడునది.

238. మనువిద్యా

మనువిద్యా = మనువుచేత ఉపాసింపబడిన విద్యారూపిణి

(యోగ రహస్యాన్ని పరమాత్మ మొదట వివస్వంతునికి (సూర్యుడు) ఉపదేశిస్తే ఆయన మనువుకు మనువు ఇక్ష్వాకువుకు ఉపదేశించుట.) (మనువు నుండి మానవలోకం ఆవిర్భవించింది. ఈయన అమ్మవారిని ఉపాసించిన విధి మనువిద్య. ఇవి 2రకాలు. 1.భానువిద్య(ప్రాతఃకాలంలో),2.చంద్రవిద్య (సాయంకాలం) (పదిహేను అక్షరాల మంత్రంగా మూడు కూటములతో మనువు ఉపాసించిన పంచదశాక్షరీ మంత్ర స్వరూపమే అమ్మవారు. ఈ విధంగా అమ్మవారిని ఉపాసించినది. 1.మనువు, 2.చంద్రుడు, 3.కుబేరుడు, 4.అగస్త్యుడు, 5.లోపాముద్ర, 6.మన్మథుడు, 7.అగ్ని, 8.ఇంద్రుడు, 9.సూర్యుడు, 10.దుర్వాసుడు, 11.స్కందుడు, 12.శివుడు.)

239. చంద్రవిద్యా

చంద్రవిద్యా = చంద్రునిచేత ఉపాసింపబడిన విద్యారూపిణి

(చంద్రుడు చంద్రమండలములను ఆధారముగా చేసుకొని ఉపాసించు విద్య చంద్రవిద్య)

240. చంద్రమండలమధ్యగా

చంద్ర + మండల + మధ్యగా = చంద్రసంబంధమైన మండలము నందు = మధ్యగా నుండునది.



241. చారురూపా

చారురూపా = మనోహరమైన రూపము కలిగినది

242. చారుహాసా

చారుహాసా = అందమైన మందహాసము కలది

243. చారుచంద్రకళాధరా

చారుచంద్ర + కళాధరా = అందమైన చంద్రుని - కళను ధరించునది

244. చరాచరజగన్నాథా

చర + అచర + జగత్ + నాథా = కదిలెడి-కదలని - ఈ జగత్తుకు - అధినాథురాలు (ప్రభ్వి)

(1.కదలెడి, కదలని వస్తు జీవ సముదయాత్మకమైన జగత్తుకు అధినాథురాలు. 2. కదలని చోటులో కదలని లక్షణాన్ని, కదిలే వస్తు జీవజాలంలోని కదిలే లక్షణాన్ని కలిగిన అధిష్ఠాత్రి)

245. చక్రరాజనికేతనా

చక్రరాజ + నికేతనా = చక్రములలో గొప్పదైన దానిని - నిలయముగా కలిగినది.

(జగచ్చక్ర కేంద్రమే నిలయంగా గలది)

246. పార్వతీ

పార్వతీ = పర్వతరాజ పుత్రి

247. పద్మనయనా

పద్మ + నయనా = పద్మములవంటి - నయనములు కలది.

248. పద్మరాగసమప్రభా

పద్మరాగ + సమ + ప్రభా = పద్మరాగముల కాంతికి - సమానమగు - శరీరకాంతి కలది.

249. పంచప్రేతాసనాసీనా

పంచప్రేతా + ఆసనాసీనా = పంచప్రేతలైన బ్రహ్మ, విష్ణు, రుద్ర, ఈశ్వర, సదాశివులను - ఆసనముగా కలిగి అసీనురాలైనది.

250. పంచబ్రహ్మస్వరూపిణీ

పంచబ్రహ్మ + స్వరూపిణి = పంచబ్రహ్మల - స్వరూపమైనది.

251. చిన్మయీ

చిన్మయీ = జ్ఞానముగా నిండి వున్నది.

252. పరమానందా

పరమానందా = బ్రహ్మానంద స్వరూపము (నిరపేక్షక నిరతిశయ ఆనంద రూపము)

253. విజ్ఞానఘనరూపిణీ

విజ్ఞాన + ఘన + రూపిణీ = విజ్ఞానము - స్థిరత్వము పొందిన - రూపము గలది.

254. ధ్యానధ్యాతృధ్యేయరూపా

ధ్యాన + ధ్యాతృ + ధ్యేయ + రూపా = ధ్యానము యొక్క - ధ్యానము చేయు వాని యొక్క - ధ్యాన లక్ష్యము యొక్క - సమన్వయ (సమైక్య) రూపము

(1. ధ్యాన, ధ్యాతృ, ధ్యేయాల యొక్క సమష్టి సమైక్య స్వరూపిణి. 2. ధ్యానము (ఉపాసన), ధ్యాత (ధ్యానం చేసేవాడు), ధ్యేయము (ఉపాస్యదేవత) – ఈ మూడూ తన స్వరూపముగా గలది అమ్మవారు)

255. ధర్మాధర్మవివర్జితా

ధర్మ + అధర్మ + వివర్జితా = విహిత(విధింపబడిన) కర్మలు - అవిహిత(నిషిద్ధ) కర్మలు (అనునవి) - లేనిది.

(1. ధర్మాధర్మాలచే విడువబడినది. 2. మన ధర్మా ధర్మనిర్ణయాలు వర్తించనిది)

256. విశ్వరూపా

విశ్వ + రూపా = విశ్వము యొక్క - రూపమైనది.

(విశ్వంలో మెలకువ స్థితిలో వుండే జీవుని సూచించడానికి వాడే అమ్మవారి నామం)

(తారక, గ్రహ, ఉపగ్రహాదులతో కూడి వున్నదే విశ్వం)



257. జాగరిణీ

జాగరిణి = జాగ్రదవస్థను సూచించునది.
(విశ్వంలో తిరిగే జీవుల మెలకువస్థితిని సూచించే అమ్మవారి నామం)

258. స్వపంతీ

స్వపంతీ = స్వప్నావస్థను సూచించునది.
(స్వప్నావస్థలో ఉండే జీవుని సూచించే అమ్మవారి నామం)

259. తైజసాత్మికా

తైజసాత్మికా = తేజస్సువంటి సూక్ష్మస్వప్నావస్థకు అధిష్ఠాత్రి.
(స్వప్నావస్థలో ఉండే జీవుని యొక్క సూక్ష్మలోకస్థితిని సూచించే నామం)

260. సుప్తా

సుప్తా = నిద్రావస్థను సూచించునది.

261. ప్రాజ్ఞాత్మికా

ప్రాజ్ఞాత్మికా = ప్రజ్ఞయే స్వరూపముగా గలది.
(సుషుప్తిస్థితిలోని జ్ఞాన కారణస్థితిని సూచించునది)

262. తుర్యా

తుర్యా = తుర్యావస్థను సూచించునది.
(తుర్యా అంటే నాల్గవది (జాగ్రత్(మనస్సు బుద్ధి ఇవి కళ్ళను ఆశ్రయించి ఉంటే అది జాగ్రదావస్థ), స్వప్న(చేతులనుఆశ్రయిస్తే అది స్వప్న), సుషుప్తి(హృదయాన్ని అశ్రయిస్తే సుషుప్తి) కాక నాల్గవది సహస్రారగతమైతే తురీయావస్థ.)

263. సర్వావస్థావివర్జితా

సర్వ + అవస్థా + వివర్జితా = అన్ని - అవస్థలను - విడిచి అతీతముగా నుండునది.

264. సృష్టికర్త్రీ

సృష్టి + కర్త్రీ = సృష్టిని - చేయునది.
(1.స్థావర జంగమాత్మకమైన యావత్ప్రపంచాన్ని సృష్టించునది. 2. కృత్తికతో ప్రారంభమగు సృష్టి ప్రణాళిక గలది) (మండలాత్మకమైన రాశిచక్రం గూడా కృత్తికా (కత్తెర) నక్షత్రంతో ప్రారంభమవడం వేదాంగ జ్యౌతిష సంప్రదాయం)

265. బ్రహ్మరూపా

బ్రహ్మ + రూపా = బృహ్మణ(విచ్చుకొనుట) లక్షణము గల - రూపము గలది.
(1. బ్రహ్మద్వారా సృష్టి బాధ్యతను నిర్వర్తింప చేయునది. 2. బ్రహ్మకు తన రూపమును ఇచ్చునది)

(అమ్మవారు సూచించు జాగ్రత్, స్వప్న, సుషుప్తి, తురీయావస్థలు – బ్రహ్మ నాలుగు తలలు అనుకోవచ్చు. వాక్కు స్థితులైన పరా, పశ్యంతీ, మధ్యమా, వైఖరీ అని కూడా అనుకోవచ్చు)

266. గోప్త్రీ

గోప్త్రీ = గోపన(సంరక్షణ) లక్షణం కలది.

(2. శ్రీ విద్యను గోపనము చేయునది. 3. ప్రపంచమును రక్షించునది. 4. ప్రపంచము నందలి జీవ వస్తు సముదాయంలో వాటి నామరూపాలు మాత్రమే తెలియునట్లు చేసి వాటి అందలి పరబ్రహ్మను గోపనము చేయునది)

267. గోవిందరూపిణీ

గోవింద + రూపిణీ = విష్ణుమూర్తితో – రూపసమన్వయము కలది.

(2.విష్ణుమూర్తి ద్వారా జగద్రక్షణ బాధ్యతను నిర్వర్తించునది. 3. కిరణముల ద్వారా పొందబడిన రూపము గలది. 4. గోవుల వల్ల పొందబడిన క్షీరాది రూపాలలో వ్యక్తమగునది.)

268. సంహారిణీ

సంహారము(సమ్యక్+హారము) = చక్కగా ప్రక్కకు తొలగించుట(చక్కగా కూర్పు చేయుట) (చంపడం కాదు).

(ప్రళయ కాలంలో సమస్త వస్తు జీవజాలాన్ని చక్కగా తనలోనికి ఉపసంహరణ గావించి లీనము చేసుకొనునది)

269. రుద్రరూపా

రుద్ర + రూపా = రుద్రుని యొక్క – రూపుదాల్చినది (2. నాదరూపిణి. 3. రుద్రుని స్వరూపము)

270. తిరోధానకరీ



తిరోధాన + కరీ = మఱుగు పరచుటను – చేయునది

(కారణమయ) శరీరములను మఱుగుపరచునది)

271. ఈశ్వరీ

ఈశ్వరీ = ఈశ్వరుని యొక్క శక్తిరూపములో ఉండునది.

272. సదాశివా

సదాశివా = సదాశివ స్వరూపిణి. (సదాశివునితో అభేదము కలది)

273. అనుగ్రహదా

అనుగ్రహ + దా = అనుగ్రహమును – ఇచ్చునది.

(కల్పాంతంలో తన కుక్షియందు గుప్తంగా ఉంచుకొనిని సృష్టికారణ బీజాలను కల్పారంభంలో పునః సృష్టిగా అనుగ్రహించునది)

274. పంచకృత్యపరాయణా

పంచకృత్య + పరాయణా = సృష్టి, స్థితి, లయ, తిరోధాన, అనుగ్రహాలనే అయిదు కృత్యముల యందు - ఆసక్తి కలది.

275. భానుమండలమధ్యస్థా

భానుమండల + మధ్యస్థా = సూర్యుని మండలము నందు - కేంద్రము వద్ద ఉండునది.
(2.సూర్యాంతర్వర్తి. 3. వెలుగులకు ఉత్పత్తి స్థానము.)

276. భైరవీ

భైరవీ = భైరవీ స్వరూపిణి.
(1. భైరవీ అనే పేరుతో పిలువబడు వెలుగుల కేంద్రము. 2. పన్నెండు సంవత్సరముల కన్య)

277. భగమాలినీ

భగ + మాలినీ = వెలుగుతూ గమనము చేయు వారిచే - మాలిక (హారముగా) అగుపించునది.
(1.ఆకాశంలో వెలుగుతూ గమించే తారకాదులను మాలగా కలిగినది. 2. ద్వాదశ ఆదిత్యులను మాలగా కలిగినది. 3. చీకటి వెలుగులతో త్వరిత గతిని ఏకాంతరంగా సాగే కాల స్వరూపిణి. 4. రేయింబవళ్ళు కనపడకుండా కనబడుతూ ఆకాశంలో సాగే సూర్యబింబాలను మాలగా కలిగినది. 5. షడ్గుణైశ్వర్యాలను మాలగా కలిగినది.)

278. పద్మాసనా

పద్మ + ఆసనా = పద్మమును - నెలవుగా కలిగినది.
(1.చోటు అనే పద్మాన్ని ఆసనంగా గలది. 2. మూలాధార సహస్రారాది పద్మాలయందు నివసించునది. 3. సహస్రార పద్మనిలయంలో ఆసీనురాలైనది.)

279. భగవతీ

భగవతీ = భగశబ్ద స్వరూపిణి (చైతన్య ప్రకాశ స్వరూపిణీ)
(మనం అమ్మవారిలో ఉన్నట్లు ధ్యానం చేస్తే భగవతీ ఔతుంది. అమ్మవారు మనలో ఉన్నట్లు ధ్యానం చేస్తే భగమాలినీ ఔతుంది)

280. పద్మనాభసహోదరీ

పద్మనాభ + సహోదరీ = విష్ణుమూర్తి యొక్క - సోదరీ. (2.తెల్లవారిన చోటు రూపము.)

281. ఉన్మేషనిమిషోత్పన్నవిపన్నభువనావళిః

ఉన్మేష + నిమిష + ఉత్పన్న + విపన్న + భువన+ఆవళిః = తెరువబడుటతోను - మూయబడుటతోను - పుట్టిన - లీనమైన - చతుర్దశ భువనములు కలది.(2.మేషరాశితో ప్రారంభించి, మళ్ళీ మేషరాశి వచ్చే లోపల జరిగే సృష్టి ప్రళయాల మధ్య జలరాశి అయిన మీనరాశికి సంబంధించిన కథ జరుపునది). 3. రెప్పపాటు కాలంలో సృష్టి ప్రళయాలను సృష్టించకలది)

282. సహస్రశీర్షవదనా

సహస్ర + శీర్ష + వదనా = వెయ్యి(అనంతమైన) - శిరస్సులతో - ముఖములు కలది.

283. సహస్రాక్షీ

సహస్ర + అక్షీ = వెయ్యి(అనంతమైన) - కన్నులు గలది.

284. సహస్రపాత్

సహస్ర + పాత్ = వెయ్యి(అనంతమైన) - పాదములు కలది.

(ఎన్నైనా తలలను (సహస్రశీర్షవదనా) ఎన్నైనా ముఖాలను (సహస్రాక్షీ) ఎన్నైనా పాదాలను (సహస్రపాత్) కలిగి యుండుటకు అవకాశము కలది)

285. ఆబ్రహ్మకీటజననీ

ఆ బ్రహ్మ + కీట + జననీ = బ్రహ్మనుండి - కీటకముల వరకు అందరికి - తల్లి.

286. వర్ణాశ్రమవిధాయినీ

వర్ణ + ఆశ్రమ + విధాయినీ = (నాలుగు)వర్ణములను(బ్రహ్మ, క్షత్రియ, వైశ్య, శూద్ర) - (నాలుగు)

ఆశ్రమములను (బ్రహ్మచర్యము, గార్హపత్యము, వానప్రస్థము, సన్యాసము) - ఏర్పాటు చేయునది.

(బ్రాహ్మణో ఽస్యముఖమాసీత్, బాహూరాజన్యః కృతః। ఊరూతదస్యయద్వైశ్యః, పద్భ్యాగ్ం శూద్రోఅజాయత॥ (ముఖం విషయపరిజ్ఞానానికి, బాహులు బలపరాక్రమాలకు, తొడలు వ్యవహారదక్షతకు, పాదాలు శ్రమకు ప్రతీకలు)

287. నిజాజ్ఞారూపనిగమా

నిజ + ఆజ్ఞా + రూప + నిగమా = తన యొక్క - ఆదేశములే - రూపుగట్టుకొనిన - వేదములు అయినది.

(మనంతట మనకే ఏ పనులు చేయకూడదో, ఏ పనులు చేయవచ్చో తెలిపే స్వరూపిణి)

288. పుణ్యాపుణ్యఫలప్రదా

పుణ్య + అపుణ్య + ఫల + ప్రదా = మంచిపనులకు - చెడ్డపనులకు - వాటి వాటికి తగిన ఫలమును - చక్కగా ఇచ్చునది.

289. శ్రుతిసీమంతసిందూరీకృతపాదాబ్జధూళికా

శ్రుతి + సీమంత + సిందూరీ కృత + పాదాబ్జ + ధూళికా = వేదములనెడు స్త్రీల యొక్క - పాపిటలను - సిందూరము ధరించునట్లు చేసిన - పాద పద్మము యొక్క - ధూళిని కలిగినది.

(2. శ్రుతి శీర్ష సీమంతాలను తన పాదాంగుళితో దున్ని జ్ఞాన మనే పంట పండడానికి సిద్ధం చేసిన పాద పారాణి ధూళిక కలిగినది. 3.శ్రుతి శీర్ష జ్ఞాన విషయాలు చక్కగా ఉన్నాయని పాదాంగుళితో వాటిపై అనుమతి ముద్ర ను వేసి వాఙ్మయ ప్రపంచంలోనికి పంపిన పాదధూళిక కలది)

290. సకలాగమసందోహశుక్తిసంపుటమౌక్తికా

సకల + ఆగమ సందోహ + శుక్తి + సంపుటి + మౌక్తికా = అన్ని - ఆగమ శాస్త్రములనెడు - ముత్యపు చిప్పలచే - చక్కగా ఉంచబడిన లేదా నిక్షిప్తము చేయబడిన - ముత్యము.

(1. సకల వేదశాస్త్రాల సమూహమనే ముత్యపు చిప్పల గుప్పిటలో గుప్తముగా ఉంచబడిన ముత్యము) (ముత్యపు చిప్పలు) సకల నిగమ (శ్రుతులు/వేదాలు) ఆగమ (స్మృతులు/శాస్త్రాలు) ముల మధ్య నిక్షిప్తమైన అమ్మవారనే ముత్యం)

291. పురుషార్థప్రదా

పురుష + అర్థ + ప్రదా = జీవికి(పురుషుడు/స్త్రీ) కావలసిన - ప్రయోజనము లను - చక్కగా ఇచ్చునది.(పురుషార్థాలు - ధర్మ, అర్థ, కామ, మోక్షములు)

(వివాహ మంత్రంలో ధర్మేచ - అర్థేచ - కామేచ - నాతిచరామి అని చెప్తారు. ఈ మూడింటిని భార్యా భర్తలిరువురు కలిసి సాధించవచ్చు. కాని మోక్షం మాత్రం వ్యక్తిగతమైనది)

292. పూర్ణా

పూర్ణా = (పరి)పూర్ణురాలు.

(కొలతలేనిది, మొదలు తుది లేనిది, క్షయ వృద్ధులు లేనిది పూర్ణం అవిడే అమ్మవారు)
(పూర్ణమదఃపూర్ణమిదం... అనే శాంతి పాఠంలో చెప్పిన పూర్ణం అమ్మవారే)

293. భోగినీ

భోగినీ = భోగములను అనుభవించునది / ఇచ్చునది. (భోగము = త్రాచుపాము పడగ)

(2. భోగిగా మనలను తయారు చేయునది. 3. కుండలినీ రూపము గలది)

294. భువనేశ్వరీ

భువన + ఈశ్వరీ = (చతుర్దశ) భువనములకు - అధినాథురాలు.

(2. మనలోని ప్రజ్ఞాస్థితులను తెలిపే వివిధ లోకాలకు అధి నాయకురాలు. 3. భు + వన + ఈశ్వరి = పుట్టుకకు - వనములకు (జలములకు) - అధినాయకురాలు)

295. అంబికా

అంబికా = తల్లి

296. అనాదినిధనా

అనాదినిధనా = ఆది, అంతము లేనిది. (జనన మరణములు లేనిది)

297. హరిబ్రహ్మేంద్రసేవితా

హరి + బ్రహ్మ + ఇంద్ర + సేవితా = విష్ణువుచేత - బ్రహ్మచేత - ఇంద్రునిచేత - సేవింపబడునది.

"బ్రహ్మ విష్ణుస్తథా శంభుః వాసవో వరుణోయమః। వాయురగ్నిః కుబేరశ్చ త్వష్టా పూషాశ్వినౌ భగః।
ఆదిత్యా వసవా రుద్రా విశ్వేదేవా మరుద్గణాః। సర్వే ధ్యాయంతి తాం దేవీం సృష్టిస్థిత్యంత కారిణీమ్।"(దేవీభాగవతం)

298. నారాయణీ

నారాయణీ = నారాయణత్వ లక్షణము గలది. (నారాయణ - నారాయణీ)

(2.సర్వాంతర్యామిగా ఉన్నట్లు తెలియు ప్రజ్ఞ)("అంతర్బహిశ్చ తత్సర్వం వ్యాప్యనారాయణ స్థితః"(మంత్రపుష్పం)
"సర్వమంగళమాంగళ్యే శివే సర్వార్థసాధికే। శరణ్యే త్ర్యంబకే దేవి నారాయణి నమోఽస్తుతే")

299. నాదరూపా

నాద + రూపా = నాదము యొక్క - రూపము అయినది.

(శ్వాస విడిగా ఉన్నప్పుడు దాని ప్రజ్ఞ దానిదే. మన ప్రజ్ఞ మనదే. శ్వాస వాక్కు అయినపుడు ఈ రెండూ కలిసి నాదమౌతుంది)

300. నామరూపవివర్జితా

నామ + రూపా + వివర్జితా = పేరు - ఆకారము - లేనిది.

(చైతన్య ప్రకృతికి ఐదు అంశాలుంటాయి.అవి నామ, రూప, అస్తి, భాతి, ప్రియములు. మొదటి రెండు మిథ్యాంశములే. మిగిలినవి సత్, చిత్, ఆనందాంశములు - ఈ సత్‌చిదానంద స్వరూపమే అమ్మవారు)

301. హ్రీంకారీ

హ్రీంకారీ = హ్రీంకార స్వరూపిణి

(1. పంచప్రణవాల్లో రెండవది. 2. మాయా భీజరూపిణి, 3. స్థూల, సూక్ష్మ కారణ సంయుక్త రూపిణి అయిన హ్రీంకార స్వరూపిణి. 4. వ్యక్తిశక్తి బీజరూపిణి. 5. భువనేశ్వరీ మంత్రరూపిణి)

('ఓం' కారం పురుషవాచకం - 'శ్రీం' కారం ప్రకృతి వాచకం - 'హ్రీం' కారం శక్తి వాచకం)

302. హ్రీమతీ

హ్రీమతీ = లజ్జాసూచిత బీజాక్షర రూపిణీ. (యాదేవీ సర్వభూతేషు లజ్జారూపేణ సంస్థితా)

303. హృద్యా

హృద్యా = హృదయమునకు ఆనందము అయినది.

(1. హృదయమునకు తీపి అయినది. 2. ప్రతి వారి హృదయంలోను ఉండు తీపి అనుభూతికి స్పందించునది)

(హృదయానికి సంబంధించిన తేజ స్వంతమైన ధాతువును ఓజస్సు అంటారు. శరీరంలేని జీవునికి శరీరం ధరించాలని కోరిక ఉంటే - ఆ కోరిక - ఒక "దంపతి" హృదయాల్లో 'ఓజస్సు' లాగా ప్రారంభిస్తుంది. 'ఇక్కడ పుడదాం' అనే అభిలాష లాగా గర్భంలో వ్యక్తమౌతుంది. అటుపైన అదే ఓజస్సు పుట్టినవాడి హృదయంలో తేనె బొట్టు లాగా మరణంవరకు ఉండి పోతుంది. అ ఓజస్సే ప్రతి వ్యక్తి హృదయంలోని తీపి అనుభూతికి కారణమవుతుంది)

304. హేయోపాదేయవర్జితా

హేయ + ఉపాదేయ + వివర్జితా = విడువదగినది - గ్రహింపదగినది - విడచినది (లేనిది).

(విడువ తగినవి, గ్రహింపతగినవి అనునవి ఏమియు లేనిది)

305. రాజరాజార్చితా

రాజ + రాజ + అర్చితా = రాజులకు - రాజులైన వారిచేత - అర్చింపబడునది.
(రాజులచేత, రాజులకు రాజులైన వారిచేత గూడా అర్చింపబడునది)

306. రాజ్ఞీ



రాజ్ఞీ = రాణి (అన్నిటికీ, అందరికీ, అధికారిణీ)

307. రమ్యా

రమ్యా = అహ్లాదకరమైనది (మనోహరమైనది).

308. రాజీవలోచనా

రాజీవ + లోచనా = పద్మములవంటి - కన్నులు కలది.

309. రంజనీ

రంజనీ = రంజింప చేయునది (రంజనము చేయునది).

310. రమణీ

రమణీ = రమింప చేయునది. (రమ్యత్వము, రంజనీత్వము ఈ రెండును ఒప్పు లక్షణము కలది)

311. రస్యా

రస్యా = రస స్వరూపిణీ (ఆనందరూపిణీ)

312. రణత్కింకిణిమేఖలా

రణత్ + కింకిణి + మేఖలా = మ్రోగుచుండు - చిరుగజ్జెలతో కూడిన - మొలనూలు(వడ్డాణము)/గలది.

313. రమా

రమా = లక్ష్మీదేవి (శ్రీ దేవి) (లక్ష్మీ కళా స్వరూపిణి)

314. రాకేందువదనా

రాకేందు + వదన = పూర్ణిమా చంద్రుని పోలిన - ముఖము గలది.
(2. పూర్ణిమా చంద్రుని తన ముఖంగా కలిగినది)

315. రతిరూపా

రతి + రూపా = ఆసక్తి - రూపమైనది.(ఆనందాసక్తికి రూపమైనది).
('ఆసక్తి' అనే రతీదేవికి మాత్రమే 'ఆనందానుభవం' అనే మన్మథుడు గోచరమౌతాడు)

316. రతిప్రియా

రతి + ప్రియా = ఆసక్తి యందు - ప్రీతికలది. (2.రతీదేవి యందు ప్రీతికలది)

317. రక్షాకరీ

రక్షాకరీ = రక్షించునది. (2.సర్వరక్షణలకు నిలయమైనది)

318. రాక్షసఘ్నీ

రాక్షసఘ్నీ = రాక్షసులను సంహరించునది. (2. అనవసరమైనపుడు రక్షస్సులను గూడా కూల్చునది)
(కోడిగ్రుడ్డు లోని జీవి పిల్లగా మారేవరకు పై పెంకును రక్షస్సులా పనిచేయించే అమ్మవారు రక్షాకరి. పిల్ల పూర్తి రూపాన్ని పొందిన తరువాత అనవసరమైనపుడు రక్షస్సులా పనిచేసిన అదే పెంకును బ్రద్దలయేలాగ చేయించే అమ్మవారు రాక్షసఘ్నీ.)
(వ్యక్తులు సమాజంలో ఎదగాలంటే కొంతవరకు అహంకారం అనే పెంకు ఉండాలి. అటుపైన సాధకునిలా మారాలంటే ఆ పెంకు బ్రద్దలవాలి)

319. రామా

రామా = లక్షణవతి అయిన స్త్రీ (2. క్రీడాత్మక లక్షణం కలది)
(ర (కలుషాలు, కశ్మలాలు పోగొట్టే అగ్నిబీజం) మ (మలినాలను కడిగివేసే జలబీజం)

320. రమణలంపటా

రమణ + లంపటా = రమణుని(భర్త)తో – అత్యంత సాన్నిహిత్య, సామ్య సంబంధము గలది.
(రమణునితో విడదీయలేని సంబంధము కలది. అర్ధనారీశ్వరతత్వం)

321. కామ్యా

కామ్యా = కోరదగినటువంటిది.

322. కామకలారూపా

కామ + కళా + రూప = కామేశ్వరుని – కళయొక్క – రూపమైనది. (2. కామకళా బీజరూపిణి)

323. కదంబకుసుమప్రియా

కదంబ + కుసుమ + ప్రియా = కడిమి – పువ్వులయందు – ప్రేమకలిగినది.
(చెట్లలో లక్ష్మీప్రదమైనవి తులసి, కందంబము (కడిమి) బిల్వము (మారేడు)
విష్ణువుకు తులసి, శివునికి లక్ష్మీదేవికి మారేడు, అమ్మవారికి కడిమి అంటే ఎక్కువ ఇష్టం)

324. కళ్యాణీ

కళ్యాణీ = శుభ(మంగళప్రదమైన)లక్షణములు కలది.
(2. శుభప్రదమైన వాక్స్వరూపిణి. 3) బ్రహ్మప్రాప్తిని పొందించు కల్యాణము యొక్క రూపము.)

325. జగతీకందా

జగతీ + కందా = జగత్తుకు – మూలమైనటువంటిది.

326. కరుణారససాగరా

కరుణారస + సాగరా = దయాలక్షణానికి - సముద్రము వంటిది.
(2. కరుణారస అమృత స్వరూపిణి)

327. కళావతీ

కళావతీ = కళాస్వరూపిణీ (సకల కళా స్వరూపిణీ)

328. కలాలాపా

కల + ఆలాపా = (సమస్త)కళలను - ఆలాపనా స్వరూపముగా కలిగినది.

329. కాంతా

కాంతా = (కామేశ్వరునిచే)కామింపబడినటువంటిది.
(2. బ్రహ్మాఅంతమునకు కారణమైనది (ప్రళయములో). 3. బ్రహ్మమును తన అంతఃస్వరూపముగా గలది. 4. అందరికీ గమ్యమైనది.)

330. కాదంబరీప్రియా

కాదంబరీ + ప్రియ = పరవశించుటను - ఇష్టపడునది.

331. వరదా

వరదా = వరములను(శ్రేయస్సును కలుగ చేయునవి) ఇచ్చునది.
(2. యజమాని రూపంలో దక్షిణను ఇచ్చునది)

332. వామనయనా

వామ + నయనా = అందమైన (అనుగ్రహ పూరితమైన) - నేత్రములు గలది
(2. శివుని కన్నుగా నున్నది. 3. శివుని పొందింపచేయునది. 4. వాత్సల్య, మమతలను తన రెండు కన్నులుగా గలది. 5. ఇడానాడీ ప్రజ్ఞారూపిణి)

333. వారుణీమదవిహ్వలా

వారుణీ + మద + విహ్వలా = వరుణసంబంధమైన - పరవశత్వము చెందిన - మనోలక్షణము గలది. (మోక్షానంద పరవశత్వ లక్షణము గలది)

334. విశ్వాధికా

విశ్వ + అధికా = ప్రపంచమునకు - మించినది. (అనగా అధికురాలు)

335. వేదవేద్యా

వేద + వేద్యా = వేదముల చేత - తెలియదగినది. (వేదముల ద్వారా తెలియదగినది)
(అమ్మవారి చింతామణి గృహానికి తూర్పు ద్వారం ఋగ్వేదం, దక్షిణ ద్వారం యజుర్వేదం. పశ్చిమద్వారం అథర్వణ వేదం, ఉత్తరద్వారం సామవేదం.)

336. వింధ్యాచలనివాసినీ

వింధ్యాచల + నివాసినీ = వింధ్యపర్వత ప్రాంతమున - నివాసము గలది.

(2. మణిపూర చక్రము నందు నివాసము గలది)

(దుర్గలు రెండు విధాలు - పులివాహనం గల దుర్గ, సింహవాహనం గల దుర్గ - పులివాహనం గల దుర్గ వింధ్యాద్రి గుహల్లో, సింహవాహనం గల దుర్గ సహ్యాద్రి గుహల్లో వుంటుంది అంటారు) (యశోదా గర్భంలో పుట్టి శుంభ నిశుంభులను సంహరించిన దుర్గ విధ్యావాసినీ - సహ్యాద్రి (పశ్చిమాన్న (మూలాధార చక్రం) ఉన్న మహిషాసురుని సింహవాహనియైన దుర్గ సంహరించింది)

337. విధాత్రీ

విధాత్రీ = విధానము (ప్రణాళిక) ను చేయునది

(విశేషమైన రీతిలో విశ్వం యొక్క (భారాన్ని) బరువు బాధ్యతలను మోయునది)



338. వేదజననీ

వేద + జననీ = వేదములకు - తల్లి.

339. విష్ణుమాయా

విష్ణు + మాయా = విష్ణుమూర్తి యొక్క - మాయా స్వరూపిణి.

(యాదేవీ సర్వభూతేషు విష్ణుమాయేతిశబ్దితా)

340. విలాసినీ

విలాసినీ = వినోదాత్మక, క్రీడాత్మక లక్షణము గలది.

(1. యోగమార్గధ్యేయ సాధ్యాసాధ్యాలను నియంత్రించే అమ్మవారి ఒక విశిష్టశక్తి. 2. వినోదాత్మకంగా, క్రీడాత్మకంగా సృష్టి ప్రణాళికను నిర్వహించునది)

341. క్షేత్రస్వరూపా

క్షేత్ర + స్వరూపా = క్షేత్ర పదంచే సంకేతింపబడే(శరీరము, భూమి, పొలము, పుణ్యక్షేత్రము) వాటి - స్వరూపంగా నుండునది. (నామ రూపాత్మకమైన స్థూల ప్రపంచ స్వరూపిణి)

(ప్రతి జీవిలో 'దేహి' 'దేహము' అని రెండు భాగాలుంటాయి. తాను భౌతికంగా వుండటానికి జీవి అనే గృహస్థు కల్పించుకున్న గృహమే దేహం. జీవిలోని ఈభాగమే క్షేత్రం)

342. క్షేత్రేశీ

క్షేత్ర + ఈశీ = క్షేత్రమునకు - అధికారిణీ (1. జీవ శరీరాన్ని (దేహి) నడిపే చైతన్యశక్తి. 2. నామరూపాత్మకమైన స్థూల ప్రపంచాన్ని అదృశ్యంగా వుండి నడిపించే చైతన్యశక్తి)

343. క్షేత్రక్షేత్రజ్ఞపాలినీ

క్షేత్ర + క్షేత్రజ్ఞ + పాలినీ = స్థూలభాగమైన దేహమును - సూక్ష్మభాగమైన దేహిని - పాలించునది (రక్షించునది)

344. క్షయవృద్ధివినిర్ముక్తా

క్షయ + వృద్ధి + వినిర్ముక్తా = తరుగుదల - పెరుగుదల - లేనిది.

(1. తరిగే లక్షణం, పెరిగే లక్షణం వర్తించనిది. 2. క్షీణించే, వృద్ధి చెందే లక్షణాలచే వదలివేయబడినది. 3. ఇతరుల పట్ల మాటి మాటికీ మారుతూ వుండే అభిప్రాయాలను గాని, తన పట్ల తన కుండే తక్కువ ఎక్కువ భావాలు గాని లేకుండా చేయునది)

345. క్షేత్రపాలసమర్చితా

క్షేత్రపాల + సమర్చ్ఛిత = క్షేత్రపాలకునిచే (జీవునిచే) - అర్చింపబడునది.

346. విజయా

విజయా = విశిష్ఠ(విశేషమైన) జయమును కలిగినది.

(1. ఎప్పుడూ ఎక్కడా అపజయము లేనిది. 2. సుగుణాలను అలవరచుకోడానికీ, సర్దుబాట్లు చేసుకోడానికి కావలసిన అవకాశాలు కల్పించి, విజయం పొందడానికి దోహదపడునది.

347. విమలా

విమల = మలినములు స్పృశింపనిది. (2. ఏ విధమైన మలిన భావములు లేనది)

(తనపై విజయాన్ని సాధించిన సాధకునికి విమలత్వము ఉంటుందని ఈ నామం సూచిస్తుంది

348. వంద్యా

వంద్యా = నమస్కరింపతగినది.

(విజయము, విమలత్వము సాధించిన సాధకుడు వందనీయుడౌతాడు అని ఈ నామం సూచిస్తుంది)

349. వందారుజనవత్సలా

వందారు +జన +వత్సలా = నమస్కరించు శీలము గల-జనుల యందు-వాత్సల్యము గలది.

(వందారు జనం = నిత్యం వృద్దులసేవ, పెద్దల ఎడ గౌరవ భావం ఉన్నవారు. వీరికి ఆయుర్దాయం, విద్య, కీర్తి, బలము వృద్ధి చెందుతాయి.)

350. వాగ్వాదినీ

వాగ్వాదినీ = వాక్కులను చక్కగా వ్యక్తపరచగలుగుటకు ప్రేరణ నిచ్చు పరావాగ్దేవత.

351. వామకేశీ

వామక+ ఈశీ(వామకేశీ) = వామకేశ్వరుని భార్య. (2. అందమైన కేశ సంపద కలిగినది)

352. వహ్నిమండలవాసినీ

వహ్ని + మండల + వాసినీ = అగ్ని - ప్రాకారమునందు - వసించునది.

353. భక్తిమత్కల్పలతికా

భక్తిమత్ + కల్పలతికా = భక్తికలవారిపట్ల - కల్పవృక్షపు తీగవంటిది.

(చతుర్విధ భక్తులు - ఆర్తులు, జిజ్ఞాసువులు, ఆర్థార్థులు, జ్ఞానులు)
(భక్తి - శ్రవణం, కీర్తనం, స్మరణం, పాదసేవనం, అర్చనం, వందనం, దాస్యం, సఖ్యం, ఆత్మనివేదనం)

354. పశుపాశవిమోచనీ

పశుపాశ + విమోచనీ = వివిధ పాశములచే బంధింపబడువారిని (భవబంధముల నుండి) - బంధ విముక్తులను చేయునది.

355. సంహృతాశేషపాషండా

సంహృత + అశేష + పాషండా = సంహరింపబడిన - సకలమైన పాషండులు - కలది.
(పాషండులు = ధర్మ విరుద్ధ ప్రవర్తన కలవారు, వేద నిందితులు, విద్యుక్త ధర్మాలు నిర్వర్తించని వారు)

356. సదాచారప్రవర్తికా

సదాచార + ప్రవర్తికా = సంప్రదాయబద్ధమైన(శ్రోత్రీయ మార్గము ననుసరించు) - ప్రవర్తింప చేయునది. (శ్రుతులు ఉపనిషత్తులు తెలిపిన ఆచార వ్యవహారాలను, 'సదాచారాలు' అంటారు)

357. తాపత్రయాగ్నిసంతప్తసమాహ్లాదనచంద్రికా

తాపత్రయ + అగ్ని + సంతప్త + సమాహ్లాదన + చంద్రికా = ఆధ్యాత్మిక, ఆధిభౌతిక, ఆధిదైవిక తాపములనెడి - అగ్నిచేత - తపింప చేయబడిన వారలకు - మిక్కిలి సంతోషమును కలుగ చేయునట్టి - వెన్నెల వంటిది.
(1. ఆధ్యాత్మికము (శరీరానికి వచ్చే గుండె నొప్పి, పంటి పోటు, జ్వరాది వ్యాధులు) 2. ఆధి భౌతికము (దొంగల బాధలు, పొరుగువారితో పోట్లాటలు, జంతువుల వలన, కీటకముల వలన వచ్చు బాధలు) 3. ఆధి దైవికము (అతివృష్టి, అనావృష్టి, వడగాడ్పులు మొదలైన బాధలు) (ఆధ్యాత్మిక తాపోపశమనం వ్యక్తిగత ప్రతిఫలం. ఆధి భౌతిక తాపోపశమనం సమాజ శ్రేయస్సు. ఆధి దైవిక తాపోపశమనం జగత్కళ్యాణం.) (మైనం వంటి బుద్ధిని అంతకంటే వేడిగా చంచలంగా వుండే ఇంద్రియాల దగ్గఱకు, మనస్సు దగ్గరకు తీసుకు వెళ్ళకుండా, అంతకంటే స్థిరమైన స్థితిలో చల్లగా వుండే ఆత్మేశ్వరి దగ్గరకు తీసుకువెళ్తే తాపత్రయోపశమనం కలుగుతుంది)

358. తరుణీ

తరుణీ = ఎప్పుడూ తరుణ వయస్సు (ఒకే రీతి యౌవనము) గలది
(2.ఎప్పుడూ పదహారు సంవత్సరాల యౌవనానంద స్థితిలో నుండునది).

359. తాపసారాధ్యా

తాపస + ఆరాధ్యా = తపస్సు చేయువారిచే - ఆరాధింపబడునది.
(ఆహార విహార చేష్టలలో నియమ బద్ధంగా, ద్వంద్వాలకు అతీతంగా, త్రికరణ శుద్ధిగా సదాచారాలను పాటిస్తూ తాపత్రయ రహితులైన వారు తాపసులు)

360. తనుమధ్యా

తను + మధ్యా = కృశించిన(సన్నని) - కటి ప్రదేశము(నడుము) గలది.
(2.శరీర మధ్యంలో వుండే హృదయాంతర్వర్తి. 3. వెన్నెముకలో సుషుమ్నగా నుండునది. 3. అధోలోక వాసులకు ఊర్ధ్వలోక ప్రాప్తిని కలుగ చేయుటకు తిన్నగాను, సన్నని ద్వారముగాను నుండునది.)

361. తమోఽపహా

తమస్+అపహా = చీకటిని, అజ్ఞానమును, జడత్వమును పోగొట్టునది.
(అవిద్యను, అజ్ఞానుల అజ్ఞానాన్ని పోగొట్టి బ్రహ్మజ్ఞానాన్ని చేకూరుస్తుంది. 2. అర్థంకాని విషయం పట్ల అవగాహన కలగేలా చేస్తుంది)

362. చితిః

చితిః = కూర్పు (కూర్చుట, ప్రోగుచేయుట, పేర్చుట, సమీకరించుట).
(జ్ఞానబిందు సమీకరణ చేసి జ్ఞానాన్ని కలుగజేయునది.

363. తత్పదలక్ష్యార్థా

తత్పద + లక్ష్య+అర్థ(లక్ష్యార్థా) = తత్(ఈశుడు ఈశ్వరి కలసి ఉన్న మూలకారణం) పదముచే నిర్దేశింపబడు - లక్ష్యము యొక్క ప్రయోజనముగా నున్నది.
(2.'తత్' పద లక్ష్యంలోని అర్థభాగంగా వున్న ఈశ్వరి. 3. 'తత్' పద లక్ష్యంలోని అర్దభాగమైన ఈశుని తన లక్ష్యార్థంగా వున్నది)

364. చిదేకరసరూపిణీ

చిత్ + ఏకరస + రూపిణీ = జ్ఞానచైతన్యమే - ఒకే ఒక రసముగా (సర్వసారముగా) - స్వరూపముగా గలది. (సారభూతమైన చైతన్యమే తన రూపంగా గలది)

365. స్వాత్మానందలవీభూతబ్రహ్మాద్యానందసంతతిః

స్వ+ఆత్మ+ఆనంద(స్వాత్మానంద) + లవీభూత + బ్రహ్మ+ఆది+ఆనంద సంతతిః (బ్రహ్మాద్యానంద సంతతిః) = తనకు సంబంధించిన ఆనందముతో - లేశమాత్రమైన - బ్రహ్మానందము, ప్రజాపతి ఆనందము - మొదలైన ఆనందముల సమూహము గలది.
(యువకుడు, సాధుత్వము గలవాడు, వేదాధ్యయనం చేయువాడు, శిష్టాచార సంపన్నుడు, దృఢవంతుడు, బలవంతుడు, కోరికలు తీరి ఈ భూమిని పాలించువాడును అయిన ఒక మనుష్యుని ఆనందాని మానుషానందము అంటారు. (ఒక వంద మానుషానందాలు ఒక మనుష్య గంధర్వానందానికి, ఒక వంద మనుష్య గంధర్వానందాలు ఒక దేవగంధర్వానందానికి, ఒక వంద దేవ గంధర్వానందాలు ఒక చిరలోక లోక పితురుల ఆనందానికి, ఒక వంద చిరలోక....) ఇలా వంద వంద పెంచుకుంటూ వెలితే వచ్చే ఆనందాలు - మనుష్య గంధర్వానందం, దేవ గంధర్వ ఆనందం, చిరలోక లోక పితరుల ఆనందం, ఆజానజ దేవానందం, కర్మదేవానందం, దేవానందం, ఇంద్రానందం, బృహస్పతి ఆనందం, ప్రజాపత్యానందం, బ్రహ్మానందం - ఇన్ని వంద వంద ల ఆనందాలు అమ్మవారికి లేశమాత్రమే)

366. పరా

పరా = పరాస్థితిలోని వాగ్రూపము

(వాక్కుగా వ్యక్తం కాబోయే శబ్దతత్త్వ అక్షర బ్రహ్మస్థితిలో నున్న పరావాక్కు)

(వ్యక్తం కాబోయే సృష్టికి ముందున్న బ్రహ్మను 'పరా' అంటారు. అలాగే, వ్యక్తం కాబోయే వాక్కు ఉచ్చరించబడటానికి ముందు బ్రహ్మగా అంటే 'ఉచ్చరించేవాడు' గా ఉండునది.)

367. ప్రత్యక్చితీరూపా

ప్రత్యక్ + చితీ + రూపా = స్వస్వరూపము యొక్క - జ్ఞానమే - స్వరూపముగా గలది.

(తనను గురించి తనకు తెలిసే జ్ఞానము యొక్క స్వరూపమే ఇంతకు ముందు చెప్పిన పరావాక్కు యొక్క రూపం.)

368. పశ్యంతీ

పశ్యంతీ = రెండవస్థితిగా వ్యక్తం కాబోయే వాక్కు

(హృదయకమలంలో ప్రవేశించిన పరావాక్కు యొక్క సూక్ష్మరూపమైన రెండవ స్థితిలోని వాక్కు)

(శబ్దాన్ని ఉచ్చరిద్దామనే సంకల్పం మొట్టమొదట సహస్రార చక్రంలోని కేంద్రబిందువు వద్ద కలుగుతుంది. ఇది పరావాక్కు యొక్క స్థానం. సంకల్పం కలిగిన వెంటనే సుషుమ్న ద్వారా మూలాధార చక్రం వద్ద కార్యరూపంలో జరగటానికి ప్రేరణ జరుగు తుంది. శబ్ద ప్రసారానికి ఒక యానకం వుండాలి కాబట్టి, ఈ ప్రేరణ వల్ల ముందుగా హృదయకమలంలోని అనాహత చక్రం వద్ద వాయువు ఉత్పన్నమౌతుంది. ఈ స్థితిని వాక్కు యొక్క పశ్యంతీ స్థితి అంటారు. ఇది బిందువుకు బాహ్యంగా వుండే మొదటి త్రిభుజం చేత శ్రీచక్రంలో సూచింపబడుతుంది. యాభై మాతృకా వర్ణాలు అవ్యక్తంగా ఇక్కడ వుంటాయి. ఈ మాతృకా వర్ణాలే పశ్యంతీ వాగ్రూపాలు. వీటి ధ్వనులన్నీ వాయురూపంలో ఇక్కడ అవ్యక్తంగా వుంటాయి.)

369. పరదేవతా

పరదేవత = పశ్యంతీ వాక్కు యొక్క సూక్ష్మ రూపము.

370. మధ్యమా

మధ్యమా = పశ్యంతీ, వైఖరీ వాక్కులకు మధ్య వుండు స్థితికి సంబంధించిన వాక్కు.

'హృదయ కమలంలో పశ్యంతీ స్థితిలో వున్న వాక్కు అటుపైన తలకు మొండెమునకు మధ్యన వంతెన లాగా వుండే కంఠం వద్ద గల విశుద్ధి చక్రస్థానానికి చేరుతుంది. ఈ స్థితిలో వుండే వాక్కును మధ్యమా అంటారు)

371. వైఖరీరూపా

వైఖరీ రూపా = స్పష్టముగా వ్యక్తమైన వాక్కు.

(మూలాధారం నుండి బయలు దేరిన పరావాక్కు అనాహతం ద్వారా ఊర్ధ్వంగా పోతూ పశ్యంతీస్థితిని దాటి మధ్యమా స్థితిలో విశుద్ధినిచేరినపుడు శుద్ధమై, నాలుక, తాలు, ఓష్ఠములు(పెదవులు), శిరస్సు, నాసికాస్థానములందు సుస్పష్ట రూపాన్నిపొంది, నాలుక సహాయంతో ముఖం(నోరు) ద్వారా ఉచ్చరింపబడి

వ్యక్తమౌతుంది. చివరిదశలో సుస్పష్టంగా నోటి ద్వారా ఉచ్చరింపబడిన వాక్కును వైఖరీ స్థితిలో వున్న వాక్కు అంటారు. ఈ నాల్గవస్థితిలో వైఖరీ వాక్కు మాత్రమే ప్రపంచానికి విదిత మవుతుంది (శ్రోతలు వినగలుగుతారు) (వాక్కుకు నాలుగు స్థితులు ఉంటాయి. వీటిలో మూడు గుహాలోనే వుంటాయి. నాల్గవస్థితిలోని వాక్కే మనుష్యులు పలుక గలుగుతున్నారు – వినగలుగు తున్నారు) (పరాస్థితి సంకల్పము గాను, పశ్యంతీ స్థితి భావము గాను, మధ్యమాస్థితి సంకేతముగాను, వైఖరీ స్థితి ఉచ్చారణ గాను సమన్వయపరచుకోవచ్చు)

(ముఖం ద్వారా వ్యక్తమయే ఒక పదం, రెండు పదాలు, నాలుగుపదాలు, ఎనిమిది పదాలు ... ఇలా అనేక అక్షరాల రూపంలో వ్యక్తమయే వాక్కును గౌరీదేవి తో పోలుస్తారు – గౌరీర్మిమాయ సలిలాని తక్షత్యేక పదీ, ద్విపదీ సాచతుష్పదీ, అష్టాపదీ, నవపదీ, బభూవుషీ సహస్రాక్షరా పరమేవ్యోమన్. = గౌః అంటే వెలుగు. గౌరి అంటే లోపల ఉన్న అర్థాన్ని బయటకు వెలుగుగా ఇచ్చునది.)

(వాక్ప్రపంచంలో నాల్గవ వంతు మాత్రమే మనుష్యులు వినగలిగి నట్లే భౌతిక ప్రపంచంలో నాల్గవ వంతు మాత్రమే మనుష్యులు చూడగలిగేది) ("పాదోఽస్యవిశ్వాభూతాని, త్రిపాదస్యా మృతందివి" – మంత్రపుష్పం) (జీవికూడా మాతృగర్భంలో తొమ్మిది నెలలు వుండి, అటుపైన ప్రసవింపబడి భౌతికంగా ప్రపంచంలోకి వ్యక్తమౌతాడు. అంటే జీవి గర్భంలో ఉన్నప్పుడు జరిగిన కాలం 9 నెలలకు(270 రోజులు – దేవమానంలో 270 రోజులు(మనుష్యమానంలో 270 సంవత్సరాలు) మిగిలిన 3 నెలలకు సమానమైన తొంభై రోజులు (మనుష్య మానంలో 90 సంవత్సరాలు) అంటే మిగిలిన నాల్గవ వంతు మాత్రమే భౌతికంగా చూడగల్గుతున్నాడు)

372. భక్తమానసహంసికా

భక్త + మానసా + హంసికా = భక్తులయొక్క – మనస్సులందు విహరించు – ఆడు హంస.
(భక్తుల యొక్క మనస్సరస్సులలో ఆడు హంసగా విహరించునది)

373. కామేశ్వరప్రాణనాడీ

కామేశ్వర + ప్రాణనాడీ = శివుని – ప్రాణనాడీ స్వరూపిణి.
(కామేశ్వరుని ప్రణాళికకు ప్రాణనాడి (అతి ముఖ్యమైనది) వలె నుండునది.)

374. కృతజ్ఞా

కృతజ్ఞా = చేయబడే పనులన్నీ తెలిసినది.
(1. అందరూ చేయు అన్ని విధములైన కృత్యములను గూర్చి తెలిసినది. 2. చేసిన పనిని బట్టి ప్రతిఫలమును సమకూర్చునది.) (సూర్య, చంద్ర, యమ, కాల, పంచ భూతాలు అనే తొమ్మిది మంది సాక్షుల ద్వారా ప్రాణులు చేసే మానసిక, శారీరిక దుష్కృత్య, సుకృత్యాలన్నీ అమ్మవారికి తెలుస్తాయి)

375. కామపూజితా

కామ + పూజిత = కామునిచే – పూజింపబడునది.
(కాముడు అంటే శివుడు, మన్మథుడు, కోర్కెలు కలవాడు) (1. శివునిచే పూజింపబడునది. 2. మన్మథునిచే పూజింపబడునది. 3. కోర్కెలు గల వారిచే పూజింపబడునది)

376. శృంగారరససంపూర్ణా

శృంగ+అర+రస(శృంగారరస) + సంపూర్ణ = శీర్షములతోను, కోణములచేతను, నవరసాదినావముల చేతను - (కూడి) నిండుగా వున్నది.

(1. కోణ, దళ, నవావరణ రసదేవతా సమన్వితమైన శ్రీ చక్ర సంపూర్ణ స్వరూపము. 2. బ్రహ్మానందముతో నిండి వుండునది.)

(శృంగము అంటే కొమ్ము, కోణము (శీర్షము), అర అంటే కోణము (మూల) (దళ), రస అంటే నవరస సంబంధమైన వాటితో సంపూర్ణా అంటే సంపూర్ణత్వము చెల్లునది. 'శ్రీ చక్రం' శీర్షాలు, త్రిభుజాలు, కోణాలు, అవరణాలు వాటి వాటి వద్ద వుండే శృంగార రసాధిదేవతలతో నిండుగా వుంటుంది)

377. జయా

జయ = జయస్వరూపిణి (అపజయము లేనిది)

(2. తనను అర్చించిన వారికి జయాన్ని ప్రసాదించునది)

378. జాలంధరస్థితా

జాలంధర + స్థిత = జాలంధరసూచిత - స్థానమునందున్నది.

(శ్రీచక్రం లోని వసుకోణ దశార యుగ్మ మన్వస్రముల సమూహానికి "జాలంధర పీఠం" అనే సంకేతం వుంది) - (మనలో అనాహత చక్రస్థానంలో ఉంటుంది)

379. ఓడ్యాణపీఠనిలయా

ఓడ్యాణ పీఠ + నిలయా = ఓడ్యాణ పీఠము నందు - ఉన్నది.

(శ్రీచక్రంలోని కేంద్రం వద్ద గల త్రిభుజం) - (మనలో ఆజ్ఞాచక్ర స్థానంలో వుంటుంది)

380. బిందుమండలవాసినీ

బిందుమండల + వాసినీ = బిందువునుపరివేష్టించియుండు స్థానము - వసించునది.

(శ్రీచక్రంలోని కేంద్రగతమైన బిందువు సర్వానందములకు సర్వచక్రాలకు, మాతృకావర్ణాలకు కారణ స్వరూపము - మనలో బ్రహ్మరంధ్రానికి క్రిందుగా వుండే చంద్రమండలం) (జాలంధర, ఓడ్యాణపీఠ, బిందుమండలాలు సూచించే స్థానాలు వరుసగా ప్రేమకు, జ్ఞానానికి, ఆనందానికి నిలయాలు. ఇవే హృదయము, భ్రూమధ్యము, బ్రహ్మరంధ్ర ప్రాంతాలు. వీటినే సత్, చిత్ ఆంనంద స్థితులుగా చెప్పవచ్చు)

381. రహోయాగక్రమారాధ్యా

రహోయాగ + క్రమ + ఆరాధ్యా = ఒంటరిగా చేయు యాగ పద్ధతిలో - క్రమముగా - ఆరాధింపబడునది. (అనన్య భావంతో క్రమమైన పద్ధతిలో ఆరాధింపబడునది)

పిండాండములో శ్రీ చక్ర భావన చేసి, ఆయా ఆవరణ దేవతలు, వారి పరివార దేవతలు, ఆ ఆవరణలు, చక్రములు, దళాలు అన్నిటినీ ఒక క్రమపద్ధతిలో ఆరాధించే విధానాన్ని అంతర్యాగం(రహోయాగం) అంటారు)

382. రహస్తర్పణతర్పితా

రహస్ + తర్పణ + తర్పితా = రహస్యముగా చేయు - తర్పణలచే - తృప్తిచెందునది.

(పైన తెలిపిన రహోయాగంలో ఆయా ఆవరణ దేవతలకు, వారి పరివార దేవతలకు చేసే పూజాంగ తర్పణలకు తృప్తి చెందిన అమ్మవారిని రహస్తర్పణతర్పితా అంటారు)



383. సద్యఃప్రసాదినీ

సద్యః + ప్రసాదినీ = తత్‌క్షణములోనే - అనుగ్రహించునది.
(రహోయాగ క్రమారాధనచే తృప్తిచెందిన క్షణంలోనే అనుగ్రహించునది)

384. విశ్వసాక్షిణీ

విశ్వ + సాక్షిణీ = విశ్వములోని (కృత్యములకు) - ఒకే ఒక సాక్షి.

385. సాక్షివర్జితా

సాక్షి + వర్జితా = సాక్షి - లేనిది. (తనకు సాక్షిగా వేరే ఎవరూ లేనిది)

386. షడంగదేవతాయుక్తా

షట్+అంగదేవత + యుక్తా = ఆరు అంగదేవతలతో - కూడి వున్నది.
(అమ్మవారు వేదస్వరూపిణి - శిక్షా, వ్యాకరణము, ఛందస్సు, నిరుక్తము, జ్యోతిషము, కల్పము అను వేదాంగములు; అలాగే హృదయం, శిరస్సు, శిఖ, కవచము, నేత్రము, అస్త్రము అనే షడంగాలు; అలాగే 1.అంగదేవతలు, 2.ఆయుధ దేవతలు, 3.ఆవరణ దేవతలు, 4.నిత్యా దేవతలు, 5.ఆమ్నాయ దేవతలు, 6.పరివార దేవతలు అను సడంగదేవతలతో కూడి వుండునది)

387. షాడ్గుణ్యపరిపూరితా

షాడ్గుణ్య + పరిపూరితా = ఆరు విధములైన గుణములచే - పుష్కలముగా నిండి యుండునది.
(షడ్గుణాలు:- మహానిర్వాణ తంత్రంలో = భూతదయ, దానము, వైరాగ్యము, సమబుద్ధి, నిర్మోహమాటము, ముముక్షత -- పురాణాల్లో = ఐశ్వర్యము, వీర్యము, యశము, శ్రీ, జ్ఞానము, వైరాగ్యము)

388. నిత్యక్లిన్నా

నిత్య + క్లిన్నా = ఎల్లప్పుడూ - దయార్ద్రతతో తడుపబడి యుండునది)

389. నిరుపమా

నిర్+ఉపమా (నిరుపమా) = పోల్చి చెప్పుటకు ఉపమానము ఏమియు లేనిది.

390. నిర్వాణసుఖదాయినీ

నిర్+వాన (నిర్వాణ) + సుఖ + దాయినీ = సర్వనివృత్తి రూపమైన బ్రహ్మపద ప్రాప్తి (మోక్ష సంబంధమైన) - ఆనందమును - ఇచ్చునది.

391. నిత్యాషోడశికారూపా

నిత్యా + షోడశికారూపా = నిత్యా దేవతలుగానున్న - పదహారు కళల రూపము.
(పదహారు నిత్యాదేవతలను తన స్వరూపముగా గలది)

(చంద్రుని పదహారు కళలకు పాడ్యమి నుండి పూర్ణిమ వరకు కామేశ్వరీ, భగమాలినీ, నిత్యక్లిన్నా, భేరుండా, వహ్నివాసినీ, మహావజ్రేశ్వరీ, శివదూతీ, త్వరితా, కులసుందరీ, నిత్యా, నీలపతాకా, విజయా, సర్వమంగళా, జ్వాలామాలినీ, (వి)చిత్రా (తిరిగి పాడ్యమి నుండి అమావాస్య వరకు ఇవే నామాలు (వి)చిత్రా నుండి కామేశ్వరీ వరకు + 16వ కళగా పైన తెల్పిన15నిత్యలతో వర్తించే మూలా భూతమైన కళను మహానిత్యా అంటారు)

392. శ్రీకంఠార్ధశరీరిణీ

శ్రీ కంఠ + అర్ధ + శరీరిణీ = శివుని - సగము - శరీరముగా నున్నది.

(2.శివుణ్ణి తన అర్ధ శరీరముగా గలది. 3. శ్రీ విద్యను వాక్కుగాను, అర్ధంగాను తన శరీరముగా గలిగినది. 4. శ్రీకంఠుడు అర్ధమగుటకు అనగా, అవగాహన అగుటకు అయన శరీరముగా నున్నది. 5. శివుని సృష్టి ప్రయోజనమునకై ఆయన శరీరముగా నున్నది)

393. ప్రభావతీ

ప్రభావతీ = వెలుగులు విరజిమ్ము రూపము గలది.

(2. అన్నిటిలో మేల్కొని వుండే ప్రకాశ, ప్రజ్ఞాన స్వరూపిణి. 3. సుషమ్నాగ్ని యొక్క, సవితృమూర్తి యొక్క ప్రకాశస్వరూపిణి)

394. ప్రభారూపా

ప్రభా + రూపా = వెలుగుల యొక్క - రూపము.

(2. విప్పారు గుణ రూపము)

395. ప్రసిద్ధా

ప్ర + సిద్ధా = ప్రకృష్టముగా - సిద్ధముగా నున్నది.

(సకలజనులు అహం (నేను) అని వాడబడే దాని రూపంగా ప్రసిద్ధి చెందినది)

396. పరమేశ్వరీ

పరమ+ఈశ్వరీ = పరమునకు అధికారిణి

(పరము = జనన మరణాల కతీతంగా ఉండే నిరపేక్షకంగా, సచ్చిదానంద చైతన్యం)

397. మూలప్రకృతి

మూలప్రకృతి = అన్ని ప్రకృతులకు మూలమైనది.

(ప్రకృష్టమైన ప్రారంభ సృష్టి కృత్యాన్ని నిర్వహించేది - 2. అన్ని ప్రకృతులకు కారణము, మూలము, అయి అతీతముగా ఉండే ప్రకృతి)

398. అవ్యక్తా

అవ్యక్తా = వ్యక్తము కానిది (తెలుసుకొనబడలేనది)

(కన్నులతో చూడలేని, వాక్కులతో వర్ణించలేని ఇతర ఇంద్రియాలతో తెలియబడని, తపస్సు చేత కూడా తెలియబడని 'పరబ్రహ్మ' ను 'అవ్యక్త' మంటారు)

399. వ్యక్తావ్యక్తస్వరూపిణీ

వ్యక్త + అవ్యక్త + స్వరూపిణీ = వ్యక్తమైన(కంటికి కనిపించేవి) - అవ్యక్తమైన (కంటికి కనుపించక అందులో అంతర్లీనంగా ఉండేవి) అన్నిటి యొక్క - స్వరూపముగా నున్నది.

(ఒకే పదార్థంలో, వ్యక్త కార్యంగాను, అవ్యక్త కారణంగాను ఉండునది.)

(వ్యక్తమైన దాన్ని 'కార్యం' అని వ్యక్తం కాకుండా ఉన్నదాన్ని 'కారణం' అని అంటారు)

400. వ్యాపినీ



వ్యాపినీ = వ్యాపనత్వ(వ్యాపించే) లక్షణము కలది.

(విచిత్ర వ్యాపన శీల లక్షణం గలది.)

401. వివిధాకారా

వివిధ + ఆకార = వివిధములైన - ఆకారములతో నుండునది.

(స్థావర జంగమాత్మకమైన ప్రపంచంగా రూపొందునది)

402. విద్యావిద్యాస్వరూపిణీ

విద్యా + అవిద్యా + స్వరూపిణీ = విద్యకు సంబంధించిన భాగమును - అవిద్యకు సంబంధించిన భాగమును - తన రూపముగా గలది.

(ఆకార, రూప, నామాలు అవిద్యకు సంబంధించినవి. అన్నిటికీ అతీతంగా వుండే భాగాన్ని విద్యా అంటారు. అవిద్యచేత లోక వ్యవహారాలు అర్థం చేసుకోబడుతూ, విద్య చేత అసలు తత్త్వం తెలుసుకోబడుతుంది)

403. మహాకామేశనయనకుముదాహ్లాదకౌముదీ

మహాకామేశ + నయన + కుముద + ఆహ్లాద + కౌముదీ = మహాకామేశ్వరుని - కన్నులనెడు - కలువపువ్వులకు - ఆనంద వికాసమును కలిగించు - వెన్నెల వెల్లువ.

(1. మహాకామేశుని కన్నుల కలువలకు ఆహ్లాద వికాసమును కలిగించు వెన్నెల వెల్లువ. 2. కామేశుని చూపు ద్వారా భూమి అనందానికి కారణమైన ఆహ్లాద కరమైన వెన్నెల వెల్లువ. 3. కామేశుడను జిజ్ఞాసువునకు సంతోషమును కలుగచేయు జ్ఞాన స్రవంతి.)

404. భక్తహార్దతమోభేదభానుమద్భానుసంతతిః

భక్త + హార్ద + తమః + భేద + భానుమత్ + భానుసంతతిః = భక్తుల - హృదయగతమైన - అంధకార అజ్ఞానమును - భేదించునట్టి - కాంతితో కూడిన - సూర్యకిరణ పుంజము.

(1. భక్తుల హృదయగతమైన అజ్ఞానాంధకారాన్ని పార ద్రోలి వారిని ప్రజ్ఞానవంతుల్ని చేసే మహాకాంతివంతమైన మధ్యందిన మార్తాండ శ్రేణి వంటిది. లేదా మార్తాండ అఖండ కిరణ పుంజము వంటిది. 2. మనలోపల నుండి మనకు జ్ఞానకాంతిని ఉత్పత్తి చేసుకోగలిగే జ్ఞాన ప్రకాశోపదేశికురాలు).

405. శివదూతీ

శివదూతీ = శివుని వద్దకు పంపిన దూతిక.

(1. శివపరభక్తిని సూచించు అమ్మవారు రూపము. 2. శుక్ల సప్తమికి చెందిన నిత్యాదేవతా స్వరూపము. 3. పింగళానాడీ సమన్వయ స్వరూపము)

406. శివారాధ్యా

శివారాధ్యా = శివునిచే ఆరాధింపబడునది.

(1. సాధకుని శుభకరమైన పనులను చేయించు అమ్మవారి స్వరూపము. 2. ఇడానాడీ సమన్వయ స్వరూపము. 3. శివునిచే ఆరాధింపబడునది.)

407. శివమూర్తిః

శివ + మూర్తిః = శివునియొక్క - స్వరూపము.

(1. సర్వమంగళత్వము మూర్తీభవించిన రూపము. 2. అవ్యక్త శివుని వ్యక్తరూపము)

408. శివంకరీ

శివంకరీ = శుభములు చేకూర్చునది.

(1. సర్వ శుభములను చేకూర్చునది. 2. సుషుమ్నా నాడీ సమన్వయ స్వరూపిణీ)

409. శివప్రియా

శివ + ప్రియా = శివునికి - ఇష్టమైనది (శివుని ఇష్టముగా గలది)

(1. శివునికి ప్రీతికరమైనది. శివునిపై ప్రీతి కలది. 2. మంగళకరమైన వాటియందు ప్రీతి కలిగినది)

410. శివపరా

శివ + పరా = శివుని - పరమావధిగా కలిగినది.

411. శిష్టేష్టా

శిష్ట + ఇష్టా = శిష్టజనులు (సజ్జనులు) యందు - ఇష్టము గలిగినది.

(1. శిష్టులు అంటే అమ్మవారికి ఇష్టం. 2. శిష్టులచేత ఇష్టుల (యాగాదులు) రూపంతో ఆరాధింపబడునది. 3. జిజ్ఞాసువుల, శిష్టేష్టుల రూపంలో నుండునది.)

(శిష్టులు అంటే శేషించినవారు అనగా మిగిలినవారు అని అసలైన అర్థం = వ్యామోహాలకు లోను కాకుండా అసలైన జ్ఞానం మీద, బ్రహ్మ విద్యమీద, సేవ మీద ఆసక్తి ఉండి మిగిలినవారు)

412. శిష్టపూజితా

శిష్ట + పూజితా = శిష్ట జనులచేత - పూజింపబడునది.

413. అప్రమేయా

అప్రమేయా = ప్రమాణములు(కొలతలు) లేనిది(లొంగనిది)

(హద్దులు, అవధులు, పరిమితులు లేనిది.)

("సత్యం జ్ఞానం అనంతం బ్రహ్మ" అనే లక్షణాలున్న అమ్మవారిని కొలవగలమా? ఒక చట్రంలో బిగించగలమా? ఒక నిర్వచనంతో సూక్ష్మీకరించగలమా?ఇవేవి ఎవరి దగ్గిర కుదరవో ఆవిడే అమ్మవారు.)

414. స్వప్రకాశా

స్వప్రకాశా = తనంతటతానే ప్రకాశించునది.

(ఇంద్రియ మనోబుద్ధుల చేత ప్రకాశింపచేయబడలేనిది. ఆవిడ స్వయంజ్యోతిః స్వభావిని.)

415. మనోవాచామగోచరా

మనః + వాచ + అగోచర = మనస్సు చేత - వాక్కుల చేత - గోచరము కానిది (గ్రహింప వీలుకానిది).

(గోచరము అంటే కన్నుద్వారా దృశ్యాన్ని చూడటం, చెవి ద్వారా వాక్కును వినడం నాలుక ద్వారా రుచిని గ్రహించడం అనే విషయాలన్నిటి అర్థమూ ఉంటుంది)

416. చిచ్ఛక్తిః

చిత్+శక్తిః(చిచ్ఛక్తిః) = చైతన్యశక్తి (ప్రతి జీవిలోనూ వుండే చైతన్య శక్తి)

(పరమాణువునందు నుండి పరమాత్మయందు దాకా పని చేసే చైతన్య శక్తి)

417. చేతనారూపా

చేతనా = చలించు తెలివియొక్క రూపము.

('చేత' ను తన గమనము గా గలిగిన చేతనము)

(పై నామములో చెప్పిన చిచ్ఛక్తి ఒక రూపం దాలిస్తే ఆ రూపం చేతనా రూపం అవుతుంది)



418. జడశక్తిః

జడశక్తిః = ఒక స్థితిలో ఉండి పోవునట్లు చేయు శక్తి.

419. జడాత్మికా

జడ + ఆత్మికా = జడశక్తి యొక్క - స్వరూపము.

420. గాయత్రీ

గాయత్రీ = గానము చేసిన (చేయు) వారిని రక్షించునది.

(మననాత్ త్రాయతే ఇతి మంత్రః - గాయంతాం త్రాయతే ఇతి గాయత్రీ.) (న గాయత్ర్యా పరమ్ మంత్రం, నమాతుః పరదైవతమ్ = గాయత్రిని మించిన మంత్రం తల్లిని మించిన దైవం లేవు)

421. వ్యాహృతిః

వ్యాహృతిః = ఉచ్చరింపబడి వ్యాప్తి చెందునది.

(గాయత్రీ మంత్రానికి ముందు ప్రణవ పూర్వకంగా మూడు వ్యాహృతులు చెప్పబడతాయి. అవే భూః, భువః, సువః - ఈ మూడు వ్యాహృతులు ప్రతి వ్యక్తిలోని పాతాళ, మర్త్య, దేవలోకాలను; పదార్థ, శక్తి ప్రజ్ఞా లోకాలను సూచిస్తాయి.) ఇవి కాక (సప్త వ్యాహృతులు సూచించు సప్తలోకాల విభజన - 1. భూః = భూలోకము (పృథివీతత్వము) 2. భువః = భువర్లోకము (అంతరిక్షము) 3. సువః = సువర్లోకము (ప్రజ్ఞాలోకము) 4. మహః = మహర్లోకము (తేజోలోకము) 5. జనః జనోలోకము (జనన లోకము) 6. తపః = తపోలోకము 7. సత్యమ్ = సత్యలోకము)

422. సంధ్యా

సం+ధ్యా (సంధ్యా) (సమ్యక్+ధ్యానము) = చక్కగా ధ్యానము చేయబడునది.
(మనోమయ కోశానికి శిరస్సు యజుర్వేదం, దక్షిణ పార్శ్వం ఋగ్వేదం, ఉత్తర పార్శ్వం సామవేదం, ఆదేశాలు అంటే బ్రాహ్మణాలు ఆత్మ, అధర్వణవేదం ప్రతిష్ఠారూపమైన పుచ్ఛం. (సంధ్య మనోమయ కోశానికి సంబంధించింది) (సూర్యుడు అస్తమించిన తరువాత, నక్షత్ర దర్శనం కాకముందు సాయం సంధ్య, నక్షత్రములు కనబడకపోయిన తరువాత, సూర్యుడు ఉదయించకముందు ప్రాతః సంధ్య)

423. ద్విజబృందనిషేవితా

ద్విజబృంద + నిషేవితా = ద్విజుల చేత - నిశ్శేషముగా సేవింపబడునది.
(సంస్కారము జరిగి ద్విజత్వము పొందిన వారిచే నిశ్శేషముగా సేవింపబడునది)
(జన్మనాజాయతే శూద్రః సంస్కారాత్ ద్విజఉచ్యతే। వేదపాఠీ భవే ద్విప్రః బ్రహ్మజ్ఞానీచ బ్రాహ్మనః॥ (ఉపనయన సంస్కారం వలన ద్విజుడౌతాదు)

424. తత్త్వాసనా

తత్త్వ + ఆసనా = తత్ సంబంధమైన భావమే - ఆసనముగా గలది.
(1. బ్రహ్మ భావనను ఆసనముగా కలిగినది. 2. తత్త్వములు ఆసనముగా గలది. 3. తత్, త్వంలను అధిష్ఠించి యుండునది. (తత్ అంటే 'అది' (ప్రథమపురుష) త్వం అంటే 'నువ్వు' (మధ్యమపురుష). ఈ ప్రథమ, మధ్యమ పురుషలచే సూచింపబడే "నేను" (ఉత్తమపురుష) ను ఆసనముగా గలది అమ్మవారు (అంతా అమ్మవారే)

425. తత్

తత్ = ఆ పరమాత్మను సూచించు పదము. (అమ్మవారి నిర్గుణ తత్త్వాన్ని సూచించే పదం)
('తస్మాత్ విరాడ జాయత' అని పురుష సూక్తంలోను, 'తత్పురుషాయ విద్మహే ... తదేవాగ్నిస్తద్వాయస్త ర్సూర్యః ... అని తైత్తిరీయం లోని నారాయణ ప్రశ్నలోను, 'తత్సవితుర్వరేణ్యం...' అని గాయత్రీ మంత్రంలోను, 'ఓం తద్బ్రహ్మ, ఓం తద్వాయుః .. ఓం తత్సత్యమ్ అని మత్రపుష్పంలోనూ చెప్పబడిన తత్ నిర్గుణ పరబ్రహ్మ సగుణ రూపం)

426. త్వమ్

త్వం = నీవు (ఎదురుగా ఉండే వ్యక్తిని నీవు అంటాము. అలాగే తత్ పదంలో చెప్పబడిన నిర్గుణ పరబ్రహ్మ తత్వం ఎదురుగా రూపుకట్టుకుని ఉంటే అది త్వమ్ (నీవు)

427. అయీా

అయీా = ఓయీా అనునట్లు అమ్మా అని అమ్మవారిని సంబోధించు పదము. (ఓయమ్మా)
(అమ్మవారితో గల సన్నిహిత సంబంధాని తెలుపుటలో సూచించు పదమే)

428. పంచకోశాంతరస్థితా

పంచ + కోశ + అంతర + స్థితా = ఐదు - కోశముల - మధ్యన - ఉండునది.

(ఐదు కోశముల లోను ఉండి పని చేయు చైతన్య శక్తి)

(పంచకోశాలు - అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, అనందమయ - ఈ ఐదు కోశముల లోను ఉండి పనిచేయు చైతన్యశక్తి)

429. నిస్సీమమహిమా

నిస్సీమ + మహిమా = హద్దులు లేని - మహిమగలది.

(ఆది మధ్యాంత రహిత. పంచకృత్య పరాయణ. అనుగ్రహంలోను, ప్రేమలోను, జ్ఞానంలోను వైభవం లోను ఆవిడకు ఆవిడే సాటి)

430. నిత్యయౌవనా

నిత్య + యౌవనా = సర్వకాలములందును - యవ్వన దశలో నుండునది.

(బాల్య, కౌమార, యవ్వన, వార్ధక్యాలు అనే దశలు లేకుండా ఎప్పుడూ 16ఏండ్ల షోడశాబ్ద ప్రపూర్ణగా ఉండునది)



431. మదశాలినీ

మద + శాలినీ = పరవశత్వముతో కూడిన - శీలము కలది.

(అనంద పారవశ్యంలో నుండు స్వభావము గలది)

432. మదఘూర్ణితరక్తాక్షీ

మద + ఘూర్ణిత + రక్త + అక్షీ = పరవశత్వము వలన - తిరుగుటచే - ఎఱ్ఱదనమును పొందిన - కన్నులు గలది.

(ఆనంద పారవశ్యంతో చలించే ఎఱ్ఱ తామరపూల వంటి కన్నులు కలది)

433. మదపాటలగండభూః

మద + పాటల + గండభూః = ఆనందపారవశ్యము వలన - తెలుపు, ఎఱుపుల సమ్మిశ్ర వర్ణములో ప్రకాశించు - చెక్కిళ్ళు కలది.

(ఆనంద పారవశ్యం వలన పాటల వర్ణప్రభతో విరాజిల్లు కపోలాలు గలది)

434. చందనద్రవదిగ్ధాంగీ

చందనద్రవ + దిగ్ధ + అంగీ = మంచి గంధపు రసముతో - పూయబడిన - శరీరము గలది.

(శుద్ధ సత్త్వమైన, ఆహ్లాదకరమైన, మంచి గంధపు రసం పూయబడిన శరీరము కలది)

435. చాంపేయకుసుమప్రియా

చాంపేయ + కుసుమ + ప్రియా = సంపెంగ - పుష్పములందు - ప్రీతి కలది.

436. కుశలా

కుశలా = క్షేమము, కౌశల్యమును గలది. (చక్కని కౌశల్యము కలది)

437. కోమలాకారా

కోమల + ఆకారా = సుకుమారమైన(మృదులమైన) - స్వరూపము గలది.

438. కురుకుల్లా

కురుకుల్లా = ఏదో ఒక ప్రత్యేక సమయంలో వాడబడే ఒక రహస్య పదం(ఈ పదం యొక్క అర్థాన్ని తెలుసుకోడానికి ప్రయత్నించటం కంటె ధ్యానం చేసి అర్థాన్ని సిద్ధింప చేసుకోవడం ఉత్తమం)

439. కులేశ్వరీ

కుల + ఈశ్వరీ = కులమార్గమునకు - ఈశ్వరి

(2. అన్ని రకాల జీవరాశుల ఉత్పత్తికి మూలమైనది. 3. అన్ని కుల వృత్తులకు మూలశక్తి స్వరూపిణి.)

440. కులకుండాలయా

కులకుండ + ఆలయా = కులకుండమును - నిలయముగా గలది.

(మూలాధారం నుండి సహస్రారం దాకా ఉండే సుషుమ్నా మార్గాన్ని కులమార్గమని, కులకుండమనీ అంటారు).

441. కౌలమార్గతత్పరసేవితా

కౌలమార్గ + తత్పర + సేవితా = కౌలమార్గమును - అనుసరించువారిచే - సేవింపబడునది.

(ఆరాధనా పద్ధతులు 1. కౌలాచారము, 2.సమయాచారము)

442. కుమారగణనాథాంబా

కుమార + గణనాథా + అంబా = కుమారస్వామికి - గణపతికి - తల్లి అయినది.

(2. అక్షరంలోని అచ్చు భాగాన్ని సూచించే కుమారస్వామికి, హల్లుభాగాన్ని సూచించే గణపతికి తల్లి అయిన వాగ్దేవతాస్వరూపిణి.)

443. తుష్టిః

తుష్టిః = మానసిక సంతృప్తిని కలిగించునది.

444. పుష్టిః

పుష్టిః = శారీరక పుష్టిని కలిగించునది.(యాదేవీ సర్వభూతేషు పుష్టిరూపేణ సంస్థితా)

445. మతిః

మతిః = బుద్ధి (సర్వజీవులలోను అమ్మవారు బుద్ధిరూపంలో ఉంటుంది)

446. ధృతిః

ధృతిః = ధైర్యము (సర్వజీవులలోను అమ్మవారు ధైర్యరూపంలో ఉంటుంది)

447. శాంతిః

శాంతిః = శాంతి స్వరూపిణి (తొట్రుపాటులేని నిలకడ తనము గలది).

448. స్వస్తిమతీ

సు+అస్తి (స్వస్తి) + మతీ = మంచిగా(ఉండవలసిన విధానములో) ఉండు - మనోలక్షణము గలది. (సంక్షేమస్థితిని మనోలక్షణముగా గలది)

(మానవులకు సంబంధించిన పదం స్వస్తి - పితృదేవతలకు స్వధా - దేవతలకు నమః - అగ్నిదేవుని ఉద్దేశించి చెప్పే స్వాగత వచనం స్వాహా)

449. కాంతిః

కాంతిః = కోరదగినది. (కాంతి స్వరూపిణి)

450. నందినీ

నందినీ = ఆనందిని (ఆనందమును అనుభవించునది.)

(యోగమాయ అయిన దుర్గాదేవి నందుని పుత్రిక కాబట్టి నందినీ - కామధేనువు కూతురు గూడా నందినీ)

451. విఘ్ననాశినీ

విఘ్న + నాశినీ = విఘ్నముల(అనే భావన) ను - నాశము చేయునది.

(విఘ్నములు అనే భావనను కూడా రాకుండా చేయునది)

452. తేజోవతీ

తేజోవతీ = తేజస్సుకలది. (తేజస్స్వరూపిణీ)

(లలితా సహస్ర నామస్తోత్రంలో నామాలుండే మొత్తం 182 1/2 శ్లోకాలు, సంవత్సరంలో వెలుగు భాగానికి సంబంధించిన 182 1/2 రోజుల కాలానికి సరిపోయే పగటి భాగమే)

453. త్రినయనా

త్రి + నయనా = మూడు - కన్నులు కలది. (2.త్రికాల జ్ఞాన నేత్రములు గలది)

(ఎడమ కన్ను చంద్ర, కుడికన్ను సూర్య, ఫాలనేత్రం అగ్ని సంబంధమైనవి. ఈ మూడు ఇడా, పింగళా, సుషుమ్నా నాడులతో గూడా సమన్వయాన్ని కలిగి ఉంటాయి. - చంద్రనేత్రం = రాత్రికి, పిండోత్పత్తికి, గర్భధారణకు, స్వీకరించే గుణానికి, అస్తిత్వానికి, పోషణకు, వర్తమాన కాలానికి; సూర్యనేత్రం = పగటికి, ఇచ్చే గుణానికి, రక్షణకు, భూతకాలానికి; అగ్నినేత్రం = సంధ్యాకాలానికి, వ్యాప్తిత్వానికి, భవిష్యత్కాలానికి, సమన్వయానికి సంబంధించినవి)

454. లోలాక్షీకామరూపిణీ

లోలాక్షీ + కామ + రూపిణీ = (చంచలమైన కన్నులుండు అందమైన) స్త్రీలకు గూడా - మోహము పుట్టు - రూపము గలది.

(1. చంచలాక్షులను గూడా మోహింప చేయు మనోహర రూపము గలది. 2. ఏ దృష్టితో చూచేవారికి ఆ దృష్టితో కనబడునది)

(చంచలమైన కన్నులు ఉండవచ్చు. కాని చంచలమైన మనస్సు ఉండకూడదు)

455. మాలినీ

మాలినీ = మాలికారూపము చెల్లునది (మాల గలది) (అక్షర మాలికా రూపము గలది)
(2.సమస్త వస్తు జీవ జాలములో సూత్రముగా నుండి మాలికవలె రూపము గలది. 3. మాలినీ ఛందస్సుతో ఒక పద్యము లేదా శ్లోక నామముగా నున్నది.)
('అ' కారం నుండి 'హ' కారం దాకానే అక్షరాలు అనుకుంటే క్ష కారం మిగిలిపోతుంది. దీనిని సంఘాత అక్షరంగా, మాలకు మేరువుగా సమన్వయించుకోవచ్చు)

456. హంసినీ

హంసినీ = హంసను(శ్వాసను) గలిగినది (ఆడహంసతో పోల్చతగినది)
మనస్సులో నిల్చిన శ్వాసరూపము.
("గమాగమస్తం గగనాది శూన్యం, చిద్రూప దీపం తిమిరాపహారం। పశ్యామితే సర్వజనాంతరస్థ, నమామి హంసం పరమాత్మ రూపం" - ఈ శ్లోకంలో సర్వాంతర్యామిని హంసతో పోల్చారు)

457. మాతా

మాతా = తల్లి (1. దృశ్యమాన ప్రపంచమునకు తల్లి. 2. తల్లిగా చూడవలసిన వారిలో ఉన్న మాతృస్వరూపిణి. 3. అక్షరాలకు మూలమైన మాతృకావర్ణస్వరూపిణి)

458. మలయాచలవాసినీ

మలయాచల + వాసినీ = మలయపర్వతమున - వసించునది.
(భారతదేశ దక్షిణ ప్రాంతంలో మలయపర్వత చందన వనవాసిని)
(1.దేశానికి ఉత్తరంగా కాశ్మీరు ప్రాంతంలో శారద, దేశానికి మధ్యగా వింధ్య పర్వత ప్రాంతంలో వింధ్యవాసినీ, 3. దేశానికి దక్షినబాగం అయిన కేరళ రాష్ట్రానికి చెందిన మలబారు ప్రాంతంలో ఉండే మలయవాసినీ - ఈ మూడింటినీ త్రిపురాలనీ - ముగ్గురినీ శక్తిత్రయం అనీ అంటారు)

459. సుముఖీ

సు + ముఖీ = మంగళకరమైన - ముఖము(నోరు) కలది.
(ఎవరు నోరు తెరిస్తే ఎదుటి వారికి జ్ఞానం, ఆనందం కలుగుతుందో వాళ్ళను సుముఖా అనే నామంతో పిలుస్తారు. ఈ స్థితి వచ్చి వారి మాటలు, ప్రసంగాలు, రచనలు - "మధు, క్షీర, ద్రాక్షా మధురిమ ధురీణాంః ఫణితయః")


460. నళినీ

నళినీ = నాళము గలిగినది.(అనగా పద్మము వంటిది)
(2. పద్మినీ జాతి స్త్రీలలోని దివ్య లక్షణ స్వరూపిణి)

461. సుభ్రూః

సు + భ్రూః = శుభప్రదమైన - కనుబొమలు కలిగినది.
(భ్రూమధ్యం ప్రాంతంలోనే ఆజ్ఞాచక్రం ఉంటుంది. అందలి ఆజ్ఞాచక్రము నందుశుభముగా వర్తిల్లునది.)

462. శోభనా



శోభనా = సౌందర్యశోభ కలిగినది.
(మంగళకర సౌందర్యశోభతో విరాజిల్లునది.)
(సౌందర్యము, పవిత్రత, స్వచ్ఛత కలిస్తే శోభనత్వం సిద్ధిస్తుంది)

463. సురనాయికా

సుర + నాయికా = దేవతలకు - నాయకురాలు.
(సకల దేవతలకు ముందుండి నడిపించు నాయకురాలు)

464. కాలకంఠీ

కాల + కంఠీ = నల్లని - కంఠము గలది. (కాలమును తన కంఠమునందు కలది)

465. కాంతిమతీ

కాంతిమతీ = ప్రకాశవంతమైన శరీరము కలది. (ప్రజ్ఞాన వంతమైన మతి కలది)

466. క్షోభిణీ

క్షోభిణీ = క్షోభింప చేయునది. (మథించునది)
(1.పరమేశ్వరుని ప్రశాంతచిత్తాన్ని మథించి సృష్టికి ఉన్ముఖుణ్ణి చేయునది. 2. సమస్యలను ఎదుర్కొనబోయే మన చిత్తాన్ని మథించి నిలకడస్థితికి రప్పించి, పరిష్కారాన్ని సూచించే చిద్రూపిణీ)

467. సూక్ష్మరూపిణీ

సూక్ష్మరూపిణీ = సూక్ష్మశక్తి స్వరూపిణీ
(1. సూక్ష్మమైన వాటిలో సూక్ష్మతరమైన రూపము. 2. స్థూలమైన శరీరంలో సూక్ష్మతరంగా ఉండే ఆత్మేశ్వరి.)
(స్థూలమైన తీగ చుట్టల లాంటిది యజ్ఞోపవీతం. దానిలోని విద్యుత్ లాంటిది గాయత్రి. అందువల్ల వచ్చే ఫలితం లాంటిది జ్ఞానం)

468. వజ్రేశ్వరీ

వజ్రేశ్వరీ = వజ్రేశ్వరీ నామంగల ఒక అతిరహస్యశక్తి.
(1. శ్రీ చక్ర కేంద్ర బిందువుకు దగ్గఱగా ఉండే త్రిభుజావరణానికి సంబంధించిన మూడు దేవతలలో ఒక దేవతా రూపము. 2. ప్రస్ఫుటమైన వాక్శక్తిని ఇచ్చు దేవత. 3. సూక్ష్మ శరీరిణి. 4. శ్రీమన్నగరంలోని 12వ ఆవరణమునకు సంబంధించిన దేవత. 5. శుక్ల షష్ఠికి సంబంధించిన నిత్యాదేవత. 6. పిండాండంలో విశుద్ధి చక్రాధిష్ఠాన దేవతా నామము)
(ప్రస్ఫుటమైన వాక్శక్తిని ఇచ్చు దేవత) (పిండాండంలో విశుద్ధి చక్రాధిష్ఠాన దేవత) (కామేశ్వరి, వజ్రేశ్వరి, భగమాలినీ)

469. వామదేవీ

వామ + దేవీ = అందముగా నున్న - దేవత.

(1.అత్యంత సుందరమైన దేవి. 2. అర్ధనారీశ్వరునిలో ఎడమ భాగమైన దేవి. 3. సదాశివునిలో కారణ బీజంగా నిక్షిప్తమై ఉన్న సృష్టిని వ్యక్తపరచునది. 4. వామదేవుని భార్య అనగా శివుని భార్య.) (వామ(ఎడమ)దేవి = అర్ధనారీశ్వరుని ఎడమ భాగమైన దేవి) (అనాహత చక్రాధిష్ఠాన దేవత)

470. వయోవస్థావివర్జితా

వయస్+అవస్థా+విసర్జితా = వయస్సు యొక్క ప్రభావం(అవస్థా ప్రభావం) లేనిది.
(1. వయస్సుకు సంబంధించిన మార్పులు, అవస్థలకు సంబంధించిన మార్పులు చేర్పులు కూర్పులు లేనిది. 2.మణిపూర చక్రానికి అధిష్టాన దేవత)

471. సిద్ధేశ్వరీ

సిద్ధ + ఈశ్వరీ = సిద్ధులకు - అధికారిణి
(1. అణిమాది అష్టసిద్ధులకు పై అధికారిణి, 2. కపిల, త్వష్టాది సిద్ధులకు ప్రభ్వి) 3. స్థాద్విష్ఠాన చక్రానికి అధిష్ఠాన దేవత)



472. సిద్ధవిద్యా

సిద్ధ విద్య = సిద్ధిని ప్రసాదించు విద్యారూపిణి
(2.పిండాండంలో మూలాధార చక్ర అధిష్ఠాన దేవత)

473. సిద్ధమాతా

సిద్ధమాతా = సిద్ధులకు తల్లి (సిద్ధులను కొలుచునది)
(1. కొలతలకు, మానములను మార్చుకొనుటకు మనలో సిద్ధముగా ఉండి పనిచేసే శక్తి. 2.సిద్ధులకు తల్లి. 3. పిండాండంలో ఆజ్ఞాచక్ర అధిష్ఠాన దేవత)

474. యశస్వినీ

యశస్వినీ = యశస్సంపన్నురాలు (కీర్తిమంతురాలు)
(1. రాత్రిలో ఉండే చీకటి రహస్యాన్ని బట్ట బయలు చేసే వెలుగుల తల్లి. 2. పరమేశ్వరుని యశస్సుకు కారణమైన సృష్టి స్వరూపిణి. 3. పిండాండంలో సహస్రార చక్రానికి అధిష్ఠానదేవత)

475. విశుద్ధిచక్రనిలయా

విశుద్ధిచక్ర + నిలయా = విశుద్ధి చక్రము నందు - వసించునది.
(అంతర్మాతృకా వర్ణ న్యాస క్రమముగా సప్త చక్రాల యందు ఉండే అధిష్ఠాన దేవతలు - డాకినీ, రాకినీ, లాకినీ, కాకినీ, సాకినీ, హాకినీ, యాకినీ)

476. ఆరక్తవర్ణా

ఆరక్తవర్ణా = రక్తవర్ణములో నుండునది.
(విశుద్ధి చక్రం దగ్గర ఉండే అమ్మవారి అంశదేవత (డాకినీదేవత). వాక్కు వ్యక్తమవబోయే ముందు గొంతులో స్వరపేటికల గుండా వచ్చే నాదం ఘర్షణకు గురి ఔతుంది. ఈ ఘర్షణనే 'రేఫం' అంటారు)

(శుక్ల+రక్త సమ్మేళనంతో ఆవిర్భవించిన పిండం యొక్క స్థితితో సమన్వయింప బడిన డాకినీ శక్తి)
(మాతృగర్భంలో పడ్డ జీవి యొక్క పిండం ప్రాథమిక దశలో శుక్ల+రక్త సమ్మేళనమైన బిందు రూపంలో ఉంటుంది. ఒక్క వారం రోజులు ఇలాగే ఉంటుంది. పదిహేను రోజులైన తరువాత, ఈ బిందురూపంలో ఉన్న పిండం బుడగ రూపాన్ని పొందుతుంది. నెలాఖరుకు గట్టిపడుతుంది. నెలన్నరకు పిండంలాగా తయారవుతుంది)

477. త్రిలోచనా

త్రిలోచనా = మూడు కన్నులతో దర్శించగలిగేది. (మూడు లోచనములు కలది)
(2. సోమ,సూర్య అగ్నులను, ఋగ్యజుస్సామ వేదములను, దివారాత్ర సంధ్యాకాలములను, భూత భవిష్యద్వర్తమాన కాలములను సూచించు కన్నులు కలది)

478. ఖట్వాంగాదిప్రహరణా

ఖట్వాంగ + ఆది + ప్రహరణ = ఖట్వాంగము - మొదలైన - ఆయుధములు ధరించునది.
(ఖట్వాంగము, ఖడ్గము, త్రిశూలము, చర్మము. - విశుద్ధి చక్రానికి సంబంధించిన శక్తి దేవత ఆయుధాలు)

479. వదనైకసమన్వితా

వదన+ఏక(వదనైక) + సమన్వితా = ఒకే ముఖమును(నోరు) - కూడి ఉన్నది.
(కేవలము ఒకే ఒక నోటితో సమన్వయింపబడిన రూపము గలది)
(గర్భస్థ పిండం ఆహారాన్ని స్వీకరించడానికి ఒక రంధ్రాన్ని కలిగి ఉంటుంది. పిండానికి ఉండే ఈ మొదటి రంధ్రం తర్వాత నోరుగా మారుతుంది)

480. పాయసాన్నప్రియా

పాయసాన్న + ప్రియా = పాయసాన్నము నందు - ప్రీతి కలది. (అన్నప్రాశన పాయసాన్నం తో చేస్తారు) (గర్భస్థ జీవి పిండరూపంలో ఉన్నపుడు గూడా పాయసాన్నం మీద ప్రీతిగా ఉంటుందిట)

481. త్వక్స్థా

త్వక్ + స్థా = చర్మమును - ఆశ్రయించి యుండునది.
(సప్తధాతువులు = చర్మము, రక్తము, మాంసము, మేదస్సు, అస్థి, మజ్జా, శుక్రము)

482. పశులోకభయంకరీ

పశులోక + భయంకరీ = పశుప్రవృత్తికి - భయము గొలుపునది (భయమును కలుగచేయునది)
(మనిషిలో నాభికి దిగువ లోకాన్ని పాతాళలోకం అనీ, నాభికి కంఠానికి మధ్యలోకాని మర్త్యలోకం అనీ కంఠానికి పైన ఉన్న లోకాని దేవలోకం అనీ అంటారు. మనలోని పశుప్రవృత్తి లక్షణాలను సూచించే మహిషాసుర, నరకాసుర, భండాసురాదులుండే పాతాలలోకమే పశులోకం)

483. అమృతాదిమహాశక్తిసంవృతా

అమృతాది + మహాశక్తి + సంవృతా = అమృతా మొదలైన - మహాశక్తుల చేత - పరివేష్టింపబడి యుండునది.

(విశుద్ధి చక్రాధిష్ఠాన దేవత పదహారు మంది మహాశక్తులచేత పరివేష్టింపబడి ఉంటుంది. ఈ పదహారు మంది అక్షరాలలోని 16 అచ్చులచే సూచింపబడతారు = (విశుద్ధి పద్మదళ సూచిక అమృతాది షోడశ మహాశక్తులు) 1.అమృత, 2.ఆకర్షిణి, 3.ఇంద్రాణి, 4.ఈశాని, 5.ఉషకేశి, 6.ఊర్ధ్వ, 7.ఋద్ధిద, 8.ఋూకార, 9. (అలు) కా 10. (అలూ) షా 11.ఏకపదా, 12.ఐశ్వర్యా, 13.ఓంకారి, 14.ఔషధి, 15. అంబికా, 16. అఃక్షరా)

484. డాకినీశ్వరీ

డాకినీశ్వరీ = డాకినీ అని పేరుగల విశుద్ధి చక్రాధిష్ఠాన దేవత

485. అనాహతాబ్జనిలయా

అనాహతాబ్జ + నిలయా = అనాహత చక్రము(పద్మము)నందు - వసించునది.

486. శ్యామాభా

శ్యామభా = శ్యామల వర్ణములో వెలుగొందునది

(అనాహత పద్మ అధిష్ఠాన దేవత యొక్క దేహచ్ఛాయ శ్యామల(నలుపు)వర్ణం)

487. వదనద్వయా

వదన + ద్వయా = ముఖములు - రెండు కలది.

(ప్రాణ (బయట నుండి లోపలకు స్వీకరించే శక్తి) అపాన (లోపల నుండి బయటకు వికర్షించే శక్తి) - ఈ రెండు ప్రక్రియల సూచన)

(పిండం యొక్క రెండవ మాసకాలంలో గాలి పీల్చడానికి మరో రంధ్రం ఏర్పడుతుంది)

488. దంష్ట్రోజ్జ్వలా

దంష్ట్ర + ఉజ్జ్వలా = కోరలచేత - మిక్కుటముగా ప్రకాశించునది.

(అనాహత చక్రాధిష్ఠాన దేవత నల్లని దేహచ్ఛాయతో, రెండు వదనాలతో వుండి, ఆ రెండు ముఖాలలో వెలుగును ప్రసరించే తెల్లని కోరలు ఉంటాయి)

489. అక్షమాలాదిధరా

అక్షమాలా + ఆది + ధరా = రుద్రాక్షమాల (లేదా అకారాది క్షకారాంత వర్ణమాల) - మొదలైన వాటిని - ధరించి యుండునది.

(అనాహిత చక్రాధిష్ఠాన దేవత అక్షమాలను ధరించి ఉంటుంది)

(ఈ దేవత అక్షమాలతో పాటు శూలము, కపాలము, డమరుకము ధరిస్తుంది)

490. రుధిరసంస్థితా

రుధిర + సంస్థితా = రక్తధాతువును - ఆశ్రయించి ఉండునది.

(అనాహతం హృదయానికి సంబంధించినది. హృదయం రక్త ప్రసరణకు ఏర్పాటైన ప్రధాన యంత్రం. అందుకని ఈ చక్రానికి సంబంధించిన దేవత రక్తాన్ని ఆశ్రయించి ఉంటుంది)

491. కాలరాత్ర్యాదిశక్త్యౌఘవృతా

కాళరాత్రి + ఆది + శక్తి + ఔఘ + వృతా = కాళరాత్రి - మొదలైన పేర్లు గల - శక్తి దేవతల - వర్గముతో - పరివేష్టింపబడి యుండునది.

(అనాహత పద్మానికి పన్నెండు దళాలు. ఈ పన్నెండు దళాలను క నుండి ఠ కారందాకా ఉండే పన్నెండు అక్షరాలతో ప్రారంభమయే పేర్లు గల పన్నెండు శక్తి దేవతలు ఉంటారు - వారు (అనాహత పద్మదళ సూచిత 'క' కారాది 'ఠ' కారాంత ద్వాదశ శక్తులు) - 1.కాళరాత్రి, 2.ఖాతీత, 3.గాయత్రి, 4.ఘంటాధారిణి, 5.ఙామిని, 6.చంద్రా, 7.ఛాయ, 8.జయా, 9.ఝంకారి, 10.జ్ఞానరూపా, 11.టంకహస్తా, 12.ఠంకారిని)

492. స్నిగ్ధౌదనప్రియా

స్నిగ్ధ + ఓదన + ప్రియా = (చమురుతో)తడిసిన - అన్నము నందు - ప్రీతిగలది.

(గుండె వల్ల వచ్చే రుగ్మతలు నివారణ అవాలంటే కొవ్వు (నెయ్యి, నూనె, వెన్నమొదలైనవి) తీసుకొనడం బాగా తగ్గించాలి)

493. మహావీరేంద్రవరదా

మహా + వీరేంద్ర + వర + దా = గొప్ప - వీరులైనవారికి - శ్రేష్ఠమైనవాటిని - ఇచ్చునది.

(2. శ్రేష్ఠులైన ఉపాసకులకు అవసరమైన వన్నీ సమకూర్చునది)

494. రాకిణ్యంబాస్వరూపిణీ

రాకిణీ+అంబా+స్వరూపిణీ = రాకిణీ దేవతా స్వరూపముగా నుండునది.

(అనాహత చక్రాధిష్ఠాన దేవత రాకిణీ)

495. మణిపూరాబ్జనిలయా

మణిపూరాబ్జ + నిలయా = మణిపూర చక్రమునందు - వసించునది.

(గర్భస్థమైన జీవి పిండానికి మూడవ మాసంలో కాళ్ళు చేతులు ఏర్పడడానికి సంబంధించిన మార్పులు వస్తాయి)

496. వదనత్రయసంయుతా

వదనత్రయా + సంయుతా = మూడు ముఖములతో - కూడియున్నది.

(గర్భస్థ జీవి పిండానికి మూడవ మాసంలో నోరు ముక్కుతో పాటు కళ్లకు ఏర్పాటు కూడా జరుగుతుంది)

497. వజ్రాదికాయుధోపేతా

వజ్ర + ఆదిక + ఆయుధోపేత = వజ్రము - మొదలైన - ఆయుధములు ధరించినది.

(మణి పూరాబ్జాధిష్ఠాన దేవత నాలుగు చేతులు కలిగి, వజ్రం, శక్తి, దండము, అభయ ముద్రలను ధరించి ఉంటుంది)

498. డామర్యాదిభిరావృతా

డామరి + ఆదిభి + ఆవృత = డామరము - మొదలైన శక్తి దేవతలచే - వరివేష్టింపబడి యుండునది.

(శబ్దానికి స్పందించే లక్షణాలు ఈ మూడవ మాసంలోనే బాగా ఉంటాయి)
(మణిపూర పద్మానికి పది దళాలుంటాయి. – మణిపూర పద్మదళ సూచిత డ కారాది ఫ కారాంత దశ శక్తులు – 1.డామరి, 2.ఢంకారిణి, 3.ణామిరి, 4.తామపి, 5.స్థాన్వి, 6.దాక్షాయణి, 7.ధాత్రి, 8.నందా, 9.పార్వతి, 10.ఫట్కారి)



499. రక్తవర్ణా

రక్త + వర్ణా = (ఎఱ్ఱని)నెత్తురు – రంగులో ఉండునది.
(మణిపూర చక్రాధిష్ఠాన దేవత ఎఱ్ఱని ఎఱుపురంగులో ఉంటుంది)

500. మాంసనిష్ఠా

మాంస + నిష్ఠా = మాంసధాతువును – ఆశ్రయించి ఉండునది.

501. గుడాన్నప్రీతమానసా

గుడాన్న + ప్రీత + మానసా = చక్రపొంగలి వంటి ఆహారము నందు – ప్రీతికలిగిన మనస్సు గలది. (మణిపూరాబ్జ అధిష్ఠాన దేవత రాకిణీ శక్తికి గుడాన్నం అంటే ప్రీతి)
(మూడవ మాసంలో పిండ రూపంలో ఉన్న జీవుడు గుడాన్నాన్ని అభిలషిస్తాడని సూచన. అన్నప్రాశన తరువాత శిశువుకు ముందు పాయసాన్ని, తరువాత నెయ్యి అన్నాన్ని, తరువాత గుడాన్నాన్ని తినిపించడం ప్రారంభించాలి అనే సూచన)

502. సమస్తభక్తసుఖదా

సమస్త + భక్త + సుఖ + దా = అందరు – భక్తులకు – సుఖములను – ఇచ్చునది.
(అన్ని రకముల భక్తులకు అవసరమైన సుఖసంతోషాలను ప్రసాదించునది)

503. లాకిన్యంబాస్వరూపిణీ

లాకినీ+అంబా+స్వరూపిణీ = లాకినీ దేవతా స్వరూపముగా నున్నది.
(మణిపూర చక్రానికి అధిష్ఠాన దేవత పేరు లాకినీ.)

504. స్వాధిష్ఠానాంబుజగతా

స్వాధిష్ఠాంనాంబుజ + గతా = స్వాధిష్ఠాన పద్మమును – పొందినది.
(స్వాధిష్ఠాన పద్మము నందు వసించునది)
(గర్భస్థ పిండానికి నాల్గవ మాసంలో ఉదరం, నడుము భాగాలేర్పడతాయి. ప్లీహము ఈ చక్ర నియంత్రణలో ఉంటుంది)

505. చతుర్వక్త్రమనోహరా

చతుర్ + వక్త్ర + మనోహరా = నాలుగు – ముఖములతో – అందముగా ఉండునది.
(స్వాధిష్ఠాన చక్రాధిష్ఠాన దేవతకు నాలుగు ముఖములు(తలలు) ఉంటాయి. – మూలాధార, స్వాధిష్ఠాన, మణిపూర చక్రాలతో కూడిన కులకుండాన్ని అధోత్రికం లేదా అధో త్రిభుజము అంటారు. త్రిగుణాలకు సంబంధించిన మూడు విధములైన ఆవేశాలు, మరియు కోరికల అంకురములు ఈ నాలుగూ ఇక్కడ

ప్రస్ఫుటంగా ఉంటాయి) (గర్భస్థ పిండానికి నాల్గవ మాసంలో ఇంతకు పూర్వం ఏర్పడిన నోరు, ముక్కు కళ్ళతో పాటు చెవులకు సంబంధించిన ఏర్పాటు కూడా జరుగు తుంది.).

506. శూలాద్యాయుధసంపన్నా

శూల + ఆది + ఆయుధ + సంపన్నా = శూలము - మొదలైన - ఆయుధములను - కూడియున్నది.
(శూలము, పాశము, కపాలము, అభయ ముద్రలను ధరించి యుండునది)
(ఈ నాలుగవ నెలలోనే పిండ రూపంలో ఉన్న జీవునికి పదునైన అంచులు కోణాలు మొదలైన వాటి గుఱించి అవగాహనకు ఏర్పాట్లు జరుగుతాయి)

507. పీతవర్ణా

పీత + వర్ణ = పసుపు పచ్చని - రంగులో ఉండునది.
(స్వాధిష్ఠానచక్ర అధిష్ఠాన దేవత పసుపు పచ్చని వర్ణంలో ఉంటుంది.

508. అతిగర్వితా

అతి + గర్వితా = మిక్కిలి - గర్వముతో ఉండునది.
(ఈ స్వాధిష్ఠానదేవత అతిశయించిన తన తనూ విలాసం చేత అతిశయించిన గర్వాన్ని కలిగి ఉంటుంది)

509. మేదోనిష్ఠా

మేద + నిష్ఠా = మేదస్సు(ధారణశక్తి) ను - ఆశ్రయించి యుండునది.

510. మధుప్రీతా

మధు + ప్రీతా = తేనె(మద్యము) యందు - ప్రీతికలది.

511. బందిన్యాదిసమన్వితా

బందినీ + ఆది + సమన్వితా = బందినీ - మొదలైన పరివార దేవతలచే పరివేష్టింపబడి ఉండునది.
(స్వాధిష్ఠానాంబుజ దళ సూచిత బ కారాది ల కారాంత షట్ఛక్తులు - 1.బందినీ, 2.భద్రకాళి, 3.మహామాయ, 4.యశస్వినీ, 5.రమా, 6.లంబోష్ఠి) (గర్భస్థ పిండం నాల్గవ మాసంలో ఉన్నప్పుడే జీవికి కలిగే పోటీ తత్వలక్షణం, తనను తాను పరిమితులతో బంధించు కోవడం మొదలైన వాటికి సంబంధించిన బీజాలేర్పడతాయి)

512. దధ్యన్నాసక్తహృదయా

దధి + అన్న + ఆసక్త హృదయా = పెరుగు - అన్నమునందు - ప్రీతి కలిగినది.
(అన్నప్రాశన జరిగిన శిశువుకు గూడా పాయసాన్నం, నెయ్యి అన్నం, బెల్లం అన్నం అయిన తరువాత పెరుగు అన్నం ప్రారంభించమని సూచన ఈ నామంలో ఉంది)

513. కాకినీరూపధారిణీ

కాకినీ + రూపధారిణీ = కాకినీ పేరుగల దేవతగా - రూపమును ధరించి ఉండునది.
(స్వాధిష్ఠాన చక్రాధిష్ఠాన శక్తి దేవత కాకినీ.)

514. మూలాధారాంబుజారూఢా

మూలాధార+అంబుజా(మూలాధారాంబుజా) + ఆరూఢా = మూలాధార పద్మము నందు – అధివసించునది.

515. పంచవక్త్రా

పంచ + వక్త్రా = ఐదు – ముఖములు(తలలు) కలది.
(మూలాధార చక్రాధిష్ఠాన దేవతకు ఐదు తలలు ఉంటాయి – పంచభూతాలను, పంచేంద్రియాలను అనుసంధానం చేసే తన్మాత్రలైన శబ్ద, స్పర్శ, రూప, రస, గంధాలు ఈ మూలాధారం వద్ద పనిచేస్తాయి)
(ఐదవ మాసంలో ఏర్పడే స్పర్శ జ్ఞానానికి సంబంధించిన చర్మంతో గర్భస్థ పిండానికి పంచజ్ఞానేంద్రియ పరిపూర్ణత చేకూరుతుంది)

516. అస్థిసంస్థితా

అస్థి + సం + స్థిత = ఎముకలయందు – సమ్యక్(చక్కగా) – ఆశ్రయించి ఉండునది.
(మూలాధార చక్రాధిష్ఠాన దేవత అస్థి(ఎముక) ధాతువును ఆశ్రయించి ఉంటుంది).

517. అంకుశాదిప్రహరణా

అంకుశ + ఆది + ప్రహరణా = అంకుశము – మొదలైన – ఆయుధములు ధరించునది.
(అంకుశము, కమలము, పుస్తకము జ్ఞానముద్రను ధరించి ఉండునది)

518. వరదాదినిషేవితా

వరద+ఆది+నిషేవిత = వరదా మొదలైన నలుగురు పరివార దేవతలచే సేవింపబడునది.
(1.వరద, 2.శ్రియ, 3.షండా, 4.సరస్వతి)

519. ముద్గౌదనాసక్తచిత్తా

ముద్గ + ఓదన + ఆసక్త చిత్తా = పెసరపప్పుతో చేసిన – అన్నము నందు – ఆసక్తి కలిగియుండునది. (పులగము నందు ప్రీతి కలది)
(అన్నప్రాశన పాయసాన్నంతో ప్రారంభించి, క్రమంగా నెయ్యి అన్న, బెల్లం అన్నం, పెరుగు అన్నం తినిపించి అటుపైన పప్పు అన్నం తినిపించడం ప్రారంభించాలి)

520. సాకిన్యంబాస్వరూపిణీ

సాకిన్యంబా + స్వరూపిణీ = సాకినీదేవత యొక్క – రూపముగా ఉండునది.
(మూలాధార చక్రాధిష్ఠాన దేవత సిద్ధవిద్యాదేవి సాకినీ శక్తి రూపంలో ఇక్కడ ఉంటుంది)

521. ఆజ్ఞాచక్రాబ్జనిలయా

ఆజ్ఞా చక్ర + అబ్జ + నిలయా = ఆజ్ఞా చక్ర – పద్మములో – వసించునది
(రెండు కనుబొమల నడుమ ఆజ్ఞాచక్రం ఉంటుంది)

522. శుక్లవర్ణా

శుక్ల + వర్ణ = తెలుపు - రంగులో ఉండునది.

(ఆజ్ఞాచక్రాధిష్ఠాన దేవత పాలవంటి తెలుపు రంగు లో ఉంటుంది)

523. షడాననా

షట్ + ఆననా = ఆరు - ముఖములు(తలలు) గలది.

(గర్భస్థ పిండానికి ఈ చక్రసంఖ్య ఆరు సూచించే ఆరవమాసం వచ్చేసరికి ప్రంచేంద్రియాలతో పాటు మనస్సు గూడా ఏర్పడుతుంది)

524. మజ్జాసంస్థా

మజ్జా + సంస్థా = మజ్జాధాతువును - ఆశ్రయించి యుండునది.

(ఎముకలలో ఉండే కొవ్వు పదార్థాన్ని మజ్జా అంటారు)

525. హంసవతీముఖ్యశక్తిసమన్వితా

హంసవతీ + ముఖ్య శక్తి + సమన్వితా = హంసవతీతో పాటు - ముఖ్యమైన శక్తులతో - కూడియుండునది.

(ఆజ్ఞాచక్రాన్ని సూచించే పద్మం రెండు దళాలు కలిగి ఉంటుంది. వీటి అధిష్ఠాన దేవతలు - హంసవతీ, క్షమావతీ) (పెద్ద ప్రమాదం జరిగినపుడు తెలివికి - శ్వాసకు మధ్య ఉండే సంధానాన్ని లేకుండా ఈ చక్రదేవత చేస్తుంది) (పెద్ద ప్రమాదం జరిగినపుడు తెలివి తప్పించి శ్వాస మాత్రం ఆడేలా చేసే చక్రదేవత)

526. హరిద్రాన్నైకరసికా

హరిద్ర + అన్న+ఏక(అన్నైక) + రసికా = పచ్చని - అన్నమునందు - ప్రీతికలది.

(ఆజ్ఞా చక్రాధిష్ఠాన దేవతకు హరిద్రాన్నం అంటే ఇష్టం)

(అన్నప్రాశన అయిన పిల్లలకు ముందుగా పాలు, నెయ్యి, బెల్లం, పెరుగు పప్పు అన్నాల తర్వాత మాత్రమే పులిహోర వంటి అన్నాన్ని పెట్టాలి)

527. హాకినీరూపధారిణీ

హాకినీ + రూప + ధారిణీ = హాకినీ అనే పేరు గల శక్తి యొక్క - రూపమును - ధరించి ఉండునది. (ఆజ్ఞా చక్రాధిష్టానదేవత హాకినీ)

528. సహస్రదళపద్మస్థా

సహస్రదళ పద్మ + స్థా = సహస్రార కమలమందు - ఉండునది.

(శిరస్సుకు పైన మధ్యగా ఈ సహస్రార(వేయి(అనంతం) దళాలు) చక్రం ఉంటుంది. దీని అధిష్ఠాన దేవత యశస్వినీ)

(గర్భస్థ పిండంలోనికి జీవుడు ప్రవేశించేది ఈ చక్రసంఖ్య సూచించే 7వ మాసంలోనే. 8వ మాసంలో జీవి అవయవాలకు సంపూర్ణత్వం ఏర్పడదు. తొమ్మిదవ మాసంలో సంపూర్ణంగా తయారైన గర్భస్థ

జీవికి 'కూపస్థం' లాగ ఉన్న గర్భకుహరం లోంచి మెల్లగా బయట పడదామనే ఇచ్ఛ కలిగి తదనుగుణమైన కదలికలు ప్రారంభమౌతాయి)

529. సర్వవర్ణోపశోభితా

సర్వ + వర్ణా + శోభితా = అన్ని - రంగులు, అక్షరములు, ధ్వనులతో - శోభిల్లునది.
(అన్ని అక్షరాలు, అన్ని మంత్రాలు వర్ణపటం లోని అన్ని రంగులతో శోభిల్లునది)
(ఈ విషయం సంధ్యావందనంలో "సర్వవర్ణే మహాదేవి, సంధ్యావిద్యే సరస్వతీ" అని చెప్పబడింది.)

530. సర్వాయుధధరా

సర్వ + ఆయుధ + ధరా = అన్ని - ఆయుధములను - ధరించి యుండునది.
(అనంతమైన ఆయుధములను ధరించి ఉండునది.)
(రుద్రనమకంలో "సహస్రాణీ సహస్రధా బాహువోస్తవ హేతయః" అని అంటాం)

531. శుక్లసంస్థితా

శుక్ల + సంస్థితా = శుక్ల ధాతువును - చక్కగా ఆశ్రయించి ఉండునది.
(శుక్ల (శోణిత) బిందువులోనే రాబోయే జీవియొక్క సర్వ లక్షణాలు, రూపగుణ విశేషాలు అన్నీ సూక్ష్మంగా ఇమిడి ఉంటాయి)

532. సర్వతోముఖీ

సర్వతః + ముఖీ = అన్నివైపుల, అంతటా, అనంతమైన - తన ముఖములతో నిండి ఉన్నది.
(1.సర్వతోముఖమైన ఏర్పాట్లతో నుండునది. 2.అనేక ముఖములు కలది)

533. సర్వౌదనప్రీతచిత్తా

సర్వ + ఓదన + ప్రీతి చిత్తా = అన్ని విధములైన - ఆహారములను - ఇష్టపడునది.
(అన్నప్రాశన జరిగిన తరువాత పాలు, నెయ్యి, బెల్లం, పెరుగు, పప్పు, హరిద్రాన్నంల తరువాత అన్ని రకాల పదార్థాలు గూడా పెట్టవచ్చు అనే సూచన ఈ నామంలో ఉంది.)
(అన్నం బ్రహ్మేతి వ్యజానాత్ = అన్నం పరబ్రహ్మ స్వరూపం, అన్నం ననింద్యాత్ = అన్నాన్ని నిందించవద్దు, అన్నం న పరిచక్షీత = అన్నాన్ని పారేయవద్దు, దొంగిలించవద్దు, అన్నం బహుకుర్వీత = అన్నాన్ని సమృద్ధిగా పండించు. తయారు చెయ్యి.)

534. యాకిన్యంబాస్వరూపిణీ

యాకినీ + స్వరూపిణీ = యాకినీ అను పేరు గల దేవత యొక్క - రూపములో ఉండునది.
(సహస్రార కమలాధిష్ఠాన దేవత పేరు యాకినీ)

535. స్వాహా

సు+ఆహా (స్వాహా) = చక్కగా ఆహ్వానించుట(స్వాగతము పలుకుట)
(దేవతలకు సమర్పించేటప్పుడు ఏ దేవతను ఉద్దేశించి సమర్పిస్తున్నామో ఆ దేవత కొఱకు అని చెప్పుచు స్వాహా అని కూడా అనాలి. - ఉదా: ఇంద్రాయ స్వాహా - ఇంద్రాయై దం న మమ = ఈ సమర్పించు

ద్రవ్యము ఇంద్రుని కొఱకు (అందులకు ఇంద్రుని) ఆహ్వానించు చున్నాను. ఇది ఇంద్రునికే చెల్లును గాని నాది కాదు)

(స్వాహాదేవికి మొత్తం పదహారు నామాలు - 1.స్వాహా, 2.వహ్నిప్రియా, 3.వహ్నిజాయా, 4.సంతోషకారిణీ, 5.క్రియ, 6.శక్తి, 7.కాలరాత్రి, 8.పరిపాకకరి, 9.ధ్రువ, 10.గతి, 11.దాహిక, 12.దహనక్షమ, 13.సంసారసార రూప 14.దేవపోషణ కారిణీ, 15.మోదసంసారతారణి, 16.దేవజీవనరూపా.)

(మనలో మూడు రకాల అగ్నులుంటాయి (త్రేతాగ్నులు). అవి. 1.ఆహవనీయము (బ్రహ్మ తేజస్సును పెంపొందింప చేసుకునే స్థితిలోని శుక్రసంబంధమైన తేజస్సు), 2.గార్హపత్యము (సత్సంతాన ప్రాప్తికై ఉపయోగించే స్థితిలోని శుక్రసంబంధమైన తేజస్సు), 3.దక్షిణాగ్ని (కేవలము కామ పరితృప్తికి, మోహపరితృప్తికి, ఇంద్రియ భోగలాలసత్వానికి ఉపయోగపడే స్థితిలోని శుక్ర తేజస్సు). (ఈ మూడు స్థితుల్లోని శుక్రాన్ని పురాణ కథల్లో, ఇతిహాస కథల్లో త్రిపథగామియైన గంగానదిగా వియద్గంగా, మందాకినీ, భోగవతీ అనే పేర్లతో సూచిస్తారు. ఈ మూడు పేర్లతో పిలువబడే గంగానది వరుసగా దేవలోకంలోను, మర్త్యలోకంలోను, పాతాళలోకం లోను ప్రవహిస్తుంది)

(ఈ స్వాహాదేవిని విశుద్ధిచక్రాధిష్ఠాన దేవత అయిన వజ్రేశ్వరి యొక్క మంత్ర విశేషంగాను, ప్రథమమాస గర్భస్థ పిండ విశేషంగాను సమన్వయ పరచుకోవాలి)

536. స్వధా

స్వధా (స్వ+ధా) = శరీర ధారణ ప్రక్రియకు సంబంధించిన స్వాగత వచనము.

(జీవుల సృజనాత్మక శక్తులకు సంబంధించినవారు దేవతలైతే, ఆ జీవుల దేహ ధారణ ప్రక్రియకు దోహదపడు వారు పితృదేవతలు) (దేవతలను 'స్వాహాకారం'తోనూ, పితృదేవతలకు 'స్వధాకారం'తోనూ ఆహ్వానిస్తాము) (స్వాహా, స్వధా అగ్నికి కుడి, ఎడమ పార్శ్వాల్లో ఉంటారు. అంటే ఈ రెండూ సవ్య, అపసవ్య పద్ధతుల్లో ఉంటాయని గూడా గుర్తించాలి. అందుకే స్వాహాతో దేవతలకు ఏదైనా అర్పిస్తున్నప్పుడు యజ్ఞోపవీతం సవ్యంలోను అంటే ఎడమ భుజంమీదను, పితృదేవతలకు తిల, పిండదానాలు అర్పిస్తున్నప్పుడు యజ్ఞోపవీతం అపసవ్యంలో అంటే కుడి భుజం మీద ఉండాలి) (అగ్ని ద్వారా మనం సమర్పించేవి దేవతలకు స్వాహాదేవి ద్వారా, పితృదేవతలకు స్వధా దేవి ద్వారా చేరుతాయి)

(ఈ స్వధాదేవికి ఏడు నామాలున్నాయి. అవి 1.పితృ ప్రాణతుల్య, 2.ద్విజప్రీతికరా, 3.ద్విజజీవనరూపిణి, 4.శ్రాద్ధాధిష్ఠాతృదేవి 5.శ్రాద్ధఫలప్రదా, 6.బ్రహ్మమానసకన్య, 7.పితృతుష్టిప్రదా.)

(ఈ స్వధాదేవిని అనాహత చక్రాధిష్ఠాన దేవత అయిన వామదేవి మంత్ర విశేషంగాను, ద్వితీయ మాస గర్భస్థ పిండ విశేషంగాను సమన్వయ పరచుకోవాలి)

537. అమతిః

అమతిః = మతి (బుద్ధి) వికసించడానికి ముందు ఉన్న స్థితిని సూసించు ప్రజ్ఞాశక్తిని అమతి అంటారు.

(2.సృష్టిద్దామనే కోరిక కలగక పూర్వం ఉన్న స్థితిని, అవ్యక్తాన్ని (మూలప్రకృతిని) సూచించే నామంగా గూడా దీన్ని అర్థం చేసుకోవచ్చు)

(ఈ నామం మణిపూరక చక్రాధిష్ఠాన దేవత అయిన వయోవస్థావివర్జితా శక్తి దేవత యొక్క మంత్రవిశేషంగాను, తృతీయ మాస గర్భస్థ పిండ విశేషంగాను సమన్వయ పరచుకోవాలి.)

538. మేధా

మేధా = బుద్ధి విశేషము

(మతి వల్ల వచ్చిన దాన్ని మేధా అంటారు, ధారణ శక్తిగల బుద్ధి. తానే బ్రహ్మ అన్న విషయం గుర్తుండడం)

539. శ్రుతిః

శ్రుతిః = చెవులతో సంబంధము కలిగినది.

(వినుట ద్వారా తెలుసుకొనవలసిన అత్యంత మహిమగల వినియోగము గల విషయ సముదాయాలను శ్రుతులుఅంటారు. వేదములను 'శ్రుతులు' అంటారు) (మూలాధార చక్రాధిష్ఠాన దేవత యొక్క విశేషాల్ని, ఆరవ మాస గర్భస్థ పిండము యొక్క స్వభావాన్ని గూడా ఈ నామంతో సమన్వయ పరచుకోవాలి)

540. స్మృతి

స్మృతి = మరల మరల గుర్తుకు తెచ్చుకొను లక్షణము.

(వేదాలు శ్రుతులు – మనువు, పరాశరుడు, గౌతముడు, యాజ్ఞవల్క్యుడు మొదలైనవారు ఆ వేదాలను అనుసరించుచు ఒక్కొక్కరు కొన్ని కొన్ని విషయాలను వివరించి వ్రాశారు. వాటన్నిటినీ స్మృతులు అంటారు) స్మృతులు స్వతంత్రమైనవి కావు. శ్రుతులను అనుసరించి ఉండేవి.) (శ్రుతులను ప్రాధాన్యంగా తీసుకునే వారిని శ్రోతీయులని – స్మృతులను ప్రాధాన్యంగా తీసుకునే వారిని స్మార్తులు అనీ అంటారు) (ఆజ్ఞా చక్రాధిష్ఠాన దేవత అయిన సిద్ధమాత యొక్క మంత్ర విశేషాన్ని ఆరవ మాస గర్భస్థ పిండ స్వభావాన్ని ఈ నామంతో సమన్వయ పరచుకోవచ్చు)

541. అనుత్తమా

అనుత్తమా = తనను మించి ఉత్తమమైన దేవత లెవరూ లేనిది.

(సహస్రార చక్రాధిష్ఠాన అయిన యశస్వినీ దేవతా మంత్ర విశేషాన్ని, ఏడవ మాస గర్భస్థ పిండ స్వభావాన్ని ఈ నామంతో సమన్వయ పరచుకోవచ్చు)

542. పుణ్యకీర్తిః

పుణ్య + కీర్తిః = మంచి(పవిత్రమైన) – యశస్సుకలది. (2. భక్తుల పుణ్యకార్యాలకు ప్రతిఫలాలను ఇవ్వడంలో ఖ్యాతి వహించినది. 3. పుణ్యకార్యాల సమష్టి రూపము)

543. పుణ్యలభ్యా

పుణ్య + లభ్యా = పుణ్య నామములచే – పొందబడునది.

(సదుద్దేశంతో చేసే పవిత్ర సత్కార్యాల వలన పొందబడునది)

(చేసే కార్యక్రమం వలన వచ్చే ప్రతిఫలాన్ని బట్టి పుణ్య / పాప కార్యాల నిర్ధారణ)

544. పుణ్యశ్రవణకీర్తనా

పుణ్య + శ్రవణ + కీర్తనా = పవిత్రమైన వాటిని – వినుటకును – కీర్తించుటకును లక్ష్యమైనది (అవకాశమును కలుగ చేయునది)

(2. హరి, హర పుణ్యపదాదుల ఉచ్చారణ, శ్రవణ, కీర్తనాదులకు దోహదపడు "హ్రీం" స్వరూపిణి)

545. పులోమజార్చితా

పులోమజా + అర్చితా = పులోముని కూతురైన శచీదేవిచే - ఆరాధింపబడునది.

(శచీదేవి బృహస్పతి సలహా మేరకు నహుషుని బారినుండి ఇంద్రుడిని,ఇంద్రపదవిని కాపాడుకో గలిగినది)

546. బంధమోచనీ

బంధ + మోచనీ = బంధముల నుండి - విముక్తిని కలిగించునది.

(1. భౌతిక బంధం - ఒకరి చేతిలో గాని, కారాగారంలో గాని, విపత్కర స్థితులలో గాని చిక్కుబడడం. 2. మానసిక బంధం - ఆశ, దురాశలు గాని, కామ క్రోధాలు గాని, అభిమాన దురభిమానాలు గాని ఇలాంటి వాటివలన మనస్సు ఒత్తిడికి లోనుకావడం. 3. ఆధ్యాత్మిక బంధం - గురువు వల్లనో, ఆధ్యాత్మిక సంస్థవల్లనో, క్షుద్రదేవతారాధన వల్లనో, సరిపడని మంత్రం వల్లనో, స్తోత్రం వల్లనో, దురభిప్రాయంతో దురుద్దేశంతో చేసే క్రతువు వల్లనో మనస్సు చిక్కుకుని చికాకు పడడం).

547. బంధురాలకా

బంధుర + అలకా = అందమైన (చిక్కనైన) - కురులు కలిగినది.

(బర్‌బరాళక = అలల వలె, ఉంగరముల వలె, వంకరగాను, కుటిచగాను ఉండు ముంగురులు కలది)

548. విమర్శరూపిణీ

విమర్శ + రూపిణీ = వివేచనను - రూపముగా గలది.

(జ్ఞాన విశ్లేషణకు సంబంధించిన బిందు స్వరూపము)

(దృశ్యమాన బ్రహ్మాండ సంబంధమైన, పిండాండ, ఆత్మ సంబంధమైన ఆత్మానాత్మ వివేచన; అవస్థాత్రయ వివేచన; పంచకోశ, పంచభూత, సప్తధాతు, షట్చక్రాది విషయ, విజ్ఞానాత్మక, విమర్శ వివేచన)

(బిందువులు - 1. చిత్ (మేల్కాంచిన జ్ఞాన బిందువు) 2. ప్రకాశ (జ్ఞాన వికాస వైభవాన్ని సూచించే బిందువు) 3.విమర్శ (ఆ వైభవ విశ్లేషణను సూచించే బిందువు)

549. విద్యా

విద్+యా (విద్యా) = జ్ఞాన (రూపిణీ)

(జ్ఞాన (తెలియచేసేది) జ్ఞేయ (తెలుసుకునేది) జ్ఞాతృ (తెలియబడేది) స్వరూపిణి)

(వేదోపనిషత్తులు, వేదాంగ స్మృత్యాదులన్నిటి సంబంధమైన విద్య అమ్మవారి స్వరూపమే) (పరమాణువు నుండి పరమాత్మవరకు, మనస్సు నుండి మహత్తువరకు విస్తరించి ఉండే ఆత్మజ్ఞాన, శాస్త్ర జ్ఞాన సముచ్చయం విద్య)

550. వియదాదిజగత్ప్రసూః

వియత్+ఆది (వియదాది) + జగత్ + ప్రసూ = ఆకాశము మొదలైన పంచ భూతాత్మకమైన - ప్రపంచమును - చక్కగా సృజించునది.

(పృథివ్యాపస్తేజో వాయురాకాశాదులు తెలుసుకునేవాడికి (నేను) తెలియబడే దానికి (ప్రపంచం) మధ్య ఉండే పొరలు) (పృథివీ తత్త్వం నుండి సూక్ష్మతత్త్వంను తెలుసుకునేట్లుగా చేస్తుంది)

551. సర్వవ్యాధిప్రశమనీ

సర్వ + వ్యాధి + ప్రశమనీ = సకల – ఆధి, వ్యాధులకు – చక్కగా శమింపచేయునది (నివారించునది)
(వ్యాధులు (బాధలు) 3రకాలు – దేహానికి (వ్యాధులని), వాక్కుకు ('ఆధు'లని), మనస్సుకు (భవరోగాలని) సంబంధించినవి.

552. సర్వమృత్యునివారిణీ

సర్వ + మృత్యు + నివారిణీ = సకల – మృత్యుబాధలను(భయాలను) – నివారించునది.
(ఇక్కడ మృత్యువు కాదు మృత్యుభయం) (మృత్యువు (మరణం) తధ్యం – జాతస్యహిధృవోమృత్యుః)

553. అగ్రగణ్యా

అగ్ర + గణ్యా = ప్రథమముగా (అందరికన్నా ముందు ఉన్న స్థితిలో నున్నదానిగా) – గణింపబడునది (గుర్తింపబడునది)
(1. సర్వసృష్టికి మూలమైనది, ప్రప్రథమంగా ఉండేది. 2. దేవతలందరిలో ముందుగా గణింపబడేది. 3. సూక్ష్మాతి సూక్ష్మలోకాలకు పైన ఉండే కారణ లోకవాసిని. 4. జీవనానికి నాంది అయిన శ్వాసరూపవాసిని. 5. చిత్తం పనిచెయ్యడం ప్రారంభిస్తే మొట్టమొదటగా వ్యక్తమయే చిద్రూపిణి. 6.సుషుమ్నా మార్గంలో అగ్రమున సహస్రారంలో బిందువునందు ఉండేది)

554. అచింత్యరూపా

అచింత్య + రూపా = చింతించుటకు వీలులేని – రూపముగలది.
(చింతన ద్వారా తెలుసుకొనుటకు అలవికానిది).
(చింతన చెయ్యడం ప్రారంభిస్తే – చింతించేవాడు, చింతన చెయ్యబడేది రెండు అవుతాయి. అమ్మవారు ఇద్దరూ కలసి ఉన్న తత్త్వం. ధ్యాన, ధ్యాతృ, ధ్యేయ రూపా)

555. కలికల్మషనాశినీ

కలి + కల్మష + నాశినీ = కలియుగ సంబంధమైన – మలినములను – పోగొట్టునది.
(2. మాయను తొలగించు జ్ఞాన స్వరూపిణి)

556. కాత్యాయనీ



కాత్యాయనీ = కాత్యాయనీ దేవి. (కతుని ఆశ్రమంలో పుట్టి పెరిగినది)
(2. అమితమైన తేజస్స్వరూపిణి. 3. సకల దేవతా సమష్ఠిరూపము)

557. కాలహంత్రీ

కాల + హంత్రీ = కాలమును – హరించునది.
(కాలమును హవనము చేయునది. తనలోకి లీనమైన కాలం కలది)

558. కమలాక్షనిషేవితా

కమలాక్ష + ని+సేవితా(నిషేవితా) = విష్ణుమూర్తిచే – నిశ్శేషంగా సేవింపబడునది.

(2. కమల నయనములు కలవారిచే సేవింపబడునది. 3. మూలాధారాది షట్కమలాల ఇరుసును సూచించే సుషుమ్నా మార్గం ద్వారా ఉపాసింపబడునది. 4.మూలాధారాది షట్పద్మ చిహ్నాలతో ఉపాసింపబడునది. 5. స్థితి ప్రకృతికి చిహ్నాలైన నామరూపాలతోఉండే జీవుల ద్వారా సేవింపబడునది)

559. తాంబూలపూరితముఖీ

తాంబూల + పూరిత + ముఖీ = తాంబూలముచే - నిండియున్న - నోరుగలది.

(తాంబూలముచేత నిండి పండిన ముఖము (నోరు) కలది)

(తాంబూలం - 1.జీర్ణశక్తి పెరుగుతుంది. 2. సున్నం ఘాటుకి సూక్ష్మజీవులకు కారకమయే మలిన దుర్గంధాలు నశిస్తాయి. 3. చుట్టు ప్రక్కలకు చక్కని పరిమళం వెదజల్లబడి - వ్యక్తులకు పరిసరాలకు అహ్లాదాన్ని చేకూరుస్తుంది. 4. దంతాలకు చిగుళ్ళకు గట్టిదనాన్ని చేకూరుస్తుంది. 5. అనురాగ సంకేతమైన అరుణారుణ కాంతుల్ని ప్రసారం చేస్తుంది. 6. ఆకర్షణను, అందాన్ని చేకూరుస్తుంది).

560. దాడిమీకుసుమప్రభా

దాడిమీ + కుసుమ + ప్రభా = దానిమ్మ - పువ్వుయొక్క - చక్కని అరుణ వర్ణ వికాసం కలది.(దానిమ్మపువ్వు ప్రభతో విరాజిల్లునది)

561. మృగాక్షీ

మృగ + అక్షీ = లేడి - కన్నుల వంటి కన్నులు కలది.

(1. ఆడలేడి కన్నులకు ఉండే లక్షణాలుకల కళ్ళుగలది. 2. శిష్టులను రక్షించడానికి, దుష్టులను శిక్షించడానికి, సృష్టిలోని సర్వాంతర్యామిని వెదుకుచుండు కళ్ళు కలది. 3. పూర్వ పుణ్య శుభలక్షణాలను సూచించే ధనూరాశిని లగ్నముగా గలగినది. 4. సృష్టిలోని జీవులకు జీవిత ధ్యేయాలను సూచించే కన్నులు గల మార్గదేశికురాలు)



562. మోహినీ

మోహినీ = మోహమును కలిగించునది.

(మోహం అవధులు దాటితే వ్యామోహానికి దారితీస్తుంది).

563. ముఖ్యా

ముఖ్యా = ముఖ్యమైనది (ముఖ సంబంధమైన వాగ్దేవి)

564. మృడానీ

మృడానీ = మృడుని(శివుని) పత్ని.

565. మిత్రరూపిణీ

మిత్ర + రూపిణీ = మిత్రుని - రూపముగా ఉండునది.

(1. మిత్రుడని పిలవబడే ఉదయ సూర్యుని రూపముగా ఉన్నది. 2. ఉదయసూర్యునివలె అరుణ కాంతులు విరజిమ్ము రూపము గలది. 3. మిత్రులుగా జీవులతో సాన్నిహిత్య రూపము గలది. 4. సర్వలోక బాంధవుని తన (కంటి) రూపముగా గలది)



566. నిత్యతృప్తా

నిత్య + తృప్తా = ఎల్లప్పుడు - సంతుష్టిని కలిగియుండునది.

567. భక్తనిధిః

భక్త + నిధి = భక్తులకు - పెన్నిధి (గని) (ఆశ్రయ స్థానం)

568. నియంత్రీ

నియంత్రీ = (సర్వమును) నియమించునది. (నియంతా - నియంత్రీ)

569. నిఖిలేశ్వరీ

నిఖిల + ఈశ్వరీ = సమస్తమునకు - అధినాయకురాలు (ఈశ్వరి)

570. మైత్ర్యాదివాసనాలభ్యా

మైత్రి + ఆది + వాసనా + లభ్యా = స్నేహము - మొదలైన - సంస్కార బీజముల ద్వారా పొందబడునది.

(మైత్రి(సఖ్యభావం), కరుణ(దయాదాక్షిణ్య స్వభావం), ముదిత (పుణ్యపురుష సాంగత్యం), ఉపేక్ష (దుష్టుల పట్ల ఉదాసీన వైఖరి) అనే సంస్కార బీజాలను మైత్రాది వాసనా చతుష్టయం అంటారు) (మనస్సులో కలసిపోయి ఉండేవి వాసనలు) (ఈ మైత్ర్యాది వాసనా చతుష్టయాన్నే వైష్ణవంలో కళ్యాణ గుణా లంటారు. శాక్తేయంలో ఉత్సాహశక్తులనీ సిద్ధుల నీ అంటారు. శక్తిత్రయం - ప్రభుశక్తి, మంత్రశక్తి, ఉత్సాహశక్తి.)

571. మహాప్రళయసాక్షిణీ

మహా + ప్రళయ + సాక్షిణీ = గొప్పదైన - ప్రళయమునందు - సాక్షీ భూతురాలుగా ఉండునది.

572. పరాశక్తిః

పరాశక్తిః = అన్నిటికీ అతీతమైన శక్తి (తిరీయ స్థితిలో మనలో ఈ శక్తి పరావాక్కుగా ఉంటుంది)

573. పరానిష్ఠా

పరా + నిష్ఠా = అన్నిటికీ మూలమైన పరబ్రహ్మ యందు - నిశ్చితముగా ఉండునది.

(1. పరమాత్మ యందు ప్రతిష్ఠితమైన బుద్ధిని సూచించునది. 2. సర్వాంతర్యామిని సర్వమునందు చూడ కలుగు నిష్ఠను సూచించునది)

(ఇంద్రియాలు మనస్సు చెప్పినట్లు, మనస్సు బుద్ధిచెప్పినట్లు, బుద్ధి ఆత్మ చెప్పినట్లు నడుచుకునే స్థితి సాధన వలన వస్తుంది. ఇలా మనలో ఆత్మయందు ప్రతిష్ఠితమైన బుద్ధి స్థితిని సూచించే అమ్మవారిని పరానిష్ఠా అనవచ్చు. సర్వాంతర్యామిని సర్వులలోను చూడకలిగే నిష్ఠను కూడా పరానిష్ఠ అనవచ్చు.)

574. ప్రజ్ఞానఘనరూపిణీ

ప్రజ్ఞాన + ఘన + రూపిణీ = ప్రజ్ఞానము - గడ్డకట్టిన - రూపము గలది.

('ప్రజ్ఞ'కు సంబంధించిన ప్రకృష్టమైన జ్ఞానాన్ని 'ప్రజ్ఞానం' అంటారు)

(అనురాగం ఘనీభవిస్తే అమ్మ ఔతుంది. అజ్ఞానక్రోధాలు ఘనీభవిస్తే అసురుడౌతాడు. ప్రజ్ఞానం ఘనీభవిస్తే పరమేశ్వరి ఔతుంది)

575. మాధ్వీపానాలసా

మాధ్వీ + పానా + ఆలసా = మధు(తేనె/మద్యము) సంబంధమైనవి - త్రాగుటవలన - అలసత్వము చెందినది.

576. మత్తా

మత్తా = (నిత్యము) పరవశత్వముతో నుండునది.

(2. తన యందే తన చేతనే సర్వము కూర్చబడి ఉన్నది)

577. మాతృకావర్ణరూపిణీ

మాతృకా + వర్ణ + రూపిణీ = మాతృకములైన(మౌళికములైన)) - వర్ణముల(రంగులు, స్వరములు, అక్షరములు) చేత - రూపముగా ఉన్నది.

(వాఙ్మయంలోని అక్షరాలకు మౌళికమైన అక్షరాల రూపంగా ఉండునది. 2. అన్ని రంగులకు తల్లివంటి రంగు యొక్క రూపంలో ఉండునది. 3. వర్ణలకు తల్లివంటి వర్ణము యొక్క రూపంలో ఉండునది. 4. అన్ని స్వరాలకు తల్లివంటి నాదము యొక్క రూపంలో ఉండునది.)

సంస్కృతంలో మాతృకావర్ణాలు 32 - అ ఇ ఉ ఋ ఌ క ఖ గ ఘ ఙ చ ఛ జ ఝ ఞ ట ఠ డ ఢ ణ త థ ద ధ న ప ఫ బ భ మ స హ)

578. మహాకైలాసనిలయా

మహాకైలాస + నిలయా = గొప్పదైన కైలాసమే - నిలయముగా గలది.

(1. సహస్రార పద్మం మధ్య బిందువు సూచించే మహాకైలాసమును నిలయముగా కలిగినది. 2. శ్రీ చక్రమధ్య బిందువును నిలయంగా కలిగినది. 3. ప్రణవోచ్చారణలో ఉన్నత స్థాయిని సూచించు స్థానమును నిలయముగా గలది. 4. శ్వాసప్రక్రియలో ఉచ్ఛ్వాసం, నిశ్వాసం పై స్థాయిలో కలుసుకునే బిందుస్థానమును నిలయముగా గలది.

579. మృణాళమృదుదోర్లతా

మృణాళ + మృదు + దోర్లతా = తామర తూడు వంటి - సుకుమారమైన - తీగలవంటి బాహువులు కలది.

(1.తామరతూడ వంటి మృదువైన బాహువులు గలది. 2. సుషుమ్నా నాడికి ఇరువైపులా ఇడా పింగళానాడుల వలె తనకు ఇరువైపులా సుకుమారమైన బాహువులు కలది)

580. మహనీయా

మహనీయా = గొప్పగా అందరిచేత ఆరాధింపబడునది.

581. దయామూర్తిః

దయ + మూర్తిః = దయాలక్షణము - మూర్తీభవించినది.


582. మహాసామ్రాజ్యశాలినీ

మహా + సామ్రాజ్యశాలినీ = గొప్పదైన - సామ్రాజ్యమును పరిపాలించునది.

(1. పరబ్రహ్మకు చెందిన ఈ విశ్వసామ్రాజ్యానికి అధినాయకురాలు (పరిపాలకురాలు). 2. మహా అను లక్షణ వైభవానికి అధిష్ఠాత్రి. 3. ఆత్మ సామ్రాజ్యానికి అధినాయకురాలు (పరిపాలకురాలు)

583. ఆత్మవిద్యా

ఆత్మ + విద్యా = ఆత్మకు సంబంధించిన - విద్యా స్వరూపురాలు.



584. మహావిద్యా

మహా + విద్యా = గొప్పదైన - విద్యాస్వరూపురాలు.

(వ్యక్తి గత, విశ్వగత సమన్వయ జ్ఞాన స్వరూపిణి)

585. శ్రీవిద్యా

శ్రీ విద్యా = శ్రీ విద్యా స్వరూపిణీ

(ఆత్మ పరంగా ఉండేది ఆత్మవిద్య, బ్రహ్మపరంగా ఉండేది బ్రహ్మవిద్య, అంతటా నిండి ఉండే అమ్మవారిని గురించి చెప్పేది శ్రీవిద్య) (కర్మ, భక్తి జ్ఞాన, భోగ, భాగ్య మోక్ష, వైరాగ్య ప్రదమైన విద్యే శ్రీవిద్య)

586. కామసేవితా

కామ + సేవితా = కామునిచేత - సేవింపబడునది.

(1. శివునిచే సేవింపబడునది. 2. మన్మథునిచే సేవింపబడునది. 3. కోర్కెలు కలవారిచే సేవింపబడునది).

587. శ్రీషోడశాక్షరీవిద్యా

శ్రీ + షోడశ + అక్షరీ + విద్యా = శ్రీ తో కూడినదైన (సకల మంగళ ప్రదమైన) - పదహారు - అక్షరాల మంత్రమునకు సంబంధించిన - విద్యా స్వరూపిణీ.

588. త్రికూటా

త్రి + కూటా = మూడు - కూటములుగా ఉన్న మంత్ర స్వరూపిణీ

(1. కాది (వాగ్భవకూటము) (క ఎ ఈ ల హ్రీం) హాది (కామరాజకూటము) (హ స క హ ల హ్రీం) సాది (శక్తికూటము) (స క ల హ్రీం) కూటత్రయంలో నుండు మంత్ర స్వరూపిణి. 2. బీజ, శక్తి, కీలకములు అని మూడు కూటములుగా చెప్పబడు మంత్రస్వరూపిణి)

589. కామకోటికా

కామ + కోటికా = కామమునకు - పై అంచునగలదాని స్వరూపిణీ

(కాముడు(శివుడు)ని అవధిగా గలిగినది)

590. కటాక్షకింకరీభూతకమలాకోటిసేవితా

కటాక్ష + కింకరీ + భూత + కమలా + కోటి + సేవితా = అనుగ్రహ వీక్షణ మాత్రముచే -

భృత్యులుగా - చేయబడిన - శ్రీ పతుల - సమూహాముచేత - సేవింపబడునది.
(2. తన కటాక్షమునకు నోచుకొని, తన భక్తులను సకల సంపదలతో అనుగ్రహించు శ్రీ పతుల సమూహాముచే సేవింపబడునది. 3. శ్రీ చక్రము నందలి కమలదళ కోణాదులచే సూచింపబడు దేవతలచే సేవింపబడునది.)

591. శిరఃస్థితా

శిరఃస్థితా = తలమీద పెట్టుకోవలసినవి (శివుని నెత్తిపై చంద్రుని వలె భాసించునది)
(1. శిరస్సు నందు ఉంచదగిన గురుపాదుకారూపమున ఉండునది. 2. శ్రీ చక్రము నందలి బిందు స్థానమును సూచించు ఉపాసకుల శిరము నందలి సహస్రార స్థానము నందు ఉండునది. 3. సహస్రారం దాకా వెళ్ళిన మనస్సు ప్రజ్ఞా స్వరూపిణిగా శివుని నెత్తిపై చంద్రుని వలే భాసించునది.)

592. చంద్రనిభా

చంద్ర + నిభా = చంద్రుని కాంతితో - సమానమైన కాంతిని కూడి యుండునది.
(2. జీవునికి ఆనందోత్పాదన స్థితిని కలుగచేయునది)

593. ఫాలస్థా

ఫాల + స్థా = (లలాటము) ఫాల భాగమునందు - ఉండునది.

594. ఇంద్రధనుఃప్రభా

ఇంద్రధనుః + ప్రభా = ఇంద్ర ధనుస్సు (హరివిల్లు) నందలి రంగుల కాంతులతో - వెలుగొందునది.

595. హృదయస్థా

హృదయ + స్థా = హృదయమునందు - ఉండునది.
(మనలో పాపం అంటని ప్రదేశం ఈ హృదయమే. దీంట్లోనే దహరాకాశం ఉంటుంది. దీనినే హృత్పుండరీకం అంటారు) ("ఈశ్వర స్సర్వభూతానాం హృద్దేశే అర్జున తిష్ఠతి" - గీత)

596. రవిప్రఖ్యా

రవి + ప్రఖ్యా = సూర్యునితో సమానమైన కాంతితో - వెలుగొందునది (ఉచ్చారణతో ప్రకాశించునది)

597. త్రికోణాంతరదీపికా

త్రికోణ + అంతర + దీపికా = మూడు బిందువులతో ఏర్పడు త్రిభుజము యొక్క - మధ్యమున - వెలుగుచుండునది.

598. దాక్షాయణీ

దాక్షాయణీ = దక్షుని కుమార్తె.

599. దైత్యహంత్రీ

దైత్య + హంత్రీ = రాక్షసులను (భండాసుర మహిషాసురాది దైత్యులను) - సంహరించినది.
(2. అజ్ఞాన,అసురీ ప్రవృత్తులను నిర్మూలించునది)

(జ్ఞాన ప్రకాశ సంపర్క భావాలకు దేవతలు ప్రతీకలైతే, అజ్ఞాన తిమిర సంపర్క భావాలకు రాక్షసులు ప్రతీకలు - అజ్ఞాన, అసురీ ప్రవృత్తులను నిర్మూలించునది).

600. దక్షయజ్ఞవినాశినీ

దక్షయజ్ఞ + వినాశినీ = దక్షయజ్ఞమును - నాశము చేసినది.

601. ధరాందోళితదీర్ఘాక్షీ

ధర + ఆందోళిత + దీర్ఘ + అక్షీ = కొంచెముగా - చలించు - ఆకర్ణాంతవిశాలమైన - కన్నులు గలది.

(2. పగలు, సంధ్య, రాత్రి కాలాలను సూచించడంలో కొంచెం చంచలంగాను, దీర్ఘంగాను, ఉండే విశాల నేత్రాలు గలది).

602. దరహాసోజ్జ్వలన్ముఖీ

దరహాస + ఉజ్జ్వల + ముఖీ = మందహాసముచేత - ప్రకాశించు - ముఖము కలది.

603. గురుమూర్తిః

గురు + మూర్తిః = గురువు యొక్క - రూపముగా ఉన్నది.

("నారాయణ (సదాశివ) సమారంభాం శంకరాచార్య మధ్యమాం
అస్మదాచార్య పర్యంతాం వందే గురు పరంపరాం")

604. గుణనిధిః

గుణ + నిధి = (మంచి)గుణములకు (సద్గుణములకు) - గనివంటిది.

(2. సత్త్వరజస్తమోగుణములకు నేపథ్య నిధిగా ఉండునది. 3. త్రిభుజములకు నిధి వంటిది (శ్రీ చక్రంతో అభేదం వలన)

(గుణ పదానికి వ్యతిరేకం దోషం - ఈ రెంటిని కలిపి గుణదోషాలంటారు)

605. గోమాతా

గో + మాతా = గోవులకు - తల్లివంటిది

(2. సవితృమండల మధ్యవర్తి. 3. భూమి మొదలైన గ్రహాదుల ఉనికికి కారణమైనది. 4. చిత్తవృత్తులను కొలచునది)

606. గుహజన్మభూః

గుహ + జన్మ + భూః = కుమారస్వామి - పుట్టుటకు - (తల్లి) అయినది

(1. కుమారస్వామి (షడాననుడు, షణ్ముఖుడు ఆర్ముగం (తమిళంలో)) కి జన్మ నిచ్చినది. 2. పిల్లవేరు లాంటి వ్యష్టి కుండలినీశక్తికి తల్లి వేరు లాంటి కుండలినీ శక్తి)

(షట్చక్రాలతో న్యాసం చేసుకోడానికి, సమన్వయపరచుకోడానికి సరిగ్గా, "శ,ర,వ,ణ,భ,వ" (షడక్షరీ మంత్రం) అనే ఆరు బీజాక్షరాలు కలిగిన మంత్రంతో ఈ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని ధ్యానించి ఆరాధించాలి)

607. దేవేశీ

దేవ + ఈశీ = దేవతలకు - పాలకురాలు

(2. శివుని ప్రాణేశ్వరి. 3. వెలుగుకు సంబంధమైన వాటి మూలకారకురాలు)

608. దండనీతిస్థా

దండనీతిస్థా = దండనీతి శాస్త్రము నందలి విషయములుగా ఉండునది.

(2. కుండలినీ యోగమునందు ప్రధానముగా ప్రతిపాదింపబడునది)

609. దహరాకాశరూపిణీ

దహర + ఆకాశ + రూపిణీ = హృదయములో ఉండు - చోటు - రూపముగ ఉండునది.

610. ప్రతిపన్ముఖ్యరాకాంతతిథిమండలపూజితా

ప్రతిపత్ + ముఖ్య + రాకా+అంత(రాకాంత) + తిథి మండల + పూజితా = పాడ్యమి నుండి - ముఖ్యమైన - పూర్ణిమ వరకు ఉండు - తిథివర్గముచే - పూజింపబడునది.

(1. పాడ్యమి నుండి పూర్ణిమ వరకు ఆరాధింపబడునది. 2. నిత్యాదేవతలచే పూజింపబడునది. 3. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ పూర్ణిమ వరకు ఆరాధింపబడునది.)

611. కళాత్మికా

కళ + ఆత్మికా = కళలయొక్క - రూపమైనది.(సకల కళల స్వరూపిణీ)

612. కళానాథా

కళ + నాథా = కళలకు - అధినాథురాలు.

(1. కళలన్నిటిలో తెలియవలసినది. 2. కళలన్నిటికి పరమావధి. 3. ఇంద్రియాధినాథురాలు)

613. కావ్యాలాపవినోదినీ

కావ్య + ఆలాప + వినోదినీ = కావ్యముల - ఆలాపము నందు - వినోదించునది.

614. సచామరరమావాణీసవ్యదక్షిణసేవితా

సచామర + రమా + వాణీ + సవ్య + దక్షిణ + సేవితా = వింజామరలను కలిగియున్న - లక్ష్మీదేవత - సరస్వతీ దేవి చేత - ఎడమవైపున - కుడివైపున (వరుసగా ఉండి) - సేవింపబడునది.

(అష్టోత్తర శతనామావళిని పఠించేటప్పుడు గూడా ఓం, ఐం, హ్రీం, శ్రీం బీజాక్షరాలు నామానికి ముందుగా ఉచ్చరిస్తాము. వీటిలో అమ్మవారి శక్తి బీజమైన హ్రీం కు ఇరువైపులా సరస్వతీ బీజం ఐం, లక్ష్మీబీజం శ్రీం కూడా కుడి ఎడమలు గానే ఉంటాయి)

615. ఆదిశక్తిః

ఆది + శక్తిః = ప్రథమముగా నున్న - శక్తి స్వరూపిణీ

(అన్నిటికీ మూలకారణంగా ప్రప్రథమంగా ఉన్న శక్తిస్వరూపిణి)

616. అమేయా

అమేయా = కొలుచుటకు, గణించుటకు, నిర్వచించుటకు అలవి కానిది.(వీలు లేనిది)
(కొలతలకు, వచనాలకు, నిర్వచనాలకు, ప్రవచనాలకు లొంగనిది. (లోబడనిది)



617. ఆత్మా

ఆత్మా = ఆత్మ స్వరూపిణీ
(2. శివుని అష్టమూర్తులలో ఒక మూర్తి)

618. పరమా

పరమా = సర్వోత్కృష్టమైనది

619. పావనాకృతిః

పావనాకృతిః = మనస్సుకు పవిత్రతను చేకూర్చేది.
(2. పవిత్రమైన ఆకృతులకు మూలమైనది. 3. ప్రపంచంలోని పవిత్రత అంతా రూపుకట్టుకొనిన ఆకారము కలది. 4.జ్ఞానరూపిణి)

620. అనేకకోటిబ్రహ్మాండజననీ

అనేక + కోటి + బ్రహ్మాండ + జననీ = అనంతమైన - సమూహములుగా నుండు - బ్రహ్మాండములకు - తల్లి.

621. దివ్యవిగ్రహా

దివ్ + విగ్రహా = వెలుగుచుండు - రూపము
(2. రూపముగా మలచ బడిన వెలుగు. 3. దివ్యమైన పద్ధతిలో యుద్ధము చేసినది.)

622. క్లీంకారీ

క్లీం + కారీ = క్లీం అను బీజాక్షరమునకు - కారణభూతురాలు.
(2. సృష్టి ప్రక్రియకు దోహదపడే బీజాక్షరకారకురాలు. 3. మన్మథ, కృష్ణమంత్ర బీజాక్షర కారకురాలు) (క్లీం బీజంలో క(సరస్వతి) కార, ల(లక్ష్మి) కార, ఈ(పార్వతీ) కారాలుంటాయి (ఓం ఐం క్లీం సౌః శ్రీం హ్రీం - ఇవి బీజాక్షరాలు)

623. కేవలా

కేవలా = ఏ విధమైన భేదములు (ఇతరములు) లేని పరబ్రహ్మ స్వరూపిణీ
(1. ఒకే ఒక తత్త్వమును సూచించునది. 2. ఈ. పరాకాష్ఠ స్థితి యందు ధ్యానములో స్థిరపడిన ఒకే ఒక అనుభూతి రూపము)

624. గుహ్యా

గుహ్యా = రహస్యాతి రహస్యమైనది.

(2. ఎంత ప్రతిపాదించినా ఇంకా రహస్యంగా మిగిలి ఉండేది. 3. శ్రుతి, స్మృతి శాస్త్రాలలో సూక్ష్మంగా ప్రతిపాదింపబడునది. 4. హృదయమనే గుహలో ఉండే ధర్మ స్వరూపిణీ. 5. అంతఃకరణ మనే గుహలో ఉండి సమస్త జీవన వ్యాపారాన్ని నిర్వహించేది)

625. కైవల్యపదదాయినీ

కైవల్యపద + దాయినీ = మోక్షస్థితిని(సాయుజ్యం) - ఇచ్చునది.

(1. ఉపాసకులకు సాధనలో అనన్యస్థితి ని కలుగజేయునది. 2. మోక్షస్థితిని ప్రసాదించునది. 3. ఇంక పొందవలసినది ఏమి లేని ఉత్తమగతి ని ఇచ్చునది)

626. త్రిపురా

త్రి + పురా = మూడు - పురములను కలిగి యున్నది.

(1. స్థూల, సూక్ష్మ, కారణ దేహాలు) (భూః, భువః, సువః లోకాలు) (స్వర్గ, మర్త్య, పాతాళ లోకాలు) - త్రితత్వాల రూపంలో ఉండునది. 2. త్రితత్వాల రూపంలో ప్రతిపాదింబడే త్రిమూర్త్యాదులకు ముందే ఉండునది.)

627. త్రిజగద్వంద్యా

త్రిజగత్ + వంద్యా = మూడులోకములచే - పూజింపబడునది.

(2. పదార్థ కక్ష్యలోను, మనో కక్ష్యలోను, ప్రజ్ఞా కక్ష్యలోను గూడా పూజింపబడునది)

628. త్రిమూర్తిః

త్రిమూర్తిః = త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, రుద్రుల రూపములో ఉండునది.

629. త్రిదశేశ్వరీ

త్రిదశ + ఈశ్వరీ = దేవతలకు - ఈశ్వరీ

(2. జాగ్రత్, స్వప్న, సుషుప్తి (దశ)అవస్థల కు అతీతంగా ఉండునది. 3. సృష్టి, స్థితి, లయలకు అతీతంగా ఉండి వాటిని నిర్వహింప చేయునది. 4. పదార్థ, మనో, ప్రజ్ఞాస్థాయిలపై ఆధిపత్యం కలిగినది)

630. త్ర్యక్షరీ

త్రి + అక్షరీ = మూడు - అక్షరముల స్వరూపిణీ (క కార ల కార ఈం కార బీజాత్మక స్వరూపిణి)

(1. జ్ఞాన శక్తిని సూచించే మోక్షరూపిణి అయిన వాగ్భవ కూటం; 2. క్రియాశక్తిని సూచించే కామరూపిణి అయిన కామరాజ కూటం. 3. పరాశక్తిని సూచించే శివరూపిణి అయిన శక్తికూటము - ఈ మూడు కూటముల బీజాత్మక మంత్ర స్వరూపం)

631. దివ్యగంధాఢ్యా

దివ్య + గంధ + ఆఢ్యా = దివ్యమైన - పరిమళ ద్రవ్య గంధములచే - ఒప్పునది.

632. సిందూరతిలకాంచితా

సిందూర తిలక + అంచిత = (పాపటయందు) సిందూరతిలకముచే - ప్రకాశించునది.

633. **ఉమా**

ఉమా = ఉమా నామాన్వితురాలు.

(634. **శైలేంద్రతనయా**

శైలేంద్ర + తనయా = హిమవత్పర్వతము యొక్క - కుమార్తె



635. **గౌరీ**

గౌరీ = గౌర వర్ణములో ఉండునది. (2. ఉచ్చారణకు చేసే ప్రయత్నంలో ఉండే అమ్మవారు)

(“గౌరీర్మిమాయ సలిలాని తక్షత్యేకపదీ ద్విపదీ సా చతుష్పదీ
అష్టాపదీ నవపదీ బభూవుషీ సహస్రాక్షరాపరమేవ్యోమన్॥”)

636. **గంధర్వసేవితా**

గంధర్వ + సేవితా = గంధర్వుల చేత - పూజింపబడునది.

(దేవతలు వేరు గంధర్వులు వేరు. దేవతలు వెలుగు(లైట్)ల లోకాలకు, గంధర్వులు నాద(సౌండ్) లోకానికి సంబంధించినవారు)

637. **విశ్వగర్భా**

విశ్వ + గర్భా = విశ్వమును - గర్భమునందు ధరించునది

638. **స్వర్ణగర్భా**

స్వర్ణ + గర్భా = బంగారు(శ్రేష్ఠమైన) - గర్భము గలది.

(2. బంగారమును గర్భము నందు కలది. 3. హిరణ్య గర్భునిగా ఉండునది. 4. వేదవేదాంగ శాస్త్రాదులను గర్భమునందు కలది. 5. నాదాత్మక, ప్రకాశాత్మక సృష్టిని గర్భమునందు కలది)

639. **అవరదా**

అ+వరదా = తనకు మించిన వరదాతలు లేనిది

అవ + రదా = కాంతివంతమైన - దంతపంక్తి కలది.

అవర + దా = తనకన్న చిన్నవారగు సోదరీ సోదరులను - ప్రసాదించునది.

640. **వాగధీశ్వరీ**

వాక్ + అధీశ్వరీ = వాక్కునకు - అధిదేవత.

(1.పరావాగ్దేవతా స్వరూపిణి. 2. వశిన్యాది దేవతలకు అధినాథురాలు)

641. **ధ్యానగమ్యా**

ధ్యాన + గమ్యా = ధ్యానమునకు - లక్ష్యమైనది. (ధ్యానము చేత - పొందబడునది)

షోడశోపచారాలలో తొలి ఉపచారం ధ్యానం. ధ్యానంలో కళ్ళు మూసిఉన్నా తెరచిఉన్నా అమ్మే కనిపించాలి. ఈ స్థితి వచ్చిన వారు సాలోక్య, సామీప్య, సారూప్య, సాయుజ్య స్థితులలో ఉన్నట్లే.)

642. అపరిచ్ఛేద్యా

అ + పరిచ్ఛేద్యా = వీలుకాని (పొసగని) - విభజనము కలది (విభజింప వీలులేనిది)
(2. దేశకాలపరిధులలో విభజనకు వీలులేనిది)

643. జ్ఞానదా

జ్ఞాన + దా = జ్ఞానమును - ఇచ్చునది.

644. జ్ఞానవిగ్రహా

జ్ఞాన + విగ్రహా = జ్ఞానమును - మూర్తిగా దాల్చినది (జ్ఞానముగా రూపుదాల్చినది)

645. సర్వవేదాంతసంవేద్యా

సర్వ + వేదాంత + సంవేద్యా = అన్ని - ఉపనిషత్తులచే - చక్కగా తెలియబడునది.
(సర్వోత్కృష్టమైన అన్ని ఉపనిషత్తుల చేత చక్కగా తెలుసుకొనబడునది)
(వేదాంతము = వేదమునకు చివరలో చెప్పబడు సారవంతమైన విషయ సంగ్రహం. ఇవే ఉపనిషత్తులు)

646. సత్యానందస్వరూపిణీ

సత్య + ఆనంద + స్వరూపిణి = నిత్యసత్యమైన - ఆనందమును - స్వరూపముగా గలది.
(నిత్యసత్యమైన నిరతిశయ సత్యానందాన్నే మోక్ష మంటారు)

647. లోపాముద్రార్చితా

లోపాముద్ర + అర్చితా = లోపాముద్ర(అగస్త్య మహాముని భార్య) చే - అర్చింపబడునది.
(పంచదశాక్షరీ మంత్రాన్ని ఉపాసించి అమ్మవారిని సాక్షాత్కరింప చేసుకున్న 12 మందిలో ఒకే ఒకామె. మిగిలినవారందరు పురుషులే. చంద్ర, కుబేరాదులు)

648. లీలాక్లు(క్ల)ప్తబ్రహ్మాండమండలా

లీలా + క్లు(క్ల)ప్త + బ్రహ్మాండ + మండలా = క్రీడావినోదానికై - కల్పింపబడి క్లుప్తీకరింపబడే - బ్రహ్మాండముల - సమూహము గలది.

649. అదృశ్యా

అదృశ్యా = చూడబడనిది
(వేరే ఇంకొకరిచే) చూడబడుటకు అవకాశము లేని స్థితిలో ఉండునది)
(బ్రహ్మాండాలన్నిటినీ తనలో ఇముడ్చుకొనినప్పుడు ఆ స్థితిలో అమ్మవారు ఒక్కతే ఉంటుంది - అప్పుడు ఆమెను చూసేవారెవరు ఉండరు) (అస్తి(సత్), భాతి(చిత్), ప్రియం(ఆనందం), రూపం, నామం - మొదటి మూడు బ్రహ్మకు చెందినవి (ఇవి చూడబడలేనివి). చివరి రెండు జగత్తుకు చెందినవి)

650. దృశ్యరహితా

దృశ్య + రహితా = దృశ్యము (చూడబడునది) - లేనిది



(తనచే) చూడబడుటకు వేరే ఏమీ లేని స్థితిలో ఉండునది)

651. విజ్ఞాత్రీ

విజ్ఞాత్రీ = విజ్ఞానమును కలిగించునది.

(తెలియబడేది విజ్ఞానం. తెలుసుకునేవాడు విజ్ఞాత. తెలియచెప్పేది విజ్ఞాత్రీ)

652. వేద్యవర్జితా

వేద్య + వర్జితా = తెలుసుకొనబడునది - లేనిది.

653. యోగినీ

యోగినీ = యోగముతో కూడి ఉన్నది.(యోగ సంబంధమైనది) (యోగి - యోగినీ)

654. యోగదా

యోగదా = యోగమును ఇచ్చునది.

655. యోగ్యా

యోగ్యా = యోగ్యమైనది. (దివ్యమైన యోగస్వరూపిణి)

656. యోగానందా

యోగ + ఆనందా = యోగముల వలన పొందు - ఆనంద స్వరూపిణీ

(యోగ ప్రతి ఫలానంద స్వరూపిణి)

657. యుగంధరా

యుగం + ధరా = జంటను - ధరించునది.

(1. జంటల సమన్వయ స్వరూపిణి = స్థూలం - సూక్ష్మం, దేహము - ఆత్మ, సుఖము - దుఃఖము, ఆనందం - విషాదం, వెలుగు - చీకటి, పగలు - రాత్రి, జడము - చైతన్యము వగైరా) (2. కలియుగాదులను తన యందు ఇముడ్చు కొనిన కాల స్వరూపిణీ) (3. శివా శివ సమన్వయ స్వరూపిణి)

658. ఇచ్ఛాశక్తిజ్ఞానశక్తిక్రియాశక్తిస్వరూపిణీ

ఇచ్ఛాశక్తి + జ్ఞానశక్తి + క్రియాశక్తి + స్వరూపిణీ = స్వేచ్ఛాసంకల్పశక్తి - జ్ఞానకారకమైన శక్తి - కార్యాచరణశక్తుల - స్వరూపిణిగా ఉన్నది.

(ఇచ్ఛాశక్తి (పని చేద్దామనే సంకల్పం), జ్ఞానశక్తి (ఏ పనైనా ఏవిధంగా జరగాలో నిర్ణయించే శక్తి), క్రియాశక్తు (కార్యాచరణ ను సూచించే శక్తి) ల సమన్వయ శక్తి స్వరూపిణి)

659. సర్వాధారా

సర్వ + ఆధార = సమస్తమునకు - ఆధారమైనది.

660. సుప్రతిష్ఠా

సు + ప్రతిష్ఠా = చక్కగా - స్థాపించుకొనినది

(2. చక్కగా విరుగుడుగా పనిచేసే "ష్ఠా" మంత్రమును కూడి ఉన్నది)
(వాగ్బంధం కు విరుగుడు ష్ఠా మంత్రం (దీనిని రేణుకా మంత్రమని కూడా అంటారు)
--- సు+ప్రతి+ష్ఠా = చక్కగా - ప్రతిగా (విరుగుడుగా) పనిచేసే - ష్ఠా అనే మంత్రం)
సరస్వతులు ఇద్దరు - తెలుపు, నీలం = అసలు సరస్వతి బృహస్పతి కూతురు, ఆంగీరసుల ఆడపడుచు, భృగువుల కోడలు తెల్లగా ఉంటుంది. జమదగ్ని కూతురైన సరస్వతి భృగువుల ఆడపడుచు, అంగీరసుల కోడలు, ఈమె నీలంగా ఉంటుంది. 'భృగువులు' వెలుగులకు కేంద్రాల్లాంటి వాళ్ళు. 'అంగీరసులు' శబ్దాలకు కేంద్రాల్లాంటివాళ్ళు. తెలుపు సరస్వతి బీజాక్షరం ఐం అయితే నీలం సరస్వతి బీజాక్షరం ష్ఠాం)

661. సదసద్రూపధారిణీ

సత్ + అసత్ + రూప + ధారిణీ = వ్యక్తమైనదిగాను - వ్యక్తము కాని దానిగాను - రూపమును - ధరించునది.
(ద్వంద్వములు కలిసియున్న రూపమును ధరించినది)
వ్యక్తా వ్యక్తములు, భావా భావములు, సత్యాసత్యాలు, అస్తిత్వ నాస్తిత్వాలు, మంచి చెడు మొదలైన వ్యతిరేకంగా కనబడే ద్వందాలు)

662. అష్టమూర్తిః

అష్ట + మూర్తిః = ఎనిమిది చొప్పున ఉండే వాటిని - స్వరూపము (గా ఉండునది)
(వివిధ అష్టకముల స్వరూపముగా ఉన్నది)
(అష్టమూర్తులు = 1.పంచభూతములు, చంద్రుడు, సూర్యుడు, యజ్ఞ దీక్షగల సోమయాజి; 2.భవుడు, శర్వుడు, ఈశానుడు, పశుపతి, రుద్రుడు, ఉగ్రుడు, భీముడు, మహాదేవుడు; 3.భూమి, తపస్సు, అగ్ని, వాయువు, ఆకాశము, మనస్సు, బుద్ధి, అహంకారము; 4. లక్ష్మి, మేధ, ధర, పుష్టి, గౌరి, తుష్టి, ప్రభ, ధృతి; 5.జీవాత్మ, పరమాత్మ, అంతరాత్మ, నిర్మలాత్మ, శుద్ధాత్మ, జ్ఞానాత్మ, మహాత్మ, భూతాత్మ; 6.అనంగకుసుమ, అనంగ మేఖల, అనంగ మదన, అనంగ మదనాతుర, అనంగ రేఖ, అనంగ వేగిని, అనంగాంకుశ, అనంగమాలిని; 7.బ్రాహ్మీ, మాహేశ్వరి, కౌమారి, వైష్ణవి, వారాహి, ఇంద్రాణి, చాముండి, మహాలక్ష్మీ; 8.జ్ఞానేందియ, కర్మేంద్రియ, మనోబుద్ధ్యాదులు, ప్రాణ పంచకం, భూతపంచకం, కామ, కర్మ, అవిద్య)

663. అజాజైత్రీ

అజా + జైత్రీ = అవిద్య (మాయ) (మూలజడ ప్రకృతి) ని - జయించునది.
(అజా = మేక మెడనుండి వ్రేలాడే నిరర్థక నిరుపయోగమైన స్తనం(అజాగళస్తనం)
(నిరర్థకమైన, నిరుపయోగకరమైన వాటిని జయించునది)

664. లోకయాత్రావిధాయినీ

లోకయాత్రా + విధాయినీ = లోకములయొక్క, లోకవాసుల యొక్క పోకడలను (స్వభావాలను) - విధానము చేయునది.
(లోకముల యొక్క, లోకవాసుల యొక్క స్వభావాది లక్షణాలను తదనుగుణముగా ఏర్పాటు చేయునది)

665. ఏకాకినీ

ఏకాకినీ = ఒకే ఒక దానిగా ఉండునది. (ఒకే ఒక తత్త్వముగా నిలిచి ఉండునది)

666. భూమరూపా

భూమ + రూపా = రెండవ దాని గురించి ఆలోచించుటకు అవకాశము లేని తత్త్వమునకు - రూపమైనది.

(భూమము అనేది ఒక స్థితిని సూచించే సంకేత పదం. ఏ తురీయావస్థలో రెండవది చూడబడదో, వినబడదో, తలంపబడదోఅట్టి తురీయావస్థను భూమావస్థ అంటారు)

667. నిర్ద్వైతా

నిర్ద్వైతా = ద్వైత భావమునకు అవకాశము లేనిది.(ద్వైత భావమునకు సమన్వయము కానిది)

668. ద్వైతవర్జితా

ద్వైత + వర్జితా = ద్వైత భావములనుండి - విడువబడినది.

(జీవేశ్వరుడు (పరతంత్రుడు) వేరు సర్వేశ్వరుడు (స్వతంత్రుడు) వేరు అనుభావములు అన్వయించని తత్త్వమే అమ్మవారిది)

669. అన్నదా

అన్న + దా = అన్నమును - ఇచ్చునది.

(ప్రాణం నిలవాలంటే కావలసినవి ఆహారము, నీరు, గాలి ఈ మూడు కలిపి అన్నం)

(అన్నం అంటే మనచేత తినబడేది, మనని తినేది)

670. వసుధా

వసు + దా = సంపదను - ఇచ్చునది.

(మన పూర్వ పుణ్యఫలాన్ని బట్టి ఈ జన్మలో ఇస్తుంది. చేసుకున్నవారికి చేసుకున్నంత మహాదేవా)

671. వృద్ధా

వృద్ధా = వృద్ధి చెందునది. (అందరికంటే పెద్దది (జ్ఞానులు, గౌరవించతగినవారు)

(వృద్ధులు అంటే ముసలివారు కాదు వృద్ధి చెందిన వారు - వృద్ధాః అంటే పెద్దవారు (జ్ఞానులు, గౌరవించతగినవారు).(అహమస్మిప్రథమజా - తైత్తిరీయం. అహమేవ పూర్వంతు నాన్యత్కించిన్నగాధిప-దేవీభాగవతం"

672. బ్రహ్మాత్మైక్యస్వరూపిణీ

బ్రహ్మ + ఆత్మ + ఐక్య + స్వరూపిణీ = బ్రహ్మము (బ్రహ్మవిద్య) - ఆత్మ (ఆత్మవిద్య) - ఒకటి అయిన - స్వరూపము గలది.

(అహం బ్రహ్మాస్మి, తత్త్వమసి, అయమాత్మా బ్రహ్మ, ప్రజ్ఞానం బ్రహ్మ)

(సోహం అంటే వాడేనేను అని అర్థం - వాడు అంటే పరబ్రహ్మ, అహం అంటే నేను అనే ఆత్మ)

(తురీయస్థితిరూపమైన అమ్మవారి ఈ బ్రహ్మాత్మైక్య స్వరూపాన్ని 'సావిత్రీరూపం' అని కూడా అంటారు)

673. బృహతీ

బృహతీ = బృహ్మణము చెందునది (విచ్చుకొనునది)

(2. బృహతీ ఛందస్సు రూపంలో ఉండునది) (బృహత్ - బృహతీ)

674. బ్రాహ్మణీ

బ్రాహ్మణీ = బ్రాహ్మణ స్త్రీ స్వరూపిణి (బ్రాహ్మణ స్త్రీ రూపంలో ఉండునది)

(బ్రాహ్మణుడు అంటే ఏ విషయాన్నైనా మొగ్గ పువ్వులాగా విచ్చుకునే విధంగా విడమరచి చెప్పే లక్షణం కలవాడని అర్థం - ఈ లక్షణాన్నే బృహ్మణ లక్షణం అంటారు) (బ్రాహ్మణుడు - బ్రాహ్మణీ)

675. బ్రాహ్మీ

బ్రాహ్మీ = బ్రహ్మయొక్క సృజనాత్మక శక్తి స్వరూపిణి (సరస్వతి)

(ఓం ప్రణోదేవీ సరస్వతీ, వాజే భిః వాజినీవతీ, ధీనాం అవిత్ర్యవతు ఓం ఐం సరస్వత్యై నమః)

676. బ్రహ్మానందా

బ్రహ్మ + ఆనందా = బ్రహ్మమే - ఆనందముగా గలది (బ్రహ్మానంద స్వరూపిణి)

(శరీరపరమైన ఆనందం ఆత్మానందం - విశ్వపరమైన ఆనందం బ్రహ్మానందం)

677. బలిప్రియా

బలి + ప్రియా = నివేదనా ద్రవ్యములందు - ప్రీతికలది.

(ప్రతి గృహస్థు పంచ పాతక నివృత్తికై ఐదురకాల బలులు ఇవ్వాలి. జీవరాశులకు ఇచ్చే బలులు ఇవి. జీవరాసులకు ఐదు చోట్ల బలి విదిలిస్తూ ఉండాలన్నారు అవి 1.ఱోలు పాత్రము వుండేచోటు, 2.పొయ్యి, 3.వాకిట్లో ముగ్గువేసేచోటు, 4.దొడ్లో తులసికొట వుండేచోట, 5.చీమల పుట్టల వద్ద. ఇదే విధంగా దేవాలయ ప్రాంగణంలో) (నాలుగు వర్ణాల వారికి నాలుగు రకాల బలి ద్రవ్యాలు - బ్రాహ్మణులు గుమ్మడి కాయ, క్షత్రియులు చెఱకుగడ, వైశ్యులు శ్రీ ఫలాన్ని, శూద్రులు కొబ్బరికాయ బలిగా (నైవేద్యంగా) సమర్పిస్తే అమ్మవారు తృప్తి చెందుతుంది)

678. భాషారూపా

భాష + రూపా = భాషయొక్క - రూపముగా ఉన్నది.

('ఓం' నుండి 'సో' 'హం' అక్షరాలు విడివడితే - సో నుండి అక్షరాలు, పదాలు, వాక్యాలు వ్యక్తమైతే హం నుండి అర్థాలు, టీకా తాత్పర్యాలు, ఆమ్నాయాలు, శాస్త్రాలు, సాంఖ్యాది యోగాలు వ్యక్తమౌతాయి)

679. బృహత్సేనా

బృహత్ + సేన = గొప్పదైన - సేనగలది.

(2. బృహత్తరమైన జ్ఞాన సంకేత సేనా వాహిని కలది)

680. భావాభావవివర్జితా

భావ + అభావ + వివర్జితా = ఉండటం - ఉండకపోవటం (అను రెండు స్థితులచే) - విడువబడినది.

(భావా భావస్థితుల కతీతమైనది)

(అభావాలు - 1.ప్రాక్+అభావం(ప్రాగభావం), 2.ధ్వంస+అభావం (ధ్వంసాభావం, 3.అన్యోన్య+అభావం (అన్యోన్యాభావం), 4.అత్యంత+అభావం (అత్యంతాభావం) (ఒక వస్తువు తయారుకాక పూర్వం ఆ వస్తువు ఉండని స్థితిని ప్రాగభావం అని, పూర్తిగా నాశమైపోయిన తరువాత ఆ వస్తువు ఉండని స్థితిని ధ్వంసాభావం అని ఒక వస్తువు ఇంకొక వస్తువులాగ ఉండలేని స్థితిని అన్యోన్యాభావం గొడ్రాలిబిడ్డ లాంటి అసలు ఉండటానికే అవకాశంలేని వస్తువు స్థితిని అంత్యంతాభావం అంటారు)

681. సుఖారాధ్యా

సుఖ + ఆరాధ్య = సుఖముగా - ఆరాధింపబడునది.

(అమ్మవారిక్కావలసినది త్రికరణ శుద్ధి, ఆత్మ సమర్పణ బుద్ధి - ఆడంబరాలు, ఆర్భాటాలు కాదు)

682. శుభకరీ

శుభ + కరీ = శుభములను - కలిగించునది.

(2. శుభమైన పనులను చేయించునది. 3. శుభములైన కరములు (చేతులు) కలది.)

683. శోభనాసులభాగతిః

శోభనా + సులభా + గతి = శోభనములైన వాటిని (పురుషార్థములను) పొందుటకు - సులభమైన గతి - మార్గమైనది.

(2. శోభనులైన సువాసినులచే సులభముగా పొందబడునది)

(ఏవి ప్రతిమనిషికీ అవసరమో, వేటిని క్రమమైన రీతిలో పొందితే చిట్ట చివరకు ముక్త సంగులై జీవిత ధ్యేయాల్ని పొందుతారో అవి శోభనములు)

684. రాజరాజేశ్వరీ

రాజ + రాజు + ఈశ్వరీ = రాజులకు - రాజులైనవారిని - పరిపాలించునది

రాజు + రాజ + ఈశ్వరీ = చంద్రునియొక్క - యజమాని అయిన శివునికు - భార్య.

(1. శివుని యొక్క ప్రాణేశ్వరి. 2. రాజులయొక్క, దిక్పాలక త్రిమూర్త్యాదుల యొక్క పరిపాలకురాలు. 3. శ్రీవిద్యా షోడశాక్షరీ మంత్ర విద్యాధిదేవతా స్వరూపిణి)

685. రాజ్యదాయినీ

రాజ్యదాయిని = భక్తులకు వారి వారి అర్హతను బట్టి రాజ్యాలను ఇచ్చునది.

(1. తన భక్తులను ఆత్మ సామ్రాజ్యాధినేతలుగా చేయునది. 2. భక్తులకు స్వర్గ సౌఖ్యాదులను చేకూర్చునది. 2. విశ్వ ప్రభుత్వ రాజ్యసభ సభ్యునిగా చేయునది.) (కైవల్య ప్రాప్తిని కలుగజేయునది)

686. రాజ్యవల్లభా

రాజ్య + వల్లభా = సమస్త విశ్వ సామ్రాజ్యమునకు - ప్రభ్వి (అధికారిణి)

(సమస్త విశ్వ సామ్రాజ్యానికి, వ్యక్తి ఆత్మ సామ్రాజ్యానికి అనురాగ పూరితమైన అధినాథురాలు)

(రాజ్ఞి గా బృహత్తర బాధ్యతను, అత్యంత ప్రేమానురాగాలతో నిర్వహించునది.)

687. రాజత్కృపా

రాజత్ + కృపా = విరాజిల్లు - దయకలిగినది.

688. రాజపీఠనివేశితనిజాశ్రితా

రాజపీఠ + నివేశిత + నిజ + ఆశ్రితా = ప్రభుత్వాధికార స్థానములందు - ఉంచబడిన - తనయొక్క - భక్తులను కలది.

(1. తనను నమ్ముకున్న భక్తులకు రాజ్యాధిపత్యాది పదవులను ప్రసాదించునది. 2. తనను ఆశ్రయించిన వారికి తననే వాళ్ళకు ఇల్లుగా చేయునది. 3. తన భక్తులను జననము లేనటువంటి ఆశ్రమము కలవారిగా చేయునది. 4. జన్మలేని మోక్షస్థితికై తనను ఆశ్రయించిన వారికి వేరే ఇల్లు (శరీరం) లేకుండా తన పీఠము వద్దనే వసింప చేయునది)

689. రాజ్యలక్ష్మీః

రాజ్య + లక్ష్మీః = రాజ్యముల యొక్క - సకల సంపదల వైభవరూపిణి.

(ప్రజా (ప్రజ్ఞా) రాజ్యవైభవ రూపిణీ.)

690. కోశనాథా

కోశ + నాథా = మూలధనానికి (ఖజానాకి) - అధినాథురాలు.

(2. మూలసంపదకు అధినాథురాలు. 3. విశ్వ కోశాగారాధిపతి స్వరూపురాలు. 4. అన్నమయ, మనోమయాది కోశాధినాథురాలు. 5. సప్త ధాతువులకు పెట్టుబడి అయిన శుక్ల కోశ నియంత్రిణి)

(మన అంతరంగరాజ్యానికి శుక్రం (శుక్లం) మూలధనం. సప్తధాతువులకు పెట్టుబడి ఈ శుక్లం. ఇది ఉండే చోటు పేరు కోశము. 1.అన్నమయ, 2.ప్రాణమయ, 3.మనోమయ, 4.విజ్ఞానమయ, 5.ఆనందమయ అనేవి పంచకోశాలు)

691. చతురంగబలేశ్వరీ


చతురంగ + బల + ఈశ్వరీ = నాలుగు విధములైన (రథ, తురగ, గజ, పదాతి) - బలములకు - ఏకాధిపత్యము వహించునది.

(ఇక అంతరార్థం - చతుర్+అంగ+బల ఈశ్వరీ = మనలోని (చతుర్)మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారము (అంతఃకరణ చతుష్టయం - (అంగ) పాదాలు, హస్తాలు, ముఖము(నోరు), నాసిక (ముక్కు), అక్షులు(కన్నులు), శ్రవణములు(చెవులు) షడంగములు -అధినాథురాలు) (మంత్రవిద్యకు సంబంధించిన 1.బీజ, 2.పద, 3.సంఖ్య, 4.రేఖాంగములకు అధీశ్వరి) (షట్శాస్త్రములు (షడ్దర్శనములు) - సాంఖ్యము, యోగము, న్యాయము, వైశేషికము, పూర్వమీమాంస, ఉత్తరమీమాంస); వివేక జ్ఞాన స్వరూపురాలు)

692. సామ్రాజ్యదాయిని

సామ్రాజ్య + దాయినీ = సామ్రాజ్యమును - ఇచ్చునది.

(ప్రజా సంబంధమైన సామ్రాజ్యమును / ప్రజ్ఞా సంబంధమైన 'స్వ' రాజ్యమును / మోక్ష సామ్రాజ్యమును ప్రసాదించునది)



693. సత్యసంధా

సత్య + సంధా = సత్యమునకు - స్థానముగా గలది.

694. సాగరమేఖలా

సాగర + మేఖలా = సముద్రములే - వడ్డాణముగా గలది.

(1. సృష్టికి తోడ్పడే జలాలను, ముద్రలను (అచ్చులు)(మౌల్డ్స్), కలిగిన సముద్రాలను – జీవ అండాలతో, గర్భధారణకు సంబంధించిన కటి ప్రదేశం వద్ద - వడ్డాణంగా ధరించినది; 2. ఊర్ధ్వ (సూక్ష్మ) అధో (స్థూల) లోకాల సమన్వయ సీమంతరేఖగా సాగరాలను మేఖలగా కలిగినది)

695. దీక్షితా

దీక్షితా = (భక్తులను తీర్చి దిద్దటంలో) దీక్ష వహించినది.

(2. సత్కార్య నిర్వహణకై కంకణం కట్టుకున్నవారిలోని దృఢమైన నిర్ణయ రూపంలోను, నిర్వహణా రూపంలోను ఉండునది. 3. సుప్రసిద్ధమగు విధముగా జగత్పరిపాలనను అందించుటకు దీక్ష బూనినది)

696. దైత్యశమనీ

దైత్య + శమనీ = రాక్షసులను (దుష్టులను/దుర్గుణాలను) - శమించునది (నిర్మూలించునది).

(దైత్యులను, దైత్యభావ లక్షణాలను నిర్మూలించునది)

697. సర్వలోకవశంకరీ

సర్వ + లోక + వశంకరీ = అన్ని - లోకములను - వశము చేయునది.

(1. అన్ని లోకాలను, అన్ని లోకవాసులను తన వశంలో ఉండునట్లు చేయునది. 2. అన్ని లోకాలను, అన్ని లోకవాసులను తన భక్తుల ఆధీనంలో ఉండునట్లు చేయునది)

(కొంత వయస్సు వచ్చే వరకు పంచ భూతాల్లోంచి మనలోకి శక్తిని చేరుస్తుంది. అటుపైన వయస్సు వచ్చింతర్వాత మనలోంచి ఆ శక్తిని పంచభూతాల్లోకి కలిపి వెయ్యడం జరుగుతుంది. సర్వలోక వాసులను, సర్వలోకాలను తన వశంలో ఉంచుకొనునది.)

698. సర్వార్థదాత్రీ

సర్వ + అర్థ + దాత్రీ = అన్ని - ప్రయోజనములను - ఇచ్చునది.

(1. సర్వ ప్రయోజనాలను, వాంచితార్థములను సమకూర్చునది. 2. చతుర్విధ పురుషార్థాలను సమకూర్చునది)

699. ఓం సావిత్రీ

సావిత్రీ = సూర్య తేజస్సుతో ప్రకాశించునది.

(ఉదయం సావిత్రి స్పర్శకు మేల్కొని, వాళ్ళలోంచి వాక్కుగా వ్యక్తమయ్యేది గాయత్రి. వాక్కుగా మనలో ప్రవేశించిన తర్వాత ఉండే స్థితి సరస్వతి - ప్రాతఃకాలంలో గాయత్రిని, మధ్యాహ్నకాలంలో సావిత్రిని, సాయంకాలంలో సరస్వతిని ప్రార్థించడం ఆచారం) (1. మాట్లాడుదామనుకున్న తర్వాత మాట్లాడడం సచేతన గాయత్రి, 2. నిద్రపోతున్నపుడు మన ప్రమేయం లేకుండా మాట్లాడబడగలగడం అచేతన గాయత్రి, 3. ఖనిజాల్లోని చైతన్యం విచేతన గాయత్రిని సూచిస్తాయి. అదిత్యహృదయం, మహాసౌరం ఈ సావిత్రిని గురించే స్తుతిస్తాయి.)

700. సచ్చిదానందరూపిణి

సత్ + చిత్ + ఆనంద + రూపిణి = ఉండటం – చేతనత్వం – ఆనందించడం – రూపముగా గలది.

(సత్, చిత్, ఆనందాల సమన్వయ సంకలిత స్వరూపిణి)

701. దేశకాలాపరిచ్ఛిన్నా

దేశ + కాల + అపరిచ్ఛిన్నా = ప్రదేశపరంగాను – కాలపరంగాను – విభజించుటకు గాని కొలుచుటకు గాని వీలు లేనిది.

702. సర్వగా

సర్వ + గా = సర్వదేశకాలములందు – అంతర్యామినిగా నుండునది.

703. సర్వమోహినీ

సర్వ + మోహినీ = సర్వ ప్రపంచమును – మోహింపచేయునది (భ్రమింపచేయునది)

704. సరస్వతీ

సరస్వతీ = ప్రవహిస్తూ ప్రసరించు ప్రజ్ఞ స్వరూపిణి

(2, సుషుమ్నా నాడీ స్వరూపిణీ, 3. అంతర్వాహిని అయిన సరస్వతీ నదీ స్వరూపిణీ, 4. సర్వ విద్యాధి దేవత, 5. అగ్నితత్త్వ సూచిత) (ఓం ప్రణోదేవీ సరస్వతీ వాజే భిర్వాజినీవతీ ధీనా మవిత్ర్యవతు.. – ప్రకాశవంతమైన ఓ సరస్వతీ! వేగము కలిగిన నీవు నీ వేగము చేత మా బుద్ధులను రక్షించుదానవై మమ్ము రక్షించుదువు గాక!)

705. శాస్త్రమయీ

శాస్త్ర + మయీ = సర్వశాస్త్రములలో – నిండి యున్నది.

706. గుహాంబా

గుహ + అంబా = గుహకు (హృదయానికి) – అధీశ్వరి (తల్లి)

(1. సింహాసనేశ్వరి, 2. హృదయేశ్వరి, 3. కుమారస్వామి తల్లి, 4. పిల్లవేరులాంటి వృష్టి కుండలినికి తల్లివేరు లాంటిది, 5. పరావాక్కు యొక్క తల్లి)

707. గుహ్యరూపిణీ

గుహ్యరూపిణీ = గోప్యమైన రూపము కలది

(2. జ్ఞాన దృష్టికే కాని స్థూలదృష్టికి గోచరము కానిది, 3. వెదుకు వానిలో అమ్మవారు వెదుకు వాని రూపముగా గోప్యముగా ఉండునది.)

708. సర్వోపాధివినిర్ముక్తా

సర్వ + ఉపాధి + వినిర్ముక్తా = సర్వవిధములైన – ఆధారములచేత – నిశ్శేషంగా – విడిచి పెట్టబడినది.

(మృత్యుంజయ మంత్రం (మహామృత్యుంజయం): "త్ర్యంబకం యజామహే సుగంధిం పుష్టి వర్ధనం ఉర్వారుక మివబంధనాత్ మృత్యోర్ముక్షీయమామృతాత్ - ఓం హౌం జూం సః")

709. సదాశివపతివ్రతా

సదాశివ + పతివ్రతా = సదాశివునియందు (సదా(ఎల్లప్పుడూ) శివుని యందు) - పాతివ్రత్యధర్మము కలిగినది.

(ఎల్లప్పుడూ మంగళకరమైన వాడే సదాశివుడు)

710. సంప్రదాయేశ్వరీ

సంప్రదాయ + ఈశ్వరీ = సంప్రదాయమునకు - ప్రభ్వి (అధినాథురాలు)

(1. సంప్రదాయాలను కొనసాగునట్లు చూచు అధినాథురాలు, 2. మన ప్రవర్తనను సంప్రదాయముగా మలచునదిగా చేయునది)

(కాలంతోపాటుగా మార్చవలసిన అవసరం లేకుండా పారంపర్యంగా వస్తున్న పద్ధతులను సంప్రదాయం అంటారు) (విమర్శనాత్మకమైంది తత్త్వశాస్త్రం అయితే పరిశీలనాత్మకమైంది తర్కం, ఆచరణాత్మకమైంది యోగశాస్త్రం. అలాగే సమన్వయాత్మకమైంది సత్యమైతే ధారణాత్మకమైంది ధర్మం)



711. సాధు

సాధు = సాధులక్షణవతి

(ప్రవర్తనచే ఇతరులను ఆహ్లాదపరచే లక్షణాన్ని సాధు లక్షణం అంటారు)

712. ఈ

ఈ = శక్తి బీజ మాతృకావర్ణాన్ని ఈ నామం సూచిస్తుంది.

713. గురుమండలరూపిణీ

గురు మండల + రూపిణీ = గురుపరంపరల - రూపములో నుండునది.

(వివేకము, విత్కరము, విచారము - ఇలా సిద్దౌఘము అనందనాథుల రూపంలో ఉండే గురువులు ముప్పై ముగ్గురు)

714. కులోత్తీర్ణా

కుల + ఉత్తీర్ణా = మూలాధారం నుండి - ఉత్తరమార్గం ద్వారా ఉద్ధరించునది.

(1. ఇంద్రియాలను సన్మార్గంలోకి మళ్ళించి ఉద్ధరించేది, 2. మూలాధారం నుండి సహస్రార పర్యంతం కుండలినీ యోగసాధనను ఉద్ధరించునది, 3. కులకుండము అనే సామూహిక ప్రజ్ఞను ఉద్ధరించునది)

715. భగారాధ్యా

భగ + ఆరాధ్యా = సూర్యునిచే - ఆరాధింపబడినది.

(2. ప్రకాశము, గమనముల మధ్య సమన్వయము కుదుర్చునది, 3. ప్రకాశము, గమన ప్రక్రియలచే ఆరాధింపబడునది)

716. మాయా

మాయా = లేనిది ఉన్నట్లు, ఉన్నది లేనట్లు భ్రమింపచేయు లక్షణము. (మాయాస్వరూపిణి)

717. మధుమతీ



మధుమతీ = మధురానుభూతి స్వరూపిణీ
(1. మధుపూరిత లక్షణ స్వరూపిణి, 2. తుర్యాతీతావస్థ స్వరూపిణి)

718. మహీ

మహీ = అన్నిటికీ ఆధారభూతమైనది.
(2. క్షమయాపృథివీసమా - ఓర్పు ఒక రూపాన్ని పొందితే మహీ అవుతుంది)

719. గణాంబా

గణ + అంబా = గణపతికి - తల్లి అయినది.
(2. అక్షర గణములకు మాతృకా స్వరూపిణి. 3. ఛందోగణములకు మూలమాతృకా స్వరూపిణి.)

720. గుహ్యకారాధ్యా

గుహ్యక + ఆరాధ్యా = గుహ్యకులచే - ఆరాధింపబడునది
(1. కుమారస్వామి(గుహుడు) సేనాపరివారంచే ఆరాధింపబడునది, 2. గుహ్యకుల(యక్షుల)చే ఆరాధింపబడునది).

721. కోమలాంగీ

కోమల + అంగీ = కోమలత్వమును - తనలో భాగముగా కలిగినది.
(సృష్టిసౌందర్యంలోని కోమలత్వం ఎవరిలో ఒక భాగమో ఆమె)

722. గురుప్రియా

గురు + ప్రియా = గురువునకు - ప్రియమైనది.
(గురువు అంటే శైవతంత్రంలో సదాశివుడు, భాగవతంలో నారాయణుడు, వేదాంతంలో పరబ్రహ్మ)
(1. పరమేశ్వరునికి ప్రియమైనది, 2. గురుశిష్యుల సమన్వయ స్వరూపిణి, 3. శ్రీవిద్యా స్వరూపిణి, 4. బ్రహ్మవిద్యా శ్రీ విద్యాదులను బోధించు గురువులను అభిమానించునది)

723. స్వతంత్రా

స్వతంత్రా = దేనిమీదా, ఎవరిమీదా ఆధారపడనిది.
(1. ఎవరిమీదా, దేనిమీదా, ఎప్పుడూ ఎక్కడా ఆధారపడని సర్వస్వతంత్రురాలు. 2. "స్వ" తంత్రం కు సంబంధించిన తంత్ర స్వరూపిణి)

724. సర్వతంత్రేశీ

సర్వ + తంత్ర + ఈశీ = అన్ని - తంత్రములకు - ఈశ్వరి.
(సర్వ తంత్రములపై ఆధిపత్యము కలిగినది) (తంత్రములు సుమారు 64)

725. దక్షిణామూర్తిరూపిణీ

దక్షిణామూర్తి + రూపిణీ = దక్షిణామూర్తి యొక్క – రూపముగా ఉన్నది.

దక్షిణ + అమూర్తి + రూపిణీ = సగుణబ్రహ్మ – నిర్గుణ బ్రహ్మ – సమన్వయ స్వరూపిణీ

(దక్షయాగములో శివనింద భరించలేక సతీదేవి యజ్ఞ గుండంలో దేహత్యాగము చేసిన తరువాత శివుడు విరక్తుడై ఒక వటవృక్షం క్రింద దక్షిణాభిముఖుడై చిన్ముద్ర ధరించి , ప్రణవ స్వరూపముతో, యువకునిగా మౌనదీక్ష కొనసాగించాడు. ఆవిధంగా దక్షిణాభిముఖుడైన శివున్ని దక్షిణామూర్తి అంటారు / సనకసనందనాదులు బ్రహ్మ జ్ఞాన విషయ సంశయ నిర్మూలనకై శివుణ్ణి ప్రార్థిస్తే శివుడు పదహారు సంవత్సరాల రూపంలో 'భాండీరమ' అనే ఒక మట్టి చెట్టు క్రింద దక్షిణాభిముఖంగా పద్మాసనంలో కూర్చుని దక్షిణ హస్తంతో చిన్ముద్ర ధరించి తురీయస్థితిలో వారికి దర్శనమిచ్చాడు. ఆ మూర్తిని చూడగానే సనకాదులకు వారి సంశయాలు తీరిపోయాయి.) (కుడిచేతి(దక్షిణహస్తం) చూపుడు వ్రేలు కొనను కుడిచేతి బొటనవ్రేలు కొనకు తగిలించి మిగిలిన మూడు వేళ్ళను నిట్టనిలువుగా అభయహస్త ముద్రలాగ ఉంచితే ఏర్పడే ముద్రను చిన్ముద్ర అంటారు. ఈ చిన్ముద్రలో చూపుడు వ్రేలు బ్రహ్మను బొటనవ్రేలు అహం ను సూచిస్తాయి. ఈ చిన్ముద్ర అహం బ్రహ్మాస్మి అనే మహావాక్యాన్ని, సోఽహం అనే అజపా గాయత్రీ మంత్రాన్ని సూచిస్తుంది)

726. సనకాదిసమారాధ్యా

సనక + ఆది + సమారాధ్యా = సనకుడు – మొదలైన వారి చేత – చక్కగా ఆరాధింపబడునది.

(1. సనకాది కుమారులచే చక్కగా ఆరాధింపబడునది. 2.సనకాది బ్రహ్మవేత్తలచే ఆరాధింపబడునది)

(సనకాదులు = సనకుడు, సనందుడు, సనత్కుమారుడు, సనత్సుజాతుడు (బ్రహ్మ మానస పుత్రులు) – పరా (నామాలు), పశ్యంతీ (క్రియలు), మధ్యమా (అవ్యయాలు), వైఖరీ (ఉపసర్గలు) వాక్కుల రూపంలో జీవుల్లో అంతర్యామి స్వరూపంగా ఈ సనకాది కుమారులు పనిచేస్తూ ఉంటారు)

727. శివజ్ఞానప్రదాయినీ

శివ + జ్ఞాన + ప్రదాయినీ = శివపరమైన – జ్ఞానమును – చక్కగా ఇచ్చునది.

(వాయువు స్పందన ద్వారాను, అగ్ని ఉష్ణత వలన, శాంతియుతమైన పరిశుద్ధ జ్ఞాన మార్గం చేత శివుడు తెలియబడతారు) (వాఙ్మయ ప్రపంచంలో శివుడు ఉచ్చారణ చేయబడే వాక్కుకు; శక్తి ఉచ్చారణ శక్తికి ప్రతీకలు – సంగీతంలో పరవశత్వం అని, యోగంలో సమాధి, తంత్రంలో తన్మయీ కరణం అనీ అంటారు)

728. చిత్కళా

చిత్ + కళ = జాగ్రదావస్థకు సంబంధించిన – అంశము.

(చిత్ బిందువు కు సంబంధించిన అంశము)

(చిత్ అంటే పరిశుద్ధ జ్ఞానము. నిద్రలో మనస్థితి నల్లబల్ల అంతా సీమసుద్ద పోడి అన్నట్లుంటుంది. దాని మధ్య ఒక చుక్క ఘనీభవిస్తే అది మేల్కొంచిన స్థితికి చిహ్నంగా ఉంటుంది. శ్రీ విద్యలో అ మేల్కొంచడాలు గూడా మూడు రకాలుగా మూడు బిందువులతో సూచిస్తారు. అవి 1.చిత్ బిందువు, 2.ప్రకాశబిందువు, 3.విమర్శ బిందువు. ఒక విషయం అర్థం కాక పూర్వం, అర్థమైన తర్వాత ఉండే స్థితులకు, మెలకువ రాక పూర్వం, మెలకువ వచ్చిన స్థితులకు ఉండే తేడాను చిత్ అంటారు.)

729. ఆనందకలికా

ఆనంద + కలికా = ఆనందము యొక్క - మొగ్గ

(కుండలిని - మూలాధారం నుండి సహస్రారం చేరితే అప్పుడు ఆ మనిషి మొగాడౌతాడు. అంటే శివుడౌతాడు. ఇది పూర్ణానందస్థితి. మళ్ళీ సహస్రారం నుండి మూలాధారం చేరే మార్గంలో ఆడది అయిపోతాడు. అంటే శక్తి అయిపోతాడు) (దేహోదేవాలయఃప్రోక్తః జీవోదేవస్సనాతనః - మహన్యాసం)

730. ప్రేమరూపా

ప్రేమ + రూపా = ప్రేమ - రూపముగా నున్నది.

731. ప్రియంకరీ

ప్రియా + కరీ = ప్రియమును - చేకూర్చునది (చేయించునది)

(1. ప్రియమైన అభీష్టములను చేకూర్చునది. 2. ప్రియమైన పనులను (మనచేత) చేయించునది. 3. భక్తులకు మోక్షమును ప్రసాదించునది)

732. నామపారాయణప్రీతా

నామ + పారాయణ + ప్రీతా = నామములను - పారాయణ చేయుటచేత - ప్రీతి చెందునది.

(2. ఎవరి నామములను ఉచ్చరించినను అవి అన్నియు అమ్మవారి నామములగానే ఎంచి పారాణయము చేయువారి యెడ ప్రీతి చెందునది)

(పారాయణ = పారం (ఆవలిఒడ్డు) + ఆయనం (దానిని చేరు మార్గము) ఆవలిఒడ్డు అంటే మన నిత్య జీవనయోగసాధనలో చేరవలసిన లక్ష్యం మోక్షం)

733. నందివిద్యా

నంది + విద్యా = నందీశ్వరునిచే ఉద్ధరింపబడిన - విద్యారూపిణీ

(తాళము, లయ, చందస్సు, శ్రుతి, రంగ ప్రసాధనము, ఆహార్యము, ఆంగికము, వాచికము, సాత్త్వికము, పాత్రలు చెప్పవలసిన సంభాషణాదులు, సంపాదకత్వం, దర్శకత్వం మొదలైనవన్నీ కలిపి ఉండేదాన్ని నంది విద్యా అంటారు. నటరాజుచేత నందీశ్వరాదులకు నర్తావసానకాలంలో ఈ నందివిద్యా ఉపదేశింపబడింది)

734. నటేశ్వరి

నట + ఈశ్వరీ = నటించుటకు - ప్రపంచాధినాథురాలు.

(1. నటప్రక్రియకు ఈశ్వరి. 2. వ్యక్తులందరి ద్వారా జగన్నాటకంలో నటించు ప్రధాన సూత్రధారి.)

(నటము, నటన వేరు వేరు. - ధర్మోత్తర జీవితంలో నడిచేవాడు చేసే పనులు 'నటము' - స్వార్థపరత్వంతో జీవితంలో చేసే పనులు, వేసే వేషాలు నటన) ఆనందము, కోపము, బాధ మొదలైన వాటిని పాత్ర అభినయిస్తుంది. ఈ అభినయం రెండు రకాలు. తాండవం(శివుడు చేసేది) లాస్యం(అమ్మవారు చేసేది)

735. మిథ్యాజగదధిష్ఠానా

మిథ్యా+జగత్ + అధిష్ఠానా = మిథ్యాభూతమైన జగత్తుకు - అధిష్ఠానకారణంగా ఉన్నది.

(భగవంతుడు ప్రసరింపచేసింది మాయ. మానవుడు కల్పించుకున్నది మిథ్య. దేనివలన మోహం పుడుతుందో అది మిథ్య)

736. ముక్తిదా

ముక్తి + దా = మోక్షమును - ఇచ్చునది.
(ఇచ్చేవాడు, పుచ్చుకునేవాడు, ఇవ్వబడేది ఈ మూడు ఒకటి అయితే అది ముక్తి)

737. ముక్తిరూపిణీ

ముక్తి + రూపిణీ = మోక్షమును - రూపముగా గలది.
(అమ్మవారు కేవలం ముక్తిని ఇచ్చేది మాత్రమే కాదు. ఆ ముక్తి స్వరూపం కూడా అమ్మవారే)

738. లాస్యప్రియా

లాస్య + ప్రియా = లాస్యమునందు - ప్రీతి కలది.
(అమ్మవారు చేసే నృత్యాన్ని లాస్యమంటారు) (పరమేశ్వరుని ప్రళయ తాండవానికి అమ్మవారి లాస్యం అనే మలుపు లేకపోతే సృష్టికి నాంది ఏర్పడదు.)

739. లయకరీ

లయ + కరీ = లీనము - చేసుకొనునది (చేయునది)
(జీవేశ్వర సర్వేశ్వర ఐక్యస్థితిని లయం అంటారు. లయము అంటే లీనము. సమస్త సృష్టి పరమేశ్వరునిలో లీనమై ఉండే స్థితిని ప్రళయ మంటారు)

740. లజ్జా

లజ్జా = నిరహంకార వినమ్రలక్షణము
(1. లజ్జా లక్షణము కలది, 2. స్త్రీలలో లజ్జారూపముగా ఉండునది)

741. రంభాదివందితా

రంభ + ఆది + వందితా = రంభా - మొదలైన అప్సర స్త్రీలచేత - పూజింపబడునది.
(2. మంత్రశాస్త్రంలో అప్సర స్త్రీలంటే అనునాసికాక్షరాలు (ఙ ఞ ణ న మ) - వీరిచే చక్కగా ఆరాధింపబడే వాగ్దేవీ స్వరూపిణి)

742. భవదావసుధావృష్టిః

భవ + దావ + సుధా + వృష్టిః = (సంసార సంబంధమైన) సంసారము అను - అరణ్యాగ్నికి - అమృత - వర్షము వంటిది.

743. పాపారణ్యదవానలా

పాప + అరణ్య + దవానలా = పాపము అనెడి - అరణ్యమునకు - కారుచిచ్చు వంటిది.
(ప్రలోభం వల్ల పాపం జరిగితే అమ్మవారు రక్షించి శిక్షణ ఇస్తుంది. ప్రయత్నం వల్ల పాపం జరిగితే అమ్మవారు శిక్షించి రక్షిస్తుంది)

744. దౌర్భాగ్యతూలవాతూలా

దౌర్భాగ్య + తూల + వాతూలా = దౌర్భాగ్యమనెడి - దూదిరాశికి - గాలి దుమారం లాంటిది.

745. జరాధ్వాంతరవిప్రభా

జరా + ధ్వాంత + రవిప్రభా = ముసలితనమనెడి - చీకటికి - సూర్య కిరణ పుంజము వంటిది.

(1. ముసలి తనంలో జీవితం అంధకారప్రాయంగా తోచే జీవులకు అన్ని విధాలా ఆసరాగ ఉంటూ, ఆదుకునే జ్ఞాన ప్రకాశ స్వరూపిణి. 2. కలగకూడని అనవసరమైన అజ్ఞాన భావాంధకారాలకు - సుజ్ఞాన సూర్యప్రభ అమ్మవారు)

(1. సాధారణమైన వెలుగు (భౌతికమైన వస్తువులు మనం కంటితో చూడగలగడం సాధారణ వెలుగు.) 2. మానసికమైన వెలుగు (ఒక విషయం అర్థం అవుతున్నపుడు మన బుద్ధి వికసించడం) 3. సృజనాత్మకమైన వెలుగు (పరిశోధనలో ఒక క్రొత్త విషయాన్ని కనుగొనడం) 4. నేను-వెలుగు అంటే ఆత్మ (ఇవన్నీ దేహంలో దేనివల్ల అయితే జరుగుతున్నాయో అది నేను-వెలుగు)

746. భాగ్యాబ్ధిచంద్రికా

భాగ్య + అబ్ధి + చంద్రికా = సంపద అనెడి - సముద్రానికి - వెన్నెల వంటిది.

(భక్తులకు సంపదలివ్వడంలో - సముద్రునికి చంద్రుని వెన్నెల వంటిది)

747. భక్తచిత్తకేకిఘనాఘనా

భక్త + చిత్త + కేకి + ఘనాఘనా = భక్తులయొక్క - చిత్తములనెడి - నెమళ్ళకు - దట్టమైన నల్లని మేఘము వంటిది.

(1. భక్తుల చిత్తాలనే నెమళ్ళకు - దట్టమైన నల్లని మేఘముల వంటిది. (భక్త చిత్త; భక్తి ప్రవృత్తుల సమన్వయ సచ్చిదానంద స్వరూపిణి) 2. విశ్లేషణాత్మక సృష్టి పట్ల సంశ్లేషణాత్మక దృష్టిని ప్రసాదించునది.)

748. రోగపర్వతదంభోళిః

రోగ + పర్వత + దంభోళిః = రోగము అను - పర్వతమునకు - వజ్రాయుధం వంటిది.

(బాధ నిజానికి భౌతికంగా కాదు మానసికమే. ఎంత బాధ అయినా అతి ముఖ్యమైన పనిలో నిమగ్నమై ఉన్నపుడు ఈ బాధ సంగతి గుర్తు రాదు. బాధ భౌతికం కాదు అన్నదానికి నిదర్శనం ఇదే. ఇటువంటి మానసికమైన వాటినే భవరోగాలు అంటారు)

749. మృత్యుదారుకుఠారికా

మృత్యు + దారు + కుఠారికా = మృత్యువు అను - మ్రానుకు - గండ్రగొడ్డలి వంటిది.

(1. గిలగిలలాడే మృత్యుభీతికి గొడ్డలిపెట్టు వంటిది. 2. మృత్యువుపై మనకు ఉండే అభిప్రాయము అనే మ్రానుకు గండ్రగొడ్డలి వంటిది.)

(దేనిని గురించి అయినా ఏమవుతుందోనని గిలగిలలాడటం అన్నది నిజమైన మృత్యువు. అంటే మృత్యు భీతి నే మృత్యువు అనుకుంటాము. మానవునికి ఒక్కడికే ఈ మృత్యువు గురించి భయం.)

("మృషానాదంనకుర్యాత్" - పనికి రాని కబుర్లతో కాలాన్న వృథా చెయ్యకు.)



750. మహేశ్వరీ

మహా+ఈశ్వరీ (మహేశ్వరి) = పరబ్రహ్మ పట్టమహిషి.

751. మహాకాళీ

మహా = పరబ్రహ్మ సూచక పదం, కాళీ = కాలాన్ని సూచిస్తుంది.
ఈ రెంటినీ సమన్వయించే లక్షణం కలదే మహాకాళీ

752. మహాగ్రాసా

మహా + గ్రాసా = గొప్పదైన - అన్న కబళము కలది.
బ్రహ్మాండము వంటి గొప్పదైన గ్రాసము కలది.
(పశువులు తినే ఆహారాన్ని గ్రాసం (ఎక్కువ నమలకుండా మింగేది) మనం తినే ఆహారాన్ని "అశనము" (నమిలి తినేది) అని అంటారు.

753. మహాశనా

మహా + అశనా = గొప్పదైన - తినుబండారము (ఆహారము) కలది.
(1. ప్రళయంలో ప్రపంచాన్ని తినుబండారముగా స్వీకరించునది. 2. అనుభూతి పరంగా అనుభవించే తినుబండారంగా ఉన్న ప్రపంచ స్వరూపిణి)

754. అపర్ణా

అపర్ణా = పర్ణ(ఆకులు) భక్షణము కూడా చేయకుండా శివునికై తపస్సు చేసినది.
(1. పర్ణ భక్షణ కూడా చెయ్యకుండా తపస్సు చేసి శివుని అర్ధాంగి అయినది. 2. శిశిర ఋతు ప్రకృతి స్వరూపిణి. 3. ఋణభారము కలగని రీతిలో భక్తులను తీర్చి దిద్దునది.)

755. చండికా

చండికా = భయంకరమైన స్వరూపము గలది.
(భయంగొలిపే పరాక్రమంతోను, ప్రచండరూపంతోను ఉండే అమ్మవారి స్వరూప విశేషమే చండికా)

756. చండముండాసురనిషూదినీ

చండ, ముండ + అసుర + నిషూదినీ = చండుడు, ముండుడు అను - రాక్షసులను - సంహరించునది. (చంపినది)
చండ + ముండ + అసుర + నిషూదినీ = ప్రచండమైన (భయంకరమైన) - తల (పుఱ్ఱె) గల - రాక్షసుని(లను) - సంహరించునది.(చంపినది)

757. క్షరాక్షరాత్మికా

క్షర + అక్షర + ఆత్మికా = నశించునట్టి స్థూలమునకు - నశించని సూక్ష్మమునకు - ఆత్మ (మూలకారణము) వంటిది. (స్థూల, సూక్ష్మ, కారణ - సమన్వయ ఆత్మ స్వరూపిణి)

758. సర్వలోకేశీ

సర్వ + లోక + ఈశీ = అన్ని - లోకములకు - పాలన కర్త్రి (సర్వలోకాలకు అధినాథురాలు) (చతుర్దశ భువనాలనే లోకాలని కూడా అంటారు. ఊర్ధ్వలోకాలు ఏడు - భూలోక, భువర్లోక, సువర్లోక, మహర్లోక, జనలోక తపోలోక, సత్యలోకములు - అధోలోకాలు ఏడు - అతల, వితల, సుతల, తలాతల, మహాతల, రసాతల, పాతాలములు) (లోకాల విభజన ఇంకోవిధంగా కూడా ఉంటుంది. సృష్టి మొత్తం మూడు రకాల లోకాలలో ఉంటుంది. 1.ఆదిత్య (వికిరణాత్మకము) రుద్ర (స్పందనాత్మకము) వసు (ద్రవ్యాత్మకము) ఈ ద్రవ్యలోకాన్నే భౌతిక లోకము అని గూడా అంటారు) (ఆదిత్యలోకానికి 12 మంది సూర్యులు, రుద్రలోకానికి 11మంది రుద్రులు, వసులోకానికి 8మంది వసువులు ఉంటారు)

759. విశ్వధారిణీ

విశ్వ + ధారిణీ = విశ్వమును - ధరించునది.

(ప్రళయ కాలంలో రాబోయే సృష్టికి సంబంధించిన కారణ బీజాలను తనలో ఇముడ్చుకుని ధరిస్తుంది)

760. త్రివర్గదాత్రీ

త్రివర్గ + దాత్రీ = మూడు(ధర్మ అర్థ, కామాలు)గా తెలుపబడువాటిని - ఇచ్చునది.

(మూడింటి వర్గముగా చెప్పబడువాటిని తిన్నగా ఇచ్చునది)

761. సుభగా

సు + భ + గ = మంచితనం - వెలుగు - గమనము (చైతన్యము / నడవడిక (ప్రవర్తన) ల సమన్వయ స్వరూపిణి

(1. సౌభాగ్య స్వరూపిణి. 2. సువాసినులకు సౌభాగ్యమును ఇచ్చునది)

(సుగుణ సౌరభం, సాన్నిధ్య ప్రకాశం, చైతన్య వికాసం - ఈ మూడింటిని తాను కలిగి ఉండటమే కాక, తనను ఆరాధించు పుణ్య స్త్రీలకు గూడా ప్రసాదించునది)

762. త్ర్యంబకా

త్రి+అంబకా (త్ర్యంబకా) = మూడు కన్నులు కలది.

(1. మూడు కన్నులు కలది. 2. భూత భవిష్యత్ వర్తమాన కాలానుగుణంగా (చోటులోకి బాణం లాగా దూసుకుపోగల) చూపులు కలిగిన మూడు కన్నులు కలది. 3. శివుని త్రినేత్ర లక్షణాలతో సారూప్యమైనది.)

763. త్రిగుణాత్మికా

త్రిగుణ + ఆత్మికా = సత్త్వ రజస్తమో గుణములను - స్వరూపముగా గలది.

(1, త్రిగుణాల సమైక్య స్వరూపిణి. 2. త్రిగునాతీతమైన ఆత్మతత్త్వంగా ఉండునది)

764. స్వర్గాపవర్గదా

స్వర్గ + అపవర్గ + దా = భోగమును - మోక్షమును - ప్రసాదించునది.

(స్వర్గ సంబంధమైన భోగాలు కాలంతోను, అనుభవించడంతోను తరిగిపోతాయి. కాని అపవర్గ సంబంధమైన మోక్షానుభూతి తరగదు.)

765. **శుద్ధా**

శుద్ధా = పరిశుద్ధురాలు. (2. శుద్ధత్వమును రూపముగా నొందినది)

766. **జపాపుష్పనిభాకృతిః**

జపాపుష్ప + నిభా + ఆకృతిః = మందారపూవురంగుతో - ఒప్పు - ఆకారము (దేహం) గలది,

767. **ఓజోవతీ**

ఓజస్+వతీ (ఓజోవతి) = ఓజస్సు కలిగినది. (2. ఓజస్సుగా మనలో ఉండునది)

సప్తధాతువులు - రసము, మాంసము, మేదస్సు, అస్థి, మజ్జా, శుక్రము - మరికొన్ని ధాతువులు(కంటికి కనిపించనవి) ఉన్నాయి. అవి ఓజోసి, సహోసి, బలమసి, భ్రాజోసి, దేవానాం ధామనామసి, విశ్వమసి విశ్వాయుః సర్వమసి పర్వాయుః అభి భూః ఓం అని సంధ్యావందనంలో సూచింపబడతాయి.)

1. ఓజస్సు - గుండె కొట్టుకోడం, శ్వాస ఆడటం దీని వల్ల జరుగుతాయి. ఈ ఓజస్సు శుష్కిస్తే ధారణ సామర్థ్యం తగ్గుతుంది. 2. సహో ఉసి - అన్ని సమయాల్లోను తొట్రుపాటు లేకుండ నిలకడగా స్థైర్యంతో ఉండడం. 3. బలమసి - ఈ బలమనే సూక్ష్మ ధాతువు వలన భౌతికమైన శక్తి పనిచేస్తుంది. 4. భ్రాజస్సు - కళ్ళు మూసుకుని ఉన్నా అందరి రాకలను పోకలను గమనించగలగడం ఈ భ్రాజస్సు వల్ల వస్తుంది. మొదటి నాలుగు మనవి. మిగిలినవి 5.... దేవానాం ధామనామాసి-విశ్వమసి విశ్వాయుః ... ... - ఇవి దేవతల ధాతువులు. ఇవి మనకు తెలియనవి.)

768. **ద్యుతిధరా**

ద్యుతి + ధరా = కాంతిని - ధరించునది.

(2. అందరిలోను నేను వెలుగును ధరించి ఉండునది. 3. శౌర్య, బ్రహ్మాది వివిధ తేజస్సులలో ఉండే కాంతిగా ఉండునది)

769. **యజ్ఞరూపా**

యజ్ఞ + రూపా = యజ్ఞములను - రూపముగా ఉండునది.

(నలుగురికీ ఉపయోగపడే మంచి పని ఏదైనా యజ్ఞమే)

('అధ్యాపన మధ్యయనం యజనం యాజనం తథా। దానం పరిగ్రహం చైవ బ్రాహ్మణా నామ కల్పయత్॥ -బ్రాహ్మణునికి చెప్పిన షట్కార్యాలు)(విష్ణుమూర్తిని సాక్షాత్తు యజ్ఞస్వరూపుడే అని "యజ్ఞోవై విష్ణుః" అంటారు)

770. **ప్రియవ్రతా**

వ్రతా + ప్రియ = వ్రతములందు - ప్రీతికలది.

(2. సదాశివుడే వ్రతంగా గలది. 3. అందరికీ ప్రేమను పంచటంలో వ్రతంగా గలది)

(దీక్ష అనే మాటను వేదాల్లో 'వ్రతం' అంటారు. శ్రద్ధాభక్తులతో చేసే పుణ్యకార్యాలు, ప్రజోపయోగ కార్యాలు...)

771. **దురారాధ్యా**

దురారాధ్యా = దుష్టులచే ఆరాధింప వీలుగానిది.

(దూషిత మనస్సు కలవారిచే ఆరాధింపవీలు కానిది)

772. దురాధర్షా

దురాధర్షా = తిరస్కరించుటకు గాని, ఎదుర్కొని వశపరచుకొనుటకు కాని వీలు కానిది.

773. పాటలీకుసుమప్రియా

పాటలీ కుసుమ + ప్రియా = పాటలీ పుష్పమునందు - ప్రీతికలది.

(అయ్యవారికి బిల్వ పత్రం, అమ్మవారికి పాటలీ కుసుమం ఇష్టమైనవి)

774. మహతీ

మహతీ = అందరికన్నా పెద్దది.(మహాన్ - మహతీ) (2. మనలో యోగదండా కృతిలో ఉన్న వీణ)

775. మేరునిలయా

మేరు + నిలయా = మేరువును - నివాస స్థానముగా గలది.

(1. సహస్రారమందు ఉండునది, 2. వెన్నెముక పై కొనవద్ద ఉండునది. 3. భూమికి ఉత్తర ధ్రువమందు ఉండునది)

776. మందారకుసుమప్రియా

మందార కుసుమ + ప్రియా = మందార పుష్పము నందు - ప్రీతి కలది.

777. వీరారాధ్యా

వీర + ఆరాధ్యా = వీరుల చేత - ఆరాధింపబడునది.

(1. వీరులచే ఆరాధింపబడునది. 2. మానవులను పరిపాలించు ఇంద్రాదిదేవతలచే, త్రిమూర్తులచే ఆరాధింపబడునది. 3. శ్రీ విద్యా ఉపాసక శ్రేష్ఠులచే ఆరాధింపబడునది)

(వీరులంటే మానవులను పై నుండి పరిపాలించువారు = వీరే ఇంద్రాది దేవతలు, త్రిమూర్తులు - వీరిచే ఆరాధింపబడునది)

778. విరాడ్రూపా



విరాట్ + రూపా = విరాట్ - రూపమును ధరించునది.

చతుర్దశ భువనాలలో విస్తరిల్లి ఉన్న ఈ విశ్వం యొక్క సమిష్టి రూపము.

779. విరజా

విరజా = రజస్సుకు అతీతంగా ఉండునది. (2. రజస్సు లేనిది)

(త్రిగుణాలకు అతీతంగా ఉండేది)

780. విశ్వతోముఖీ

విశ్వతః + ముఖీ = విశ్వమునందలి అన్ని వైపులకు - ముఖములు కలది.

(1. విశ్వమునే తన ముఖముగా గలది, 2. విశ్వములోని సమస్త జీవరాసుల ద్వారా దర్శింపబడునది, 3. విశ్వమంతట నిండి యున్నది) (సహస్ర శీర్షా పురుషః, సహస్రాక్షః సహస్రపాత్...పురుష సూక్తం)

781. ప్రత్యగ్రూపా

ప్రత్యక్ + రూపా = బహిర్ముఖముగా కాకుండా - అంతర్ముఖముగా తెలుసుకొనెడి - రూపము గలది. (అంతర్ముఖ జ్ఞానంతో దర్శనమగు రూపము గలిగినది)

782. పరాకాశా

పరా + ఆకాశా = పరమైన (నేపథ్యముగా ఉన్న) - ఆకాశముగా ఉన్నది.

783. ప్రాణదా

ప్రాణ + దా = ప్రాణములను (ప్రాణశక్తిని) - ఇచ్చునది.
(ఈ దేహంలో నిరంతరం అశనములు(ఆర్గానిక్స్) అనశనములుగాను, అనశనములు(ఇన్ఆర్గానిక్స్) అశనములుగాను మారుతూ ఉంటాయి)

784. ప్రాణరూపిణీ

ప్రాణ + రూపిణీ = ప్రాణముల యొక్క - రూపముగా ఉండునది.
(ప్రతి జీవిలోనూ ప్రాణరూపముగా ఉండునది)
(ప్రాణాలు ఐదు (పంచప్రాణాలు) వీటినే పంచ వ్యాహృతులుగా - 1.ప్రాణము (దేన్నైనా స్వీకరించే (ఆకర్షించే) శక్తి, 2.అపానము (దేన్నైనా వికర్షించే (విసర్జించే) శక్తి, 3.వ్యానము (శరీరంలోపలకు తిన్నగా వ్యాపింప గలిగే శక్తి, 4.ఉదానం (శరీరం నుండి బయటకు పనిచేసే శక్తి, 5.సమానము (బయట వాటికి శరీరం లోపల వాటికి మధ్య సమన్వయాన్ని కలిగి తిన్నగా నిలబడేట్లు చేసే శక్తి).

785. మార్తాండభైరవారాధ్యా

మార్తాండ భైరవ + ఆరాధ్యా = మార్తాండ భైరవుని(సూర్యుని)చే - ఆరాధింప బడునది.

786. మంత్రిణీన్యస్తరాజ్యధూః

మంత్రిణీ + న్యస్త + రాజ్యధూః = మంత్రిణి అయిన శ్యామలాదేవి యందు - ఉంచబడిన - రాజ్యభారము కలది. (మంత్రి - మంత్రిణీ)

787. త్రిపురేశీ

త్రిపురా + ఈశీ = మూడు పురములకు - అధినాథురాలు.
(1.స్థూలదేహం, 2.సూక్ష్మదేహం, 3.కారణ దేహం - ఈ 3 పురములకు ప్రభ్వి -- వెలువడబోయే వాక్కు స్థాయిలు 3 - తార (కంఠం), మధ్యమ (హృదయం), మంద్రము (నాభి) - ఇవి పురములే. - ఈ తార, మధ్యమ, మంద్ర స్వరాలు -దివ్య ప్రజ్ఞ, మానవ ప్రజ్ఞ, అంతః ప్రజ్ఞ లను కదిలిస్తాయి. ఇవి ప్రాతః సంధ్య, మాధ్యాహ్నిక సంధ్య, సాయం సంధ్యా కాలాలను కూడా సూచిస్తాయి)

788. జయత్సేనా

జయత్ + సేనా - జయించుచున్న - సేనలు గలది.
(2. జయమును చేకూర్చు వివిధ జ్ఞాన సంపర్క భావములు కలుగ చేయునది)

789. నిస్త్రైగుణ్యా

నిస్త్రై గుణ్యా = త్రిగుణరహితమైనది లేదా త్రిగుణములు అంటనిది.

790. పరాపరా

పరా + అపరా = పరబ్రహ్మ పరమైనటువంటి - ప్రపంచపరమైనటు వంటి - సమన్వయ రూపము (పరలోక - ఇహ లోకాల సమన్వయ, ఇతరులు - కావలసినవారుల సమన్వయ, శత్రువులు - శత్రువులు కానివారుల సమన్వయ, అధికమైన - అధమమైన వాటి సమన్వయ, మూలమైన పరావాక్కు - ఇతర స్థితులలోని వాక్కుల సమన్వయ స్వరూపిణి).

791. సత్యజ్ఞానానందరూపా

సత్య + జ్ఞాన + ఆనంద + రూపా = సత్యమును - జ్ఞానమును - ఆనందమును - రూపముగా గలిగినది.

792. సామరస్యపరాయణా

'సామరస్య + పరాయణా = సామరస్యమునందు - ఆసక్తి కలది.
(1. సమరసత్వము నందు అసక్తి కలది. 2. సదాశివునితో సమరసత్వము కలది)

793. కపర్దినీ

కపర్దినీ = జటాజూటమును(బుఱ్ఱలోని అభిప్రాయాల కట్ట) ధరించునది.
(కపర్ది(శివుని) యొక్క శక్తి స్వరూపిణీ)

794. కలామాలా

కళ + మాలా = కళలను - మాలగా ధరించినది.
(64 విద్యాకళలు, 64 వృత్తికళలు, సూర్యకళలు, అగ్నికళలు, చంద్రకళలు మొదలైన వన్నిటినీ మాలగా ధరించునది)

795. కామధు

కామ + ధుక్ = కోరికలను - పిండి ఇచ్చునది.
(1. భక్తుల) కోర్కెలను పిదుకునది అనగా తీర్చునది, 2. దేవీం వాచమ జనయంత దేవాస్తాం విశ్వరూపాః పశవోవదన్తి। సానోమంద్రేష మూర్జం దుహానా ధేనుః వాగస్మాను పతుష్టుతైతు॥ = కామధేనువు నాలుగు పొదుగుల నుండి క్షీరాన్ని ఇచ్చినట్లు నాలుగు స్థితులలో ఉండు వాక్కులను మన ద్వారా వ్యక్తము చేయునది. 3. విశ్వం నిండా అవ్యక్తంగా నిండి ఉన్న కాముణ్ణి (శివుణ్ణి) భక్తులకు సాక్షాత్కరింప చేయునది)

796. క్కామరూపిణీ

కామ + రూపిణీ = కోరిక (కోరుకున్న) - రూపముగా వ్యక్తము కాగలది.
(1. శివుని రూపములో ఉండునది, 2. కోరిన లేదా కోరుకున్న రూపముతో ఉండునది. 3. ఎదుటివారిని

ఏ విధంగా ఊహిస్తే ఆ విధంగానే వారు కనబడేట్లు చేయదగినది, 4. ప్రతివారిలోనూ ఉండే చిన్న చిన్న కోర్కెల రూపాల దగ్గర నుండి మహాకామేశ్వరుని చేరే కోర్కె రూపందాకా కనబడి భక్తులను అనుగ్రహించ కలిగేది)

797. కలానిధిః

కళా + నిధిః = కళలకు - గని (సముద్రము) వంటిది.

(1. వివిధ కళలకు నిధి వంటిది, 2. చంద్రుని రూపముగా ఉండునది, 3. రసస్థితిని కలుగజేయు శ్రీవిద్యా కళలకు నిధి వంటిది)

(శ్రీవిద్యవరకు ముఖ్యమైన కళలు రెండు. 1.శబ్దగ్రహణము (శ్రుతి విద్య) 2.రూప గ్రహణము (క్రతు విద్య) శబ్దగ్రహణానికి అవసరమయే రెండు భాగాలు 1.ఉచ్చారణ (వేదాలు, చందస్సులు, అక్షరాలు, శబ్దాలు, అర్థాలు, ఉదాత్త అనుదాత్త స్వరిత స్వరాలు, పరాపశ్యంతీ, మధ్యమావైఖరీ వాక్కులు, సప్తవిభక్తులు, భాషా భాగాలు) 2.శ్రవణము (మనన, నిధి, ధ్యాన, టీక, తాత్పర్య భావ, విభావ, అనుభావ, సంచారీ భావాలు, ఆలంబన, ఉద్దీపన, సాత్విక భావాలు) ఇవన్నీ కళలే)

798. కావ్యకలా

కావ్యకళా = నాటకాది కావ్యకళా స్వరూపిణీ

(కావ్యాలన్నీ అభిదార్థ, లక్షణార్థ, వ్యంగ్యార్థ, వేదార్థ, రహస్యార్థ, రమణీయార్థ ప్రతిపాదకంగా ఉంటాయి)



799. రసజ్ఞా

రస + జ్ఞా = నవరసములు - తెలిసినది.

800. రసశేవధిః

రస + శేవధ = నవరసములను - పోషించగలది.

801. పుష్టా

పుష్టా = అన్నిటిలోనూ ఉండు సృష్టి స్వరూపిణి

(1. సర్వతత్త్వములతో పూర్ణముగా పోషింపబడునది. 2. సృష్టిని పరిపూర్ణముగా పోషించునది)



802. పురాతనా

పురాతనా = అన్నిటికీ ముందు ఉన్నది (సృష్టికి ఆదిగా ఉన్నది)

803. పూజ్యా

పూజ్యా = పూజింపతగినది.   (సర్వుల చేత పూజింప తగినది)

804. పుష్కరా

పుష్కరా = పోషణ కలుగ చేయునది.(పోషించు స్వభావం కలది)

805. పుష్కరేక్షణా

పుష్కరా + ఈక్షణా = పోషనాత్మకమైన (పుష్టికరమైన) - చూపులు కలది.

806. పరంజ్యోతిః

పరం + జ్యోతిః = పరమ ఉత్కృష్టమైన - స్వయం ప్రకాశ స్వరూపిణీ.

807. పరంధామః

పరం + ధామం = పరమోత్కృష్టమైన - మార్గము
(ఒక చోట వెలిగేది జ్యోతి అయితే దాన్ని చూసేది ధామం. ఈ పరంధామమే పరమపదం. ఏ స్థితికి చేరితే తిరిగి మళ్ళీ పాతస్థితులు ఉండవో ఆ స్థితిని పరాస్థితి అంటారు దీన్ని చేరే మార్గం పరంధామం.)

808. పరమాణుః

పరమాణుః = అత్యంత సూక్ష్మపరిమాణము గలది.
(అన్నిటి కన్నా చిన్న పరమాణువు నేను అన్నదే! ఈ నేను అనే పరమాణువులోనే బ్రహ్మ, విష్ణు, రుద్ర సమన్వయాత్మకమైన ప్రోటాన్, న్యూట్రాన్, ఎలక్ట్రాన్ ప్రాథమిక కణాల సముచ్చయం ఉంటుంది)

809. పరాత్పరా

పరాత్పరా = అన్నిటికన్నా పై మెట్టులో ఉన్నది
(1. మనకంటే, పరమైన వాటిలో అత్యుత్తమ మైన స్థితిలోనిది, 2. దేవతల కంటే త్రిమూర్తుల కంటే గూడా గొప్పది, 3. బ్రహ్మ ఆయుష్కాలానికి గూడా పైన అతీతంగా ఉండేది)
(దేహము, ఇంద్రియాలు, మనస్సు, బుద్ధి, చిత్తం, అహంకారము, మహత్తు, పరబ్రహ్మ - ఇవి ఒకరకముగా ఒక దానిపైన ఒకటి ఉండే మెట్లే)



810. పాశహస్తా

పాశ + హస్తా = పాశమును - హస్తమునందు ధరించునది.
(2. భక్తుల పాశమును తన చేత నిల్పునది)

811. పాశహంత్రీ

పాశ + హంత్రీ = పాశమును - ఛేదించునది.
(మనం బ్రతికి నన్నాళ్లూ మన ప్రజ్ఞకు చుట్టూ ఆకృతిగా ఈ పాశం ఏర్పాటు చేసి చనిపోగానే దాన్ని లాగేసేది. - నాది, నావాళ్లు...)

812. పరమంత్రవిభేదినీ

పర + మంత్ర + విభేదినీ = ఇతరులు (శత్రుబుద్ధి కలవారు) చేయు - అభిచార ప్రయోగాలు (ఇతర దుష్టమంత్రాలను) - నిర్మూలించునది.
(1, పరుల చేత భక్తులపై ప్రయోగింపబడు దుష్టమంత్రాదులను నిర్మూలించునది. 2. పరులు (పరాయివాళ్ళు) అనే అన్య దృష్టితో నిత్యం జపం చేసేవారి ఆ పరమంత్రాన్ని ఛేదించు వారికి అనన్య దృష్టి ఏర్పడునట్లు చేయునది, 3. దొంగ త్రోవలు తొక్కే బుద్ధిని విభేదనం చేసేది) (మనవాళ్ళు కాని వారందఱూ మన దృష్టిలో పరాయివాళ్ళే)

813. మూర్తా

మూర్తా = మూర్తి కలిగినది (రూపము కలిగినది)

(పంచ భూతాత్మకమైన పరమాత్మ స్వరూపమే అమ్మవారు)



814. అమూర్తా

అమూర్తా = మూర్తిలేనిది (రూపము లేనిది)

(నామరూపాత్మక ప్రపంచ మంతా మూర్తియుతమైనది. దాంట్లోని సార రూపమైన కంటికి కనపడని పరమాత్మ అమూర్తమైనది) (అజాయమానో బహుధా విజాయతే - పురుష సూక్తం = పుట్టుక లేని వాడైనా బహువిధాలుగా పుడుతున్నాడు.)

815. అనిత్యతృప్తా

నిత్య = నిత్యము + తృప్తా = తృప్తిని కలిగి యున్నది

అనిత్య + తృప్తా = ఎప్పటికి - తృప్తి లేనిది

('సృష్టి బాధ్యతను' నిర్వర్తించుటలో తృప్తి పడి అపకుండా పరిపూర్ణత కొరకు అనిత్య తృప్తిగా కొనసాగించుచునే ఉండునది)

816. మునిమానసహంసికా

ముని + మానస + హంసికా = మునుల యొక్క - మనస్సులందు విహరించు - ఆడుహంస.

(నియమ నిష్ఠలతో ఏమీ ఆర్భాటాలు, పటాటోపాలు లేకుండా మౌనంగా ధ్యానాదులతో అమ్మవారిని ఉపాసించే వారే మునులు)

817. సత్యవ్రతా

సత్య + వ్రతా = సత్యమునందు - వ్రతనిష్ఠ కలది (సత్యమును నిష్ఠగా కలిగినది)

818. సత్యరూపా

సత్య + రూపా = సత్యమునే - రూపముగా గలిగినది.

(1. సంయోగాత్మక, విశ్లేషణాత్మక సమన్వయ సృష్టి రూపము. 2. బ్రహ్మరూపము. 3. అస్తిత్వ మానుషరూపము)

819. సర్వాంతర్యామినీ

సర్వ + అంతర + యామినీ = అన్నిటియందు - లోపల ఉండి - నియంత్రించునది

820. సతీ

సతీ = ఉండునది.

(1. సర్వము నందు ఉండటం అనే సూత్రంగా ఉన్న సర్వాంతర్యామిని. 2. దక్షుని కూతురు. 3. సర్వ స్త్రీ దేవతలకు సమిష్టిరూపము)

821. బ్రహ్మాణీ

బ్రహ్మాణీ = బ్రహ్మకు అస్తిత్వమును కలుగచేయునది.

822. బ్రహ్మ

బ్రహ్మ = బ్రహ్మత్వము

(1. పరబ్రహ్మ స్వరూపిణీ. 2. ముక్తి కాంక్ష కలిగిన వారికి పొందింప చేసే బ్రహ్మత్వరూపిణి)

823. జననీ

జనని = పుట్టించునది

(1. సకల ప్రపంచమును పుట్టించునది. 2. భౌతిక జననమునకు మూలకారణము. 3. తల్లి రూపములో ఉండునది)

824. బహురూపా

బహు + రూపా = బహువిధములై - రూపములుగా ఉండునది.

(1. విశ్వమంతా బహురూపాలుగా పరబ్రహ్మను చూపించునది. 2. వేద వేదాంగ పురాణ శాస్త్రాదుల రూపాలుగా ఉన్నది. 3. కనబడే వాటి రూపాదులే కాకుండా అభిప్రాయ సిద్ధాంతాదుల రూపాలలో గూడా ఉండునది)

825. బుధార్చితా

బుధ + అర్చితా + బుద్ధిమంతులచే - అర్చింపబడునది.

(1. బుద్ధిమార్గములో అర్చింపబడునది. 2. విజ్ఞానవేత్తలచే విజ్ఞాన రూపంలో అర్చింపబడునది.

(1. పతంత్యనేతీతి పత్రం - పడిపోయేది పత్రం. మనిషిని పడేసేది మనస్సు కాబట్టి మనస్సే పత్రం. 2. పుష్యతీతి పుష్పం - వికసించేది పుష్పం. మనిషిలో వికసించేది బుద్ధి. 3. ఫలతి - విశీర్యతే ప్రహారైః ఇతి - ఫలం - ప్రహారైః = వేటులచేత, విశీర్యతే = పగులునది ఫలం. జ్ఞానబోధ అనే దెబ్బలచేత పగిలేది మనలోని అహంకారం. కాబట్టి అహంకారమే ఫలం. 4. త్రాయతేపాలయతీత - తోయం - రక్షించేది, పోషించేది తోయం. సోహం భావంతో ఉన్నప్పుడు ధ్యేయాన్ని సరిగ్గా గుర్తుంచుకుని క్రమక్రమంగా రక్షించేది చిత్తమే కాబట్టి ఈ చిత్తమే తోయం. భగవంతునిలో ఐక్యభావన కలిగినపుడు పరవశంతో కలిగే ఆనందాశ్రువులే ఈ తోయం. ఐక్యభావన చిత్త లక్షణం కాబట్టి చిత్తమే తోయం.)

826. ప్రసవిత్రీ

ప్ర + సవిత్రీ = ప్రకృష్టమైన పద్ధతిలో - సృష్టించి ఇచ్చునది

(1. ప్రకృష్టమైన పద్ధతిలో పిపీలికాది బ్రహ్మ పర్యంతము ప్రసవించి ఇచ్చునది. 2. వాక్ సంబంధమైన వాటిని మనస్సంబంధమైన వాటిని చక్కగా బయటకు వ్యక్తము చేయుటకు దోహద పడునది)

827. ప్రచండా

ప్రచండా = మరీ భయంకరమైనది (తీవ్రమైనది)

(1. ప్రచండమైనది. 2. ప్రళయకాల స్వరూపిణి. 3. కర్మఫల స్వరూపిణి)



828. ఆజ్ఞా

ఆజ్ఞా = ఆజ్ఞా స్వరూపిణీ

829. ప్రతిష్ఠా

ప్రతిష్ఠా = అధిష్ఠితమై ప్రతిష్ఠతమైనది.

(సర్వజగత్తుకు అధిష్ఠానమై, సర్వము తన యందు ప్రతిష్ఠిత మైనది)

830. ప్రకటాకృతిః

ప్రకట + ఆకృతిః = ప్రకటమైన - రూపములు గలది.

831. ప్రాణేశ్వరీ

ప్రాణ + ఈశ్వరీ = ప్రాణములకు (ప్రాణులకు) - ప్రాణమైనది.

(1. పంచ ప్రాణములను నడిపించు ముఖ్య ప్రాణ స్వరూపిణి. 2. ప్రాణములకు ప్రాణమైనది. 3.ప్రాణులకు ప్రాణమైనది. 4. ప్రతి జీవిలోను ప్రాణము ద్వారా తన ఈశత్వమును నిరూపించునది.)

832. ప్రాణదాత్రీ

ప్రాణ + దాత్రీ = ప్రాణములను - ఇచ్చునది.

(మహా ప్రాణ రూపంలో అన్నిటికీ ప్రాణాలను ఇచ్చునది)

833. పంచాశత్పీఠరూపిణీ

పంచాశత్ + పీఠ + రూపిణీ = యాబది - పీఠముల - రూపముగా ఉన్నది.

(1. మాతృకావర్ణ సూచిత శరీర ముఖ్య స్థానములందు వసించి ఆరాధింపబడునది. 2. ప్రపంచంలోని పంచాశత్పీఠాధిష్ఠాన దేవతల రూపములో ఆరాధింపబునది.)

(మాతృకాపీఠాలు 51. - కామరూపం, వారణాసి, నేపాలం, పౌండ్రవర్ధనం, పురస్థిరం, కన్యాకుబ్జం, పూర్ణశైలం, అర్బురం, అమ్రాత్రకేశ్వరం, ఏకామ్రం, త్రిస్రోతము, కామకోటకం, కైలాసం, భృగునగరం, కేదారం, పంప్రుష్కరం, శ్రీపీఠం, ఓంకారం, జాలంధ్రం, మాలవంతం, కులాంతకం, దేవికోటం, గోకర్ణం, మారుతేశ్వరం, అట్టహాసం, విరజం, రాజగేహం, మహాపథం, కోలాపురం, నీలాపురం, కాలేశం, జయంతికా, ఉజ్జయినీ, చిత్రా, మలయం, శైలం, మేరువు, గిరివరం, మహేంద్రం, వామనం, హిరణ్యపురం, మహాలక్ష్మీపురం, ధ్యానం, ఛాయాఛద్రం)

834. విశృంఖలా

విశృంఖలా = తొలగింపబడిన సంకెళ్ళు గలది

(1. ఎక్కడైనా ఎప్పుడైనా ఎలాగైనా ఉండగలిగే స్వేచ్ఛకు సంకెళ్ళు లేనిది. 2. భక్తుల సంసార శృంఖలాలను వదిలించునది. 3. సుషుమ్నా మార్గం వెంబడి ఉండే గ్రంథులు అనే శృంఖలాలను విడదీయునది. 4. చెడు నుండి మంచికి మార్పు వచ్చినపుడు, పాపభీతికి తావు లేనపుడు మనలో కలిగే అనుభూతి స్వరూపము)

835. వివిక్తస్థా

వివిక్తస్థా = అన్నిటా అందరిలో అన్ని రకాలుగాను వర్ధిల్లుతూ ఉండి కూడా ఒంటరిగా, విడిగా ఉన్నట్లుగా గూడా ఉండేది.

(ఎన్ని రకాలుగా ఉన్నా తన ప్రత్యేకతను పోగొట్టుకోని విధంగా ఉండేది)

836. వీరమాతా

వీరమాత = వీరులకు తల్లి

(1. త్రిమూర్తులు, దిక్పాలకులు 2. శ్రీ విద్యా దీక్షాపరులు, 3. కారణ రహితంగా ధర్మం ఆచరిస్తున్న వారు వీరంతా వీరులే)

837. వియత్ప్రసూః

వియత్ + ప్రసూః = ఆకాశమును - ప్రసవించినది (అకాశము పుట్టుటకు కారణమైనది)

838. ముకుందా

ముకుందా = ముకుందుని రూపము

(1. దేశకాలాత్మక నామరూపాత్మక సృష్టిస్వరూపుడైన ముకుంద నామ సూచితమైనది. 2. ముక్తిని ప్రసాదించునది)

839. ముక్తినిలయా

ముక్తి + నిలయా = ముక్తికి (మోక్షమునకు) - నిలయమైనది. (అన్ని రకాల ముక్తులకు నెలవైనది)

(ముక్తులలో ప్రధానంగా నాలుగు రకాలు - సాలోక్య, సామీప్య, సారూప్య, సాయుజ్యాలు)

840. మూలవిగ్రహరూపిణీ

మూల + విగ్రహ రూపిణీ = మూలకారణమునకు - రూపముగా ఉన్నది.

(1. బ్రహ్మ యొక్క సగుణ రూపము. 2. సృష్టిలో వివిధ రకాల రూపాలను తయారు చెయ్యడానికి అవసరమైన ఆకాశాది పంచభూతాలను గ్రహించునది. 3. ఏ రకమైన విగ్రహాన్ని తయారు చెయ్యడానికైనా ప్రాథమికంగా ఉండే అచ్చుల(మౌల్డ్స్) రూపము)

841. భావజ్ఞా

భావ + జ్ఞా = భావములు - తెలిసినది (తెలుసుకొనునది) (2. భావనచేత తెలియబడునది)

842. భవరోగఘ్నీ

భవ + రోగ + ఘ్నీ = జనన మరణ చక్ర భ్రమణ సంసారమనెడి - క్లేశములను, వ్యాధులను - పోగొట్టునది.

(1. జనన మరణ చక్రభ్రమణ క్లేశమును పోగొట్టునది. 2. దైహిక, మానసిక రోగాలను పోగొట్టునది).

843. భవచక్రప్రవర్తినీ

భవ + చక్ర + ప్రవర్తినీ = భావమయమైన మహాశక్తి చేత - సంసార చక్రమును - ప్రవర్తింపచేయునది.

(1. భవ సంబంధమైన చక్రభ్రమణ వ్యవస్థలన్నిటినీ ప్రవర్తింప చేయునది. 2. శివచక్రముతో కూడిన శ్రీ చక్రమును ప్రవర్తింప చేయునది)

844. ఛందస్సారా

ఛందః + సార = ఛందస్సుల - సారరూపమైనది.

(ఛందస్సులు - ఆవర్తనము, స్పందనము, శ్రుతి, అనుశ్రుతి, అనువాదము, సంగీతము, నడక, అక్షర గణాలు, యతులు, ప్రాసలు మొదలైనవి) (ఒక్కొక్క రకమైన ఛందస్సు ఒక్కొక్క ప్రత్యేకమైన అనువర్తనం కలిగి ఉంటుంది - పంక్తి ఛందస్సు పంచభూతాత్మకమైన ప్రపంచం గురించి, అనుష్టుప్ ఛందస్సు వసులోకానికి చెందిన వృత్తాంతాల గురించి, త్రిష్టుప్ ఛందస్సు రుద్ర లోకానికి చెందిన ఏకాదశ రుద్రుల వృత్తాంతాల గురించి, జగతీ ఛందస్సు దేవలోకానికి చెందిన ద్వాదశాదిత్యులు వృత్తాంతము గురించి...

(పైథాగరస్ సిద్ధాంతం - 1, 5, 7 ఇవి అవిభక్తములు (ప్రైమ్ నంబర్స్) వీటిని సృష్టికి సంబంధించిన అంకెలు అంటారు. 2, 4, 8, ఇవి విభక్తములు. వీటిని సృష్టి పంపిణీకి సంబంధించిన అంకెలు అంటారు. 3, 6, 9 ఇవి మండలాంగములు. వీటిని సృష్టిలోని కొలతలకు సంబంధించిన అంకెలు అంటారు - ఈ విధంగా అక్షరాల, అంకెల స్వభావాలను, వాటి కూర్పును తెలుపు ఛందస్సు యొక్క సారము అమ్మవారు)

845. శాస్త్రసారా

శాస్త్ర + సారా = (సర్వ) శాస్త్రముల - సారరూపమైనది.

846. మంత్రసారా

మంత్ర + సార = (సర్వ) మంత్రముల - సారరూపమైనది (మననాత్ త్రాయతే ఇతి మంత్రః)

847. తలోదరీ

తల + ఉదరీ = సుకుమారమైన - ఉదరము గలది

(1. చతుర్దశ భువనాలను ఉదరమునందు కలిగినది. 2. (తల)ఆకాశము వలె సుకుమారమైన ఉదరము (నడుమ భాగం) కలది)

848. ఉదారకీర్తిః

ఉత్ + ఆర + కీర్తిః = పైకి - ప్రకాశించు - కీర్తి కలది.

(1. కోణ రేఖలవలె పైకి ప్రకాశించు కీర్తికలది. 2. సూర్యుని కిరణముల వలె వ్యాపించిన కీర్తి కలది. 3. కుండలినీ శక్తిని ఊర్ధ్వమార్గంగా ఉద్బుద్ధం చేసుకుంటూ ఉపాసించువారికి దర్శన మిచ్చు రూపవైభవము. 4. అంతటా నిండిన కీర్తి కలది)



849. రుద్దామవైభవా

ఉద్దామ + వైభవా = మహాప్రతిభావంతమైన - వైభవము గలది
(2. సాధనలో పొందు ఉద్దామవైభవ అనుభూతి యొక్క స్వరూపము)

850. వర్ణరూపిణీ

వర్ణ + రూపిణీ = వర్ణముల యొక్క - రూపముగా ఉన్నది.
(1. వివిధ రంగుల, అక్షరాల, శబ్దాల, రూప, రస, గంధాల రూపముగా ఉండునది. 2. వివిధ దేహచ్ఛాయలు గల గౌరి, లక్ష్మీ, కాళీ మొదలగు స్త్రీ దేవతా రూపములుగా ఉండునది. 3. వివిధ శబ్ద స్పర్శాదులు స్ఫురింప చేయుటకు వెన్నెముక యందు ఉండు ప్రేరణా శక్తి రూపము)

851. ఓం జన్మమృత్యుజరాతప్తజనవిశ్రాంతిదాయినీ

జన్మ + మృత్యు + జరా + తప్త + జన + విశ్రాంతి + దాయినీ = జననము - మరణము - ముసలితనము అను వికారములచే - తపింప చేయబడు - భక్తులకు - ఉపశమన సుఖమును - ఇచ్చునది. (పునరపి జననం పునరపి మరణం, పునరపి జననీ జఠరేశయనం ఇహ సంసారే బహుదుస్తారే కృపయాపారే పాహి మురారే)

852. సర్వోపనిషదుద్ఘుష్టా

సర్వ + ఉపనిషత్ + ఉద్ఘుష్టా = సకల - ఉపనిషత్తులచేత - బహుధా ప్రతిపాదింపబడి, ప్రశంసింపబడినది.
(ఉపనిషత్తులలో ముఖ్యమైనవి 10 - ఈశ, కేన, కఠ, ప్రశ్న, ముండక, మాండుక్య, ఐతరేయ, తైత్తిరీయ, ఛాంధోగ్య, బృహదారణ్యక ఉపనిషత్తులు).

853. శాంత్యతీతకలాత్మికా

శాంతి + అతీత + కళ + ఆత్మికా = శాంతికి - అతీతముగా ఉండు - కళయొక్క - స్వరూపిణీ.

854. గంభీరా

గంభీరా = గంభీరముగా ఉండునది.
(నిండుతనం, విషయములోతులతో (సముద్రంలాగా) గంభీరంగా ఉండునది)

855. గగనాంతస్థా

గగనాంతః + స్థా = ఆకాశమునందు - ఉండునది.
(ఉన్నతత్వంలోను, విశాలత్వంలోను, సూక్ష్మత్వంలోను అమ్మవారు) ఆకాశమునందు వలె అన్నిటి కన్నా మిన్నగా ఉండునది).

856. గర్వితా

గర్వితా = గర్వము చెందినది.

(ఈ బ్రంహ్మాండంలో లోతుగా ఉన్న కేంద్రం నుండి, ఉపరితలంలో ఉన్నతంగా ఉన్న ఆకాశం దాకా గర్వంతో ఆనంద పరవశత్వంతో డోలనాలు చేసే చైతన్య స్వరూపిణి)

857. గానలోలుపా

గాన + లోలుపా = గానమునందు – ప్రీతిగా నిమగ్నమైనది

(గానంలో పరవశత్వం అనేది పతాకస్థాయిలో ఉన్నపుడు అందరూ పర–వశు లౌతారు అంటే భగవంతునిలో లీనమౌతారు)

858. కల్పనారహితా

కల్పనా + రహితా = కల్పనలు – లేనిది.

(ఆత్మేశ్వరిగా అమ్మవారికి దృశ్యగుణాలకు భౌతికానికి సంబంధించిన కల్పనలు ఉండవు)

859. కాష్ఠా

కాష్ఠా = ఒక ప్రమాణము

(1. కాలముల ప్రమాణ స్వరూపము. 2. ప్రదేశ మూల ప్రమాణ స్వరూపము)

(అయ్యవారు గగనం లాంటివాడైతే అమ్మవారు దిక్కు లాంటిది.)

860. అకాంతా

అకాంత = (తన భక్తులకు) బాధను, నిరాశను, పాపమును, దుఃఖమును అంతము చేయునది (పోగొట్టునది)

861. కాంతార్ధవిగ్రహా

కాంత + అర్ధ + విగ్రహా = భర్తయొక్క – సగము – శరీరముగా ఉన్నది.

(1. భర్త శరీరములో సగభాగము పొందినది. 2. ఆత్మకారకుడైన తండ్రిని, దేహకారకురాలైన తల్లిని కలిగి యున్న రూపము. 3. అందానికి, ఆకర్షణకు ప్రయోజనమును సూచించు రూపము)

862. కార్యాకారణనిర్ముక్తా

కార్య + కారణ + నిర్ముక్త = కార్యము చేత – కారణము చేత – వదలిపెట్టబడినది.

(మహత్తు, అహంకారం, అష్టప్రవృత్తులు, నామరూపాలతో ఉండే ఈ ప్రపంచాన్ని కార్యము అని ఈ కార్యము దేని నుండి దేని వలన వ్యక్తమౌతుందో దాన్ని కారణము అనీ అంటారు) (నతస్యకారణం చ విద్యతే–శ్రుతి)

863. కామకేళీతరంగితా

కామ + కేళీ + తరంగితా = కాముని – క్రీడా విశేషములచే – పరంపరలుగా వచ్చు తరంగముల వంటిది.

(కామకేళి మూడు రకాలు - 1. మహా కామం (మన్మథ జననానికి ముందు ఒంటరిగా ఉన్న శివుడికి ఎంతోమందిగా అయి ప్రపంచంగా మారుదామనే కోరిక గలగడమే మహాకామం) 2. సాంసారిక కామం (మన్మథుని జననం తరువాత సృష్టికార్యాన్ని సృష్టించబడిన జీవుల చేతనే కొనసాగబడేట్లు చెయ్యడం, 3, యోగ సంబంధమైన కామం (మన్మథుడు భస్మమైన తర్వాత (జీవిలో కామేక్ష నశించిన తరువాత) మోక్షానికి నాంది జరుగుతుంది (జీవేశ్వర సర్వేశ్వర ఐక్యం)

864. కనత్కనకతాటంకా

కనత్ + కనక + తాటంకా = ప్రకాశించు - బంగారు - కర్ణాభరణములు గలిగినది.

865.లీలావిగ్రహధారిణీ

లీలా + విగ్రహ + ధారిణీ = లీలార్థము - దేహమును - ధరించునది.

866. అజా

అజా = పుట్టుక లేనిది.

867. క్షయవినిర్ముక్తా

క్షయ + వినిర్ముక్తా = క్షీణించుట అను దాని నుండి - విడిచి పెట్టబడినది. (క్షీణించుట లేనిది)

868. ముగ్ధా

ముగ్ధా = మనోహరమైన అమాయకత్వముతో మోహింప చేయ బడునది.

869. క్షిప్రప్రసాదినీ

క్షిప్ర + ప్రసాదినీ = శీఘ్రముగా (వెనువెంటనే) - ప్రసన్నమగునది.

870. అంతర్ముఖసమారాధ్యా

అంతర్ముఖ + సమారాధ్యా = అంతర్ముఖముగా - చక్కగా ఆరాధింప బడునది

(అంతర్ముఖారాధనకు తప్పనిసరిగా ఉండవలసినది చిత్తశద్ధి - భగవంతుడు ఎక్కడైనా ఉంటాడు. తన లోనే ఉన్నాడు గూడా అనే భావనలు ప్రధానం - ఈశ్వర స్సర్వ భూతానాం హృద్దేశే అర్జున తిష్ఠతి (గీత) అంహం బ్రహ్మాస్మి (మహావాక్యం) దేహోదేవాలయఃప్రోక్తో జీవోదేవస్సనాతనః (మహాన్యాస వాక్యం) అంతర్ముఖ ధ్యానంలో ఇవి ప్రాధాన్యం వహిస్తాయి. బాహ్య ప్రపంచం మీద, దేహం మీద ధ్యాస నశించాలి. తనలోని ఆత్మకు ఆరాధించే దేవతకు సమక్యైత భావించి సత్త్వగుణ ప్రధానంగా, అత్యంత శ్రద్ధతో నిష్ఠ కలిగిన బుద్ధితో మనలోనే ఆత్మ స్వరూపంగా ఉన్న అమ్మవారిని ఆరాధించడమే అంతర్ముఖ సమారాధనము)

871. బహిర్ముఖసుదుర్లభా

బహిర్ముఖ + సుదుర్లభా = బహిర్ముఖమైన అన్వేషణతో సాగే ఆరాధనతో - లెస్సగా వశము కానిది.

(ఆరాధనకు ఒక లక్ష్యము అవసరమని ప్రారంభించి ఆ లక్ష్యాన్ని తెలుసుకోడం కోసం బాహ్య విషయాభిముఖమైన ఇంద్రియాలతో అన్వేషణ సాగిస్తూ, విషయ వాంఛలతో సతమతమై చివరకు

ప్రాథమిక లక్ష్యాన్నే మరచిపోయే విధంగా జరిపే ఆరాధన బహిర్ముఖారాధన)

872. త్రయీ

త్రయీ = మూడింటి రూపము (ఋక్సామయజుర్వేదాల సమన్వయ స్వరూపిణి)
(ఋగ్వేద, సామవేద, యజుర్వేద త్రయాన్ని సరళంగా త్రయీ అంటారు. సామవేదం శ్వాసకు, ఋగ్వేదం కంఠనాదానికి, అథర్వణ వేదం దేహానికి సంబంధించినవి)

873. త్రివర్గనిలయా

త్రివర్గ + నిలయా = మూడింటి వర్గమును - నిలయముగా గలది
(ధర్మార్థకామాలు) (భూతభవిష్యద్వర్తమానాలు) (సత్త్వరజస్తమో గుణాలు) (భూర్భువస్సువర్లోకాలు) (ప్రణవాక్షరపరంగా అ, ఉ, మ అక్షర వర్గం)

874. త్రిస్థా

త్రిష్ఠా = మూడింటిగా ఉండునది. (త్రిగుణ త్రికాలాల రూపంలో ఉండునది.)
(త్రిలోకాలు, త్రిగుణాలు, త్రేతాగ్నులు, త్రినాడులు, త్రివేదాలు, త్రిమూర్తులు, త్రిస్థానములు (తార, మధ్యమ, మంద్రలు), అవస్థాత్రయం, పురుషార్థత్రయము, కాలత్రయము ఇలా మూడుగా ఉన్నవి

875. త్రిపురమాలినీ

త్రిపుర + మాలినీ = మూడు పురములందు - వర్తించునది.
(త్రిపురాలు) స్థూల (క్షర పురుషుడు), సూక్ష్మ (అక్షర పురుషుడు), కారణ (పురుషోత్తముడు) శరీరాలు) (2. శ్రీ చక్రంలోని అంతర్దశార చక్రాధిదేవతా రూపము. 3. శ్రీ విద్యాపంచదశాక్షరీ మంత్ర త్రికూట స్వరూపిని)
(వీలైనంతవరకు నిరంతరానాందస్థితితో మనలను ఉండనీయకుండా మందేహాది రాక్షసులు ప్రయత్నిస్తారు. మనకు ఇంగితజ్ఞానం పనిచెయ్యకుండా పనిచేసేవాళ్ళే మందేహాది రాక్షసులు. జ్ఞాన ప్రకాశానికి అడ్డువచ్చే అజ్ఞాన తిమిరాలే ఈ మందేహాది రాక్షసులు. కాని సూర్యమండల మధ్యవర్తినిగా ఉండే రశ్మిమాలా మహాదేవి వాళ్ళ ఆటలు సాగనీయకుండ చేసి మనలను నిరంతరానందస్థితిలో ఉంచుతుంది. భైరశీ, భగమాలినీ, మార్తాండభైరవీ మొదలైన నామాలన్నీ ఈ రశ్మిమాలా మహాదేవివే)

876. నిరామయా

నిరామయా = ఏవిధమైన వ్యాధియు లేనిది. (అమయము అంటే వ్యాధి)
కిరాతార్జున యోర్యుద్ధ మాయాకిటీ విదారకం। పంచపాండవ వృత్తాంతం సన్నిపాతహరం శుభం॥
(కిరాత=నేలవేము, అర్జున=మద్ది, యుద్ధ=రెంటినీ కలిపి దంచడం, మాయా=శొంఠి, కిటి=నేలతాడి, విదారకమ్=నేలగుమ్మిడి, పంచపాండవ = తెల్లగా ఉండే పూలు గలిగిన చెట్లు లేక మొక్కలు లేక పాదులు - అవే 1.వేప, 2.నేలవేము, 3.కటకరోహిణి, 4.చేదుపొట్ల, 5.చేదుదొండ (కాకిదొండ) = వీటిని అన్నిటినీ కలిపి దంచితే వచ్చే చూర్ణం సన్నిపాత జ్వరానికి (టైఫాయిడ్) కు చక్కని ఔషధం.

877. నిరాలంబా

నిరాలంబా = (వేరే ఏ విధమైన) ఆలంబనము లేనిది.

(నాకు ఆలంబన (ఆసరా) కావాలి అనుకునేవాడు మానవుడు మాత్రమే. మిగిలిన జాతులకు, జీవులకు ఆ ప్రసక్తి లేదు)

878. స్వాత్మారామా

స్వ+ఆత్మా+రామా (స్వాత్మారామా) = తనయందు, సర్వజీవుల ఆత్మలయందు విహరించునది.

(1. తన ఆత్మయందు తను ఆనందించి విహరించునది. 2. తనయందు, సర్వజీవుల యందు విహరించునది.)

879. సుధాస్రృతిః

సుధా + స్రృతిః = అమృతమును - స్రవించునది.

(ఈ నామంలోని సుధా పదానికి చక్కగా ధరించునది అని అర్థం)

880. సంసారపంకనిర్మగ్నసముద్ధరణపండితా

సంసార + పంక + నిమగ్న + సముద్ధరణ + పండితా = సంసారమనెడి - బురదలో - పూర్తిగా మునిగిన వారిని - చక్కగా ఉద్ధరించడములో - సామర్థ్యము గలది.

(సమ్యక్ సరణమ్ - సంసారం అంటే ఆగకుండా సాగునది)

881. యజ్ఞప్రియా

యజ్ఞప్రియ = మంచి పనుల యందు ఇష్టము కలిగినది.

(పదిమందికీ ఉపయోగపడే పనిని యజ్ఞం అంటారు) (యజ్ఞాలు - దేవ, పితృ, భూత, మనుష్య, బ్రహ్మయజ్ఞాలు,(ఏకాహాలు, సప్తాహాలు, చండీయాగాలు, రుద్రయాగాదుల నుండి సత్రయాగం వరకు)

882. యజ్ఞకర్త్రీ

యజ్ఞకర్త్రీ = యజ్ఞములను నిర్వహించునది (కర్తృత్వమును వహించునది.

(యజ్ఞాలు గృహస్థులే చెయ్యాలి (భార్య ఉన్నవారే. యజ్ఞం చేసిన గృహస్థుని సోమయాజి అని, గృహిణిని సోమిదేవమ్మ అనీ అంటారు)

883. యజమానస్వరూపిణీ

యజమాన + స్వరూపిణీ = యజ్ఞముచేయు వాని - స్వరూపముగా ఉన్నది.

(యజ్ఞమును నిర్వహించు యజమాని రూపంలో ఉన్నది)

884. ధర్మాధారా

ధర్మ + ఆధార = ధర్మమునకు - ఆధారభూతమైనది

885. ధనాధ్యక్షా

ధన + అధ్యక్షా = ధనమునకు - అధికారిణి.

(ధనం అంటే ధనమగ్నిర్ధనం వాయుః, ధనం సూర్యోధనం వసుః)

886. ధనధాన్యవివర్ధినీ

ధన + ధాన్య + వివర్ధినీ = ధనమును - ధాన్యమును - విశేషంగా వర్ధిల్లచేయునది.

(ప్రాణాధారాలైన గాలి, నీరు, అగ్ని; దేహాధారాలైన పాడి, పంట, వసతులను ధనధాన్యాదులంటారు)

(ధర్మాధారా, ధనాధ్యక్షా, ధనధాన్యవివర్ధినీ - పరలోకంతో ముడిపడి ఉండే పుణ్యం ఇహలోకంతో ముడిపది ఉండే ధనం, మన దేహంతో ముడిపడి ఉండే ధాన్యం)

887. విప్రప్రియా

విప్ర + ప్రియా = విశేషమైన ప్రజ్ఞ గలిగి, వేద విహితకర్మలు చేయువారి యందు - ప్రీతిగలది.

(ఉపదేశం పొంది సంస్కరింపబడినవాడే ద్విజుడు. బ్రహ్మజ్ఞానం కలిగిన వాడే బ్రాహ్మణుడు. వేదాలు చదివి విశేష ప్రజ్ఞను పొంది వేద విహిత కర్మలు చేసే వాడే విప్రుడు.)

888. విప్రరూపా

విప్ర + రూపా = (వేదవేత్తలైన) విప్రుల - రూపముగా ఉన్నది.

(జన్మనా జాయతే శూద్రః సంస్కారాత్ ద్విజ ఉచ్యతే వేదపాఠీ భవేద్విప్రః బ్రహ్మజ్ఞానీన బ్రాహ్మణః - పుట్టుకతో శూద్రుడు. ఉపదేశసంస్కారం పొందితే ద్విజుడు. వేదపఠనం వలన విప్రుడు. బ్రహ్మజ్ఞానం పొందితే బ్రాహ్మణుడు)

889. విశ్వభ్రమణకారిణీ

విశ్వ + భ్రమణ + కారిణీ = విశ్వము యొక్క - భ్రమణమునకు - కారణమైనది.

(చలనం 3 రకాలు = స్థానాంతర చలనం, భ్రమణ చలనం, స్పందనాత్మక చలనం)

890. విశ్వగ్రాసా

విశ్వ + గ్రాసా = విశ్వమంతటిని - తనలోనికి గ్రహించునది.

(గ్రస్ అంటే మింగుట. ప్రళయకాలంలో ఈ మొత్తం విశ్వాన్ని ఒక మందు బిళ్ళలాగ బీజప్రాయంగా మింగేస్తుంది. ఈ బీజప్రాయమైన విశ్వం అమ్మవారి కుక్షిలో చెక్కు చెదరకుండా ఉండి, సృష్టి ప్రారంభంలో బయటకు వ్యక్తమౌతుంది)

891. విద్రుమాభా

విద్రుమ + ఆభా = పగడము యొక్క - ప్రకాశము కలది.

892. వైష్ణవీ

వైష్ణవీ = విష్ణు సంబంధమైన స్త్రీ రూపము (మోహినీ రూపము)

(2. విష్ణుశక్తి అయిన లక్ష్మీ స్వరూపం. 3. స్థితికారిణి)

893. విష్ణురూపిణీ

విష్ణు + రూపిణీ = విష్ణు లక్షణములు గల - రూపము గలది.
(విష్ణువు లక్షణాలు-సర్వవ్యాపకత్వం, స్థితికారకత్వం (పోషణ), శివునికి భార్య అవడం, శివుణ్ణి అర్చించడం)
(బ్రహ్మాండ పురాణంలో ఆదిశక్తి గురించి విష్ణుమూర్తి -
ఆద్యాశక్తిః మహేశస్య చతుర్ధా భిన్న విగ్రహా। భోగే భవానీరూపా, సా దుర్గారూపాచ సంగరే।
కోపేచకాళికారూపా, పుంరూపాచ మధాత్మకా। మహేశ్వరిని ఆదిశక్తి - భోగరూపమున భవాని, యుద్ధరంగంలో దుర్గాదేవి, కోపంలో కాళికాదేవి, పురుషరూపంలో నా స్వరూపం)

894. అయోని

అయోనిః = ఉత్పత్తి స్థానము (పుట్టుక స్థానము) లేనిది.

895. యోనినిలయా

యోని + నిలయా = ఉత్పత్తి స్థానమునకు - నిలయమైనది.
(సమస్త విశ్వానికి ఉత్పత్తిస్థానము)
(అయోని - యోనినిలయా = తనకు ఉత్పత్తి స్థానం లేనిది - తానే అన్నిటికీ ఉత్పత్తి స్థానం)
(శ్రీ చక్రంలోని కేంద్రం వద్ద శివశక్త్యైక్యరూపిణిగా సూచించిన బిందుస్థానమే ఈ యోనినిలయా)

896. కూటస్థా

కూట + స్థా = చెక్కు చెదరకుండా (ఇనుప దాగలి వలె ఎల్లకాలము) ఒకే విధముగా (ఆత్మ తత్త్వముగా) - ఉండునది.

897. కులరూపిణీ

కుల + రూపిణీ = కులము యొక్క - రూపముగా ఉన్నది.
(1. పితృయాన మార్గంలోను, దేవయాన మార్గంలోను వంశాన్ని పురోగమన అభివృద్ధి దిశలో నడిపించు శక్తి స్వరూపిణి. 2. కులపథాన్ని అనుసరించి జీవులకు ముక్తిని ప్రసాదించు శక్తి స్వరూపిణి)

898. వీరగోష్ఠిప్రియా

వీర + గోష్ఠీ + ప్రియా = వీరుల యొక్క - సంభాషణల యందు - ప్రీతికలది.
(1. భండాసురాది రాక్షసులను చంపినప్పటి వీరగాథలను, ఆ గాధలను గురించి చెప్పే సహస్ర నామాది స్తోత్రాలను వినుటలో ప్రీతి చెందునది. 2. ఉపాసక శ్రేష్ఠుల యొక్క బ్రహ్మ విద్యాపర సంభాషణలు వినుట యందు ప్రీతి గలది. 3. గ్రామ రక్షకులుగా పనిచేయు వీరుల సంభాషణలను గ్రామదేవతగా వినుటలో ప్రీతి కలది. 4. మన రక్షణకై మనలో అజ్ఞాత శక్తులుగా పనిచేయు భైరవాది రక్షణ స్వయం ప్రేరక సహాయక శక్తుల పని తీరులు వినుటలో ప్రీతి కలది)

899. వీరా

వీరా = వీరత్వము కలది. (వీరః - వీరా)

(1. అనితర సాధ్యమైన భండాసుర మహిషాసురాదుల సంహారాలు ఎన్నో చేసిన వీర పరాక్రమ సంపన్నురాలు. 2. శ్రీ విద్యా ఉపాసక శ్రేష్ఠులు అనే వీరుల రూపంలో ఉండునది)

900. నైష్కర్మ్యా

నైష్కర్మ్యా = క్రియా కర్తృత్వము లేనిది.

(క్రియా చరణం గాని, కర్మఫల, పాపపుణ్యాల సంగం కాని అమ్మవారికి లేదు. ఏ విధమైన క్రియా కర్తృత్వము లేనిది.)

901. నాదరూపిణీ

నాద + రూపిణీ = నాదము యొక్క - రూపముగా ఉన్నది.

(మనము, మనచే ఉచ్చరించబడబోయే మాట ఈ రెండూ మొదట ఒక కాయ తాలూకు తొడిమ, పిందె లాగ ఉంటాయి. ఆత్మజ్ఞానం, బ్రహ్మజ్ఞానం, శాస్త్రజ్ఞానం పెరిగే కొలదీ మనం అనే తొడిమి చిన్నదై పిందె అనే వాఙ్మయం పెరిగి పెద్దకాయలాగ ఔతుంది)

902. విజ్ఞానకలనా

విజ్ఞాన + కలనా = విజ్ఞానమును - కలిగియున్నది.

(పాట నాదం అయితే - పాడేవాడు, సాహిత్యం, మనస్సు ఇవన్నీ పాట తాలూకు విజ్ఞానం అవుతాయి. అన్నిటిలోను, అందరిలోను ఉండే ఏకత్వాన్ని నాదం సూచిస్తే, వారిలోని వైవిధ్యాన్ని విజ్ఞానం తెలియ చేస్తుంది. అందుకే నాదం యోగం - విజ్ఞానం విశ్లేషణ)



903. కల్యా

కల్యా = కలిగి యుండుటను స్వరూపముగా గలది.

(బ్రహ్మాండ పరిధిలో జరిగితే కలనము - వ్యక్తిగత పరిధిలో కల్యా)

904. విదగ్ధా

విదగ్ధా = విశిష్టమైన నైపుణ్యము కలది.

(వైదగ్ధ్యము = కౌశలము, నేర్పరితనము, నైపుణ్యము, చాతుర్యము)

905. బైందవాసనా

బైందవాసనా = బిందువును ఆసనముగా గలది.

(2. సహస్రార బిందువును ఆసనముగా గలది. 3. శ్రీ చక్ర కేంద్రమును ఆసనముగా గలది. 4. బ్రహ్మాండ కేంద్రమును ఆసనముగా కలది. 5. దేనికైనా ప్రారంభమును, అంతమును సూచించు ఏకైక బిందువును ఆసనముగా కలది. 6. బిందువులతో నిండి ఉండే విశ్వములోని బిందువులను ఆసనముగా గలది. 7.ఆలోచనవైపు దృష్టి మరలిన వెంటనే మనస్సులో ప్రేరణ జరుగు బిందువు వద్ద ఉండునది)

906. తత్త్వాధికా

తత్త్వ + అధికా = తత్త్వమును - మించి యుండునది.

(1. మననుండి బ్రహ్మదాకా విస్తరించి యున్న బ్రహ్మాండమును మించిన లక్షణము కలది. 2. బ్రహ్మతత్త్వానికి

అతీతంగా విశ్వంలో సర్వాంతర్యామినిగా ఉండునది. 3, అపరిమిత లక్షణాన్ని కలిగినది. 4. తనలోనికి, లీనం కాబడి, తన నుండి వ్యక్తం కాబడే బ్రహ్మాండాని కన్నా అధికంగాను, అతీతంగాను ఉండేది.)

907. తత్త్వమయీ

తత్త్వమయీ = తత్త్వమయమైన స్వరూపము గలది. (తత్త్వమునందు నిండి ఉన్నది)

908. తత్త్వమర్థస్వరూపిణీ

తత్ + త్వం + అర్థ + స్వరూపిణీ = తత్పదార్థం యొక్క – త్వం పదార్థముయొక్క – అర్థాలు సూచించే పరబ్రహ్మ యొక్క – స్వరూపముగా గలది.

(1. తత్, త్వమ్ పదాల అర్థాల యొక్క స్వరూపము. 2. అసలు తత్త్వంలో సగభాగంగా ఉన్న అర్థము యొక్క స్వరూపము)

909. సామగానప్రియా

సామగాన + ప్రియా = సామగానమునందు – ప్రీతిగలది.

(సామగానం = సో (ఉచ్ఛ్వాసం) హం (నిశ్వాసం) లు)

910. సౌమ్యా

సౌమ్యా = సుమ సమానమైన లక్షణము గలది.

(1. సుమ సంబంధమైనది. 2. సోమ సంబంధమైనది. 3. సోమేశ్వర స్వరూపిణి)

911. సదాశివకుటుంబినీ

సదా + శివ + కుటుంబినీ = సదాశివుని – కుటుంబమునకు చెందినది.

(పత్నిగా సదాశివుని కుటుంబానికి చెందినది)

912. సవ్యాపసవ్యమార్గస్థా

సవ్య + అపసవ్య + మార్గస్థా = దక్షిణాచార – వామాచార – పద్ధతులలో (సేవింపబడుతూ) ఉండునది

(అమ్మవారి ఆరాధనలు 2 రకాలు = సవ్యమార్గము (వేదసమ్మతమైనది సత్త్వగున ప్రధానమైనది) (సమయాచార, దక్షిణాచారాలు) అపసవ్య మార్గము (రజోగుణ, తమోగుణ ప్రధానమైనది) (కౌలాచార, వామాచారాలు)


913. సర్వాపద్వినివారిణీ

సర్వ + ఆపత్ + వినివారిణీ = అన్నివిధములైన – విపత్తులను, కష్టనష్టాలను – పూర్తిగా నివారించునది.

(అన్ని రకాల కష్టనష్టాలను తాపత్రయాదులను విశిష్టరీతిలో మిక్కుటముగా నివారించునది)

914. స్వస్థా

స్వస్థా = స్వస్వరూపమున చెక్కు చెదరక ఉండునది.



915. స్వభావమధురా

స్వభావ + మధురా = తియ్యనైనది (అహ్లాదము) గొలుపునది

916. ధీరా

ధీరా = ధీరురాలు

917. ధీరసమర్చితా

ధీర + సమ్యక్ + అర్చితా = ధీ శక్తి గలవారిచే - చక్కగా - అర్చింపబడునది.

918. చైతన్యార్ఘ్యసమారాధ్యా

చైతన్య + అర్ఘ్య + సమారాధ్యా = చైతన్యవంతమైన - అర్ఘ్యపాద కుసుమాలచే - చక్కగా ఆరాధింపబడునది.

(1. చైతన్య వంతుల చేత చక్కగా ఆరాధింపబడునది. 2. జ్ఞాన మార్గములో అంతర్ముఖముగా చక్కగా ఆరాధింపబడునది)

919. చైతన్యకుసుమప్రియా

చైతన్య + కుసుమ + ప్రియా = చైతన్యవంతమైన - పుష్పము లందు ప్రీతికలది.

(1. చైతన్య వంతమైన హృదయ పద్మ, మనః పుష్పముల యందు ప్రీతి కలది. 2. అహింసాది అష్టచైతన్య పుష్పాలయందు ప్రీతి కలది)

(పైన చెప్పిన హృదయము, మనస్సులు కాక ఇంకొక ఎనిమిది పుష్పాలను కూడా చైతన్య కుసుమాలుగా చెబుతారు. 1.అహింస, 2.ఇంద్రియ నిగ్రహం, 3.క్షమ, 4.కరుణ, 5.వివేకం, 6.తపస్సు, 7.సత్యం, 8.ధ్యానం = అహింసాది అష్టపుష్పాలయందు ప్రీతి కలది)

920. సదోదితా

సదా + ఉదితా = ఎల్లప్పుడు - ఉదయించే ఉండునది.

(1. ఎవరు ఎప్పుడు ఎక్కడ తలచినా వారి భావనలో ఉదయించునది. 2. ఎల్లప్పుడూ ఉదయించే స్థితిలో ఉండునది. 3. ఎప్పుడూ భక్తుల హృదయాల్లో వెలుగు చుండునది)

921. సదాతుష్టా

సదా + తుష్టా = ఎల్లప్పుడూ - సంతృప్తిని కలిగి యుండునది.

922. తరుణాదిత్యపాటలా

తరుణ+ఆదిత్య (తరుణాదిత్య) + పాటల = యౌవన సూర్యుని వలె - పాటల వర్ణములో ప్రకాశించునది

923. దక్షిణాదక్షిణారాధ్యా

దక్షిణా + అదక్షిణా + ఆరాధ్యా = దక్షత గల పండితులచేతను - పామరులచేతను కూడా - ఆరాధింపబడునది.

(2. దక్షిణ స్వరూపముగా ఉండి సమయ, దక్షిణాదులచే ఆరాధింప బడునది. 3. ఇడా, పింగళానాడీ సంబంధిత కుండలినీ శక్తిగా ఆరాధింప బడునది)

924. దరస్మేరముఖాంబుజా

దర + స్మేర + ముఖాంబుజా = పరిమితమైన - నవ్వుగల - ముఖమనెడి పద్మము కలది.
(చిరుదరహాసం గల ముఖ పద్మము కలది)

925. కౌలినీకేవలా

కౌలినీ కేవలా = కేవలము కౌలజ్ఞాన స్వరూపిణి
(కులసంబంధమైన దాన్ని కౌలము అంటారు. కులం అంటే శక్తి. అకులం అంటే శివుడు. ఈ కులాకుల సంబంధం కౌలము)

926. అనర్ఘ్యకైవల్యపదదాయినీ

అనర్ఘ్య + కైవల్యపద + దాయినీ = నిరుపమానమగు - వరమపదము(మోక్షస్థానమును)-/ ఇచ్చునది.

927. స్తోత్రప్రియా

స్తోత్ర + ప్రియా = స్తోత్రమునందు - ప్రీతి కలది.
(1. సామగానమునందు ప్రీతి కలది. 2. శ్రీ లలితా సహస్ర నామాది స్తోత్ర పారాయణము నందు/ ప్రీతికలది).

928. స్తుతిమతీ

స్తుతిమతీ = స్తుతింపతగినది (స్తుతి పాత్రమైన సుగుణ సంపత్తి కలది)

929. శృతిసంస్తుతవైభవా

శ్రుతి + సంస్తుత + వైభవ = వేదముల (వేదాంతముల) చేత - చక్కగా స్తుతింపబడునట్టి - వైభవము కలది.
(యోవేదాదౌ స్వరః ప్రోక్తో వేదాంతేచ ప్రతిష్ఠితః। తస్య ప్రకృతి లీనస్య యః పరస్స మహేశ్వరః॥..(తైత్తరీయ-నారాయణమ్) = వేదాల్లోను,వేదాంతాలైన ఉపనిషత్తుల్లోను ప్రతిపాదింపబడినది, ప్రకృతి నిండా విస్తరించి ఉన్నది ఏదైతే ఉందో అదంతా మహేశ్వర సంబంధమైనదే.)

930. మనస్వినీ

మనస్వినీ = స్వాధీనమైన మనస్సు కలిగినది. (మనస్వి - మనస్వినీ)

931. మనవతీ

మానవతీ = మాననీయురాలు (మాననీయులు - మానవతులు)
(2. కొలతలు కలది. 3. కొలతలకు మొదటి కొలత, సంఖ్యలకు మొదటి సంఖ్య)

932. మహేశీ

మహా+ఈశీ (మహేశీ) = మహత్వమునకు ప్రభ్వి (అధినాథురాలు)

(1. దేశకాలాలు రెండూ తన చేతులలో ఉన్నది. 2. ఈ మహాప్రపంచంలోని అన్నిటి యందు, అందరియందూ ఉంటూ అన్నిటిపైన, అందరిపైన ఆధిపత్యం కలిగినది) (మహేశుడు - మహేశీ)

933. మంగళాకృతిః

మంగళా + ఆకృతిః = మంగళత్వము - ఆకారంగా గలది.

934. విశ్వమాతా

విశ్వ + మాతా = ప్రపంచమునకు - తల్లి

(1. విశ్వాన్ని గర్భంగా ధరించినది. 2. విశ్వాన్ని తనలో కొలుచునది. 3. విశ్వానికి తనలో ప్రవేశము కలగనిచ్చి, కొలిచేది. 4. వివిధత్వము గల లేదా విశిష్టత్వము గల రాబోవు కొలతలు లేదా క్షణములు లేదా విషయములు గల సృష్టి గలది)

935. జగద్ధాత్రీ

జగత్ + ధాత్రీ = జగత్తును - ధరించి భరించునది (పోషించునది) (జగత్తును సాకునది)

(ధాతా - ధాత్రీ) (భూమిర్ధేనుర్ధరణీ లోకధారిణీ - దుర్గాసూక్తం)

936. విశాలాక్షీ

విశాల + అక్షీ = విశాలమైన - కన్నులు గలది

(2. అత్యంత సూక్ష్మ పరిమాణము కలదానిని, అత్యధిక పరిమాణము కలదానిని గూడా చూడగలది. 3. సృష్టి ప్రళయాలను రెంటిని చూడగలది. 4. భూత భవిష్యద్వర్తమాన కాల దృష్టి కలిగినది)

937. విరాగిణీ

విరాగి = రాగము లేనిది (రాగం × వైరాగ్యం) (విరాగి - విరాగిణీ)

938. ప్రగల్భా

ప్రగల్భా = ప్రతిభ గలది (దర్పముతో కూడిన ప్రతిభావంతమైన మాటలు గలది)

939. పరమోదారా

పరమ + ఉదారా = ఉత్కృష్టమైన - ఔదార్యము కలది.

(పరమ+ఉత్+ఆరా = ఉత్తమోత్తమమైన (పరమైన) ఊర్ధ్వ దిశగాలాగే కిరణాలు గలిగినది)

(1. ఉత్కృష్టమైన ఔదార్య గుణం కలది. 2. యోగసాధకుల ఉపాసనలో ఉత్తమోత్తమమైన ఊర్ధ్వదిశగా వారి కుండలినీ శక్తిని చరింప చేయునది)

940. పరామోదా

పరా+ఆమోదా = పరమానంద స్వరూపిణీ

(1. ఇంద్రియాల యొక్క మనస్సు యొక్క పరిదులు దాటిన ఆనందరూపం. 2. ప్రపంచంలోని మొత్తం ఆనందం యొక్క రూపం. 3. ప్రపంచంలోని మొత్తం పరిమళం యొక్క స్వరూపం. ప్రతి జీవిలోను పుష్పంలోని తేనె బొట్టులా బ్రతుకుపై ఆశను, తీపిని కలుగచేసే ఆనంద రూపిణి)

941. మనోమయీ

మనో మయీ = మనస్సు స్థానంగా గలది. (మననం చేయ్యగలిగేది మనస్సు)
(సూక్ష్మము - స్థూలము; అతిస్వల్పము - అత్యధికము; మొదలగు జంటలలోని రెంటినీ తనయందు ఇముడ్చుకొనగల లేదా అనుసంధానము చేయగల మనస్సును స్థానముగా గలది (స్వరూపముగా గలది)

942. వ్యోమకేశీ

వ్యోమ + కేశీ = ఆకాశమును - కేశములుగా ఉన్నది.
(1. ప్రళయస్థితిలో ఆకాశము మీదికి ఎగసిన కేశములు కలది. 2. ఆకాశమును కేశములుగా గలది. 3. చీకటి లోంచి వచ్చే కిరణముల వంటి నల్లని కేశములు గలది. 4. వ్యోమకేశుని శక్తి)
(వ్యోమకేశుడు - వ్యోమకేశీ)

943. విమానస్థా

విమాన + స్థా = విమానము నందు - ఉండునది.
(1. విశేషమైన మానములు గలది. 2. అన్ని కక్ష్యల లోను, అన్ని పరిమాణాల లోను జరిగే నమూనా వ్యూహాలకు వెనుక ఉన్న శక్తి. 3. విశిష్టమైన కొలతలు గల శరీరంగా ఉండునది)
(గ్రహాలు, దేవతలు మొదలైన వారిని విమానస్థులు (వైమానికులు) అంటారు. రాశి చక్రాన్ని పూర్తిగా ఒకసారి చుట్టి రావడానికి చంద్రునికి 1నెల పడితే, సూర్యునికి 1సంవత్సరము, బృహస్పతికి 12సంవత్సరాలు, శనికి 30సంవత్సరాలు పడతాయి. అన్ని గ్రహాల ఈ భ్రమన కాలాల క.సా.గు (ఎల్.సి.ఎమ్) 60. ఈ 60 సంఖ్యే ప్రభవ, విభవాది తెలుగు సంవత్సరాల సంఖ్య)

944. వజ్రిణీ

వజ్రిణీ = వజ్రమును ఆయుధముగా ధరించునది. (వజ్రి - వజ్రిణీ)
(2. స్వర్గలక్ష్మి అయిని శచీదేవి రూపంలో ఉండునది. 3. వజ్ర సంకేతమైన వాగ్దేవి)

945. వామకేశ్వరీ

వామకేశ్వరీ = వామకేశ్వరుని భార్య
(1. వామకేశ్వరుని శక్తి. 2. దేవతలలో ఒక గణమైన వామకులకు ప్రభ్వి)

946. పంచయజ్ఞప్రియా

పంచ + యజ్ఞ + ప్రియా = ఐదు - యజ్ఞముల ఆచరణ యందు - ప్రీతి కలది.
(1. బ్రహ్మయజ్ఞం (ప్రతిరోజూ వేద శాస్త్రాలు చదవడం, చదివించడం. దీనివల్ల బ్రహ్మ ప్రీతి చెందుతాడు. ఫలితం విద్యాభివృద్ధి, శాస్త్రాభివృద్ధి) 2. పితృయజ్ఞం (పితృదేవతలకు తర్పణ విధులు నిర్వహించడం. పితృదేవతలు తృప్తచెందుతారు. ఫలితం ఉత్తమ సంతానం, వంశాభివృద్ధి). 3. దేవయజ్ఞం (హోమాలు చెయ్యడం. దేవతలు తృప్తిచెందుతారు. ఫలితం సకాల వర్షాలు, శీతోష్ణాలు కలిగి పాడి పంటలు సస్యవృద్ధి). 4. భూతయజ్ఞం (గృహ వాతావరణంలోను, దేవాలయ ప్రాంగణంలోను ఉండే జీవరాశులకు బలులు (నివేదన). జీవరాసులు తృప్తిచెందుతాయి. ఫలితం భూతదయ పెంపొందింపబడడటం, పంటలు

నష్టం కాకుండా ఉండటం.) 5. మనుష్య యజ్ఞం (అతిథి పూజ చెయ్యడం. దీనివలన సాక్షాత్తు విష్ణుమూర్తి ప్రసన్నుడౌతాడు. ఫలితం సర్వ ప్రదేశాల్లోను సర్వుల చేత ఆదరింపబడటం).

947. పంచప్రేతమంచాధిశాయినీ

పంచ + ప్రేత + మంచాధి + శాయినీ = పంచ - ప్రేతాలకు సంబంధించిన - మంచము నందు - అధివసించి ఆసీనురాలై ఉండునది.

948. పంచమీ

పంచమీ = అష్టమాతృకలలో ఐదవది అయిన వారాహీదేవి స్వరూపురాలు.
(2. శ్రేష్ఠమైన నేను అంటే పరమాత్మ స్వరూపురాలు.)
(అలాగే పంచభూతాల్లో ఐదవది ఆకాశం. పంచ బ్రహ్మలలో ఐదవది సదాశివుడు. పంచకోశాల్లో ఆనందమయ కోశం.)

949. పంచభూతేశీ

పంచభూత + ఈశీ = పంచభూతములకు - అధిష్ఠాత్రి.

950. పంచసంఖ్యోపచారిణీ

పంచసంఖ్య + ఉపచారిణీ = ఐదు - ఉపచారములతో సేవింపబడునది.
(గంధం, పుష్పం, ధూపం, దీపం, నైవేద్యం)
(2. పంచభూత, పంచ జ్ఞానేంద్రియాలు, పంచతన్మాత్రాది పంచసంఖ్యాత్మక లక్షణంగా సృష్టిలో చరించునది)

951. శాశ్వతీ

శాశ్వతీ = నిత్య నిరంతరమైనది.
(సందులేకుండా ఎప్పుడూ విశ్వం నిండా నిండి ఉండేది).

952. శాశ్వతైశ్వర్యా

శాశ్వత + ఐశ్వర్యా = శాశ్వతమైన - ఐశ్వర్యము కలది.
(1. జగత్తంతా ఎప్పుడూ నిండి ఉండగలిగే లక్షణాన్ని ఐశ్వర్యంగా గలది. 2. మోక్షమును ఐశ్వర్యంగా గలది. 3. శాశ్వతంగా ఉండగలగడమే ఐశ్వర్యంగా గలది. 4. భక్తులకు శాశ్వత ఐశ్వర్యమైనది).

953. శర్మదా

శర్మ + దా = సుఖశాంతులను - ఇచ్చునది.
("శం" అంటే సుఖము, శాంతి. ప్రతి జీవికి నిజంగా కావలసినది ఈ రెండే. "శంనోమిత్రశ్శంవరుణః శన్నోభవత్వర్యమా, శంన ఇంద్రోబృహస్పతిః, శంనోవిష్ణురురుక్రమః... అని శాంతి పాఠాన్ని చెబుతారు. ఈ "శం" కలవాడే అంటే ఎప్పుడూ సుఖంగాను, శాంతంగాను ఉండేవాడే శర్మ అని పిలవబడటానికి అర్హుడు. (ఈ లక్షణం గలవారే నిజమైన బ్రాహ్మణులు. అందుకే సంధ్యావందనంలో బ్రాహ్మణులను తమ పేర్ల చివర 'శర్మ' అని చెప్పుకోమన్నారు)

954. శంభుమోహినీ

శంభు + మోహినీ = శివుని - మోహింప చేయునది.
శం + భు = శం (సుఖ,శాంతులను) పుట్టించువాడు శంభుడు.)

955. ధరా

ధరా = సకలమును ధరించునది

(1. సమస్తమును ధరించునది. 2. ఆది వరాహ కోరచే ధరింపబడిన ధరా స్వరూపము)

956. ధరసుతా

ధరా + సుతా = భూమి యొక్క - కుమార్తె

(1. హిమవత్పర్వత రాజపుత్రిక. 2. సమస్త ఓషధీ స్వరూపురాలు.)



957. ధన్యా

ధన్యా = ధన్యురాలు.

(2. తిరుగులేని సంకల్పము గలది)

958. ధర్మిణీ

ధర్మిణీ = ధర్మములు గలది.

(2. ధర్మములు ఆచరింపచేయునది)

959. ధర్మవర్ధినీ

ధర్మ + వర్ధినీ = ధర్మములను - వర్ధిల్లచేయునది

960. లోకాతీతా

లోక + అతీత = లోకములకు - అతీతంగా ఉండునది.

(1. విగ్రహ లక్షణాలంటని బంగారు విగ్రహాల్లో బంగారంలాగ అమ్మవారు అన్ని లోకాల్లోను ఉంటూ గూడా అన్ని లోకాలకు అంటకుండా అతీతంగా ఉండేది. 2. మన ప్రజ్ఞా కక్ష్యలకు అందని స్థితిలో ఉండునది. 3. (బ్రహ్మాండ పరిధిలోను, పిండాండ పరిధిలోను - లోకాలన్నిటికీ అతీతంగా ఉండునది)

961. గుణాతీతా

గుణ + అతీత = త్రిగుణములకు - అతీతముగా ఉండునది.



962. సర్వాతీతా

సర్వ + అతీతా = సర్వమునకు - అతీతముగా ఉండునది

963. శమాత్మికా

శమ + ఆత్మికా = శమము(ఇంద్రియ నిగ్రహం) ను - స్వరూపముగా గలది.

(శమమును ఆత్మ స్వరూపముగా కలిగినది)

964. బంధూకకుసుమప్రఖ్యా

బంధూక కుసుమ + ప్రఖ్యా = బంధూక(మంకెన) పుష్పకాంతితో - ప్రకాశించునది.

965. బాలా



బాలా = బాలా(2-10సం॥ల లోపు) రూపంలో ఉండునది.

(2. బాల కృష్ణుని రూపంలో ఉండునది. 3. బాలాత్రిపురసుందరీ స్వరూపిణీ)

966. లీలావినోదినీ

లీల + వినోదినీ = లీలలయందు - వినోదించునది.

(2. అన్ని కృత్యములను లీలాప్రాయంగా చేయుచు వినోదించునది)

967. సుమంగలీ

సుమంగలీ = సౌభాగ్యవతి (ముత్తైదువ, పుణ్యస్త్రీ)

(1. సౌభాగ్యవతులైన స్త్రీల రూపంలో ఉండునది. 2. శ్రీ విద్యా మంత్ర దీక్షాపరుల రూపంలో ఉండునది. 3. విషం తిన్న భర్తకు కూడా మృత్యువు రాకుండా చేయగలిగిన నిత్య సౌభాగ్యవతి)

968. సుఖకరీ



సుఖ + కరీ = సుఖములను - కలిగించునది.

(అసలైన సుఖశాంతులను అమూల్యమైన ముక్తిని కలుగచేయునది)

969. సువేషాఢ్యా

సువేష + ఆఢ్యా = మంచి వస్త్రాభరణాది వేషధారణ కలిగిన - శ్రేష్ఠురాలు.

(చక్కని వస్త్రాభరణాది వేషధారణ కలిగిన శ్రేష్ఠురాలు)

970. సువాసినీ

సువాసినీ = నిత్య సుమంగళి.

(చక్కని జీవితము, చక్కని వస్త్రము, చక్కని నివాసము. ఈ మూడు భర్త వలన భార్యకు లభించే అదృష్టాలు)

971. సువాసిన్యర్చనప్రీతా

సువాసినీ + అర్చన + ప్రీతా = సువాసినుల - పూజయందు - ప్రీతికలిగినది.

(1. సువాసినులు పూజింపబడుట ఇష్టపడునది. 2. సువాసినులచే అర్చింపబడుట ఇష్టపడునది. 3. చక్కని జీవితము కలవారు ఆ జీవితమే అమ్మవారుగా తెలుసుకుంటే ప్రీతి చెందునది. భార్యా భర్తలిరువురూ ఒకరి కొకరు అన్యోన్యంగా ఉంటే అట్టి వారిచేత పూజచేయించుకొనుటకు ప్రీతి చెందునది)

972. ఆశోభనా

ఆ శోభనా = పవిత్రతతో కూడిన లోకాతీతమైన సౌందర్యము కలది.

(పరమ పవిత్రమైన, స్వచ్ఛమైన, సకలలోకాతీతమైన సౌందర్యముతో విరాజిల్లునది)

973. శుద్ధమానసా

శుద్ధ + మానసా = పరిశుద్ధమైన - మనస్సు గలది.

(2. పవిత్రుల చరిత్రలను, నామస్మరణలను చేయువారి మనస్సులను పరిశుద్ధముగా చేయునది.

974. బిందుతర్పణసంతుష్టా

బిందు + తర్పణ + సంతుష్టా = శ్రీ చక్రము నందలి బిందువు నందు - తర్పణము చేయుటచే - తృప్తి నొందునది.

(2. సహస్రారంలోని చంద్రమండల స్థానం వద్ద తర్పణ చేయుటచే సంతుష్టి నొందునది. 3. సాకారమైన జగత్తుకు సంకల్ప బిందువు వద్ద జరుగు తర్పణ, హవిస్సులకు సంతుష్టి చెందునది).

975. పూర్వజా

పూర్వజా = అన్నిటి కన్నా ముందు ఉండునది.

(1. బిందువు కన్న ముందు ఉన్నది. 2. కాబోయే వ్యక్తమును సూచించు అమ్మవారి నామము. 3. భాగవతంలో శ్రీ కృష్ణుని ముందుగా పుట్టినట్లు చెప్పబడిన యోగమాయ. 4. నిద్ర పోతున్నపుడు, మెలుకువరాక పూర్వము గూడా మనలో ఉండునది.)

976. త్రిపురాంబికా

త్రిపుర + అంబికా = త్రిపురములచే సూచింపబడు వానికి - మూలమైన తల్లివంటిది.

977. దశముద్రాసమారాధ్యా

దశ + ముద్రా + సమ్యక్+ఆరాధ్యా (సమారాధ్యా) = (శ్రీ విద్యకు సంబంధించిన) పది - ముద్రలచేత - చక్కగా ఆరాధింపబడునది.

(సర్వసంక్షోభిణీ, సర్వవిద్రావిణీ, సర్వాకర్షిణీ, సర్వవశంకరి, సర్వోన్మాదిని, సర్వమహాంకుశ, సర్వఖేచరి, సర్వబీజ, సర్వయోని, సర్వత్రిఖండా)

978. త్రిపురాశ్రీవశంకరీ

త్రిపురాశ్రీ + వశంకరి = శ్రీ చక్రంలోని ఐదవ చక్రాన్ని అధిష్ఠించి ఉండే త్రిపురాశ్రీ అనే దేవతను - ప్రసన్నురాలుగా చేయునది.

979. జ్ఞానముద్రా

జ్ఞానముద్రా = జ్ఞానముద్రా (చిన్ముద్ర) స్వరూపిణి.

(కుడిచేతి చూపుడు వ్రేలు కొనను బొటన వ్రేలి కొనకు తగిలించి మిగిలిన మూడు వ్రేళ్ళను నిట్టనిలువుగా పైకి ఉంచినప్పుడు ఏర్పడే ముద్ర - బొటన వ్రేలు జీవుణ్ణి చూపుడు వ్రేలు బ్రహ్మను సూచిస్తూ జీవేశ్వర సర్వేశ్వర ఐక్యాన్ని అద్వైతస్థితిని కైవల్యాన్ని సూచిస్తుంది)

980. జ్ఞానగమ్యా

జ్ఞాన + గమ్యా = జ్ఞానముచే - పొందబడునది.

981. జ్ఞానజ్ఞేయస్వరూపిణీ

జ్ఞాన + జ్ఞేయం + స్వరూపిణీ = జ్ఞానమును - జ్ఞానంచేత పొందబడు దానిని - స్వరూపముగా/ గలది.

982. యోనిముద్రా

యోనిముద్రా = యోనిముద్రా (త్రిముఖముద్ర / త్రికోణముద్ర) స్వరూపిణీ
(బొటన వ్రేళ్ళు రెండు ఒక దానిపై ఒకటి సరళరేఖ లాగ ఉంచి, రెండు చూపుడు వ్రేళ్ళను రెండు వైపులా ఏటవాలుగా ఉంచి పై కొనలు కలిపితే సమద్విబాహు త్రిభుజ ఆకారం వస్తుంది)

983. త్రిఖండేశీ

త్రిఖండ + ఈశీ = మూడు భాగములు గానుండు వాటికి - ప్రభ్విగా ఉండునది.
(మూడు ఖండములుగా, మూడు కూటములుగా నుండు పంచదశాక్షరీ మంత్రమునకు, సుషుమ్నా మార్గానికి -అధిష్ఠాత్రి). అమ్మవారి పంచదశాక్షరీ మంత్రం - 1.(వాగ్భవకూటం) 'కా' ది కూటము (క, ఏ, ఈ, ల, హ్రీం) 2.(కామరాజుకూటం) 'హా' ది కూటము (హ, స, క, హ, ల, హ్రీం) 3.(శక్తికూటం) 'సా' ది కూటము (స, క, ల హ్రీం) అని మూడు కూటములుగా ఉంటుంది.

984. త్రిగుణా

త్రిగుణా = త్రిగుణముల(సత్వరజస్తమోగుణాలు) సమన్వయ రూపము.

985. అంబా

అంబా = మాతృస్వరూపిణి (త్రిగుణాలకు, త్రిగుణ భూయిష్ఠమైన ఈ ప్రపంచానికి మూలకారణమైన తల్లి వంటిది)

986. త్రికోణగా

త్రికోణగా = త్రికోణ సమన్వయాత్మకముగా ఉండునది.
(1. త్రిమూర్తి, త్రిగుణాదుల సమన్వయ స్వరూపిణీ. 2. మూల ప్రకృతిగాను, ఉత్పత్తి స్థానాన్ని సూచించే యోని ముద్రగాను ఉన్న జగజ్జనని)
(1.భూర్భువస్సువర్లోకాలు 2.త్రిమూర్తులు 3.త్రిగుణాలు 4.త్రిలోకాలు 5.త్రినాడులు 6.త్రికూటాలు 7.త్రేతాగ్నులు 8.త్రిధాతువులు 9.త్రిస్థితులు)

987. అనఘా

అనఘా = పాపము లేనిది. (పాపస్పర్శ కూడా అంటనిది)

988. అద్భుతచారిత్రా

అద్భుత + చారిత్రా = అద్భుతమైన - చరిత్ర(వర్తనము) కలది.
(అద్భుతమైన చరిత్ర, నడవడిక కలిగినది)

989. వాంఛితార్థప్రదాయినీ

వాంఛిత + అర్థ + ప్రదాయినీ = కోర్కెలను - ప్రయోజనమును బట్టి - తీర్చునది.
(అర్థవంతమైన కోర్కెలు తీర్చునది)

990. అభ్యాసాతిశయజ్ఞాతా

అభ్యాసా + అతిశయ + జ్ఞాతా = (మన) అభ్యాసమును - మించి (అన్ని విషయములు) - తెలిసినది.

(మన అభ్యాసమును మించిన జ్ఞానము కలది. 2. మనం అడిగే వాటిలో అడగకూడనివి తెలిసినది. 3. మన అభ్యాసము అధికమైన కొలదీ అధికముగా అర్థమగునది.)

991. షడధ్వాతీతరూపిణీ

షట్ + అధ్వ + అతీత + రూపిణీ = ఆఱు(పంచేంద్రియాలు+మనస్సు) - మార్గములకు - అతీతమైన - రూపము గలది.

(ఆఱు చక్రాలకు అతీతముగా ఉండునది. 2. మనస్సు, పంచేంద్రియాలు ప్రలోభపెట్టు మార్గాల నుండి తన భక్తులను రక్షించునది. 3. శివ భక్తులకు సంబంధించిన పద, వర్ణాది అధ్వాలకు అతీతముగా ఉండునది)

(షడధ్వములు - 1.పదాధ్వము (పదములకు సంబంధించినది) 2.భువనాధ్వము (లోకాలకు సంబంధించినది) 3.వర్ణాధ్వము (అక్షరాలకు సంబంధించినది) 4.తత్త్వాధ్వము (తత్త్వాలకు సంబంధించినది) 5.కళాధ్వము (కళలకు సంబంధించినది) 6.మంత్రాధ్వము (మంత్రములకు సంబంధించినది)

992. అవ్యాజకరుణామూర్తిః

అవ్యాజ + కరుణా + మూర్తిః = నెపము (మిష) లేని - దయయే - స్వరూపంగా గలది.

(మిషలేని, కారణంలేని, ప్రతిఫలాపేక్షలేని దయాస్వరూపురాలు)

993. అజ్ఞానధ్వాంతదీపికా

అజ్ఞాన + ధ్వాంత + దీపికా = అజ్ఞానము (అవిద్య) అనెడి - గాఢాంధకారమునకు - దీపకళిక వంటిది. (అజ్ఞానాంధకారాలను పటాపంచలు చేయగల జ్ఞాన జ్యోతి)

994. ఆబాలగోపవిదితా

అబాల + గోప + విదితా = పిల్లల నుండి - గొల్లలదాకా - తెలియబడునది.

(1. ఆ బాల గోపాలము చేత తెలియబడునది. 2. భూమి మీద ఉండే పిల్లల చేత దగ్గఱ నుండి పై లోకాల్లో ఉండే దేవతల చేత దాకా తెలియబడునది. 3. సనక సనందనాది కుమారులచే, గోళాధిపతులచే తెలియబడునది)

995. సర్వానుల్లంఘ్యశాసనా

సర్వ + అనుల్లంఘ్య + శాసనా = అందరిచేతను - దాటుటకు వీలు లేని - ఆజ్ఞలు కలది.

(ఎవ్వరూ ఉల్లంఘించడానికి వీలులేని శాసనము కలది)

996. శ్రీచక్రరాజనిలయా

శ్రీ చక్రరాజ + నిలయా = శ్రీయుక్తమైన, మహిమాన్వితమైన, శ్రేష్ఠమైన శ్రీచక్రరాజమును - నివాసముగా గలది.

(1. శ్రీయుక్తమైన, మహిమాన్వితమైన శ్రేష్ఠమైన చక్రరాజమును నివాసంగా గలిగినది. 2. మంగళకరముగా ఉండు మనస్సును నిలయంగా గలది)

997. శ్రీమత్త్రిపురసుందరీ

శ్రీమత్ + త్రిపుర + సుందరీ = శ్రీయుక్తమైన – త్రిపుర సమన్వితమైన – స్వరూపిణీ

(1. శ్రీ యుక్తమైన, త్రిపుర సంబంధమైన, సుందర స్వరూపిణి. 2.సత్యశివ సుందర సమన్విత స్వరూపిణి)

(త్రివిధములుగా ఉండే – త్రిగుణ, త్రిలోక, త్రిస్థాయి, త్రికాల, త్రిశరీర, త్రినాడీ, త్రికూటా, త్రివర్గ, త్రివేదాది వర్గాలకు సంబంధించిన విషయాల సమన్వయం త్రిపుర)



998. శ్రీశివా

శ్రీ + శివా = ఆశ్రయించుకొని ఉన్న – శివస్వరూపిణి

999. శివశక్త్యైకరూపిణీ

శివ + శక్తి + ఐక్య + రూపిణీ = శివుడు – శక్తి – కలసిఉన్న – స్వరూపమును కలిగినది.

(1. పంచభూతాలకు సంబంధించిన ధూమవతీ, హ్లాద, భాస్వత్, స్పందన, వైభవ శక్తుల సమష్టి రూపముగా ఉండునది. 2. శివశక్తులు ఐక్యమై ఉన్న రూపముగా ఉండునది.)

(అత్మ-దేహము, ప్రజ్ఞ-పదార్థము, శివుడు-శక్తి, కారణము-కార్యము. ఇలా జంటలు కలసి ఉన్న రూపన్ని సూచించే అమ్మవారి నామం 'శివశక్త్యైకరూపిణీ'.)

(శివ శక్తుల సమైక్య రూపాన్ని సూచించే యంత్రమే "శ్రీ చక్రం" "చతుర్భిశ్శివ చక్రైశ్చ శక్తి చక్రైశ్చ పంజభిః। శివశక్త్యాత్మికం జ్ఞేయం శ్రీ చక్రం శివయోర్వపుః॥" = నాలుగు శివ చక్రాలు, ఐదు శక్తి చక్రాలు కలసి శివశక్త్యాత్మకంగా ఉండేదే శ్రీ చక్రం.)

(ఈ ఇద్దరూ చంద్రుడు, వెన్నెల లాంటివారు. "నశివేన వినాదేవీ న దేవ్యాచ వినాశివ। నానయో రంతరం కించిత్ చంద్ర చంద్రి కయోరివ.")

1000.లలితాంబికా

లలితాంబికా = లలితాంబికా నామాన్వితమైన జగజ్జనని.

(తొలి నామం 'శ్రీమాతా' (తల్లి) 998వ నామం 'శ్రీశివా' (తండ్రి) 999వ నామం 'శివశక్త్యైకరూపిణి' (అర్థనారీశ్వరి) అయిన 1000వ నామం శ్రీ లలితాంబిక)

(లోకాతీతమైన తేజస్సు, లాలిత్యము, మాధుర్యము, గాంభీర్యము, విలాసము, శోభ, స్థైర్యము, ఔదార్యము – అమ్మవారికి ఈ ఎనిమిది దివ్య గుణాలు ఉంటాయి. ఇవన్నీ లలిత పదానికి అర్థాలే.)

(తల్లి అనే పదంలో ఒక 'త' కారం, ఒక 'లి' కారం, ఒక 'ల' కారం ఉన్నాయి. ఈ మూడూ తారుమారైతే "లలిత" అనే పదం వస్తుంది.)

– – (సర్వం శ్రీపరమేశ్వర శ్రీపరమేశ్వరీ చరణారవిందార్పణమస్తు) – –

= ! = ! =


whoa.in

అనుబంధము

వశిన్యాది వాగ్దేవతలు:

1.అరుణాదేవి, 2.కామేశ్వరీదేవి, 3.కౌళినీదేవి, 4.జయినీదేవి, 5.మోదినీదేవి, 6.వశినీ దేవి, 7.విమలాదేవి, 8.సర్వేశ్వరీ దేవి.

నిత్యాదేవతలు:

(అమ్మవారి 16కళలకు చంద్రకళలను సూచించే తిథులకు మన్వంతరాలకు సమన్వయం ఉంది.)

	తిథిపేరు	శుక్ల పక్షంలోని నిత్యపేరు	కృష్ణ పక్షములోని నిత్యపేరు
01.	పాడ్యమి	కామేశ్వరీ	(వి)చిత్రా
02.	విదియ	భగమాలినీ	జ్వాలామాలినీ
03.	తదియ	నిత్యక్లిన్నా	సర్వమంగళా
04.	చవితి	భేరుండా	విజయా
05.	పంచమి	వహ్నివాసినీ	నీలపతాకా
06.	షష్ఠి	మహావజ్రేశ్వరీ	నిత్యా
07.	సప్తమి	శివదూతీ	కులసుందరీ
08.	అష్టమి	త్వరితా	త్వరితా
09.	నవమి	కులసుందరీ	శివదూతీ
10.	దశమి	నిత్యా	మహావజ్రేశ్వరీ
11.	ఏకాదశి	నీలపతాకా	వహ్నివాసినీ
12.	ద్వాదశి	విజయా	భేరుండా
13.	త్రయోదశి	సర్వమంగళా	నిత్యక్లిన్నా
14.	చతుర్దశి	జ్వాలామాలినీ	భగమాలినీ
15.	పూర్ణిమ (అమావాస్య)	(వి)చిత్రా	కామేశ్వరీ

పైన తెల్పిన 15 నిత్యలలో వర్తించే మూల భూతమైన కళను 'మహానిత్యా' అంటారు. ఈ మహానిత్యనే లలితా, శ్రీకళ, నైసర్గిక ఖల, సంవిత్కళ, చిత్కళ, ఆద్యకళ అనే పేర్లతో గూడా పిలుస్తారు.

శ్రీ చక్రము:

గోపురము వలె కనబడు శ్రీ చక్ర ఉద్ధారము చూచుటకు పైనుండి క్రిందకు క్రమముగా 1.బిందువు, 2.త్రికోణం, 3.వసుకోణం, 4.అంతర్దశారం, 5.బహిర్దశారం, 6.చతుర్దశారం, 7.అష్టదళపద్మం, 8.షోడశదళ పద్మం, దానిచుట్టూ మూడు వృత్తరేఖలు, 9.మూడు రేఖలతో ధరణీ సదనం (భూపురము) - కలిగియుండి, బిందువువద్ద పరదేవత అయిన అమ్మవారు (శ్రీలలితా పరమేశ్వరి) ఆసీనురాలై ఉంటుంది.

నవావరణములు:

శ్రీ చక్రంలో తొమ్మిది ఆవరణలుంటాయి. వీటిని "నవావరణములు" అంటారు. వీటి పేర్లు బయట నుండి కేంద్రం వైపుకు పోయే వరుసలో క్రింద తెలిపిన విధంగా వుంటాయి. 1.(ప్రథమ ఆవరణం) ధరణీ సదనం (భూపురం), 2.షోడశ(పదహారు) దళపద్మం, 3.నాగ (అష్ట) దళపద్మం, 4.మన్వస్రం (చతుర్దశారం), 5.బహిర్దశారం, 6.అంతర్దశారం, 7.వసుకోణం, 8.త్రికోణం, 9.బిందువు.

01.ప్రథమావరణం (ధరణీ సదనం (భూపురం): శ్రీచక్రానికి బాహ్యంగా నాలుగు వైపులా గోడల్లాగా వుండే దాన్ని భూపురం అంటారు. ఈ ప్రథమావరణలో "అణిమాది దేవతలు" మొత్తం 28 మంది వుంటారు. వీరందరూ మందార పువ్వు రంగు గల దేహకాంతిలో వుంటారు. ఒక్కొక్కరికి నాలుగు చేతులుంటాయి. ఆ నాలుగు చేతుల్లోను 1. చింతామణి, 2.కపాలం, 3. త్రిశూలం, 4.సిద్ధి కజ్జలం (కజ్జలం అంటే అంజనం లేదా కాటుక) అయుధాలను ధరించి వుంటారు. అణిమాది దేవతలు: 1.అణిమా, 2.లఘిమా, 3.మహిమా, 4.ఈశిత్వ, 5.వశిత్వ, 6.ప్రాకామ్య, 7.భుక్తి, 8.ఇచ్ఛా, 9.ప్రాప్తి, 10.సర్వకామ, 11.బ్రాహ్మీ, 12.మాహేశ్వరీ, 13.కౌమారీ, 14.వైష్ణవీ, 15.వారాహీ, 16.మాహేంద్రీ, 17.చాముండా, 18.మహాలక్ష్మీ, 19.సర్వసంక్షోభిణీ, 20.సర్వవిద్రావిణీ, 21.సర్వాకర్షిణీ, 22.సర్వవశంకరీ, 23.సర్వోన్మాదినీ, 24.సర్వమహాంకుశా, 25.సర్వఖేచరీ, 26.సర్వబీజా, 27.సర్వయోని, 28.సర్వత్రిఖండా. ఈ ఆవరణకు సంబంధించిన సంకేతముద్ర – సర్వసంక్షోభినీ ముద్రా. రసం – శృంగారరసం. బీజాక్షరం – "ద్రాం"

02.ద్వితీయావరణం (షోడశారం (షోడశదళపద్మం): ఇది శ్రీచక్రంలో 16 దళాల పద్మాకారంలో వుంటుంది. ఈ ద్వితీయావరణంలో పదహారు 'గుప్తదేవతలు' వుంటారు. ఒక్కొక్కొరికి నాలుగు చేతులు, మూడు నేత్రాలు ఉండి చంద్రార్థ శకలాన్ని ధరించి వుంటారు. నాలుగు చేతుల్లోను క్రమంగా ధనుస్సు, బాణం, డాలు, ఖడ్గం ధరించి వుంటారు. వీరు 1.కామాకర్షిణీ, 2.బుద్ధ్యాకర్షిణీ, 3.అహంకారాకర్షిణీ, 4.శబ్దాకర్షిణీ, 5.స్పర్శాకర్షిణీ, 6.రూపాకర్షిణీ, 7.రసాకర్షిణీ, 8.గంధాకర్షిణీ, 9.చిత్తాకర్షిణీ, 10.ధైర్యాకర్షిణీ, 11స్మృత్యాకర్షిణీ, 12.నామాకర్షిణీ, 13.బీజాకర్షిణీ, 14.ఆత్మాకర్షిణీ, 15.అమృతాకర్షిణీ, 16.శరీరాకర్షిణీ. ఈ ద్వితీయావరణకు సంబంధించిన సంకేతముద్ర – సర్వవిద్రావిణీ ముద్రా; రసం – వీరరసం; బీజాక్షరం – "ద్రీం".

03.తృతీయావరణం (అష్టదళపద్మం): ఇది శ్రీచక్రంలో 8 దళాల పద్మాకారంలో వుంటుంది. ఈ తృతీయావరణలో 8మంది 'గుప్తతరదేవత' లుంటారు. మందారు పువ్వు రంగు దేహకాంతి. నాలుగు చేతులు. నాలుగు చేతులలో 1.ఇక్షుచాపం(చెఱుకుగడ విల్లు)

2.పుష్పశరం, 3.పుష్పగుచ్ఛం, 4.ఉత్పలం ధరిస్తారు. వీరు 1.అనంగకుసుమ, 2.అనంగమేఖల, 3.అనంగమదన, 4.అనంగ మదనాతుర, 5.అనంగరేఖా, 6.అనంగ వేగినీ, 7.అనంగాంకుశ, 8.అనంగమాలినీ. ఈ తృతీయావరణకు సంబంధించిన సంకేత ముద్ర – సర్వాకర్షిణీ ముద్రా. రసం – కరుణరసం. బీజాక్షరం – "క్లీం"

04. చతుర్థావరణం (మన్వంస్రం): 14కోణాలు కలిగిన ఆకారం. ఇక్కడ 'సంప్రదాయ యోగినులు' 14మంది వుంటారు. వీరు కాలానల శరీరకాంతితో నాలుగు చేతులతో 1.వహ్నిచాపం, 2.వహ్నిబాణం, 3.వహ్నిరూప ఖడ్గం, 4.వహ్నిరూప చక్రం ధరిస్తారు. వీరు 1.సర్వ సంక్షోభిణీ, 2.సర్వవిద్రావణీ, 3.సర్వాకర్షిణీ, 4.సర్వాహ్లాదినీ, 5.సర్వసమ్మోహినీ, 6.సర్వస్థంభినీ, 7.సర్వజృంభిణీ, 8.సర్వవశంకరీ, 9.సర్వరంజనీ, 10.సర్వోన్మాదినీ, 11.సర్వార్థ సాధినీ, 12.సర్వ సంపత్తి పూరిణీ, 13.సర్వమంత్రమయీ, 14.సర్వద్వంద్వక్షయంకరీ. ఈ చతుర్థావరణమునకు సంబంధించిన సంకేత ముద్ర – సర్వవశంకరీ ముద్రా. రసం – భయానకరసం. బీజాక్షరం – "బ్లూం".

05. పంచమావరణం (బహిర్దశారం): పదికోణాలు కలిగిన ఆకారం.
ఈ ఆవరణలో పది "శక్తులు", స్ఫటిక మణి కాంతులు విరజిమ్మే శరీరకాంతి కలిగి, నాలుగు చేతులతో 1.పరశువు, 2.పాశము, 3.గద, 4.ఘంటామణి ధరిస్తారు. వీరు – 1.సర్వసిద్ధిప్రద, 2.సర్వసంపత్ప్రద, 3.సర్వప్రియంకరీ, 4.సర్వమంగళకారిణీ, 5.సర్వకామప్రద, 6.సర్వ దుఃఖవిమోచినీ, 7.సర్వమృత్యు ప్రశమనీ, 8.సర్వవిఘ్ననివారిణీ, 9.సర్వాంగసుందరీ, 10.సర్వసౌభాగ్యదాయినీ. ఈ పంచమావరణకు సంబంధించిన సంకేతముద్ర 1 సర్వోన్మాదినీ ముద్రా. రసం – బీభత్సరసం. బీజాక్షరం – "సః".

06. షష్ఠావరణం (అంతర్దశారం): పది కోణాలు కలిగిన ఆకారం. ఈ ఆవరణలో పదిమంది "నిగర్భయోగినులు" నాలుగు చేతులతో 1.వజ్రము, 2.శక్తి, 3.తామరం, 4.చక్రం ధరించి వుంటారు. వీరు 1.సర్వజ్ఞా, 2.సర్వశక్తి, 3.సర్వఐశ్వర్యప్రద, 4.సర్వజ్ఞానమయీ, 5.సర్వవ్యాధి వినాశినీ, 6.సర్వాధార స్వరూపా, 7.సర్వపాపహరా, 8.సర్వానందమయీ, 9.సర్వరక్షస్వరూపిణీ, 10.సర్వేప్సితార్థప్రదా. ఈ షష్ఠావరణానికి సంబంధించిన సంకేత ముద్ర – సర్వమహాంకుశా ముద్రా. రసం – రౌద్రరసం. బీజాక్షరం – "క్రోం".

07. సప్తమావరణం (వసుకోణం): ఎనిమిది కోణాలు కలిగిన ఆకారం. ఈ ఆవరణలో ఎనిమిది మంది "వాగ్దేవతలు" (రహస్యశక్తులు) ఉంటారు. వీరు రక్తాశోక కాంతిగత శరీర కాంతులు కలిగి నాలుగు చేతులతో 1.బాణం, 2.విల్లు, 3.వీణ, 4.పుస్తకం ధరించి వుంటారు. వీరు 1.వశినీ, 2.కామేశ్వరీ, 3.మోదినీ, 4.విమలా, 5.అరుణా, 6.జయినీ, 7.సర్వేశ్వరీ, 8.కౌళినీ. ఈ సప్తమావరణకు సంబంధించిన సంకేత ముద్ర – సర్వఖేచరీ

ముద్రా. రసం - హాస్యరసం. బీజాక్షరం - "హ్రైం".

08. అష్టమావరణం (త్రికోణం): మూడు కోణాలు కలిగి త్రిభుజాకారంలో వుంటుంది. ఈ ఆవరణలో ముగ్గురు 'అతి రహస్య శక్తులు' ఎనిమిది చేతులతో 1.బాణం, 2.చాపం, 3.పానపాత్ర, 4.మాతులుంగ, 5.ఖడ్గం, 6.డాలు, 7.నాగపాశం, 8.ఘంటాయుధం ధరించి వుంటారు. వీరు 1.కామేశ్వరీ, 2.భగమాలినీ, 3.వజ్రేశ్వరీ. ఈ అష్టమావరణానికి సంబంధించిన సంకేతముద్ర - సర్వబీజముద్రా. రసం - అద్భుత రసం. బీజాక్షరం - "హ్స్రామ్".

09. నవమావరణం (బిందువు): ఇది శ్రీచక్ర కేంద్రం వద్ద బిందు పరిమాణంలో వుంటుంది. ఈ ఆవరణలో పదహారు "నిత్యదేవత" లుంటారు. వీరందరూ లలితా దేవితో సమానమైన తేజస్సు, పరాక్రమం కలిగి, కాలరూపులై విశ్వమంతా వ్యాపించి వుంటారు. ....పేర్లు ఇంతకు ముందు చెప్పబడ్డాయి.......... ఈ నవమావరణానికి సంబంధించిన సంకేతముద్ర - సర్వయోనిముద్రా. రసం - శాంతరసం. బీజాక్షరం - "ఐం".

శ్రీ లలితాపరమేశ్వరి మంత్రిణులు: 16మంది.

1.సంగీతయోని, 2.శ్యామా, 3.శ్యామలా, 4.మంత్రనాయికా, 5.మంత్రిణీ, 6.సచివేశానీ, 7.ప్రధానేశ, 8.కుశప్రియా, 9.వీణావతీ, 10.వైణికీ, 11.మద్రిణీ, 12.ప్రియకప్రియా, 13.నీపప్రియా, 14.కదంబవేశ్యా, 15.కదంబవనవాసినీ, 16.సదామలా. వీరిలో ముఖ్యమైనది శ్యామలా.

అమ్మవారి సేనానులు: 12మంది.

1.పంచమీ, 2.దండనాథా, 3.సంకేతా, 4.సమయేశ్వరీ, 5.సమయసంకేతా, 6.వారాహీ, 7.పోత్రిణీ, 8.శివా, 9.వార్తాళీ, 12.మహాసేనానీ, 11.అజ్ఞాచక్రేశ్వరీ, 12.అలిందినీ. వీరిలో ముఖ్యురాలు వారాహీ.

బండాసురుని సేనానులు: 15మంది.

1.దమనక, 2.దీర్ఘజిహ్వ, 3.హబక, 4.హలుమాలు, కక్లస, 6.కల్లివాహన, 7.ధుక్లస, 8.పుత్రకేతు, 9.చంద్రబాహు, 10.కుక్కుర, 11.జంబుకాక్ష, 12.కుంభగ, 13.తీక్ష్ణశృంగ, 14.త్రికంటక, 15.చంద్రగుప్త.

భండాసురుని పుత్రులు: 30మంది (అంటారు)

1.చతుర్బాహువు, 2.చికోరాక్షుడు, 3.చతుశిరస్కుడు, 4.వజ్రఘోషుడు, 5.ఊర్ధ్వకేశుడు, 6.మహాకాయుడు, 7.మహాహనువు, 8.మఖశత్రువు, 9.మఖస్కందుడు, 10.సింహఘోషుడు, 11.నిరాలకుడు, 12.లశుణుడు, 13.కుట్టిసేనుడు, 14.పురజిత్తు, 15.పూర్వరమాకుడు, 16.స్వర్గశత్రువు, 17.ఇంద్రశత్రువు, 18.అమిత్రకుడు, 19.విద్యున్మాలి, 20.ఉగ్రకర్మ, 21.ఉగ్రధన్వా, 22.స్వర్గపీడుడు, 23.దుర్గుడు,

24. స్వర్గకంటుడు, 25. అతిమాయుడు, 26. బృహన్మాయుడు, 27. విభీషణుడు, 28. శ్రుతిపారగుడు, 29. విదురుడు, 30. ఉపమాయుడు.

అస్త్ర ప్రత్యస్త్రములు:

భండాసురునికి అమ్మవారికి జరిగిన యుద్ధంలో భండాసురుడు కొన్ని అస్త్రాలు ప్రయోగించగా అమ్మవారు ఆ అస్త్రాలన్నిటికి ప్రత్యస్త్రాలను ప్రయోగించి వాటిని తుదముట్టించి భండాసురుణ్ణి వధించింది.

	భండాసురాస్త్రాలు	పరమేశ్వరీ ప్రత్యస్త్రాలు
01.	అంధతామిస్రాస్త్రము	మహాతరణ్యస్త్రము
02.	పాషండాస్త్రము	గాయత్ర్యస్త్రము
03.	అంధాస్త్రము	చాక్షుష్మత్యస్త్రము
04.	శక్తినాశాస్త్రము	విశ్వావస్వస్త్రము
05.	అంతకాస్త్రము	మృత్యుంజయాస్త్రము
06.	సర్వస్మృతినాశాస్త్రము	ధారణాస్త్రము
07.	భయాస్త్రము	అభయంకర ఐంద్రాస్త్రము
08.	మహారోగాస్త్రము	నామత్రయాస్త్రము
09.	ఆయుర్నాశాస్త్రము	సంకర్షణాస్త్రము
10.	సర్వాసురాస్త్రము	దుర్గాస్త్రము
11.	మూకాస్త్రము	వాగ్వాదిన్యస్త్రము
12.	వేదతస్కరాస్త్రము	మత్స్యాస్త్రము
13.	ఆర్ణవాస్త్రము	కూర్మాస్త్రము
14.	హిరణ్యాక్షాస్త్రము	వరాహాస్త్రము
15.	హిరణ్యకశ్యపాస్త్రము	నృసింహాస్త్రము
16.	బలీంద్రాస్త్రము	వామనాస్త్రము
17.	హైహయాస్త్రము	భార్గవాస్త్రము
18.	రావణాస్త్రము	శ్రీరామాస్త్రము
19.	ద్వివిధాస్త్రము	బలరామాస్త్రము
20.	రాజాసురాస్త్రము	కృష్ణాస్త్రము
21.	కల్యస్త్రము	కల్క్యస్త్రము
22.	మహామోహాస్త్రము	శాంభరాస్త్రము

ఇవి కాక నారాయణాస్త్రంతో భండాసురుని మొత్తం సైన్యాన్ని, పాశుపతాస్త్రంతో భండాసురుని సైన్యాధిపతులను, మహాకామేశ్వరాస్త్రం తో భండాసురుని రాజధాని అయిన

శూన్యక నగరంతో సహా భండాసురుణ్ణి సంహారించింది. ఈ అస్త్రాలను సంహారకాస్త్రాలు అంటారు.

శ్రీమన్నగరము:

అమ్మవారి నామాల్లో 56వ నామం శ్రీమన్నగరనాయికా

సకలలోకాలకు ఆధారమైనదిగాను, సర్వ దేవతలకు నివాసమైనదిగాను ఉండే మేరుపర్వతం మధ్యలో ఉండే శిఖరం మీద శ్రీమన్నగరం ఉంటుంది. దీన్ని దేవ శిల్పి మయుడు నిర్మించాడు. దీనికి 25 ప్రాకారాలు ఉంటాయి. ఈ ప్రాకారాలు వరుసగా 1.ఇనుము, 2.కంచు, 3.రాగి, 4.సీసం, 5.ఇత్తడి, 6.పంచలోహసాల, 7.వెండి, 8.బంగారం, 9.పుష్యరాగం, 10.పద్మరాగం, 11.గోమేధికం, 12.వజ్రం, 13.వైఢూర్యం, 14.ఇంద్రనీలం, 15.ముత్యం, 16.మరకతం, 17.విద్రుమం, 18.మాణిక్యం, 19.సహస్రస్తంభ మంటపం, 20.మనస్సాల, 21.బుద్ధిసాల, 22.హంకారసాల, 23.సూర్యబింబసాల, 24.చంద్రబింబసాల, 25.శృంగారసాల – లకు సంబంధించినవి.

ప్రక్క ప్రక్కన ఉండే ప్రాకారాల మధ్య ఉండే చోటును ఆవరణము అంటారు. ప్రాకారాలు 25. ఆవరణలు 24. – 1.కాళీసమేతుడై మహాకాలుడు, 2.మధుశ్రీ, మాధవశ్రీలతో వసంతఋతురాజు, 3.శుక్రశ్రీ, శుచిశ్రీలతో గ్రీష్మఋతురాజు, 4.నభశ్రీ వంటి ద్వాదశ శక్తులతో వర్షఋతురాజు, 5.ఇషశ్రీ, ఊర్జశ్రీలతో శరదృతురాజు, 6.సహశ్రీ, సహ్యశ్రీలతో హేమంతఋతురాజు, 7.తపశ్రీ, తపస్యశ్రీలతో శిశిరఋతురాజు, 8.సిద్ధులు, 9.చారణులు, 10.భైరవులు, 11.గంధర్వ కిన్నర కింపురుషులు, 12.అనంతుడు, వాసుకి మొదలైన పన్నగాలు, 13.మనువు, మాంధాత, భగీరథాదులైన మానవులు, 14.అష్టదిక్పాలకులు, 15.సమస్త సైన్య సమేతంగా వారాహీదేవి, 16.మరీచ్యాది ప్రజాపతులతో బ్రహ్మ, 17.విష్ణువు, 18.శివుడు, 19.తారాంబ, 20.అమృతేశ్వరి, 21.కురుకుల్లాంబ, 22.చక్షుష్మతీ, ఛాయాదేవీలతో మార్తాండ భైరవుడు, 23.నక్షత్ర పరివృతుడై చంద్రుడు, 24.శృంగార శక్తితో మన్మథుడు ఉంటారు.

పైన చెప్పిన ఆవరణ లన్నిటికీ మధ్యగా ఉండే కేంద్రంవద్ద చింతామణి గృహం ఉంటుంది. ఈ గృహానికి ఆగ్నేయ దిశలో – పరమేశ్వరి ఆవిర్భవించిన చిదగ్నికుండము, నైఋతిదిశలో – శ్రీచక్రరథం, వాయువ్యదిశలో – గేయచక్రరథా రూఢియై శ్యామలాదేవి, ఈశాన్యదిశలో – కిరిచక్ర రథారూఢియై వారాహీదేవి ఉంటారు.

చింతామణి గృహానికి నాలుగు దిక్కుల వద్ద నాలుగు ద్వారాలుంటాయి. ఈ నాలుగు ద్వారాల వద్ద ఆమ్నాయ మంత్ర దేవతలు సేవిస్తూ ఉంటే – గృహమధ్యంలో, పంచబ్రహ్మాసనంమీద కామేశ్వరుని వామాంకం మీద – ఈ సమస్త విశ్వాన్ని పరిపాలిస్తూ శ్రీ మన్నగరనాయిక అయిన శ్రీ లలితా పరమేశ్వరి విరాజిల్లుతూ ఉంటుంది.

అష్ట లక్ష్ములు

1.ధన, 2.ధాన్య, 3.ధైర్య, 4.సంతాన, 5.విద్యా, 6.విజయ, 7.ఆది, 8.గజ లక్ష్ములు.

అధోలోకాలు

1.అతల, 2,వితల, 3.సుతల, 4.తలాతల, 5.రసాతల, 6.మహాతల, 7.పాతాళములు.

అష్టభోగములు

1.గృహ, 2.శయ్య, 3.వస్త్ర, 4.ఆభరణ, 5.స్త్రీ, 6.పుష్ప, 7.గంధ, 8.తాంబూలములు.

అష్ట భైరవులు

1.అసితాంగ, 2.రురు, 3.చండ, 4.క్రోధ, 5.ఉన్మత్త, 6.కపాల, 7.భీషణ, 8.సంహార భైరవులు.

చతుష్షష్ట్యుపచారములు

1.అర్ఘ్య, 2.పాద్య, 3.ఆచమన, 4.భూషావరోపణ, 5.సుగంధతైలాభ్యంజన, 6.మజ్జనశాలా ప్రవేశ, 7.మణి పీఠోపవేశన, 8.దివ్యస్నానీయోద్వర్తన, 9.ఉష్ణోదక, 10.కనక కలశచ్యుత సకల తీర్థాభిషేచన, 11.ధౌత వస్త్రపరిమార్జన, 12.అరుణ దుకూల పరిధాన, 13.అరుణ కుచోత్తరీయ, 14.ఆలేపన మంట ప్రవేశ, 15.మణి పీఠోపవేశన, 16.చందనాగరు కుంకుమ సంకు మృగమద కర్పూర కస్తూరి గోరోచనాది దివ్య గంథేన సర్వాంగ లేపన, 17.కేశభరస్య కాలాగరు ధూపం, 18.మల్లీకామాలతీ చంపకాశోక శతపత్రపూగ క్రముక మంజరీ పున్నాగ కల్హారముఖ్య సర్వర్తుకుసుమ మాలా, 19.భూషణ మంటప ప్రవేశ, 20.మణిపీఠోపవేశన, 21.నవమణి మకుట, 22.చంద్ర శకల, 23.సీమంతే సిందూర తిలక, 24.తిలక రత్న, 25.కాలాంజన, 26.పాళీయుగళ, 27.మణికుండల యుగళ, 28.నాసాభరణ, 29.అధరయావక, 30. ఆర్యభూషణ, 31.హేమచింతాక, 32.పతక, 33.మహాపతక, 34. ముక్తావళి, 35.ఏకావళి, 36. ఛన్నవీర, 37.కేయూర యుగళ చతుష్టయ, 38.వలయావళి, 39.ఊర్మికావళి, 40.కాంచీదామ, 41.కటిసూత్ర, 42.సౌభాగ్యాభరణ, 43.పాదకటక, 44.రత్ననూపుర, 45.పాదాంగుళీయక, 46.ఏక కరేపాశ, 47.ఇతర కరే అంకుశ, 48.అన్యకరే పుండ్రేక్షు చాప, 49.అపరకరే పుష్పభాణాన్, 500.మహాకామేశ్వర్యాంక పర్యంకోపవేశన, 51.అమృతచషక, 52.ఆచమనీయక, 53.కర్పూవీటిక, 54.ఆనందోల్లాస విలాసహాస, 55.మంగళారార్తిక, 56.నిఖిలలోకైక సూచక ముక్తాతపత్ర, 57.చామరయుగళ, 58.దర్పణ, 59.తాళవృంత, 60.గంధ, 61.పుష్ప, 62.ధూప, 63.దీప, 64.నైవేద్య తాంబూల నీరాజన నమస్కారాలు.

చతుష్షష్టి విద్యాకళలు

1.అన్వీక్షకి, 2.త్రయీ, 3.వార్తా, 4.దండనీతి, 5.ఆకర్షణ, 6.స్తంభన, 7.మారణ, 8.విద్వేషణ, 9.ఉచ్చాటన, 10.మోహనము; – ‘వేదములు’ –11.ఋగ్వేద, 12.యజుర్వేద,

13.సామవేద, 14.అధర్వణవేద,; – 'వేదాంగములు' –15.శిక్షా, 16.వ్యాకరణ, 17.ఛందస్, 18.నిరుక్తి, 19.జ్యోతిష, 20.కల్ప,; – 'శాస్త్రములు': – 21.మీమాంస, 22.న్యాయ, 23.పురాణ, 24.ధర్మ, 25.ఆయుర్వేద, 26.ధనుర్వేద, 27.నీతి, 28.అర్థ,; – 'పురాణములు': – 29.బ్రాహ్మ, 30.పద్మ, 31.వైష్ణవ, 32.శైవ, 33.భాగవత, 34.భవిష్యోత్తర, 35.నారదీయ, 36.మార్కండేయ, 37.ఆగ్నేయ, 38.బ్రహ్మవైవర్త, 39.లింగ, 40.వారాహ, 41.స్కాంద, 42.గారుడ, 43.వామన, 44.మత్స్య, 45.కూర్మ, 46.బ్రహ్మాండ,; – 'ఉపపురాణాలు': – 47.సనత్కుమార, 48.నారసింహ, 49.స్కాంద, శివధర్మ, 51.దౌర్వాస, 52.నారదీయ, 53.కాపిల, 54.మానవ, 55.ఔశన, 56.బ్రహ్మాండ, 57.వారుణ, 58.కౌశిక, 59.లింగ, 60,సాంబ, 61.సౌర, 62.పారాశర, 63.మారీచ, 64.భార్గవ ములు.

చతుష్షష్టి వృత్తి కళలు

1.గీత, 2.వాద్య, 3.నృత్య, 4.నాట్య, 5.అలేఖ్య, 6.విశేషక, 7.పుష్ప తండుల బల్యాది, 8.కుసుమాస్తర, 9.దంతవస్త్రాంగరాగ, 10.మణికుట్టిమకర్మ, 11.శయ్యావిధి, 12.వారివాద్య, 13.చిత్రయోగములు, 14.పుష్పలావికా, 15.మాల్యగ్రథన, 16.నేపథ్యరచన, 17.కర్ణపత్రభంగ, 18.సుగంధరచన 19.భూషాయోగ, 20.ఇంద్రజాల, 21.కౌచుమారయోగ, 22.చిత్రశాకాపూపభక్ష్య క్రియ, 23.హస్త లాఘవ, 24.పానకాసవరాగాది నిర్మాణం, 25.సూచీవాయ ప్రక్రియ. 26.వీణాడమరువాద్య, 27. సూత్రక్రీడా, 28. ప్రహేరికా, 29. ప్రతిమాలా, 30. దుర్వాచకయోగా, 31.పుస్తకవాచకం, 32.నాటికా ఖ్యాయిక, 33.సమస్యాపూరణ, 34.పట్టికావేత్రవాస, 35.తక్షకర్మ, 36.తక్షణం, 37.వాస్తు, 38.రత్నరూప పరీక్ష, 39.ధాతు వాద, 40.మణిరాగ జ్ఞాన, 41.ఆకరవేదన, 42. వృక్షాయుర్వేద, 43.మేషకుక్కుట లావాది యుద్ధము, 44.శారికాశుకాలాపన, 45.కేశ ప్రసాదన, 46.అక్షరోత్సాదన, 47. ముష్టికా కథన, 48. మ్లేచ్ఛతర్క వికల్ప, 49.దేశభాషాది వేదన, 50. ప్రసూన శకల జ్ఞానము, 51. నిమిత్త జ్ఞానము, 52.యంత్రమాతృక, 53.ధారణయంత్ర, 54.సంవాచ్య, 55.మానసీకావ్య క్రియ, 58.ఛందోదీ, 57. నావకోశథీ, 58.నానాక్రియాదికల్ప, 59.చలఅశయయోగ, 60.వస్త్రసంగోసనం, 61.ద్యూత, 62.బాలక్రీడ, 63.ఆకర్షణ క్రీడ, 64.వైతాళకీ విద్య.

శ్రీవిద్యా ఉపాసకులు

1.మనువు, 2.చంద్రుడు, 3.కుబేరుడు, 4.అగస్త్యుడు, 5.లోపాముద్ర, 6.మన్మథుడు, 7.అగ్ని, 8.ఇంద్రుడు, 9.సూర్యుడు, 10.దుర్వాసుడు, 11.స్కందుడు, 12.శివుడు.

పంచబ్రహ్మలు

1.బ్రహ్మ, 2.విష్ణువు, 3.రుద్రుడు, 4.ఈశ్వరుడు, 5.సదాశివుడు.

పంచ కృత్యాలు: 1.సృష్టి, 2.స్థితి, 3.లయ, 4.తిరోధానము, 5.అనుగ్రహము.

ఏకాదశ రుద్రులు

1.అజుడు, 2.ఏకాపాదుడు, 3.అహిర్బుధ్న్యుడు, 4.త్వష్ట, 5.రుద్రుడు, 6.హరుడు, 7.శంభుడు, 8.త్ర్యంబకుడు, 9.అపరాజితుడు, 10.ఈశానుడు, 11.త్రిభువనుడు.

షడ్గుణాలు

1.పరిపూర్ణత, 2.వీర్యము, 3.కీర్తి, 4.సంపద, 5.జ్ఞానము, 6.వైరాగ్యము, 'మహా నిర్వాణతంత్రంలో వీటి పేర్లు - 1.భూతదయ, 2.దానము, 3.వైరాగ్యము, 4.సమబుద్ధి, 5.నిర్మోహమాటటము, 6.ముముక్షుత - అని చెప్పబడ్డాయి).

ద్వాదశాదిత్యులు:

1.ఇంద్రుడు, 2.ధాత, 3.పర్జన్యుడు, 4.త్వష్ట, 5.పూషుడు, 6.అర్యముడు, 7.భగుడు, 8.వివస్వంతుడు, 9.విష్ణువు, 10.అంశుమంతుడు, 11.వరుణుడు, 12.మిత్రుడు.

చతుర్దశ భువనాలు

1.అతల, 2.వితల, 3.సుతల, 4.తలాతల, 5.రసాతల, 6.మహాతల, 7.పాతాళ, 8.భూలోక, 9.భువర్లోక, 10.సువర్లోక, 11.మహాలోక, 12.జనోలోక, 13.తపోలోక, 14.సత్య లోకములు.

ప్రకృతి లక్షణాలు.

1.నామము, 2.రూపము, 3.అస్తి, 4.భాతి, 5.ప్రియము.

షోడశ కామ కళలు

1.శ్రద్ధా, 2,ప్రీతి, 3.రతి, 4.ధృతి, 5.కీర్తి, 6.మనోభవా, 7.విమలా, 8.మోదినీ, 9.ఘోరా,10.మదనోత్సాధికా, 11.మదా, 12.మోహినీ, 13.దీపినీ, 14.వశకరీ, 15.రంజనీ, 16.మదనా.

స్త్రీలయందు షోడశకళలు

పై వరుస క్రమములో 1.పాదములు, 2.గుల్భములు, 3.తొడలు, 4.భగము, 5.నాభి, 6.కుచములు, 7.హృదయము, 8.కక్షలు, 9.కంఠము, 10.ఓష్ఠము, 11.గండములు, 12.నేత్రములు, 13,శ్రుతులు, 14.ఫాలము, 15.శీర్షము. 16.వద్దైన 'మదనాకళా' సర్వ శరీరమునందు ఉండును.

అష్టాదశ శక్తి పీఠాలు

1.లంకాపురి - శాంకరి, 2.కాంచీపురము - కామాక్షి, 3.సింహాళము - హింగుళ, 4.హలక్షేత్రము - కాలరూపిణి, 5.పిఠాపురము - పురుహూతికా, 6.మాహురీ - ఏకవీర, 7.ప్రయాగ - మాధవి, 8.జాలంధరము -మహాజ్వాల, 9.గయ - మాంగల్యగౌరి, 10.హరిద్వారము - మహామాయ, 11.మీర్జాపురము - వింధ్యవాసిని, 12.ఉజ్జయిని -

మహాకాళి, 13.శ్రీ శైలము - భ్రమరాంబ, 14.కొల్హాపురము - మహాలక్ష్మి, 15. అలంపురము - జోగులాంబ, 16.కామరూపము - త్రిపురసుందరి, 17.వారణాసి - అన్నపూర్ణ, 18.కురుక్షేత్రము - రేణుక.

ద్వాదశ శివక్షేత్రాలు

1.కాశీ - విశ్వేశ్వరుడు, 2.హిమాలయము - కేదారేశ్వరుడు, 3.ఉజ్జయిని - మహాకాళేశ్వరుడు, 4.దారుకావనము - నాగేశ్వరుడు, 5.సౌరాష్ట్రము - సోమనాథేశ్వరుడు, 6.గౌతమీతటము - త్ర్యంబకేశ్వరుడు, 7.ప్రజ్వలిక - వైద్యనాథేశ్వరుడు, 8.నర్మదా తీరము - అమరేశ్వరుడు, 9.శ్రీశైలము - మల్లికార్జునుడు, 10.రామేశ్వరము - రామలింగేశ్వరుడు, 11.డాకిని - భీమేశంకరేశ్వుడు, 12.యల్లోరా - మన్మథేశ్వరుడు (ఘృష్ణేశ్వరుడు).

ద్వాదశ విష్ణుక్షేత్రాలు

1.శ్రీకూర్మము, 2,పద్మనాభము, 3.సింహాచలము, 4.రామ తీర్థము, 5.ఉప్మాక, 6.అంతర్వేది, 7.మంగళగిరి, 8.తిరుపతి, 9.అహోబిలము, 10.శ్రీరంగము, 11.విష్ణుకంచి, 12.భద్రాచలము.

నవవిధ బక్తులు

1.శ్రవణం, 2.కీర్తనం, 3.స్మరణం, 4.పాదసేవనం, 5.అర్చనం, 6.వందనం, 7.దాస్యం, 8. సఖ్యం, 9.ఆత్మనివేదనమ్.

భక్తులు: 1. జ్ఞానులు, 2.జిజ్ఞాసువులు, 3.అర్థార్థులు, 4.వ్యాధి పీడితులు.

పంచ క్లేశాలు

1.అవిద్యాక్లేశము, 2.అభినవ క్లేశము, 3.అస్థిగత క్లేశము, 4.రాగక్లేశము 5.ద్వేషక్లేశము.

ఏకదశ ఆనందములు:

1.మానవానందము, 2.మానవ గంధర్వానందము, 3.దేవగంధర్వానందము, 4.చిరలోక లోకపితరుల ఆనందము. 5.ఆజానజదేవానందము. 6.కర్మదేవానందము, 7.దేవానందము, 8.ఇంద్రానందము, 9.బృహస్పత్యానందము, 10.ప్రజాపతి ఆనందము, 11.బ్రహ్మానందము.

అవస్థలు: 1.జాగ్రత్, 2.స్వప్న, 3.సుషుప్తి, 4.తుర్యా

వాక్కు స్థితులు: 1.పరా, 2.పశ్యంతి, 3.మధ్యమా, 4.వైఖరీ.

షడంగములు: 1.హృదయము, 2.శిరస్సు, 3.శిఖ, 4.కవచము,5.నేత్రము, 6.అస్త్రము.

అష్టసిద్ధులు: (ఉపాసన ద్వారా వచ్చే సిద్ధులు) (వీటిని సాధించిన వారిని ఉపాసనాసిద్ధులు అంటారు - సహజంగానే కొందరికి కొన్ని సిద్ధులు ఉంటాయి. వారినే సిద్ధులు అంటారు - కపిలుడు, త్వష్టా మొదలైనవారు)

1. అణిమా = తన మామూలు రూపంకన్నా చాలా చిన్నగా అవగలిగే సిద్ధి

2. మహిమా = మామూలు రూపం కన్నా చాలా పెద్దగా అవగల సిద్ధి
3. గరిమా = మామూలు బరువుకన్నా ఎక్కువ బరువు అవల సిద్ధి
4. లఘిమా = మామూలు బరువు కన్నా తక్కువ బరువుగా అవగల సిద్ధి
5. ప్రాప్తి = దూరంగా ఉన్న విషయాలను గ్రహించ గలగడం
6. ప్రాకామ్యము = తనుకోరుకున్న వాటిని రప్పించ గలగదం.
7. ఈశిత్వము = ఇతరుల ద్వారా తాను అనుకున్న పనిని సాధించగలగడం.
8. వశిత్వము = అందర్నీ తన వశంలో పెట్టుకొనగలగడం.

అష్ట మాతలు

1.బ్రాహ్మీ, 2.మహేశ్వరీ, 3.కౌమారీ, 4.వైష్ణవీ, 5.వారాహీ, 6.ఇంద్రాణీ, 7.చాముండీ, 8.మహాలక్ష్మీ.

సిద్ధ విద్యలు

1.కాళీతారా, 2.మహావిద్యా, 3.షోడశీ, 4.భువనేశ్వరీ, 5.భైరవా, 6.ఛిన్నమస్తా, 7.ధూమావతీ, 8.బగళా, 9.మాతంగీ, 10.కమలా.

0003.

విశుద్ధి పద్మదళ సూచిత అమృతాది షోడశ మహాశక్తులు:(అ నుండి అః వరకు):

01. అమృత, 02. ఆకర్షిణీ, 03. ఇంద్రాణీ, 04. ఈశాని, 05.ఉషకేశి, 06. ఊర్థ్వ, 07. ఋద్ధిద, 08. ౠకార, 09. (ఌ)కా 10. (ౡ)షా, 11. ఏకపదా, 12. ఐశ్వర్యా, 13. ఓంకారి, 14. ఔషధి 15. అంబికా, 16. అఃక్షరా.

అనాహత పద్మదళ సూచిత కాకరాత్ర్యాది (క కారాది ఠ కారాంత) ద్వాదశ శక్తులు:

01. కాళరాత్రి, 02. ఖాతీత, 03. గాయత్రి, 04. ఘంటాధారిణీ, 05. ఙామిని, 06. చంద్రా, 07. ఛాయా, 08. జయా, 09. ఝుంకారి, 10. జ్ఞానరూపా, 11. టంకహస్తా, 12. ఠంకారిణి.

మణిపూర పద్మదళ సూచిత డామర్యాది (డ కారాది ఫ కారంత) దశశక్తులు:

01. డామరి, 02. ఢంకారిణి, 03. ణామిరి, 04. తామసి, 05. స్థాన్వి, 06. దాక్షాయణి, 07. ధాత్రి, 08. నందా, 09. పార్వతి, 10. ఫట్కారి.

స్వాధిష్ఠానాంబుజ దళ సూచిత బందిన్యాది (బ కారాది ల కారాంత) షట్ఛక్తులు:

01. బందినీ, 02. భద్రకాళి, 03. మహామాయ, 04. యశస్వినీ,05. రామా, 06. లంబోష్ఠి.

మూలాధారాంబుజ దళ సూచిత వరదాది (వ కారాది స కారాంత) చతుశ్శక్తులు:

01. వరద, 02. శ్రియై, 03. షండా, 04. సరస్వతి.

ఆజ్ఞా చక్రాబ్జదళ సూచిత శక్తులు: 01. హంసవతీ, 02. క్షమావతీ.

స్వాహా దేవీ షోడశ నామములు: 1.స్వాహా, 2.వహ్నిప్రియా, 3.వహ్నిజాయా, 4.సంతోషకారిణీ, 5.క్రియా, 6.శక్తి, 7.కాలరాత్రి, 8.పరిపాకకరీ, 9.ధ్రువ, 10.గతి, 11.దాహిక, 12.దహనక్షమ, 13.సంసార సారరూపా, 14.దేవపోషణ కారిణీ, 15.ఘోర సంసార తారిణీ, 16.దేవజీవన రూపా.

స్వధాదేవి అష్టనామములు: 1.స్వధా, 2.పితృప్రాణతుల్యా, 3.ద్విజప్రీతికరా, 4.ద్విజజీవనరూపిణీ, 5.శ్రాద్ధ ఫలప్రదా, 7.బ్రహ్మామానస కన్యా, 8.పితృతుష్టప్రదా.

సప్త ధాతువులు: 1.త్వక్, 2.రుధిరము, 3.మాంసము, 4.మేదస్సు, 5.అస్థి, 6.మజ్జ, 7.శుక్రము.

షడ్గుణాలు: 1.ఐశ్వర్యము, 2.వీర్యము, 3.యశస్సు, 4.శ్రీ, 5.జ్ఞానము, 6.వైరాగ్యము.

దండనీతి విద్యలు: 1.విజ్ఞాన బోధకమగు అన్వీక్షకీయను విద్య, 2.ధర్మాధర్మ బోధక మగు త్రయీవిద్య, 3.అర్థా నర్థ బోధకమగు వార్తాయను విద్య, 4.నయానయబోధకమగు దండనీతి అను విద్య.

అష్టమూర్తులు:

01. పంచభూతములు, చంద్రుడు, సూర్యుడు, యజ్ఞ దీక్షగల సోమయాజి.
02. భవుడు, శర్వుడు, ఈశానుడు, పశుపతి, రుద్రుడు, ఉగ్రుడు, భీముడు, మహాదేవుడు.
03. భూమి, తపస్సు, అగ్ని, వాయువు, ఆకాశము, మనస్సు, బుద్ధి, అహంకారము.
04. లక్ష్మి, మేధ, ధర, పుష్టి, గౌరి, తుష్టి, ప్రభ, ధృతి.
05. జీవాత్మ, పరమాత్మ, అంతరాత్మ, నిర్మలాత్మ, శుద్ధాత్మ, జ్ఞానాత్మ, మహాత్మ, భూతాత్మ.
06. అనంగకుసుమ, అనంగ మేఖల, అనంగమదన, అనంగమదనాతుర, అనంగరేఖ, అనంగవేగిని, అనంగాంకుశ, అనంగమాలిని.
07. బ్రాహ్మి, మాహేశ్వరి, కౌమారి, వైష్ణవి, వారాహి, ఇంద్రాణి, చాముండి, మహాలక్ష్మి.
08. జ్ఞానేంద్రియ, కర్మేంద్రియ, మనోబుద్ధ్యాదులు, ప్రాణపంచకం, భూతపంచకం, కామ, కర్మ, అవిద్య.

జాగ్రదవస్థా కళలు: 1.ఉత్పత్తి, 2.జాగ్రత, 3.బోధ, 4.మనోవ్యాపారము - ఇవి శక్తిరూపములు.

సుషుప్తి కళలు: 1.మరణము, 2.పరాకు, 3.మూర్ఛ, 4.నిద్ర - ఇవి శివస్వరూపములు.

స్వప్నావస్థా కళలు: 1.అభిలాష, 2.భ్రమ, 3.చింత, 4.విషయవాంఛ - ఇవి శివశక్త్యైక కళలు.

తురీయావస్థా కళలు: 1.వైరాగ్యము, 2.మోక్షేచ్ఛ, 3.మనశ్శుద్ధి, 4.సదసద్వస్తు విచక్షణ. (మొత్తము మీద నాలుగు అవస్థలకు కళలు 4×4=16 ఉంటాయి.)

సప్తకుల పర్వతాలు: 1.హిమవంతము, 2.నిషదము, 3.వింధ్యము, 4,మాల్యవంతము,

5.పారియాత్రము, 6.గంధమాదనము, 7.హేమకూటము.
ప్రకృతి పంచలక్షణాలు: 1,అస్తి, 2.భాతి, 3.ప్రియము, 4.రూపము, 5.నామము (వీటిలో మొదటి మూడు కంటికి కనబడవు. చివరి రెండూ కంటికి కనబడతాయి. కంటికి కనబడని మూడు సత్, చిత్ ఆనందాలను సూచిస్తాయి)
ప్రముఖ భక్తులకు పరమేశ్వరి ప్రసాదించిన రాజ్యములు: 1.ఈశ్వరునికి-కైలాసం, 2.విష్ణువుకు-వైకుంఠం, 3.బ్రహ్మకు-సత్యలోకం, 4.ఇంద్రునికి-అమరావతి(స్వర్గం), 4.అగ్నికి-తేజోవతి, 6.యమునికి-సంయమని, 7.నిర్మృతికి-కృష్ణాంగన, 8.వరుణునికి-శ్రద్ధావతి, 9.వాయువుకు-గంధవతి, 10.కుబేరునికి-అలకావతి, 11.ఈశానునికి-యశోవతి.
నవనిధులు: 1.పద్మము, 2.మహాపద్మము, 3.శంఖము, 4.మకరము, 5.కచ్ఛపము, 6.ముకుందము, 7.కుందము, 8.నీలము, 9.వరము.
పరమేశ్వరి శరీర అవయవాలకు సంబంధించిన శాస్త్రాలు: 1.ఉచ్ఛ్వాస నిశ్వాసములు - ఋగ్వేదాది చతుర్వేదములు, 2.అభిమానము - మహామంత్రచయము, 3.మధురాలాపము - కావ్యనాటకా లంకారములు, 4.జిహ్వ - సరస్వతి, 5.చుబుకము - వేదాంగములు, 6. కంఠము యొక్క ఊర్ధ్వరేఖ - మీమాంస, న్యాయ శాస్త్రాదులు, 7. కంఠ మధ్య రేఖ - ఆయుర్వేదాదులు, 8. కంఠమూలం - చతుష్షష్టి తంత్రాలు, 9.ఇతరావయముల నుండి - తదితర తంత్రాలు, 10.బాహువులు - కామశాస్త్రము.
షడంగ దేవతలు: 1.హృదయదేవి, 2.శిరోదేవి, 3.శిఖాదేవి, 4. కవచదేవి, 5. నేత్రదేవి, 6. అస్త్రదేవి.
అష్టదౌర్భాగ్యములు: 1. ఋణము, 2. యాచన, 3.ముసలితనము, 4.జారత్వము, 5.చోరత్వము, 6.దరిద్రము, 7.రోగము, 8.భుక్తశేష భోజనము.
0004.
పాకయజ్ఞములు: 1.ఔపాసన, 2.స్థాలీపాకము, 3.వైశ్వదేవము, 4.అష్టకా, 5.మాసిశ్రాద్ధము, 6.సర్పబలి, 7.ఈశానబలి.
హవిర్యాగములు: 1.అగ్నిహోత్రములు, 2.దర్శపూర్ణిమాసలు, 3.అగ్రయణం, 4.చాతుర్మాస్యలు, 5.పిండపితుర్యజ్ఞములు, 6.నిరూఢపశుబంధము, 7.సౌత్రామణి.
సోమసంస్థలు: 1.అగ్నిష్టోమము, 2.అత్యగ్నిష్టోమము, 3.ఉక్థ్యం, 4.అతిరాత్రము, 5.అప్తోర్యామము, 6.వాజపేయము, 7.పుండరీకము.
యజ్ఞపురుష స్వరూపిణి: పాదములు - వేదములు; కోరలు - యజ్ఞరూపము; చెయ్యి - ఆహుతి, ముఖము - సమిధసంచయము, నాలుక - అగ్ని; రోమములు - ధర్మములు; శీర్షము = బ్రహ్మ; నేత్రములు - రేయింబవళ్ళు; శ్రుతి భూషణములు - వేదాంతములు,

నోరు – స్రువము; ముక్కు – ఘృతము; కంఠధ్వని – సామనాదము; తనువు – సత్యధర్మాలు; చలనము – సత్కర్మలు: అంగలి, నఖములు – తపస్సు; మోకాలు – యజ్ఞపశువు: ప్రేగులు – ఉద్గార, ప్రజననలింగము – హోమము; అవయవములు – ఫలములు; అంతరాత్మ – వాయువు; తొంటి – మంత్రములు; రక్తము – సోమరసం; భుజములు – వేదములు; వాసన – ఆహుతులు; వేగము – హవ్యకవ్యములు; పురోభాగం – హోమకుండము; పెదవులు – ఉపాకర్మ; గడ్డము – ప్రవర్గము; నాభి – వివిధ ఛందస్సులు; రీవి – గుహ్యోపనిషదాననము; నీడ – భార్య.

విరాడ్రూప వివరములు: సత్యలోకము – శిరస్సు; సూర్యచంద్రాగ్నులు – నేత్రములు; దిక్కులు – శ్రోత్రములు; వేదములు – వాక్కులు; వాయువు – ప్రాణము; సర్వాత్మకమగు అవ్యక్తము – హృదయము; పృథివి – జఘనము; భువర్లోకము – నాభి; నక్షత్రలోకము – వక్షస్థలము, మహర్లోకము – మెడ; జనోలోకము – ముఖము; తపోలోకము – లలాటము; ఇంద్రాది లోకపాలకులు – బాహువులు; అశ్వనీ దేవతలు – నాసికములు; అగ్ని – ముఖము; అహోరాత్రములు – కనురెప్పలు; బ్రహ్మలోకము – కనుబొమలు; జలము అందలి రసము – దౌడలు, నాలుక; యమధర్మరాజు – కోరలు; నవ్వు – మాయ; లజ్జ – క్రీ గంటిచూపు; పై పెదవి – లజ్జ; అధరోష్టము – లోభము; పృష్టము – అధర్మమార్గము, ప్రజాపతి – లింగము; సముద్రములు – ఉదరము; పర్వతములు – ఎముకలు; నదులు – నరములు; వృక్షాదులు – రోమములు; మేఘములు – వస్త్రములు; చంద్రుడు – మానసము; హరి – విజ్ఞానము; రుద్రుడు – అంతః కరణము; కటి మొదలు పాదపర్యంతము – పాతాళలోకము = ఇట్టి సమిష్టి స్థూల రూపము విరాడ్రూపము.

లక్షల జీవరాశులు: మృగజాతులు – 30 లక్షలు; స్థావరములు – 20 లక్షలు; క్రిమిజాతులు – 11 లక్షలు; పక్షి జాతులు – 10 లక్షలు; జలచర జాతులు – 9 లక్షలు; మనుష్యజాతులు – 4 లక్షలు = మొత్తం 84 లక్షల జీవరాశులు.

దేవీసప్తశతి – సతీవివరములు: ప్రథమ చరిత్రమునందు 1.కాళీ, 2.తారా, 3.ఛిన్నమస్తా, 4.సుముఖీ, 5.భువనేశ్వరీ, 6.బాలా, 7.కుబ్జాయను ఏడుగురు సతులను; మధ్యమ చరిత్రయందు 1.లక్ష్మి, 2.లలిత, 3.కాళీ, 4.దుర్గా, 5.గాయత్రీ, 6.అరుంధతీ, 7.సరస్వతీ అను ఏడుగురు సతులును; మూడవ చరిత్రమున 1.బ్రాహ్మీ, 2.మాహేశ్వరీ, 3.కౌమారీ, 4.వైష్ణవీ, 5.వారాహీ, 6.మాహేంద్రీ, 7.చాముండా అను ఏడుగురు సతులును; వీరందరి సమిష్టిరూపులైన నందా, శతాక్షీ, శాకంబరీ, భీమా, రక్తదంతికా, దుర్గా, భ్రామరీ అను ఏడుగురు సతులును చెప్పబడి యున్నారు. పరమేశ్వరి వీరందరి యొక్క సమష్టి రూపముగా ఉండే అమ్మవారి పేరు – సతి.

అమ్మవారి రూపములో ఉన్న విద్యలు: 1.లోపాముద్ర విద్య, 2.సౌభాగ్య విద్య, 3.మహావిద్య, 4.షోడశీవిద్య, 5.తారావిద్య, 6.శ్యామలావిద్య, 7.శుద్ధవిద్య, 8.హయారూఢ విద్య, 9.మహార్ధవిద్య, 10.వారాహీవిద్య, 11.బగళావిద్య, 12.తురీయవిద్య, 13.భువనేశీవిద్య, 14.పరాశాంభవీ విద్య, 15.తిరస్కరణీవిద్య, 16.మిశ్రాంబావిద్య, 17.కామకళావిద్య, 18.అన్నపూర్ణావిద్య, 19.వాగ్వాదినీవిద్య, 20.బాలావిద్య, 21.నవదూతీవిద్య, 22.హసంతీవిద్య – మొదలైనవి విద్యల రూపంలో ఉండే అమ్మవారిని 'సర్వవిద్యాస్వరూపిణీ' లేదా 'బహురూపా' అని అంటారు.

అకారాది 'క్ష' కారాంత కామరూపక్షేత్ర పీఠాదులు: కామరూపం, వారణాసి, నేపాలం, పౌండ్రవర్ధనం, పుర స్థిరం, కన్యాకుబ్జం, పూర్ణశైలం, అర్బుదం, ఆమ్రాతకేశ్వరం, ఏకామ్రం, త్రిస్రోతము, కామకోటకం, కైలాసం, భృగునగరం, కేదారం, చంద్రపుష్కరం, శ్రీపీఠం, ఓంకారం, జాలంధ్రం, మాలవంతం, కులాంతకం, దేవికోటం, గోకర్ణం, మారుతేశ్వరం, అట్టహాసం, విరజం, రాజగేహం, మహాపథం, కోలాపురం, ఏలాపురం, కాలేశం, జయంతికా, ఉజ్జయినీ, చిత్రా, క్షీరకం, హస్తినాపురం, ఉద్దేశము, ప్రయాగ, షష్ఠీ, మాయాపురీ, జలేశము, మలయం, శైలం, మేరువు, గిరివరం, మహేంద్రం, వామనం, హిరణ్యపురం, మహాలక్ష్మీపురం, ధ్యానం, ఛాయాఛత్రం.

అష్టగుణ పుష్పములు చైతన్యపుష్పములు: 1.అహింస, 2.ఇంద్రియ నిగ్రహం, 3.సర్వభూతదయ, 4.క్షమ, 5.శాంతి, 6.తపస్సు, 7.ధ్యానం, 8.సత్యం.

పంచ విధ యజ్ఞములు: 1.దేవ, 2.పితృ, 3.బ్రహ్మ, 4.భూత, 5.మనుష్య – యజ్ఞములు. 1.అగ్నిహోత్రము, 2.దర్శపూర్ణమాసము, 3.చతుర్మాస్యము, 4.పశు, 5.సోమ – యాగములు.

1.ద్యురాపాగ్ని, 2.పర్జన్యరూపాగ్ని, 3.పృథివీరూపాగ్ని, 4.పురుషరూపాగ్ని, 5.స్త్రీ రూపాగ్ని యందును వ్రేల్చెడు యాగములు.

వశిన్యాది వాగ్దేవతలు: 1.వశినీదేవి, 2.కామేశ్వరీదేవి, 3.మోదినీదేవి, 4.విమలాదేవి, 5.అరుణాదేవి, 6.జయినీదేవి, 7.సర్వేశ్వరీదేవి, 8.కౌళినీదేవి.

త్రికరణ శుద్ధి (మనసా, వాచా, కర్మణా)

శరీరంతో చేసే పనుల్లోను, వాక్కుతో చెప్పే విషయాల్లోను, మనస్సులోని భావాలలోను గూడా శుద్ధి ఉంటే అది త్రికరణ శుద్ధి.

– – – × – – –

















(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి. --- 994 994 1430 OR 944 044 9650)